శ్రీమదాన్ధ్రవేదాన్తాద్వైతసిద్ధాన్త

చిన్తామణి వాఙ్ముఖము.



శ్రీమదామ్నాయయుగము, స్మృతియుగము, సూత్రయుగము, పురాణయుగము, భాష్యయుగము, వ్యాఖ్యానయుగము, నని యాఱుయుగములను మన పూర్వాకాలవిశేషములను బట్టి కల్పించుకొన నగును. వీనిలో వేదములయందు మన్త్రములు, బ్రాహ్మణము, వాక్యగ్రన్థము నను నీభాగములను తొల్లి మహాఋషులొకదానితరువాత నొకదానిని గాలక్రమమునఁ గనిపెట్టి ప్రచురించిన కాలము శ్రుతియుగము. అట్టిమహర్షులు పైశ్రుత్యర్థములను లెస్సగఁ బరిశీలింపుచు దాము గనిపెట్టిన విశేషాంశముల నాయాస్మృతుల రూపమున వక్కాణించిన కాలము స్మృతియుగము. శ్రుతిస్మృత్యర్థములను జర్చింపుచు నాఋషులు సూత్రరూపముగ సిద్ధాన్తపఱచిన కాలము సూత్రయుగము- పైశ్రుతిస్మృతి సూత్రార్థములను నెల్లరకుం దెల్లమగునట్లు మనోహరములగు నితివృత్తములతోఁ గావ్యపురాణేతిహాసరూపముగ వెలువరించినకాలము పురాణయుగము. శ్రుతి స్మృతిపురాణాది వచనోపన్యాసపూర్వకముగ సూత్రగ్రంథములను జర్చింపుచు నాయా సూత్రకారులమతములను భాష్యములరూపమున నిర్ధారణ జేయుకాలము భాష్యయుగము. గభీరార్థములగు నాభాష్యములవాక్యములకు సోపపత్తికముగ వ్యాఖ్యానరూపముగ వివరణములను జేయుటయిది వ్యాఖ్యానయుగము. అని. యిట్లు కాలభేదమును బట్టి మనము యుగభేదములను వ్యవహరించుకొనవలయును- ఈ కాలవిశేషములకు ననులోమవిలోమము లుండవచ్చును. ఐనను గ్రంథములను బట్టియే యుగభేదములను కల్పించుకొనునది- గౌతమకణాదకపిలపతంజలిపాణినిజైమినిప్రభృతిదర్శన భాష్యగ్రన్థములలో నొకమతముచే నొకమతము ఖండింపఁబడుచుండినను ప్రత్యేకముగ నాయాదర్శనభాష్యములకు విశేషముగ నవాన్తరభేదములుగాని, వానిలో నొకదానిచే నొకటి ఖండింపఁబడుటగాని లేదు- బాదరాయణదర్శనమునకున్ననో పెక్కులు భాష్యములు శంకరాచార్యరామానుజాచార్యాదులగు నాచార్యపురుషులచేతఁ బూర్వపూర్వభాష్యార్థము నితరదర్శనములను ఖండింపుచు రచియింపఁబడియున్నవి- పిమ్మట నాలంకారికాగ్రగణ్యుండగు నభినవగుప్తాచార్యులు, వసుగుప్తాచార్యులు, ఉదయానన్దుఁడు, ఉత్పలభట్టారకుండు, భగవత్పూజ్యపాదసోమానందనాథులు మొదలగువారు- శివసూత్రములను శైవశాస్త్రాద్యాగమములను మహిమ్నస్తవమును- సాంబపంచాశికను మొదలగు

గ్రన్థములను సహాయము చేసికొని గౌతమాదిదర్శనసిద్ధాంతములను, శంకరభాష్యాదిరాద్ధాంతములను ఖండింపుచుఁ బ్రత్యభిజ్ఞా సిద్ధాన్తమును బలపరచిరి. ప్రకృతమునందీ ప్రత్యభిజ్ఞాసిద్ధాన్తగ్రన్థములకంతగా దక్షిణదేశములయందు విశేషప్రచారము లేదు. కాని కాశ్మీరాదిదేశములయందు మెట్టుకు కలదు. ఈ ప్రత్యభిజ్ఞాసిద్ధాన్తముపై నేటికేవియును ఖండనగ్రన్థములు పుట్టుటలేదు. సాయణమాధవాచార్యులవారు తమ సర్వదర్శనసంగ్రహమునందీ ప్రత్యభిజ్ఞాదర్శనమును లెస్సగ ననువదించిరి.

ఈ ప్రత్యభిజ్ఞాదర్శనపరీక్షకులు, పరమేశ్వరుని యిచ్ఛాశక్తివలననే జగన్నిర్మాణమగుచున్నదనియు, పలు తెఱంగులం గల మానము, మేయము లోనుగాఁగలవానియొక్క భేదాభేదములచే నొప్పెడునా పరమేశ్వరుఁడితరనిరపేక్షారూపమగు సర్వస్వాతన్త్ర్యమునొంది, నిజస్వరూపమనియెడు నిగ్గుటద్దమునందు బ్రతిఫలించినవియుంబోలియున్న భావము నెల్ల వెలుగొందఁజేయుచున్నవాఁడనియు, బాహ్యమునాభ్యంతరమునగు జప్యయుఁ బ్రాణాయామము మొదలగు క్లేశములు నెట్టి ప్రయాసమును నక్కఱలేకయే సకలజనసులభముగఁ దనసత్యస్వరూపమును మఱచియున్న తనను జ్ఞప్తికిఁ దెచ్చుకొనుటయను స్వరూపముగఁగల ప్రత్యభిజ్ఞయే పరాపరములగు సిద్ధులకుఁ బ్రధానోపాయమనియు నొప్పుకొనుచున్నవారలై శ్రుతిస్మృతిసూత్రపురాణభాష్యవ్యాఖ్యానాదులను లెస్సగఁ బరిశీలించి తుట్టతుదకీ ప్రత్యభిజ్ఞాదర్శనమునే సిద్ధాన్తపఱచిరి. యీ యుత్తమదర్శనమునే శ్రీ కాళిదాస భగవత్పూజ్యపాదులు చిద్గగనచంద్రికాదిగ్రంథములయందు సిద్ధాన్తముగ నెలకొల్పిరి. మఱియు నప్పయ్యదీక్షితులు నీలకంఠదీక్షితులు లోనగు మహాపండితులు గూడ నీసిద్ధాన్తమునే యవలంబించిరి.

మఱియు నీప్రత్యభిజ్ఞా సిద్ధాంతమునకుఁ బ్రధానసూత్ర మెద్దియనిన "కథంచిదాసాద్య మహేశ్వరస్య దాస్యం జనస్యాప్యుపకారమిచ్ఛన్। సమస్తసమ్పత్సమవాప్తిహేతుం తత్ప్రత్యభిజ్ఞాముపపాదయామి." అను నీసూత్రమునకు ఫలితార్థం బెట్టిదనిన. పరమేశ్వరునికంటె వేఱుగాని దేశికేంద్రుని యనుగ్రహమ్ము లంగోలుచుటవలన నామహేశ్వరుని దాసత్వమును బడసి తాను సాక్షాన్మహేశ్వరుండ యగును. తెంపులేని ప్రకాశమునానందము స్వాతన్త్ర్యమును బరమార్థముగఁగల యాపరమేశ్వరునియొక్క స్వరూపమగు స్వాతంత్ర్యమునకుఁ దద్భక్తుఁడు దప్పక పాత్రుఁడగును. రాజాదులంబలవడిన వానికి సమస్తరత్నసంపదలు లభించియుండునట్లు తనకు సాక్షాన్మహేశ్వరత్వము దొరకినప్పుడే యాపరమేశ్వరుని యష్టైశ్వర్యములు సిద్ధముగ నబ్బినవేయగును. కనుక నా పరమేశ్వరత్వము తనకలవడినేని వేరొండు గోరఁదగినదెద్దికలదు? దీనినువిషయమును గూర్చి యుత్పలభట్టారకులిట్లానతిచ్చిరి. "భక్తిలక్ష్మీసమృద్ధానాం కిమన్యదుప

ఘూర్ణితం। ఏవమస్యానాదరిద్రాణాం కిమన్యదపహియాచ్ఛితం॥" అని. లోకమునందు "వాఁడే వీఁడు" అదిగో యిది" అను మొదలగు ప్రతిసన్ధానముచే నెదుటఁగనఁబడిన వస్తువుయొక్క జ్ఞానము ప్రత్యభిజ్ఞయని వ్యవహరింపఁబడుచున్నదిగదా? యట్లిందును. సుప్రసిద్ధములగు వేదశాస్త్రపురాణేతిహాసాదులును, సద్గురూపదేశమును, స్వానుభవమును, లోనగువానిచేతను దెలియఁబడిన సంపూర్ణమగు సామర్థ్యముగల పరమేశ్వరుఁడు దనకుఁగోచరుఁడుగాగా నాపరమేశ్వరుని శక్తియొక్క ప్రతిసంధానముచేత నాపరమేశ్వరుఁడే నేనను జ్ఞానము గలుగును.

తానుపరమేశ్వరుఁడే యగునపుడీ ప్రత్యభిజ్ఞాసిద్ధాన్తమును దెలుపుప్రయ్యాసమేల? యనినం జెప్పఁబడుచున్నది. ఆత్మ స్వయం ప్రకాశమగుచు నెల్లప్పుడును వెలుఁగొందుచున్నను, మాయావశముచేత నొకపాలు వెలుఁగుచుండఁగా నిండుగ వెలుఁగొందుటకొరకు (పరిపూర్ణప్రకాశము సిద్ధించుటకై) దర్శనక్రియారూపమగు శక్తి వెల్లడించుచు ప్రత్యభిజ్ఞ కనుపరుపఁబడుచున్నది. అట్లుకాగా నిందులకుఁ బ్రమాణ మెట్లనిన. "జ్ఞానశక్తియుఁ గ్రియాశక్తియుఁ గలదగుటంజేసి యీయాత్మ పరమేశ్వరుండగుటకుఁ దగియున్నది. ఎవ్వఁడెద్దానిం దెలియుటకును జేయుటకును దగియున్నవాఁడో. వాఁడద్దానికి లోకప్రసిద్ధుఁడగు నీశ్వరుని వశిష్ఠునిగాని ప్రథమమొదలయిన మనువుఁగాని యీశ్వరుఁడు (సమర్థుఁడు) అగుచున్నాఁడు. ఆత్మయుఁ బ్రపంచమును దెలిసికొనుచున్నది. చేయుచునున్నది. కావున నీయాత్మ తప్పక యీశ్వరుండ యగును. అను నీసిద్ధాన్తమునకు నుదాహరణవచనములు. "కర్తరి జ్ఞాతరి స్వాత్మన్యాదిసిద్ధే మహేశ్వరే। అజడాత్మా నిషేధం వా సిద్ధిం వా విదధీత కః। కిన్తు మోహవశాదస్మిన్ దృష్టేప్యనుపలక్షితే। శక్త్యావిష్కరణేనేయం ప్రత్యభిజ్ఞోపదర్శ్యతే। సర్వేషామిహ భూతానాం ప్రతిష్ఠా జీవదాశ్రయా। జ్ఞానం క్రియా చ భూతానాం జీవతాం జీవనం మతం। తత్ర జ్ఞానం స్వతస్సిద్ధం క్రియా కాయాశ్రితా సతీ। పరైరప్యుపలక్ష్యేత తయాऽన్యజ్ఞానముహ్యతే। యా చైషా ప్రతిభా తత్తత్పదార్థక్రమరూషితా। అక్రమానన్తచిద్రూపః ప్రమాతా స మహేశ్వరః" అను మొదలగు నీసిద్ధాన్తవచనముల తాత్పర్యము. కడాటిసిద్ధాంతవ్యాఖ్యయందు వివరింపఁబడియున్నది.

కట్టకడపటికిఁ జేరిన సకలదర్శనసారాంశరూపమగు నీమాహేశ్వరోత్తమదర్శనముపైఁ బుట్టిన గ్రంథములసహాయసంపత్తి నాకేమియును లేకపోయినది. శ్రీభవానీశంకరానన్దనాథవిరచితములు కేవలసిద్ధాన్తటీకయొక్క గ్రంథము కటిమాత్రము నాకుఁ దొరకినది. అది యును దప్పులతో నిండియున్నది. దీనిఁ బ్రత్యక్షరమయినను సాకల్యముగాఁ దెలియుట లేదు. ఈగ్రన్థప్రకాశమునకు వలసినంతకలమునకు [illegible] నమున్నదను నెఱుకలేదు. ఈయొక్క పరిపట్టి యీప్రత్యభిజ్ఞాదర్శనమును నాంధ్రభాషలోనికిఁ బరివర్తనమును జేయఁబూనుకొనిన కించిద్జ్ఞుఁడనగు నాసాహసచాపల్యము [illegible]

ఈ తత్త్వశాస్త్రవిచక్షణులకు ప్రేక్షావంతులు క్షమియింతురుగాక యని కోరి కొందును. మహాపండితులకుఁగొల్లుగ్రుమ్ములోనరింపుచున్న వాఁడను. ఇట్లు నేను నీ యనలవిగాని తప్పిదఁ జేయుఁ దొరకునటు మహారాజశ్రీ శ్రీ శ్రీ రాజా శ్రీ వేఙ్క మహామ్మదుర్గ(శ్రీ నవాత్సుర, సమస్థానాధీశ్వరుల శ్రీ మదత్యంత వేంకటజ గ్గారాయణిం బహదూరు వారిముఖ్యప్రేరణయే మూలకారణము.

శ్రీమద్వాస్త్రి వేదాన్తాద్వైతచిన్తామణియను పేరున వాస్త్రిభాషతో నిస్ట్రే ఫోయికృతముగ రచియించి ఈ బలుకబ్బమును నాకుఁబూర్వమీమాంసాశాస్త్రగురువరులును, మహామహోపాధ్యాయోపాధికులును, శ్రీమానుభయవేదాన్తప్రవర్తకాచార్యవర్యత్యాద్యనేకబిరుదావళీవిరాజమానులునగు శ్రీ పరవస్తు వేంకటరఙ్గనాథాచార్యులయ్యంగారిపౌత్రులగు శ్రీమానిత్యాది వేంకటరంగనాథాచార్యులయ్యంగారికి నామూలాగ్రముగ వినిపించితిని- వారిందేదోనఁగులును లేవని యానతిచ్చిరి.

అయాశాస్త్రములయందలి పారిభాషికపదములచే నిండి యున్న యీకాబ్బమువలని తాత్పర్యము సాధారణముగఁ జదువరులకు సుబోధము గాదు. అట్టిపదములకర్థము మనతెలుగుమాటలతోఁ దెలుపుటకు నాశక్తిగొలఁదిని ప్రయత్నించితిని గాని వీలుపడినది కాదు. కనుక చదువరులు వినుకుదలనొందక యాయాసందర్భములను బూర్వోత్తరవాక్యార్థములను బ్రాకరణిక సామబంధమును నేకతానమానసులై సావధానముగ నాలోచించుచు నాయాఘట్టములను క్రమము చేసి రెండుమూడుసారులు చదివిన యెడల గమ్భీరములగునందలితాత్పర్యార్థమెట్టివారికైనను, సుబోధముగఁ దప్పక తేటతెల్లము గాకమానదు. ప్రకరణవశమున నాయాపారిభాషికపదములకర్థము గూడ గోచరించును.

కోశ్యాల! పూర్వోత్తరమీమాంసాగ్రన్థములను, గౌతమకణాదకపిలపతంజలిప్రభృతిసిద్ధాన్తములనుఁ దెలియఁగోరువారును, స్వదేశభాషాపాండిత్యమును సేకరింపఁదలచువారును,. ముముక్షువులును నగు మానవులు- ప్రధానముగ నీ యుత్కృష్టగ్రంథమునభ్యసించిసంబాలుదు.

ఇట్లు సకలసహృదయహృదయ విధేయుఁడు-

శ్రీవత్సయజ్వనారాయణోపాధ్యాయచింతామణిశర్మ-

విద్వత్సిద్ధశాన్తకామాం శ్రియాంసి భూయాంసి భూరాభూరా భూయాసుః॥

శ్రేయోభూయోభూయోభూయాత్

శ్రీమద్వేదాంత సిద్ధాంతచింతామణియందు
నైయాయిక వైశేషిక మతనిరసనమను ప్రథమప్రకాశము.

—:(o):—

శ్రీమద్వేంకట జగ్గరాడ్విభుఁడును శ్రీదాంకింఖ్యాతవం।
శామూలోజ్జ్వలమౌక్తికంబడిన యాజ్ఞంబూని వేదాంతస।
త్ప్రామాణ్యంబుననద్వితీయమగుసిద్ధాంతంపుఁజింతామణిన్।
సామాన్యంబుగ నన్యదర్శన నిరాసంబొప్పనేఁజెప్పెదన్॥
శ్రీమద్యజ్వకులుండ నన్నయజుఁడన్ జింతామణిఖ్యాతుఁడన్॥

"నసపునరావర్తతే" (ఉపనిషద్వచన విచారణవలన బ్రహ్మజ్ఞానము గలిగి ముక్తినొందినవాఁడు మరల నీసంసారములోనికి రాఁడు.) అనుశ్రుతివలనను, "యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ" (ఏమోక్షపదమునొంది మరలి రారో యదియే నాయొక్క యుత్తమస్థానము) అను శ్రీభగవద్వచనము వలనను, ధర్మము, అర్థము, కామము. మోక్షము. అని నాలుగు తెఱంగులం బరగు పురుషార్థములలోఁ గడపటిదియగు మోక్షమే పరమపురుషార్థము. "తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే; ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే" (ఈలోకమునందు సేద్యము మొదలగు వ్యాపారములవలన సంపాదింపఁబడిన ధాన్యాదికము. భోజనాదులవలన క్షీణింపుచుండునట్లు జ్యోతిష్టోమము మొదలగు పుణ్యకర్మలవలన నార్జింపఁబడిన స్వర్గాది లోకములయందలి భోగరూపమగు ఫలముగూడ క్షీణించును) అను మొదలగు శ్రుతివచనములను బట్టియును, "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" (పుణ్యకర్మఫలానుభవము నశించినతోడనే మరల నీమనుష్యలోకమునఁ బ్రవేశింతురు) అను మొదలగు స్మృతుల వాక్యములనుబట్టియుఁ గోరఁబడిన మూఁడుపురుషార్థములును అనిత్యములగుటచేత నిరర్థకఫలములే యగును.

గౌతముఁడు కణాదుఁడు లోనుగాఁగల వేదార్థమును నిర్ణయింపుచు దర్శనములను (సూత్రగ్రంథములను) రచించినవారలచే నంగీకరింపఁబడు మోక్షము లభించుటకై తమతమ తెలువుల ననుసరించి [illegible] స్థావరజంగమాత్మకమగు ప్రపంచమును బట్టి జీవాత్మ పరమాత్మల స్వరూపముయొక్క సంబంధముచేత మోక్షమునకు నేర్పాటు చేయఁబడినది. గౌతముఁడు మొదలగు నీవారు

లయొక్క మతమునందు నచేతనపదార్థములయుఁ జైతన్యముయొక్కయు సేర్పాటును, జీవునియొక్కయు నీశ్వరునియొక్కయు స్వరూపమును నిర్ణయించుటయు, బంధమోక్షములకుంగల వ్యవస్థయు. సరిపడియుండలేదు. గాన నాయా మతములనెల్లఁ దొలుత ఖండింపుచు సర్వస్వతంత్రమగు బ్రహ్మముయొక్క య ద్వైతమతమునందిదియెల్ల సరిపడియున్నది గాన నామతమే మిగుల నేర్పుతోఁ బ్రతిపాదింపఁబడుచున్నది.

ప్రమాణము ప్రమేయము మొదలగు పదియారు పదార్థములయొక్క తత్త్వము నెఱుంగుటవలన మోక్షము లభించునని గౌతమమతానుసారులగు నైయాయికులు పలుకుచున్నారు. ఇందునుఁగూర్చి చర్చచేయబడుచున్నది.

ప్రమాణములోనగు పదార్థములయందు షోడశత్వమనునది పదియారను లెక్కను గలిగి యుండుటయా? ఇందుఁ బదియారను లెక్క గలిగియుండుటకు నేదేనొక ప్రమాణ మున్నదా? లేదా? ఏదేనొక ప్రమాణముండెనేని యది చెప్పఁదగియున్నది; ఆప్రమాణము పదియారు పదార్థములలోఁ జేరియున్నదా? చేరకయున్నదా? చేరియున్నచోఁ బ్రమాణము పదియారు పదార్థములలోఁ జేరి తనకుఁ దానే ప్రమాణమైనయెడల నాత్మాశ్రయ దోషము (తనకు దానాధారమను దప్పితము) పట్టును.

ఇకను చేరియుండకపోయినయెడల ప్రమాణము పదియారు పదార్థములకంటె వేఱైనది యగుటచేతఁ బదార్థములు పదియారని నిరూపించుట కిట్టియుండదు. ఏలయనిన ప్రమాణము పదియారు పదార్థములకంటె వేరు అనియొప్పుకొనుటచేతఁ బదునేడు పదార్థములని చెప్పవలసి వచ్చును.

ఓయి ప్రమేయము లోనగు పదునైదు పదార్థములు గలిగి యుండుటను గూర్చి ప్రమాణమను పదార్థము ప్రమాణ మగుచున్నది. ప్రమాణమునకు నింకొక ప్రమాణముయొక్క యపేక్ష లేదుగాన నది వేరుగఁ జెప్పఁబడలేదు. ప్రమితి కరణము (నిక్కమును దెలిసికొనుటయే) ప్రమాణము అని చెప్పుటచేతఁ బ్రమాణము తనకుఁ దాఁబ్రమాణమని యొప్పుకొనుటవలనఁ బ్రభాకరమతావలంబు మొదలగువారికింపోలి వేరొక స్వయంప్రకాశము గలుగుట తటస్థించును.

ఇంతియకాక "ఆత్మామనసా సంయుజ్యతే: మనఇన్ద్రియేణ" అనగా నాత్మ మనస్సుతోఁ గూడుకొనుచున్నది. మనస్సు శ్రోత్రము మొదలగు నింద్రియవర్గములతోఁ గూడుకొనుచున్నది. అను మొదలుగ మీచేఁజెప్పఁబడిన రీతిని ప్రమాణములు ప్రమేయవర్గములోఁజేరిన యాత్మకును మనస్సునకును గల కలియిక నపేక్షింపక కడవ మొదలగు ప్రమేయ వస్తువులనుఁ బ్రకాశింపఁజేయుట సంభవింపదు. ప్రమేయము మొదలగు పదునైదు పదార్థములును తనువర్గములోఁ జేరిన ఆత్మమనస్సులయొక్క కలియికతోఁగూడిన ప్రమాణరూపమగు

పదార్థములేక భాసిల్లుట సంభవింపదు. గాన నిట్లు అన్యోన్యాశ్రయ దోషమును ఆత్మాశ్రయ దోషమును ప్రసక్తించినది.

మఱియును, "ఆత్మశరీరేంద్రియ" అను మొదలగు సూత్రములచేఁ జెప్పబడినతీరునఁ బ్రమాణముగూడ ప్రమేయవర్గములోఁ జేరియుండుటచేత ప్రమేయము మొదలగు పదునైదు పదార్థములు గలిగియుండుట విషయమయి ప్రమాణను ప్రమాణమగుచున్నదని చెప్పుటయు సరిపడి యుండలేదు-గానఁ బ్రమాణములోనగు పదియారు పదార్థములు గలిగియుండుటకుఁ బ్రమాణమును జెప్పుచున్న పండితంమన్యునిచే (నేను పండితుఁడనని తలచుకొనుచున్నవానిచే) ప్రమేయభూతుఁడును (ప్రమాణమునకు విషయమైనవాఁడును) సర్వ స్వతంత్రుఁడును ప్రకాశ స్వరూపుఁడును నగు పరమప్రమాతయనఁబడు పదునేడవ పదార్థము గలదని యంగీకరింపఁబడక తీరదు గాన "షోడశపదార్థతత్త్వజ్ఞానాన్నిశ్రేయసాధిగమః" (పదియారు పదార్థములయొక్క తత్త్వమునుఁ దెలియుటవలన మోక్షము లభించును) అను ప్రతిజ్ఞ నైయాయికునకు నవమానకరమే యగును. "విశ్వవైచిత్ర్యచిత్రస్య సమభిత్తితలోపమే। విరుద్ధాభాసనంస్పర్శే పరమార్థే సతీశ్వరే। ప్రమాతరి పురాణేతు సర్వదాభాత విగ్రహే। కిం ప్రమాణం నవాభాన స్సర్వప్రమితి భాజనే" అను నీశ్వర ప్రత్యభిజ్ఞాని వచనము పరమప్రమాతగలఁడనుటకు ప్రమాణము. ఆవచనమునకుఁ దాత్పర్యార్థ మెట్లనిన. ప్రపంచముయొక్క విచిత్రత (నానాత్వము) అనెడు చిత్తరువునకు ననుకూలమగు నొక గోడపట్టునుబోలియున్నట్టియు నొండొంటికి విరుద్ధములగు జగద్వ్యక్తులయొక్క సంపర్కము గలిగి నట్టియు బరవస్తుస్వరూపమయినట్టియుః గడు పురాతన మయినట్టియు, నిరంతరమునుఁ బ్రకాశమానమగు మూర్తిగలిగినట్టియు బరమేశ్వరుఁడు సమస్తములగు యథార్థజ్ఞానములకు నాధారభూతుఁడయిన పరమప్రమాతయయియుండుటకుఁగూర్చియే యది ప్రమాణముకాదు? అట్టి పరమప్రమాత విషయమయి పెక్కులు ప్రమాణములు గలవు. గావున సమస్త ప్రమాణములకును బ్రమేయభూతుఁడును సర్వస్వతంత్రుఁడును, ప్రకాశ స్వరూపుఁడును, బరమప్రమాతయు ననఁబడెడు పదునేడవదియగు పదార్థ మొప్పుకొనఁదగియున్నది గాన బదునారు పదార్థముల వస్తుతత్త్వము నెఱుంగుటవలన మోక్షప్రాప్తియగునను ప్రతిజ్ఞనైయాయికునకు నవజ్ఞయే యగును.

ఇదియునుంగాక పదార్థములయందుఁ బదునారను లెక్క కలిగియుండుట వేరువేరు పదార్థములయందున్నదియా? అన్నిటి మొత్తమునందున్నదియా? ఒక పదార్థమునందు బదునారను లెక్క కలిగియుండెనేని యాపదార్థమునందుఁ బదియారనుఁదలంపు గలుగవలెను వచ్చును గాన వేరువేరు పదార్థమునందున్నదనుటకు వీలులేదు. పదునారు పదార్థములయందుఁ బొవట్టుచుండెడు బదునారను లెక్క గలిగియుండుట యొల్లిటి పదునారు పదార్థములకంటె వ్యతిరిక్తము

యినదియా? వ్యతిరిక్తము కానిదియా? (వేరయినదియా? వేరు కాకయున్నదియా?) తనకుఁ దనయపేక్ష కలిగినచో నాత్మాశ్రయ దోషము; ఒకదానియపేక్ష యొకదానికుండినచో నన్యోన్యాశ్రయ దోషము; దానితో మూడిటి యపేక్ష గలిగినచోఁ జక్రకదోషము; నాలిగింటి యపేక్ష గలిగెనేని ననవస్థాదోషము; ఊరకుండినయెడల మూగతన మగును; గాన వ్యతిరిక్తమును (వేరు) అనుటకు వలను లేదు.

పదార్థములయందుఁ బదునారను లెక్క గలిగియుండుట ప్రమాణసిద్ధము గాదేని దానిని బ్రతిపాదించెడు శాస్త్రము గూడఁ బ్రమాణముగాక పోవలసి వచ్చును గాన వేరుగా దనఁ దగదు.

మఱియును బ్రమాణము నక్కఱ లేకయే పదార్థములు నొప్పుకొనినయెడల నవియన్నియును బ్రమితములు (యథార్థజ్ఞానమునకు గోచరములు) గావు గానఁ గుందేటికొమ్ము నొప్పుకొనిన యట్లగును. శాస్త్రము పారిభాషికము (ఉద్దేశానుసారముగఁ జెప్పునది) మాత్రమే యగునేని ప్రమాణముగాక పోవలసివచ్చును. శాస్త్రకర్తలచే నంగీకరింపఁ దగినదియుఁ గాకుండును. నపసిద్ధాంతముగూడ నగును.

ఇదియట్లుండఁగాఁ బదార్థనిర్ణయ నగాఁ బ్రమితికి (యథార్థజ్ఞానమునకు) గోచర మగుటయేకదా? ఇట్లగుచున్నను బ్రమితిపదార్థములలోఁ జేరియుండుటంజేసి తనకుఁదా గోచరమగుట లేదుగాన నదిపదార్థముకాక యుండవలయును.

ఓయి! ఇది కడవయను తెలివి గలిగిన తరువాత నేను కడవ నెఱుంగుదునని అనువ్యవసాయము (ఉద్యమము ననుసరించుట) గలుగును. ఆయనువ్యవసాయమునకు వ్యవసాయము (ఉద్యమము) నెఱుంగుట విషయమగును. అట్లే యిచ్చోటగూడ ప్రమితి (యథార్థజ్ఞానము) వేఱొండు ప్రమితికి గోచరము గావచ్చునుగానఁ దప్పితము లేదనినయెడల విషయముయొక్క జాతియు విషయి వేఱొక జాతియునయి యుండవలెనను నియమమునకు నట్లనవలదు. ఇచట వేరు వేరు జాతులగుట యనగా విషయము జడము విషయి చైతన్యము నగుటయే యగును. వ్యవసాయమునకు నను వ్యవసాయమునకు నట్టి వైజాత్యము (వేరు వేరు జాతులగుట) లేదు. జ్ఞానము (తెలివి) వేఱొక తెలివికి గోచరమగుట సంభవింపదు. కానిచోఁ గడవకును బట్టకును నొకదానికొకటే విషయము విషయి యగుట ప్రసక్తించును.

ఇంతియ కాక జ్ఞానములు (తెలువులు) మూడుక్షణములు దనుక నిలిచియుండునను నియమముచేత నను వ్యవసాయము బొడమిన తరువాత వ్యవసాయము లేమిం జేసి యను వ్యవసాయము తాను బొడమినప్పుడు నశింపఁబోయెడు నవస్థనుబొందిన వ్యవసాయముం దెలివిని గ్రహింపుచున్నదనినయెడల నప్పుడు నా నయొక్క యునికిని బడయకపోవుటచేత సమర్థత లేకపోవుటవలనను, గ్రహింప

దగినదియుఁ గ్రహించునదియు దనకు సమానమగు ప్రదేశమునందును గాలమునం
దును నుండవలయునను నియమమును బట్టియు ననవస్థ గలుగుటవలనను నట్లనుట
కు వలను పడదుగాన వారెండును నొక దానికే గోచరములు గావచ్చునని తెలి
యవలయును. ఇట్లగుటఁ జేసి పదార్థములు బదియారని యుద్దేశించుట సం
భవింపదు

మఱియును పదార్థముల యాథార్థ్యము తెలియుఁగుట యనఁగా లక్షణము
చేతను బరీక్షచేతను నొండొంటికి వేరగుటచేతఁ దానింకొకదానికంటె వ్యావృత్త
ము (వేరయది) యగునని సాక్షాత్కారరూపమగు తెలివియేకదా, ఈపదార్థము
లకు లక్షణమును బరీక్షయునను నీరెండును సంభవింపవు. లక్షణమునకు వేఱ
దానివలన వ్యావృత్తమగుట (మగలియుండుట లేక భిన్నమగుట) ఫలమని చెప్పబ
డినది. అది సంభవింపదు. గంధము గలిగియుండుట (గంధవత్త్వము) మొదలగు ల
క్షణముచేతఁ బృథివ్యాదిపక్షమునందు నీరు మొదలగు వానికంటె భేదరూప
మగు సాధ్యము సాధింపఁబడియున్నది. అందు గంధము గలిగియుండుటకు
హేతువు వేఱుదానివలన వ్యావృత్తమగుచు సొంతముగ సాధ్యమును (సాధింపఁ
దగినదానిని) సాధింపుచున్నదా? వేఱుదానివలన వ్యావృత్తము గాకయే సాధిం
పుచున్నదా? వ్యావృత్తమగుచు సాధింపుచున్నదని యంటిరేని దానకు వ్యావర్త
కము (వేఱుచేయునది) వస్తువను నప్పేక్షయందుఁ దానేయైనచో నాత్మాశ్రయ
దోషము; లక్ష్యముచే వ్యావృత్తి యంటిరా లక్ష్యమునకు లక్షణముచే వ్యావృత్తి
యు లక్షణమునకు లక్ష్యముచే వ్యావృత్తియు నగునుగాన నన్యోన్యాశ్రయదోష
ము పట్టును. వ్యావృత్తము గాకయే సాధింపుచున్నదను పక్షమునందు. తక్కిన
వానికి సామాన్యముగ నున్నట్టి హేతువునకుఁ దక్కినవానికంటె భేదరూపమగు
సాధ్యసాధకభావము (సాధింపఁదగినదానిని సాధించునదియగుట) సంభవింప
దు. గావున లక్షణముచేత వ్యావృత్తి యగును. కాగా లక్షణమునుబట్టి భిన్నము
లగు (ఒకదానికొకటి వేఱలగు) పదార్థములకు వ్యావర్తకము (వేఱుచేయునది
యగు) వస్తువొక్కఁటి నిక్కము తెలియుఁగుటకుఁ బరీక్షసాధన భూతమగుటవల
నఁ బరీక్షయు సంభవింపదు. ఇట్లు లక్షణపరీక్షలు రెండును సంభవింపవు.

ఇది యట్లుండనిండు. పదియారుపదార్థముల తత్త్వము తెలియుఁగుట యెవ
నికి? ఆత్మకని యంటిరేని యాయాత్మ పదియారుపదార్థములలోఁ జేరియున్న
దా? చేరకయున్నదా? చేరియున్నదంటిరా? ఆత్మ జడమగు పక్షమునందును.
చేతనమాత్మయను పక్షమునందునుఁ దనకుఁదా గోచరముకాక స్ఫురింపనందునఁ జే
రియున్నదనుట కుదురనేరదు; ఆత్మచేతనమగు పక్షమునందుఁగూడ నది స్వయం
ప్రకాశముగ నొప్పునది కాదు. గాన నాత్మ యను నేను పదార్థములయొక్క జ్ఞాన
ముకంటె నధికమే యగును. అట్లు కాగా పదియారు పదార్థములయొక్క తత్త్వము తె
లియుఁగుటవలన ముక్తి యను నది వ్యర్థమగును; ఇక నాత్మ పదియారవ పదార్థములలోఁ

శేరియుండ లేదంటిరేని, ఆత్మపదునేడవ పదార్థమయి యుండవలసి వచ్చును గా నఁ బదునారు పదార్థములను సిద్ధాంతమునకు భంగము గలుగును.

ఇదియునుంగాక పదునారు పదార్థముల తత్త్వము నెఱుంగువాఁడెవఁడు?. ఆత్మయను మాటచేఁ జెప్పఁబడునది మేను మొదలగునదియా? లేక శరీరాదిక మునకుఁ బైనదియా? దేహాదికమే యాత్మయంటిరేని లేహ్యాదియము జన్మమను మునిమిలోనను నష్టవేసపాటును బట్టి మేనునకు భేదముండుటం జేసి "ఏ దేనుబి న్నదైనమునఁ దలిదండ్రులు గలిగియుంటినో యా దేను ముసలిదైనమున మునిమనుమ లను గలిగియుంటినను ననుసంధానము లేకపోవలసివచ్చును. ఇంకొకటి, కలయందు స్వప్నమున మేనును విడచి దేవయోగ్యములగు భోగముల ననుభవించుచునే నున్న ను మేలుకొని లేచినప్పుడు తొల్లిటి మేను గలిగియుండును. మఱియును [illegible] లు పిల్లలు మానవులును, కంబములు నదులు రాలు ననుజేయము లెల్ల జడములగు చుండుటంజేసి జడములగుటలో వివేకము లేమిని వివేకసాధ్యము [illegible] నియును. గావున మేను ఆత్మ కాదు. ఇకను నిదుర [illegible] లు నింద్రియములు గలిగియున్ననుఁ దెలివి లేకపోవుటవలన నింద్రియములాత్మ యనుటకు వలనుపడదు. ఇదియునుంగాక [illegible] ఇంద్రియములాత్మ [illegible] ఇంద్రియమునకా యింద్రియమే యాత్మయా? [illegible] [illegible] ఏ [illegible] యింద్రియము [illegible] [illegible] [illegible] లేదు. [illegible] [illegible] గానిదగు ఆత్మకు నాశనము [illegible] నేను [illegible] యుచున్నాను. [illegible] [illegible] లేదు.

ఇట్లు ప్రాణములు కూడ నిత్యములు గావు గాన నవి యును నాత్మయ నుటకు దగియుండ లేదు. ఈయర్థమాకరమునయందుఁ జెప్పఁబడినది. "దేహేంద్రియాదేరాత్మత్వే కర్తృత్వం పర్యవస్యతి। ప్రపంచ [illegible] కర్తృత్వే కార్యా [illegible] [illegible] యది కర్తృత్వం [illegible] [illegible] [illegible] వ్యవస్థా కేన కల్ప్యతే। [illegible] కార్యతే। అతో [illegible] మనుష్యాణాం। అథ [illegible] నం [illegible] పరిత్ర [illegible] జ్యతే। [illegible] స్వతః [illegible] స్వత [illegible] వేదస్య [illegible] వ్యవహారో విలుప్యతే। సర్వం వ్యవహార [illegible] సాధయన్నపి। వి [illegible] సత్యం [illegible] వదతి కశ్చన। [illegible] [illegible] [illegible] మాన్యత్వం [illegible] కింఫలం। [illegible] [illegible] బాదినం క్వాపి [illegible]

న కర్తా మపి'' అనగా శరీరము ఇంద్రియములు ప్రాణములు మొదలగువానిలో నేదిగాని యాత్మయైనచోఁ బ్రపంచాంతర్భూతములగు వానికిఁ గర్తృత్వ ముండకతీరదు. ఇట్లు ప్రపంచమే కర్తయైనప్పుడు కార్యమిక నెద్దియని చెప్పఁబడును? ప్రపంచములోఁ గొంతభాగము కర్తయుఁ గొంతభాగము కార్యము గావచ్చుననియంటివేని నేయంశము ఏయంశమునకుఁ గర్తయగునను నేర్పాటు ఎవ్వనిచేఁ గల్పింపఁబడును? ఇట్లు చెప్పఁబడిన వ్యత్యాసమునుఁగూర్చి యాశంకయు నెవ్వనిచేఁ జేయఁబడును? గావున మాచే నిర్ణయింపఁబడిన తత్త్వమే యాత్మయని యొప్పుకొనవలయును. ఇక నెవ్వఁడేని శూన్యమే (ఏమియు లేమియే) యాత్మయనినచో నట్టివాని సిద్ధాంతము [illegible]యున్నది. ఎట్లనిన ఆత్మ ప్రపంచాంతర్భూతశూన్యమగుటచే శూన్యమైనదియా? లేక స్వరూపస్థితముగ శూన్యమైనదియా? స్వతస్సిద్ధముగ శూన్యమైనదనినచో స్వరూపశూన్యత్వమని తన శాస్త్రమునందు వ్రాయఁబడలేదు. ఇక దృశ్యజాతమెల్ల శూన్యమగుటచేఁ దదంతర్భూతమగు నాత్మయు శూన్యమే యగుననినఁ బ్రపంచవ్యవహారమే లోపించును. తాను ప్రాపంచిక వ్యవహారమును జేయుచు సకలము శూన్యమని యొకఁడు సాధింపుచున్నాడు. వేఱొకడు ప్రపంచము సత్యమని చెప్పుచున్నాడు. ఇంకొకడు శూన్యమని పలుకుచున్నాఁడు. నడచునప్పుడును కూర్చొనునప్పుడును వీరికి గతి సమానముగా యున్నది ఇట్లు వ్యవహారములో దూషణ లేనప్పుడు మాటభేదముచే నేమి లాభమున్నది! జగమెల్ల శూన్యమని సాధింపుమన్న బుద్ధిమంతుడు తనకుఁ బ్రతివాది నెచ్చటను [illegible] డయుటచే [illegible] డఁ బొందఁడు; అని చెప్పుటచేత నాత్మ మేను మొదలగువానికంటె వేరయినది యని సిద్ధము.

ఇకఁ బై యుక్తులచే [illegible] (…నిముసములుం[illegible]) జ్ఞాననే యాత్మ యనుగాక, [illegible] నిలచి [illegible] జ్ఞానమునకు [illegible], [illegible] వ్యవహారము [illegible] పోవుటంజేసి శ[illegible]ముచే [illegible] జ్ఞానము [illegible]; [illegible] రెండవ మూడవ [illegible]లు మాత్రము [illegible] పుటంజేసి [illegible] జ్ఞాన[illegible]ను; ఇ[illegible] [illegible] కాక [illegible]వుటవలన [illegible] మాటఁచే [illegible] వే[illegible] జ్ఞానములును గలుగ నేరవు. కావున [illegible]లుతఁ [illegible] వస్తువులు జ్ఞానమునకు [illegible]; పిమ్మట వా[illegible] [illegible] యను[illegible]; [illegible]వాతి వానియొక్క [illegible]కిల్లయు గలుగును. పిదప వానియొక్క [illegible]; [illegible] వానికి [illegible] మూత్ర(?)కు (ఉ[illegible] [illegible]నక. [illegible]) [illegible]మును ఈ మొదలగు లోపములచే జ్ఞానము జే వేరు వేరు [illegible]యును, వేర్వేరు [illegible]లు గలదియు, వేరు వేరు తావు

ల నుండునవియు, వేర్వేరు విషయములు గలవియు నగుచు క్షణికములై తమకు దామే వెలుంగు చుండును (స్ఫురించుచుండును)

ఇట్లు జ్ఞానములు క్షణికములయినచో స్మృతి యెట్లుకలుగునని పలుకవలదు. దొలుత ఘటాదికముయొక్క యనుభవము గలుగును. ఆయనుభవమును బట్టి సంస్కారము (సంస్కారమనగా నిచట స్మృతికి మూలమయి యనుభవమువలన బొడమెడు నాత్మయొక్క వృత్తివిశేషరూపమగు నొండొక గుణము) నాసంస్కారముద్వారా యుద్బోధయు (ఉద్బోధయనగా స్మరణ జనించుటకొఱకు సంస్కారమును వికాసిలఁజేయునది) ఇదియే సాదృశ్యమని చెప్పఁబడుచున్నది; యీయుద్బోధవలన స్మరణయు (స్మరణ యనగా నిదివరకుఁ దెలియఁబడియున్న వస్తువుయొక్క యనుభవమునకు లోబడిన సంస్కారమువలన జనించినట్టి యుద్బోధ గలిగించెడుదాని తోడ్పాటుచేఁ బొడమెడు నొండొక జ్ఞానము) స్మృతివలనఁ బ్రాపంచికవ్యవహారమును గలుగును. ఇదియెట్లనిన.

రూపము, వేదనము, సంస్కారము, సంజ్ఞానము, విజ్ఞానము నని జ్ఞానసంతతి యైదువిధములు. అందు స్థూలపదార్థములయందుఁ గానవచ్చెడు నలుపు తెలుపు పసుపు మొదలగునది రూపము., వేదనమనగా సుఖము దుఃఖము మోహము అనఁబడెడు సూక్ష్మముగఁ దెలియఁదగినది; ఈరూపవేదనములు రెండును వరుసగ బాహ్యేంద్రియములచేతను అంతఃకరణముచేతను గ్రహింపఁదగినవి. ఇక సంస్కారమనగా వాసనారూపమై స్మృతినిఁ గలిగించునది; సంజ్ఞానమనగా జాతి మొదలగువాని కలయిక లేక యెట్టి వికల్పములును లేనట్టి స్ఫురణము; విజ్ఞానమనగా జాతిమొదలగువాని కూడికతోఁ గూడిన ఇదియిట్టిదను ప్రకారసహితముగ ప్రకాశనము.

సంస్కారముగూడ క్షణికమగుటవలన స్మృతి యెట్లుసంభవించునని యానవలదు. కస్తూరియొక్క తావివలన వలువయుంబోలి తొలితొలి జ్ఞానముల సంస్కారములు పైపైజ్ఞానముల సంస్కారములయందు సంక్రమించుచుండును.

సంస్కారమొక గుణమగుటకుఁ దగియున్నది. అట్టిగుణము నంటిపెట్టి గుణముగల యొండొక స్థిరవస్తువు గలదని యొప్పుకొనవలయు ననవలదు; ఏల? యనిన, గుణమునకును గుణముగలదానికిని భేదముగలదా? లేక లేదా? బుద్ధిభిన్నమైనది యాకసపుంబువ్వును బోలి శూన్యమగునను నియమమువలన భేదము నెంచుటకు వలనుపడదు. ఇకను అనిత్యములగు బుద్ధిమొదలగువానితో భేదము లేమింజేసి యనిత్యత్వము ప్రసక్తించునుగాన గుణగుణులకు నభేదమనుటకును వీలులేదు. గాన బుద్ధియొక్క సంతతియే యాత్మయగును. అను నీక్షణికజ్ఞానాత్మవాదము సరిలేదు. ఏమనిన,

“జననానంతరంబాలో జనన్యాత్రసృత్యమాపి [illegible] । స్మృత్యాస్పదత్వ [illegible] స్య స్మరత్యేవేతి కల్ప్యతే। స్మృతి శ్చాను [illegible] [illegible]

తః ప్రాచీనయా భావ్య సనుభూత్యా కదాచన। సామానాధికరణ్యం చ తయోరాత్మ ద్వ్యద్భిరిష్యతాం। అతః ఆత్మా సదా స్థైర్య నిత్యో [illegible] కల్ప్యతాం।'' అనగా పుట్టినతర్వాత [illegible] [illegible] [illegible] పుచ్చుకొనుట మొదలగుపనిని [illegible] [illegible] కల్పింప [illegible] చున్నది. అట్టిస్మృతియు ననుభవములేక గలుగదు. ఆయనుభవము [illegible] పుట్టినపుడు [illegible]. కాన మును పటిపుట్టువునందలి [illegible] స్మృతి గాదగియున్నది. ఆయనుభూతి స్మృతులకు సామానాధికరణ్యము (రెండింటికిని సమానమగు నాధారము తే [illegible] యాశ్రయము గలిగియుండుట) [illegible] [illegible] నాశ్రయించుకొ నియుండుట [illegible] [illegible] [illegible] యుక్తమై నది యాత్మ, అది [illegible] గలదియు నిత్యమైనదియు నని యొ ప్పుకొనవలయును.

ఇదియునుగాక, జ్ఞాన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నవియును [illegible] వేరుపరచుకొనుట [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేత వేరుపరచుకొనను [illegible] [illegible] [illegible] జ్ఞానసంత [illegible] [illegible].

ఇక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యిది [illegible].

[illegible]

[illegible]

చుండుటంజేసి, యట్లనుటకు వీలులేదు. అది స్థిరముకానియెడల కడకు తేలవలసి వచ్చును. ఇకను బుద్ధిలో సంస్కృతముకానట్టి కడపటియందలి యేయదియాని వేరిలి తోఁ జూపఁబడుచు భాసిలుచున్న భాగము నిత్యముగామిదే వ్యాపింపఁ దగి యుండుటవలన [illegible]

[illegible]

గు బుద్ధిపరము. అట్టి బుద్ధికంటె నాత్మ సర్వాంతరమగుటచే గొప్పది. ఇట్లు బుద్ధికంటె నాత్మను పరమునగ దెలిసికొని యాత్మ నాత్మచేతనే నిలుపుకొనవలయునని శ్రుతివచనమును గలదు.

ఆ యాత్మ యణువుగాని సర్వగతగు పరిమాణముగలదిగాని కాదు. అణు [illegible] ప్రత్యక్షము కాకపోవలసి వచ్చు ను; [illegible] మహత్త్వము [illegible] ఇంద్రియ ములవలన [illegible] ప్రత్యక్షమును [illegible] మహత్త్వము లేమి [illegible] లేదనవలెను. [illegible] భావము [illegible] సంభవిం చును. ఇట్లు [illegible] నాత్మ ప్రత్యక్షము [illegible] కములు లేదు.

[illegible] ప్రత్యక్షము కాకపోవు [illegible] జీవాత్మ [illegible] ప్రత్యక్షము కాకపోయినను [illegible] ప్రత్యక్ష [illegible] పరిమాణ [illegible] ఎట్టి ప్రత్యక్షము [illegible] ప్రత్యక్షము [illegible] ములేదు. [illegible] ప్రత్యక్ష ము [illegible] మహత్త్వము లేమి చేత ప్రత్యక్షము కుటలేదు.

[illegible] పరిమాణము [illegible] [illegible] పరిమాణ [illegible] [illegible] నాత్మ [illegible] దున్నది.

[illegible] ఆత్మ [illegible] [illegible] [illegible] [illegible] మ [illegible] [illegible] స్థూల [illegible] ము [illegible] నాత్మ [illegible] [illegible] నాత్మ [illegible] (వ్యాప్తకము) [illegible]

[illegible] నాయాత్మ ప్రతి [illegible] ము [illegible] [illegible] దిని [illegible] [illegible] మూన ప్రత్యక్షమగునా? [illegible] దేహము [illegible] బుద్ధి [illegible] ములు [illegible] దియున్నది. జ్ఞానము [illegible] గుణములకు నాశ్రయ

భూతమైనది; ఇట్టి యాత్మకుఁ బదునారు పదార్థములయొక్క జ్ఞానము అనియ నవలదు. ఏమనిన, జ్ఞానములోనుగాఁగల గుణములకును నాత్మకును వేరుపాటుక లదా? లేదా? లేదంటివా? యనిత్యములును బరిచ్ఛిన్నములు నగుబుద్ధి మొదలగు వానికంటెఁ భిన్నము గాకపోవుటవలన నాత్మకు ననిత్యత్వము సంభవించును. విభుత్వమునకు భంగము గూడ ప్రసక్తించును.

ఇకను వేరుపాటు కలదంటివా? జ్ఞానాదిగుణములకు నాత్మకు భేదముం [illegible] సంబంధము సంభ [illegible] జ్ఞానాది [illegible] వా [illegible] లేదు గాన నాత్మ [illegible] వచ్చును.

ఇకను [illegible] భిన్నము [illegible] విభు [illegible] లేదు. [illegible] ప్రతిదే [illegible] భిన్నము [illegible] వ్యాపక [illegible] వ్యాపకత్వ [illegible] వస్తువు [illegible] నాత్మకును సంబంధము [illegible] నాత్మ [illegible] వ్యాపకత్వమునకు భంగము ప్ర [illegible] నాత్మ [illegible] సుఖము [illegible] నాత్మ [illegible] సుఖదుఃఖానుభవము [illegible]!

అయ్యో! [illegible] సుఖదుఃఖా [illegible] లేదంటివా [illegible] లేదు.

[illegible] నాత్మయొక్క [illegible] సుఖదుఃఖా [illegible] యదృష్టము [illegible] నాత్మకు లేదని [illegible] లేదు [illegible] లేదు. అదృష్టము [illegible] అదృష్ట [illegible] లేదనవలదు; ఆత్మల

న్నిటి సంబంధముచే జనించిన కర్మ, యొక యాత్మకేగాని వేరొకదానికి లేదను నియమము అసంభవము; సుఖదుఃఖాదుల యనుభవమునకు సాంకర్యముగూడఁ గలుగును.

ఇది యట్లుండఁగా నాత్మలన్నియు వ్యాపకములైనచో నుత్క్రమణము గమనము మొదలగునవి యుపపన్నములుగావు. భోగసాధనమగు సూక్ష్మదేహము బ్రహ్మజ్ఞానము గలుగుదనుక నుండునది గాన దీనిసంబంధములగు నుత్క్రమణము గమనము మొదలగునవియే యాలింగశరీరమును బట్టి యాత్మలకు నుపచరింపఁబడుచున్నవని యనవలదు. "తమేవోత్క్రామన్తం ప్రాణో అనూత్క్రామతి" అను మొదలగు శ్రుతి తొలుత నాత్మయొక్క గమనమును తరువాత ప్రాణశబ్దముచే నుపలక్షింపఁబడుచున్న సూక్ష్మదేహముయొక్క గమనమునుఁ జెప్పుచున్నది. దీనికి నిరోధమగును గాన మేనుయొక్క రాకపోకలుగూడ నాత్మయం దుపచరింపఁబడుచున్నవనుట యుక్తము. సర్వత్ర రాకపోకడలు శ్రుతియందుఁ జెప్పబడినవిగాని కేవలము జడమగు సూక్ష్మదేహమునకుఁ జెప్పఁబడలేదు. గావుననే "ద్వావిమౌ పురుషౌ లోకే సూర్యమండలభేదినౌ పరివ్రాడ్యోగయుక్తశ్చ రణేచాభిముఖో హతః" అనుటచే నాత్మయే సూర్యమండలమును భేదించుకొని పోవుచున్నదనుట సరిపడియున్నది.

ఇకను వేరొక ప్రదేశమునందలి భోగ్యపదార్థముల యనుభవముయొక్క నియమము పరమేశ్వరునియొక్క నియతినగు శక్తిసామర్థ్యములవలనఁ గలుగుచున్నదని ముందుఁ గడు నేర్పుతో నుపపాదింపఁగలము.

నేను అని యాత్మమానసమునకు ప్రత్యక్షమగుచున్నదని యిద్ది చెప్పఁబడినదో యది గడుతుచ్ఛము. మనస్సునకుఁ బ్రత్యక్షమగుట యనగా మనస్సునను జనించెడు జ్ఞానమునకు గోచరమగుట; నేను అనితో పట్టుట మానసికమగు జ్ఞానమని చెప్పఁదగియున్నది. అట్లుగాకా దానికంటె భిన్నమగుచు దానికి గోచరమగుట గన్పట్టక పోవుటం జేసి దానికంటె భిన్నము కాకపోవుచుండెను నిత్యము కాకపోవుటయు నపసిద్ధాంతదోషము నగును.

ఇంతియకాక, ఆత్మ, నేననియెడు జ్ఞానమునకు గోచరమగుచుండఁగా జ్ఞానము కేవలమాత్మను మాత్రము ప్రకాశింపఁజేయునదియని యొప్పుకొనఁబడుటం జేసి ఇట్లు కడవలోనగు వాని యొలుకలుగూడ దానియందుమాత్రము నిలచియుండుట వలనను గావుననే యితర విషయములయందును వేరవాని స్వరూపములయందును గ్రుడ్డివానిం బోలియుండుటవలనను, నొండొంటికి భిన్నములై యొండొంటి నెఱుంగజాలనివియునగు జ్ఞానములకు నొకదానినొకటికి వేఱుపాటగును; ఇట్లు భిన్నములై వ్యవసాయ (నిశ్చయ) రూపములగు వానికి లోపల ననుసంధించుట చేత ననువ్యవసాయరూపమగు నభేదమును గలుగదు. కడవవఱువున నాత్మయు బాహ్యపదార్థములలోఁ జేరుటచేత గ్రహించునది కాదు. జ్ఞానమునకు నెయ్యది

విషయము (గోచరము) అగునో యదియెల్ల నచేతనమగునను నియమముకదా! కడవ మొదలగు బాహ్యపదార్థములు బాహ్యేంద్రియములవలనఁ గలుగు జ్ఞానమునకు విషయములగుటంజేసి యివియచేతనములయ్యె నాత్మయో యింద్రియములకు గోచరముగాక మానసికజ్ఞానమునకు మాత్రము విషయమగుటచేత జడముకాదుగానఁ జెప్పఁబడిన దోషము లేదనిన మనోజన్య జ్ఞానమునకు మాత్రము విషయములైన సుఖదుఃఖాదులును స్మరింపఁబడెడు ఘటాదులును జడములగునట్లు ఆత్మయునట్టిదయగుటచే జడముకాకతీరదు. కడవవడువున జడమగునది యొకప్పుడును సమవాయము (నిత్యములగు ద్రవ్యములు మొదలగువానియందు జాతి మొదలగువాని సంబంధవిశేషము) చేత జ్ఞానమునొందుటకు నధికరణముకాదను నియముగానఁ బూర్వోక్తములగు బదియారు పదార్థములయొక్క తత్త్వమునెఱుంగుటవలన మోక్షములభించుట దేనికగునో మేమెఱుంగము.

మఱియు నాత్మ, జడమని యొప్పుకొనినను సాంఖ్యులు జెప్పినతీరున ననిత్యమగుట మిథ్యాభూతము నగుటయు ననుదోషములు విడువవు.

ఇదియునుంగాక యాత్మను గూర్చి మానసికమగు జ్ఞానమే సరిపడియుండ లేదు; మనస్సు, అణువగుటచే నిరంశమయినది. ఆత్మవ్యాపకమగుటచే నిరవయవమైనది. ఇట్లు నిరవయవములగు నీరెండిటికిని సంయోగమే సంభవింపదు. సంయోగమనునది వ్యాపింపఁదగిన వానియందు వర్తింపదను నియమము. కాగా నాత్మకును మనస్సునకును సంగము సంభవింపక పోవుటచేత జనింపఁదగిన జ్ఞానము లేమిఁజేసి నేననియెడు నాత్మఖ్యాతియే గలుగదు. ఇట్లు మనస్సునకును ఇంద్రియములకును సంయోగముగూడ సంభవింపదు. ఏమనిన, సంయోగము రెండిటియందు నిలచును. మనస్సు నిరంశమైనది. బాహ్యప్రత్యక్షమునందును, ఇంద్రియములకుఁ బదార్థములకును సన్నికర్షము సరిపడియుండలేదు. పదార్థములయొక్క యవయవములకు నింద్రియముల యవయవములు గలదానికని, ఇంద్రియముల యవయవములకు నర్థముల యవయవములుగల దానికని, అర్థముల యవయవములతో నింద్రియముల యవయవములు గలవానికిని, ఇంద్రియముల యవయవములతో నర్థముల యవయవములు గలదానికినిగదా సంబంధము. ఇట్టి సంబంధము సంభవింపదు. ఎందుచేతననిన; ఇంద్రియమనునది యవయవములతోఁ గూడియున్నదా! లేనిదయా! అవయవములతోఁ గూడియుండెనేని నాయింద్రియావయవము సావయవమా! (అవయవములతో గూడినదియా?) లేక నిరవయవమా? (అవయవములతోఁ గూడకయున్నదా?) ఆయింద్రియావయవముయొక్క యవయవముగూడ నవయవములతో గూడియుండినచో ననవస్థ ప్రసక్తించును; అవయవము అవయవములు గలిగియుండెనేని [illegible] యగుటంజేసి యవయవికి నవయవికి (అవయవము గలదానికి [illegible] ముగలదానికి) సంయోగము సంభవింపదు. ఇట్లు పదార్థముయొక్క యవయవమునకుఁగూడ నింద్రియముతో సంబంధము సంభవింపదు. పదార్థముయొక్క

యవయవముగూడ సవయవముతోఁ గూడియున్నదగుటచేత సవయవియగుటంజేసి యవయవ విశిష్టములగు రెండిటికిని సంబంధముండదు. గాన నింద్రియములయు నింద్రియగోచరములగు బదార్థములయు సవయవములు నిరవయవములు (అవయవములేనివి) ముందు ముందుంచునవి జైమైనుండు వానింగూర్చి యవయవులు (అవయవములుగలవి) అగుటచేత నిరవయవములనియే యొప్పుకొనఁదగియున్నవి. అట్లుకాగా నిరవయవములగు రెండిటికిని సంయోగము పయోగింపదు. సంయోగము వ్యాపింపఁదగిన వృత్తిగాదు అను నియమముచే నేకదేశవర్తి (ఒకపట్టుననుండునది) యగును; నిరవయవములకు దేశముయొక్కయు కాలముయొక్కయు నేర్పాటుండదు. గాన నింద్రియము సావయవము కాదు.

ఇక నిరవయవము గూడఁగాదు. ఏమనిన సవయవములకు సంయోగమునుఁ జెప్పుటకు శక్యముకాదు. చక్షురాదికమగు నింద్రియము తనగోళకమును విడచి పదార్థముండు తావునకు వెళ్లునా? లేక పదార్థమే గోళకము తావునకు వచ్చునా? ఇంద్రియము గోళకమును విడచివెళ్లెనేని గుడ్డితనము చెముడు మొదలగునవి సంభవించును మఱియు నాయా గోళకములకు వేదనయుఁ గలుగును. గాన మొదటిపక్షము సరిపడదు. ఇక రెండవపక్షముగూడ సరిపడియుండలేదు. ఏమనిన; అరుంధతియు ధ్రువమండలము మొదలగునవి ఏడులక్షల యోజనముల దూరమునుండి నిముషమాత్రములో గోళకము పట్టునకు వచ్చి మఱల నతిశీఘ్రముగఁ దమతమ నెలవులకుఁ బోవుచుండుననుట యేవారియొక్క యనుభవమునకును గడువిరుద్ధము; ఆధ్రువమండలము మొదలగునవి తమతమ నెలవులయందే యున్నవి. గాన నింద్రియములవలనఁ గలిగెడు జ్ఞానము ప్రత్యక్షమనునది సరిపడియుండలేదు. గాన నీప్రత్యక్షమే మూలముగఁ గలయనుమాన ప్రమాణము మొదలగునదియుంగూడ మింటిపువ్వు వంటిదనియే తెలియఁదగియున్నది. ఇట్లు చెప్పబడిన గ్రంథసందర్భముచేత నీశ్వరునియొక్క సిద్ధియు దవ్వులనె తొలగింపఁబడినది. ఈశ్వరుఁడుఁగలఁడని సాధింపఁదగిన ప్రమాణమెద్దియును లేదు. ఒకప్పుడనుమాన ప్రమాణమీశ్వరసిద్ధిని సాధించునదియైనను వ్యాప్తిజ్ఞానమును నపేక్షించియుండునదగాన ననుమితి, సంభవింపదు. ఆయనుమితియొక్క స్వరూపమును దెలిసికొనుటకు శక్యముకాదు. ఏమనిన; లక్షణమునుఁబట్టికదా వ్యాప్తియొక్క స్వరూపము తెలిసికొనఁదగియున్నది. లక్షణమున్నతో కలిగియున్న హేతువు సాధారణమగునట్లు చెప్పఁబడెనేని వ్యాప్తియొక్క జ్ఞానమేకలుగదు. కావున నన్నిటికి సాధారణముగ నుండఁదగిన హేతువు గలుగునట్లు లక్షణము చెప్పఁదగియున్నది. అట్లుకాగా లక్షణమునుఁ జెప్పుటకుముందు నుద్దేశించుతఱిని తగినట్టి హేతువుయొక్కయుఁ దగనియున్న హేతువుయొక్కయు నేర్పాటును దెలియుట లేక గాని తగిన హేతువు గలుగునట్లు తగినలక్షణమును జెప్పుట, లక్ష్యముయొక్క జ్ఞానము లేమింజేసి కుదురదు. లక్ష్యముయొక్క జ్ఞానము

దేనిచేఁ గలుగునని యోచింపగా లక్షణముచేఁ గలుగునని చెప్పవలయును. లక్షణమును దెలిసికొనుటకొఱకు లక్ష్యముయొక్క జ్ఞానము అపేక్షింపఁబడుచున్నది. లక్షణముయొక్క ప్రయోజనము ఇతరములను మఱలిపోవుటయే లక్ష్యముయొక్క జ్ఞానమే యగును గాన సుత్తైముందా కాయముందా? యనునట్లు అన్యోన్యాశ్రయదోషము ప్రసక్తించును. అందునుగూర్చియు వేరొకలక్షణమును జెప్పినచో చక్రకదోషముపుట్టును. గాన వ్యాప్తిజ్ఞానము లేమింజేసి యనుమితి సంభవింపదు.

అయ్యా! వంటయింటియందుఁ బొగయు నగ్నియు నొకచోఁగలసి యుండుట సారెసారెకును గన్పట్టుటచేత వ్యాప్తియొక్క గ్రహణమువలన ననుమితి సంభవించుచున్నదే యనిన నొకదానిని సంబంధించియున్న జ్ఞానము తక్కినదానిని సంబంధించియున్న దానిని స్మరింపఁజేయునదియగునను న్యాయముచేతఁ బొగను సంబంధించియున్న జ్ఞానమువలన నగ్నిని సంబంధించియున్న స్మరణమే నీవు చెప్పినతీరునఁ దొలుత వంటయింటియందు నెచ్చోఁ బొగయున్నదో యచ్చోట నగ్నియున్నదని సారెకును వ్యాప్తియొక్క గ్రహణము తొలుతం గలుగునట్లుగ లెస్సగ ననుభవింపఁబడుటవలన నది యనుమితి కాదు. అనుమితియేయైనచో స్మరించుచున్నాననుఁ బ్రతీతి గలుగకపోవును. అనుమితిఁ జేయుచున్నానను వ్యవహారముగలదని యనవలదు. అట్టి వ్యవహారము నైయాయికులకే గాని సర్వసాధారణముగఁ బామరులకుఁ బక్షధర్మత్వము లింగము పరామర్శ మొదలగువానియొక్క జ్ఞానము లేదు గాన ననుమితిఁ జేయుచున్నానను వ్యవహారము లేదు.

హేతువు స్మరణరూపమయినదని యుల్లేఖానుభవము గలదను సిద్ధమైయుండుటంజేసి యింకే కొంకును లేదు. కావున వ్యాప్తియొక్క జ్ఞానము లేమింజేసి యనుమితి యనునది లేదు.

మఱియును బ్రపంచరూపమగు కార్యమును బట్టికదా దీనిని సృజించినవాఁడు సర్వజ్ఞుఁడగు వాఁడొకఁ డుండవలయు నట్టికారణభూతుఁడగు నీశ్వరుఁడు గలఁడని యనుమింపవలయును. ఈయీశ్వర సిద్ధియనునది యెట్టిది? చేయువానియొక్క వ్యాపారమా! లేక తెలుపుదానియొక్క వ్యాపారమా? నిత్యముగ సిద్ధించియున్న పరమేశ్వరుని విషయమయి చేయుదానియొక్క (కారకముయొక్క) వ్యాపారము సంభవింపదు; తెంపులేని స్వప్రకాశముగల పరమేశ్వరుని విషయమయి దేశము కాలము మొదలగువానితోఁగలసి పరిచ్ఛిన్నమగు (తెంపుగలదిమగు) నంతఃకరణముయొక్క వ్యాపారరూపమగు ననుమానముచేత జ్ఞాపకముయొక్క (తెలుపుదానియొక్క) వ్యాపారము సంభవింపదు.

మఱియును తెంపుగల యుల్లముయొక్క తెలివిచేఁ దెలియఁదగినవాఁడగుటవలన నీశ్వరుఁడు ఘటాదికమువలెనే జడుఁడు గాఁగలసి వచ్చును. ఇదియునట్లుండ ననుమానమునుఁ బొడమఁజేయునదియే మొదట లేదు. అనుమానించువాఁ

యుండునపుడుగదా, యనుమానము బాధము? నేను అనియనుమాత (అనుమానించువాఁడు) సుప్రసిద్ధుఁడై యున్నవాఁడని యనఁగలదు. నేననియెడి యీప్రతీతి మనస్సంబంధమగు జ్ఞానమే యగుటచేతఁ దానికి వేరుగ దానికి గోచరమగునది గన్పట్టుటలేదు. మానసిక జ్ఞానమునకును నేననియెడు ప్రతీతికిని భేదములేనందున శబ్దము బుద్ధి కర్మ అను నివిమూఁడు క్షణములు పుట్టుచు నుండునవిగాన ననిత్యములు గావలసివచ్చును. ఇది ఘటమను మొదలగు జ్ఞానము గల్గునపుడును సుషుప్తికిఁ బూర్వమునందును నవియుండవు- కనుక అనుమాత (అనుమానించువాఁడు) బుద్ధి మొదలగు గుణములయొక్క లింగములచేత (గుర్తులచేత) ననుమేయించునని యనవలదు; అనుమాతయే (అనుమానించువాఁడు) ప్రసిద్ధుఁడై లేకపోవుటవలన దేనిచే ననుమేయించునో యెఱుంగము; అనుమాత, పరాధీనమగు ప్రకాశము గలవాఁడా? లేక స్వప్రకాశుఁడా? (తనకుఁ దానె వెలుగొందు చున్నవాఁడా?) పరాధీనమగుఁ బ్రకాశము గలవాఁడైనచోఁ గడవతో సమానమగు యోగక్షేమము గలవాఁడగుటచేత ననుమాత (అనుమానించువాఁడు) కాకపోవలసివచ్చును గానఁ బరాధీనప్రకాశుఁ డనుటకు వీలులేదు. ఇకను స్వప్రకాశుఁ డనుటకును వీలులేదు. స్వప్రకాశుఁడగునపుడు, సూర్యుఁడు మొదలగువాని ప్రకాశమువంటి జడమగు స్వప్రకాశము గలవాఁడా? లేక సూర్యాదులను బ్రకాశింపఁజేయు స్వతంత్రమగు చిద్రూప ప్రకాశము గలవాఁడా? అచేతనమగు బ్రకాశము గలవాఁ డయ్యేనేని మరల ఘట్టకుటీ ప్రభాతన్యాయమున (సుంకము పుచ్చుకొనుటకుగాను నాలుగుత్రోవలు గలసినచోటను గట్టినపాకను దప్పించుకొనుటకు రేయినంతయు వేరుత్రోవలం దిరిగితిరిగి తరువాత యగుసరికి దుడుకు నాసుంకపు పాకకడకుఁ జేరునట్లు) పరాధీనప్రకాశుఁడే కావలసివచ్చును.

ఇకను చిద్రూపమగుఁ బ్రకాశము గలవాఁడనిన నపసిద్ధాంతమగును. చిద్రూపమగు ప్రకాశము గుణవిశిష్టమగు (గుణముగల) పదార్థమగుటచేత నాత్మ ద్రవ్యరూపమగుఁ బదార్థమని యొప్పుకొనుటవలన రెండవపక్షముగాఁడ సరిపడి యుండలేదు.

‘ఓయి! ఆత్మ, చిత్ప్రకాశమునకుఁ వేరయినదియయ్యుఁ జిత్తుయొక్క ధర్మముతోఁ గూడియున్నదని యొప్పుకొనుటవలన జడముకాద’నీవు, గడవ మొదలగునదియుంబోలె చిత్తుకంటెఁ వేఱయగునది సమవాయముచేతఁ జిత్తుయొక్క ధర్మము లేనిదియగునను నియమమువలన నట్లనుటకు వీలులేదు. అట్లయ్యునుఁ బరిచ్ఛిన్నమగు (తెంపుగలదియగు) నంతఃకరణముయొక్క వ్యాపారరూపమగునను మితి జ్ఞానమునకు విషయమగునది జడమగునను నియమమువలనను శాస్త్రములచేఁ జెప్పబడిన దూషణము గలదగుటవలననుఁ బ్రమాత స్వతంత్రచిద్రూపుఁ డనుట యుపపన్నము కాదు.

ఈ నైయాయికమత నిరసనమువలన వైశేషికమతముకూడ నిరసింపఁబడి నదని తెలియునది.

ఇది శ్రీ శ్రీ వత్సనగోత్రపవిత్ర నన్నయ భట్టారకపుత్ర శ్రీ చింతామణికవి నారాయణ యజ్వకృత శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంతచింతామణియందలి నైయాయిక మతనిరసనము.

శ్రీ చింతామణి కవివిరచిత శ్రీమదాంధ్ర వేదాంతసిద్ధాంత చింతామణియందు నైయాయికైకదేశి వైశేషికమతనిరాసము.

వైశేషికులు పదార్థము లేడని చెప్పుచున్నారు. ఈసప్తపదార్థ వాదిమతముకూడ షోడశపదార్థ వాదిమతమును ఖండించిన తీరుననే ఖండింపఁబడినది. అందు విశేష మేమన్నను.

ద్రవ్యమనఁగా గుణములకు నాశ్రయమైనది. గుణములకు నాశ్రయమగుట యనఁగా గుణములయొక్క యత్యంతాభావమునకు (ఏమాము లేకపోవుటకు) నాధారముకాకపోవుట. కాగా, నాద్యక్షణ ఘటమునందు నవ్యాప్తి లేదని యని వైశేషికులు పలుకుచున్నారు. ఇదిసరికాదు. రూపముగూడ సంఖ్యారూపము గు (లెక్క-యనఁబడు) గుణమునకు నాశ్రయమైయున్నది. నలుపుకంటెఁ దెలుపు వేరు. ఇట్లు నలుపు తెలుపు మొదలగునవి పృథక్త్వరూపమగు (వేరుపాటను) గుణమునకు నాశ్రయమైయున్నవి. గాన లక్షణము- అతివ్యాప్తమైనది. (వ్యభిచరించినది- లేక- ఇంకొకదానియందుఁబట్టినది.)

రూపము మొదలగుదానియందలి లెక్క, వేరుపాటు, మొదలగునది (సంఖ్యాపృథక్త్వాదికము) ఒక యాశ్రయమునందు (ఆధారమునందు) గూడి యుండుటయను సంబంధముచేత ద్రవ్యమునందే నిలచియున్నదని యనవలదు. అట్లు ప్రమాణము లేకపోవుటవలన వైపరీత్యమేల కాకూడదు. (సంఖ్యాపృథక్త్వాదికము రూపాదికమునందేల యుండఁగూడదు) గుణమునందు గుణము నొప్పుకొనకపోవుటవలన వెరొకతీరున సరిపడకపోవుటయు ప్రమాణమని పలుకవలదు. లక్షణమునుబట్టి లక్ష్యముయొక్క జ్ఞానముగలుగగా నిది ద్రవ్యము. ఇదిగుణము. అను విభాగము. (ఏర్పాటు) గలుగును; అంతకుముందు రూపము గుణము అను నిర్ణయమే లేదు. ఇట్లు ద్రవ్యగుణముల స్వరూపజ్ఞానము లేనప్పుడు గుణమునందు గుణమునంగీకరింపక పోవుటవలనను ప్రయోగమెట్లు సరిపడును? గుణద్రవ్యముల విభాగమునకు ముందే వాని స్వరూపము తెలియఁబడెనేని లక్షణమును జెప్పుట నిరర్థకమే యగును; లక్షణమునకుఁగల ప్రయోజనము పదార్థములను దెలిసికొనుటయే యని పలుకవలదు. ముందుగ నుద్దేశించునప్పుడే పదార్థములయొక్క స్వరూపజ్ఞానము చెప్పఁబడినది. అట్లుగానిచో పదార్థములయొక్క

స్వరూపజ్ఞానములేక వానియొక్క విభాగజ్ఞానము సంభవింపదు. స్వరూపజ్ఞాన విభాగజ్ఞానముల కొండొంటికి నపేక్షగలిగినచో నన్యోన్యాశ్రయదోషము ప్రసక్తించును. మఱియు నొకకడనయందే రెండురూపములను ప్రతీతిగలుగును. అప్పుడు రెండను లెక్క, ఒకకడవ రెండుకడవలుగాదు గాన ఘటమునందున్నది కాదు. గాన రెండను లెక్క రూపమును బొందినదియేయగుచుఁ దోపట్టును. కనుక ద్రవ్యము గుణాశ్రయమని చెప్పిన లక్షణము రూపము మొదలగువానియందు నతివ్యాప్తమైనది.

ఈ చెప్పుటచేత రూపము మొదలగునవి, సంఖ్యయు పృథక్త్వము- (లెక్క వేరుపాటు) మొదలగు గుణములకు సమవాయి కారణములగుటవలన "సమవాయి కారణము ద్రవ్యము" అనునదియును నిరసింపఁబడినది; రూపము మొదలగు వానియందు సంఖ్యమొదలగునవి స్వరూప సంబంధముచేతఁ దోపట్టుచున్నవని పలుకవలదు. సమవాయమునకుఁ బ్రమాణము లేమింజేసి యదిముందు నిరాకరింపఁబడుటవలన ద్రవ్యగుణములకుఁ గూడస్వరూప సంబంధమేయగుగాక-

పోనిందు ద్రవ్యత్వమనగా జాతియని నుడివుదురేని జాతిగలిగియున్నదనుటకుఁ బ్రమాణము లేమింజేసి యట్లనుటకును వీలులేదు.

ద్రవ్యము గుణము కర్మయను వీనియందు ద్రవ్యత్వము గుణత్వము కర్మత్వమునను ధర్మములులేకగాని యనుసరించియున్న యాకృతియొక్క ప్రతీతిబోదుగాన నిది ద్రవ్యము- అని ద్రవ్యములయందు ననుసరించియున్న యాకారము యొక్క ప్రతీతియే ప్రమాణమగును; ద్రవ్యత్వాదికమగు ధర్మము కొఱవడుటవలన జాతియేయగునని నొక్కఁదగదు- క్లిష్టి యనునది యొకపదముచేతఁ బైకొనఁబడియుండుటచేతఁ ననుసరించి వచ్చినవ్యవహారముపపన్నమగుచుండగా నది వేఱొండుతీరున నుపపన్నముకాదని జాతిని కల్పించుట యుక్తముకాదు.

మఱియును సంయోగత్వమునకు నవచ్ఛేదకము వ్యావర్తక విశేషణము లేని యేకదేశము అగుటచేగాని, విభాగత్వమునకు నవచ్ఛేదకమగుటచేగాని, కార్యత్వమునకు నవచ్ఛేదకమగుటచేఁగాని, ప్రతిబంధింపఁదగినదానికిని ప్రతిబంధకమునకు నవచ్ఛేదకమగుటచేఁగాని జాతి సిద్ధింపుచున్నదని యనవలదు. అవచ్ఛేదకమగుటను వ్యావర్తకమగు విశేషణమగుటనుగ నొండొకధర్మము నొప్పుకొనకతీరదు. జాతికిని వ్యక్తికిని సమవాయసంబంధము చెప్పఁబడియుండుటంజేసియు సమవాయము మింటిపువ్వువంటిదని చెప్పఁబోవుచుండుటవలనను నిచ్చో గూడ సంయోగము మొదలగువానియందు నొకపదముచేఁ బైకొనఁబడియుండుట గన్పట్టుచుండుటవలనను నదిజాతికాదు. గాన ద్రవ్యస్వరూపమును నిరూపించుట సరిపడియుండలేదు. కనుకనే ద్రవ్యకర్మలకు వేరగుచుండగా జాతిగలదగుట గుణమనుటయు యుక్తముకాదు. ద్రవ్యముయొక్క స్వరూపము తెలసికొనుటకు శక్యముకాదు. దానికంటె వేరగుటయు నెఱుంగుటకు శక్యముకాదు.

ఇంతియకాక, వేరుపాటుయొక్క స్వరూపముగూడఁ దెలియనలవి కాదని మాధ్వసిద్ధాంత భంగమునందు ముందుగడు నేర్పుగఁ బ్రతిపాదింపఁగలము. కావున నే కన్మకంటె వేరగుటయుఁ దెలియనలవి కాదు. కనుక నిట్టి లక్షణమునుబట్టి గుణముయొక్క స్వరూపము నెఱుంగుటకు శక్యముకాదు.

ఇక నీకర్మత్వమన నేమి? ఉత్క్షేపణము ఆకుంచనము మొదలుగ నైదువిధములనుట యుక్తముకాదు. ఈపరి దృశ్యమాన మగునదియెల్ల జడమను నర్థముగల "ఇదగ్ం సర్వమవస్తుజడం" అను మొదలగు శ్రుతిచేత "క్రియత ఇతి కర్మ" అను వ్యుత్పత్తిచేత సమస్తప్రపంచమును గర్మయే యగును. గానఁ గర్మ యైదు విధములుగలదియను నియమము యుక్తముకాదు. కర్మత్వము జాతియనిన జాతి నిరసింపఁబడినది.

ఇకను సామాన్యము నిత్యమయి యెక్కింటిని గతమగునది యనుట సరి కాదు. అట్లైని సమవాయమునందుఁగూడ నతివ్యాప్తియగును; నిత్యమగుచుండి యెక్కింటి ననుసరించి యుండుటయను నదియును సమవాయ సంబంధముచేత విద్యమానమగుటయును లేదు. సమవాయ సంబంధము ముందు నిరసింపఁ బడఁగలదు.

ఇకను విశేషమనునది నిత్యద్రవ్యములకు నొండొంటికిని వ్యావర్తకమగుటకయి యంగీకరింపఁబడినదికదా! యప్పుడు తనకు వ్యావర్తకము తానేయైనచో నాత్మాశ్రయదోషమగును. వేరొకదాని నపేక్షించినచో ననోన్యాశ్రయ దోషము పట్టును. మఱియు నిత్యద్రవ్యములు స్వతస్సిద్ధముగనే వ్యావర్తకములు. గాన వానికి వేరొక వ్యావర్తకముయొక్క యపేక్ష లేదు గనుక విశేషమునకు సిద్ధి లేదు.

ఇకను "కడవ నల్లనిదియను విశిష్టమగుబుద్ధి, సమవాయము గలిగియుండుటయందుఁ బ్రమాణము కాదు- విశేషణ విశేష్యముల సంబంధము విషయముగల దానియందు విశిష్టమగు బుద్ధియగుటం జేసి, దండముగలవాఁడు. అనుబుద్ధివలెనే, అను ననుమానముచేత లాఘవముగ (క్లుప్తముగ) సమవాయ మొకటియని సిద్ధించినది." అనిచెప్పుటకు వీలు లేదు. సమవాయమొక్కటియే యైనచో స్పర్శసమవాయమును రూపసమవాయము నొకటియె గాన గాలియందు రూపము గలిగియుంట ప్రతీయమానము గావలయును. "గాలికి రూపము లేదు గాన రూపము గలిగియుండుట ప్రతీయమానము కాదు" అని యనవలదు. గాలికి రూపము లేనిచో సంబంధము గలవానిలోఁ జేరకపోవుటంజేసి సంబంధమే యుండదు. గాలియందు రూపమునుబట్టి నిరూపింపఁదగిన సమవాయము లేదనినచో రూపసమవాయమునకును స్పర్శసమవాయమునకు వేరుపాటు గలుగుటవలన లాఘవముగ (క్లుప్తముగ) సమవాయ మొక్కటియని సిద్ధించినదని చెప్పఁబడినదానికిని వ్యాఘాతము కలుగును. మఱియు నపసిద్ధాంతము నగును; లాఘవబాధ ముక

దా సమవాయమొప్పుకోనఁబడెనది? పైనిఁజెప్పినతీరున నదిపలు తెఱంగు లయినచో లాఘవమనునది యెక్కడనున్నది? మీఁదిమిక్కిలి మఱియుం గౌరవమేయగుచున్నది. ఎట్లనిన, వేరుపదార్థముగ నొప్పుకోనఁబడిన సమవాయముకడన మొదలగు వానియందు నెట్టిసంబంధముతో వర్తించుచున్నదను నాకాంక్షయందు రెండుద్రవ్యములకుంబోలి సంయోగ సంబంధముయొక్క నియమముగలన సంబంధమునకును సంబంధముకలదానికని సంయోగములేదు. సమవాయమునకు వేఱొండుసమవాయము లేమింజేసి సమవాయముగూడ లేదు. సమవాయమునకు నింకొక సమవాయముగలదని యొప్పుకొనినచో ననవస్థ సంభవించును. ఇక గత్యంతరము లేమింజేసి స్వరూప సంబంధమే యంగీకరింపఁ దగియున్నది.

అట్లు కాగా రెండు ధర్ములను (ధర్మములుగలవానిని) కల్పించుట మిగుల గౌరవమగును.

ఓయి! యొకకడవయందుఁ గన్పట్టుచున్న రూపము మొదలగువానికిని ఘటత్వములోనగు పెక్కు జాతులకును స్వరూపసంబంధమునుఁ గల్పించినయెడల గౌరవముగలన లాఘవముగ సమవాయమొక్కటియు యారూపదార్థములయందున్నదని యనవలదు. వానియందున్న రూపమును గ్రహించెడు నయనేంద్రియము చేత వానియందలి గంధముగూడ గ్రహింపఁబడవలయును. సమవాయమొక్కటియగుటచేత రూపసమవాయమునకు వేఱుగాని గంధసమవాయము నేత్రప్రదేశమునందున్నదికదా? "రూపమునందుఁ గ్రమ్మియున్న సమవాయము వేఱు గంధమునందుఁ గ్రమ్మియున్న సమవాయము వేఱు" అనినచో నురలఁబూనిన్యక్తి యగు ఘట్టకుటీప్రభాతన్యాయముపట్టును; కనుక స్వరూపసంబంధమే లాఘవమువలన నొప్పుకొనఁదగియున్నది. గౌరవమువలన సమవాయ మంగీకరింపఁదగదు.

ఇంతియకాక పూర్వోక్తానుమానమునందు, విశిష్టమగు బుద్ధియగుటచేసి యనుహేతువుయొక్క స్వరూపముగూడఁ దెలిసికొనుటకు నలవిగాకయున్నది. విశిష్టత్వమనునది విశేషణముకంటెను విశేష్యముకంటెను విశేషణవిశేష్యముల సంబంధముకంటెను భిన్నముకానిదియా? భిన్నమైనదియా? భిన్నమయినచో "దండముగలవానిని (బడియచేతఁగలవానిని) దోడతెమ్ము" అనుమొదలగుపట్ల దండముగలవానికంటె భిన్నుఁడగుటచే వేఱొకనినిఁ దోడితెచ్చుట ప్రసక్తించును. కాన భిన్నమనుటకు వీలులేదు. ఇకను భిన్నముకానిచో నాయాస్వరూపములకంటె (ఆయావస్తువుల స్వరూపములకంటె) వేఱుగామింజేసి విశేషణము మొదలగువానియందుఁ బ్రత్యేకముగ విశిష్టమగుబుద్ధియగును. విశిష్టత్వము సమిష్టియందున్నదనుటకును వీలులేదు. అదియేనైన ప్రత్యేకమగునని యాత్మాశ్రయదోషము ప్రసక్తించును.

ఇక నభావమనగానేమి? భావముకంటె భిన్నమగుటయె యనినచో భావత్వమననేమి? విధి మొదలగు ప్రత్యయములచేఁ దెలియఁదగినదగుటయనిన ఘటాత

లమునందు ఘటములేమి గలదనుపట్ల నభావముగూడ విధిలోనగు ప్రత్యయముల చేఁ దెలియఁబడు చుండుటంజేసి భావముకావలసివచ్చును. గాన నట్లనుటకు వల నుపడదు. కాదనునర్థముచే నుల్లేఖింపఁబడని విధికి విషయమగుట యభావత్వ మనిన, క్షోణీతలమునందు ఘటములేమి లేదనుపట్ల ఘటముగూడ నిషేధము మొదలుగఁగల ప్రత్యయముచేఁ దెలియఁదగినదగుటచేతన నర్థముచే నుల్లేఖింపఁబడని విధికి విషయముకాకపోవుటంజేసి భావముకాకపోవును. కడవలేమిలేకపోవుట ఘటాత్మకము (కడవస్వరూపముగగలది) కాదు. ఇక నేమనిన వెరయాదియానియ నవలదు. ఇట్లీక్రమముచేతనే దానియొక్క యభావము వెరయాదియని యనవస్థసంభవించును. కడవయొక్క లేమిలేకపోవుట తద్వ్యతిరిక్తమైనదికాదు. యాయభావమున్నదో యధికరణ స్వరూపమై యున్నదని చెప్పఁదగియున్నది. ఏయుక్తినింబట్టి కడవయొక్క లేమి లేకపోవుట వెరయాదియని యంగీకరింపఁబడుచున్నదో యాయుక్తిచేతనే దానియభావముగూడ వెరయాదియని యొప్పుకొనఁదగియున్నది; అట్లుకాగా ననవస్థయగును.

అనవస్థాదోషమునుబట్టియే కడవ లేమిలేకపోవుట వెరయాది కాదని యొప్పుకొనఁబడుచున్నదని యనవలదు. లాఘవమువలన కడవలేమిలేకపోవుట ఘటాత్మకమనియే యంగీకరింపఁబడుగాక; అతిరిక్తమగు (వెరయాదియగు) నభావమును గల్పించినయెడల గౌరవమగును.

ఇంతియకాక, ఈపుడమిపట్టునఁ గడవయేయున్నది. కడవలేకపోవుటలేదు. అనికడవలేమి లేకపోవుటనుగూర్చి కడవతో నభేదముగ ననుభవమునకు విరోధమగును. ఈచెప్పుటచే నర్థముచే నుల్లేఖింపఁబడినవిధికి విషయమగుట భావత్వమనునది దవ్వుగఁదొలగింపఁబడినది. కడవలేమిలేకపోవుట స్వరూపముగఁగల కడవకు నర్థముచే నుల్లేఖింపఁబడినవిధికి విషయమగుటగలదుగాన నభావత్వమగును! కడవలేమి కలదనుపట్ల నర్థముచే నుల్లేఖింపఁబడనివిధికి విషయమగుటవలన నభావత్వములేదు.

భావమగుటయనఁ గలిగియుండుటయని యనవలదు. సత్త్వమనగా (కలిగియుండుటయన) స్వరూపముగలిగియుండుటయా? లేక కలిగియుండుటతో (కలిమితో) గూడియుండుటయా? ఇందు మొదటిపక్షము అభావమునందుఁగూడ స్వరూపసత్త్వము గన్పట్టుచుండుటంజేసి యతివ్యాప్తిపట్టుటచే సరిపడియుండలేదు; ఇక రెండవపక్షముగూడ సామాన్యత్రయము నిస్సామాన్యము అనిచెప్పుటచేత సామాన్యము మొదలగువానియందు సత్తావిశిష్టత్వము లేమింజేసి యవ్యాప్తియగుటచే సరిపడియుండలేదు. గాన నీభావత్వము నభావత్వముననునివి తెలియనలవిగాకయున్నవి- అభావత్వమనునది యఖండోపాధియని చెప్పుటకు వలనుపడదు. భావపదార్థమిట్టిదియని తెలియబడిన పిమ్మటఁగదా దానికి వెరయొదియగు నభా

వత్వమఖండోపాధియని చెప్పుటకువలనుపడును? ఇప్పటికిని ఇదిభావపదార్థము. ఇదియభావపదార్థము అను నేర్పాటులేదు.

కావునఁ బారిభాషికములయిన (గౌతమాదులచేఁ బ్రథమోద్దిష్టములైన) పదియారు పదార్థములయందును, సప్తపదార్థములయందును. గొన్ని నిత్యములనియుఁ గొన్ని యనిత్యములనియు వర్ణింపుచున్నారు. అందుఁబుడమి మొదలగు వాని పరమాణువులును. ఆకసములోనగు నైదునునిత్యములు; ద్వ్యణుకము మొదలగు గార్యాత్మకములగు శరీరము శ్రోత్రాదులగు నింద్రియములు శబ్దాదివిషయములును ననిత్యములు; రూపములోనుగాగల గుణములుగూడ ననిత్యములు. అందుఁ గూడఁ బరమాణువుయొక్క గుణము నిత్యము. కార్యమునందలి యీగుణము అనిత్యము. కర్మయును నిత్యము. కారణమునందున్న కర్మనిత్యము. సామాన్యము మొదలగు మూడును నిత్యములే; అందు ననిత్యములగు బదార్థములకుఁ బరమాణువుల వలనఁ బుట్టువునుఁ జెప్పుచున్నారు- ఈశ్వరుఁడు నిమిత్తభూతుఁడగుటయు జీవుని యదృష్టముగూడ నట్టిదయగుటయు నిత్యములగు గారకవ్యాపారములకు విషయమగుటచే స్వతస్సిద్ధమగుటవలనఁ నుడువుచున్నారు.

ఇట్లు కాగా జీవులయదృష్టమునుబట్టి యీశ్వరునియిచ్ఛచేత నిశ్చయింపఁ బడిన పరమాణువులయందుఁ గ్రియపుట్టుచున్నది. క్రియయే విభాగము. విభాగమువలన మొదటిసంయోగమునకు నాశము; వెనుకటిసంయోగమునకుఁ బుట్టువయునగును. ఇట్లు క్రమముగ రెండుపరమాణువుల సంయోగమువలన ద్వ్యణుకము బొడముచున్నది. అట్టిద్వ్యణుకముల మూటిచే త్రసరేణువును త్ర్యణుకముల నాలిటిచే చతురణుకము నీ మొదలగు గ్రమమున గొప్పపుడమి మొదలగు ప్రపంచముయొక్క యుత్పత్తియనుట సరిపడియుండ లేదు. అదియెట్లనిన.

సంయోగమనునది తనకు నాశ్రయమైనదానిని వ్యాపింపుచున్నదిగా? వ్యాపింపలేదా? వ్యాపింపుచున్నచో సంయోగము తనకు నాశ్రయమగుదానిని వ్యాపించియుండుటంజేసి పరమాణువులరెంటికి నొకరూపగుట యాలకనుట చేతి నంశనుబట్టి సంయోగము సంభవింపకపోవుటవలనఁ బరమాణుత్వమేయగును గాని ద్వ్యణుకత్వముకాదు. గాన ద్వ్యణుకము మొదలగునవి యుపపన్నములు కావు; ఇకను వ్యాపింపనిచోఁ బరమాణువులు నిరవయవములగుటచే దేశకాలములయొక్క యేర్పాటులేమింజేసి నిరవయవములగు రెండుపరమాణువులకు వ్యాప్యవృత్తి కాని సంయోగము సంభవింపదు.

పోనిమ్మీశ్వరుని యిచ్ఛనుబట్టి నిరవయవములైనను బరమాణువులకు సంయోగము సంభవింపవచ్చునని యనవలదు.

ఈశ్వరుఁడు స్వతంత్రుఁడా? లేక పరతంత్రుఁడా? స్వతంత్రుఁడైనచో నతనికి జీవులయదృష్టముయొక్కగాని పరమాణుసంయోగముయొక్కగాని యపేక్షయుండఁబోదు. దాని యపేక్షయుండనేని వానికిలోఁబడి యుండఁగలసి

వచ్చును గాన నతనిస్వాతంత్ర్యమునకు భంగము ప్రసక్తించును. స్వాతంత్ర్యమను నది యితరాపేక్షలేని కర్తృత్వమేకదా? కావుననే "స్వతంత్రః కర్తా" అనిభగవంతుఁడగు పాణిని మహర్షిచే సూత్రింపఁబడినది. స్వతంత్రుఁడు కానిచో నీశ్వరత్వమునకు వ్యాఘాతము గలుగును. జీవులయదృష్టముగూడ జడమగుటచేతఁ బరమాణు సంయోగమునుగూర్చి కారణముకాదు. ఈశ్వరుని యిచ్ఛచేతఁ గారణముగా వచ్చుననిన నది యసంగతము- స్వతంత్రమగు జడముచేతనే కార్యముయొక్క యుత్పత్తియైనచో నుట్టినుద్దయుఁ గుమ్మరివాని యపేక్షలేక కడవను జేయవలయును.

ఓయి మనుష్యులులేని కారడవి మొదలగుపట్లను ప్రాణులవ్యాపారము లేకయే విత్తనముల మొలకలు బొడముట గన్పట్టుచున్నదికదా? యట్లే యిప్పట కూడనేల కాకూడదనిన నట్లుకాదు. అరణ్యాణులయందలి విత్తనము తనలోనున్న మొలకను బుట్టించుచున్నదా? లేనిదానినిఁ బుట్టించుచున్నదా? మొదటిపక్షమునందు స్వతస్సిద్ధముగ నున్నదానినిఁ దాను పుట్టింపవలసినదేమున్నది? ఇకను రెండవపక్షమునందు- పనసగింజవలనఁ దియ్యమామిడిమొలక బొడమవలసివచ్చును గాన నచ్చోటనుగూడ జడమగు విత్తనముయొక్క స్వాతంత్ర్యముచేత మొలక బొడముటలేదు. అందు నీశ్వరుని యిచ్ఛయే నియమించునదిగానున్నది.

కానిచో నట్లే యెల్లయెడలను జీవులయదృష్టమును బట్టి పరమాణువులవలనఁ బ్రపంచము బుట్టుటకును యుక్తమయి యీశ్వరునిచిత్తమే నియమించునదియగుగాక యనిననట్లు కాదు. నీమతమునందు నీశ్వరునకు నియతములగు పదార్థములకు లోబడియున్న కుమ్మరివానికంబోలె యస్వాతంత్ర్యమగు బద్ధత్వము సూచింపఁబడినది. ఇంతియకాక "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం— తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి" అనుమొదలగు వేదవాక్యములచేత సృష్టికిముందుఁ బరమేశ్వరునకే ప్రపంచకారణమగుట చెప్పఁబడినది. గాన జీవులయదృష్టవశమునఁ బరమాణువులవలనఁ బ్రపంచము జనించుచున్నదని చెప్పుట సరిపడియుండలేదు. ఇక కొరవడినది విచారింపఁబడుచున్నది.

మొదటిక్షణమునందుఁ గడవకలదను లక్షణము సరిపడియున్నదని పలుకఁదగదు. మొదటిక్షణమునందుఁ గడవయుండినయెడల నది సిద్ధమగుటంజేసి దానికి నుత్పత్తియే లేకపోవలయును. పుట్టినతరువాత కడవగాని మొదట కడవలేదని విశదితము. మట్టి-కఱ్ఱ-చక్రము-నీరు-సెకక- మొదలగువానిచే మొదట లేనట్టి కడవ పుట్టుచున్నదని చెప్పఁబడుచున్నది. గానఁ బుట్టునట్టి క్షణమునందుఁ గడవ లేకపోవుటవలన మొదటిక్షణముయొక్క సంబంధమునందుఁ బుట్టుకయనుట సాక్ష్యము కాదు.

మఱియును కడవయొక్క పుట్టుకగూడ విశదమగుయొక్క రీతి చేత సంభవింపలేదు. పుట్టుకప్రతి యోగితోఁ గూడియున్నది. పుట్టుకకుముందుఁ గడ

ప్రతికపోవుటవలనఁ బ్రతియోగిలేని పుట్టువగును. విషయము లేని యుత్పత్తియగు నాటు; "కథ మసతః సజ్జాయేత" అను శ్రుతికిని "నాసతో విద్యతే భావః" అను స్మృతికిని విరోధము గూడ సంభవించును. గావునఁ గడకదిద్వైతవాదము [illegible] కొనసాగియున్నది.

[illegible]! [illegible] "[illegible]" అను మొదలగు [illegible] మొక్కయు [illegible] పుట్టువతో పట్టు [illegible] బ్రహ్మమునకు ప్రపంచమునకు [illegible] లేకపోవలసి [illegible] అను [illegible] నుత్పత్తి [illegible] లకు [illegible] గుచున్నది. [illegible] మొదట [illegible]

[illegible] పుట్టువుగాను [illegible] సంభవించుచున్నది: [illegible] లేనిదగు [illegible] గలిగియున్నది.

[illegible] యొక [illegible]

ప్రతి ... ములే ...
... నాప్ర
... ముతో
... అని నై
... యింద్రి
... నాయం
... సుఖము ...
... నావిషి
నిత్యము ...
... యట్లనుటకువీలులేదు. ఇంక గ్రంథవిస్త
రముచాలును.

ఇట్లు ... ములయొక్క ...
... పంథాః"
... అని
... స్త్రాదిషు ...
మునం ...

॥ ఇతిచింతామణి మాత్రచింతనము ... ద్ర గీర్వాణ గీష్పదచింతామణియజ్వ ... ష్యవిషత్వా ... మాణ్వాచింతామణిన్ మొదలన్ దార్కికవాదఖండనము నా ... ఘచ్ఛేద ... తంబై పరిపూర్ణ ... ను ... నా ... సత్తంభనన్॥

శ్లో॥ ...

... నందు



శ్రీ మదాం ... తామ ...

కాపిలమత ...

... ద్రిప్రపంచ

... ప్రధాన ... పరిణామ

... నము ...

... గాని ... గాదు

... మున్న ...

... నముఖండు ...

విషయములతోడి సంబంధము

స్వభావసిద్ధమైయుండ లేదు; ... మాత్మము లేకపోవలసివచ్చును. మో

... విషయములతో ... ము నివర్తించుటయేకదా? స్వభావము నె

... విరోధము గుటవలన

నిష్పత్తియు ... శుక్లకృష్ణాం బహ్వీ ...

... జహాత్యేనాం భుక్తభోగా

... ఇత్యజా" అను

వ్యుత్పత్తి ...

... మోగుణ ...

... ఎక్కు ...

గు సంతతి ... బుట్టింపుచున్నదియు ...

ణా = అనుభవించుచున్న (కామించుచుభోగించుచున్న) ఏకః- అజః= ఒకపురుషుఁడు, అనుశేతే= ప్రకృతిపురుషవివేకము లేకపోవుటవలన సంసారియయి యాప్రకృతి ననుసరించియుండును; అన్యః- అజః= ఇంకొకపురుషుఁడు- సంసారమువలన నిర్విణ్ణుఁడగుచు, భుక్త- భోగాం= అనుభవింపఁబడిన భోగములుగల, అనగా బాగుగ [illegible] సంసారిం జేయఁబడెనో యనియర్థము। ఏనాం=ఈప్రకృతిని జహాతి= విడుచుచున్నాఁడు; పురుషునిఁ వివేచించి తెలిసికొనకపోవుటవలన సంసారమగుచున్నది; పురుషునిఁ జతుర్వింశతి తత్త్వములనుండి వివేచించుటవలన మోక్షమగుచున్నది; గాన నిరర్థకము ప్రసక్తముకాదు.

ఇట్లిష్టాత్రియైన [illegible] మే స్వతంత్ర [illegible] ంచినది యగుగాక; యిట్లని వేదోపముగ [illegible] ప్రకృతి నిర్గుణముచే [illegible] సం [illegible] కూడ [illegible], స్వభావమును మాట [illegible] చుటకు శక్యము [illegible] మా [illegible] పోవుట) ప్ర [illegible] నునాదో వమేపట్టును; అట్లని కడవమొ [illegible] తో సం గలిగించుగాక [illegible]

[illegible] పొదలతోఁ [illegible] యుం [illegible] ద్రియములతోఁ [illegible] యుండెడు నవ [illegible]. అట్లుకాగా నవి [illegible] యొక [illegible] డఁబడుటయు [illegible] వస్థ లేకపోవును;

అట్లైనచోఁ గేవలము నింద్రియములే ప్రమాణమగుటవలనఁ గడవమొదలగునవి యాయింద్రియములకు [illegible] లైనవి యగుగాక అని [illegible] వీలులేదు. ఏమనిన- ఒక్కసారిగ [illegible] నులతోను కలసిన [illegible] మొదలగు విషయములు సంబంధించ [illegible], రూపమును [illegible] జూడకపోలిని. [illegible]

[illegible]

రెండముకలపినయు [illegible]

[illegible] ములకున [illegible] స్వయం [illegible] మనుష్యుఁడైయుండి [illegible] వాని యాకృతి పొందింపఁబడగాఁ [illegible] తో సంబంధ ముగలిగియు నేనుమానవుఁడనని యుపుడనుకొనఁడు; [illegible]

ష్టపులి నని గాని తనను దలంచుకొనును. గాన నింద్రియములచేతను, మనస్సుచేతను నిగ్రహింపఁబడదు. పోనిమ్ము ట్లైనఁ బురుషునకు విషయములతో సంబంధము గలుగు నిమిత్తము అహంకార మధికమగునది యగుఁగాక; కలయందు నేను మనుష్యుఁడనను నహంకారము లేదు. నేనడవి పంది నను మొదలగు నభిమానములు గలవు. ఆమనుష్యత్వమే యప్పుడు విషయమయియున్నది యనిన నంతమాత్రముచేతను నది సంభవింపక పోవుటవలన నట్లు కాదు. గాఢనిద్రావస్థయందు నహంకారము లేకపోయినను నుచ్ఛ్వాసనిశ్వాసములను గలిగించెడు ప్రయత్నముండుటచేత నట్టిప్రయత్నమునకు నాశ్రయభూతమగు నధికమైన యొండొక దానినొప్పుకొనకతీరదు. ఆయధికమగునదియే కర్త యనఁబడును. అట్టికర్త శాస్త్రోక్తకర్మలను జేయుటవలన ధర్మమును నిషిద్ధ (నింద్య) కర్మలనాచరించుటవలన నధర్మమును నగును; ధర్మాధర్మములవలన నభీష్టసిద్ధియు ననిష్టాపాతమునని యెడు విషయము పురుషసంబంధమగును; జాగ్రదాదులగు మూడవస్థలయందును వ్యాపారమది యొకటియే యగును; జక్షురాదులగు బాహ్యేంద్రియములు జాగ్రదవస్థయందేఁ బ్రవర్తింపుచుఁ దమతమ విషయములయందుఁ బ్రసరింపుచుండును; మనస్సు నహంకారమును రెండును జాగ్రదవస్థయందును స్వప్నావస్థయందును దమతమ వ్యాపారములను జేయుచుండును: భావనాత్మకమగు నంతఃకరణమునో మహత్తత్త్వమునందే వర్తింపుచున్నది; తనకుచెందకుండిన యింద్రియములచేఁ బట్టి కొనఁబడు విషయములు బుద్ధియందు సంక్రమింపుచున్నవి; (ప్రతిఫలింపుచున్నవి:) పురుషుఁడుగూడ నాబుద్ధియందుఁ బ్రతిబింబించుచున్నాఁడు; ప్రకృతియొక్క కార్యమగుటవలన గుణత్రయాత్మకమగు బుద్ధితత్త్వము సత్త్వగుణము ముఖ్యముగఁ గలదగుటవలన నిగ్గుటద్దమువడువునఁ గడునిర్మలమయినది; గావుననే యితరపదార్థములు తనయందుఁ బ్రతిఫలించుటకుఁ దగియున్నది. మఱియునీబుద్ధితత్త్వము సత్త్వగుణము మిక్కుటముగఁ గలుగుటచేత మహాయోగులకు సర్వజ్ఞత్వము నిచ్చుచున్నది; యోగులుకానివారికి రజోగుణ మధికమగుటచేఁ గించిజ్జ్ఞత్వము నొసఁగుచున్నది. లోపలతమోగుణము ప్రచురమగుచు సుషుప్తి మొదలగువానినిఁ గలుగఁ జేయునది యగుచున్నది. పాలు, పెరుగునపుడుఁ బరిణమించునట్లు పరిణమించుటయు స్వభావముగల వృత్తులయొక్క జ్ఞానముల పరంపరచేత నలుపు మొదలగు నర్థములపరంపరను బ్రకాశింపఁజేయునదియగుటచే నొక్కయంతఃకరణము సంక్రమించుటవలన విషయము పురుషునియవధానముగలది యగుచున్నది.

అయ్యా! మహత్తత్త్వము అంతఃకరణరూపమయినచో నదిప్రయత్నమునకు నాశ్రయమైనదియు నదియే చేతనమును గావలయును. ఏ నేను తెలివిగలిగితినో యా నేనే ప్రయత్నింపుచున్నానను సామానాధికరణ్యముయొక్క ప్రత్యయమునకు (ప్రతీతికి) విరోధముగాన ఒకటి తెలివినిఁ జేయునదియు వేఱొకటి ప్రయత్నించు

పదియు నెప్పుడు నుండదుగదా? అని యనవలదు. సత్త్వము రజస్సు తమస్సు ననునీమూడుగుణములును క్రమముగ సుఖము దుఃఖము మోహము స్వరూపముగాఁగలిగి యనుభవింపఁ దగినవియగుటవలన నివియే స్వరూపముగాఁగల బుద్ధి తత్త్వము (మహత్తత్త్వము) జడస్వరూపముగాని చైతన్యస్వరూపుఁడగు భోక్తయైయుండ లేదు. గావున నొకదానిచేఁ దెలియఁబడక తెలిసియే స్వభావముగఁగల యొండొక భోక్త నొప్పుకొనవలయును- అవివేకముచేత బుద్ధికిని బురుషునకును భేదమును గ్రహింపకపోవుటవలనఁ బ్రతిబింబితుఁడయ్యు నంతఃకరణమునందుఁ బ్రతిఫలించిన పురుషునియందు కర్తృత్వరూపమగు నభిమానమును, జడమయినదయ్యు మహత్తత్త్వమునందుఁ బ్రతిఫలించిన పురుషునియొక్క యవివేకరూపమగు నాగ్రహమునఁ జేతనమను నభిమానమును గలుగుచున్నది. ప్రభాకరులవలె సాంఖ్యులును ఖ్యాతివాదులగుటచేత సాంఖ్యమతమునందు భ్రాంతియనునది లేదు. కనుక భేదమును గ్రహింపకపోవుటయే విపర్యయముయొక్క యచేతనమునందుఁ జేతనమునను చేతనమునందు నచేతనమునను నభిమానముయొక్క వ్యవహారమునకు గారణమయి యున్నది. గాన ప్రయత్నమునకును చైతన్యమునకును సామానాధికరణ్యము సంఘటింపుచున్నది. నైయాయికమతమునందుఁగూడఁ బురుషునియందుఁ గర్తృత్వమును, బుద్ధియందుఁ జేతనత్వవ్యవహారమును లేదు. తామరాకువలెఁ బురుషుఁడు నిర్లిప్తుఁడు. బుద్ధి జడము. మనస్సుయొక్క సంయోగమును బట్టి సచేతనము మొదలగు వ్యవహారము అని తార్కికమతము.

అయ్యా! స్వతస్సిద్ధముగఁ బురుషుఁడు నిర్లిప్తుఁడయ్యు బుద్ధింబోలి యతని కలేపనము (సుఖదుఃఖాదిసంపర్కము) గలుగుచున్నదని యనవలదు. తామరాకు, నీటితోఁగూడియున్నను నీటినంటకుండునట్లు పురుషుఁడును మహదాదులతోఁగూడియున్నను వానిసంపర్కము లేనివాఁడయి యున్నాఁడు; అట్లు మహత్తత్త్వము మొదలగుకారణములు వేరువేరు వ్యాపారములుగలవిగా తప్పక స్వీకరింపఁదగియున్నవి. అందు ఇదివస్తువని తోఁచుటకుఁ గారణమగుజ్ఞానము ఇంద్రియములయొక్క వ్యాపారము; సంకల్ప వికల్పములు మనస్సుయొక్క వ్యాపారము. ఇట్లే రెండును "సందిగ్ధం వస్తుమాత్రం తు ప్రాగ్గృహ్ణాత్యవికల్పకం। ఇంద్రియాణి మనః పశ్చాత్సవికల్పం వినిశ్చయాత్" అని చెప్పంబడినవి; అనఁగాఁ దొలుత నేదేనొక వస్తువు సందేహగ్రస్తమయియుండు నపుడు దానిని నిర్వికల్పకమనియు నిదియిట్టిదని నిర్ణయించుటవలన నింద్రియములను మనస్సును సవికల్పకమనియు నందురు; ఇకను కేవలాహంకారముచేతఁ దిరస్కరింపఁబడినయభిమానము అహంకారముయొక్క వ్యాపారము. కడపట వునఁ గార్యమగునపుడు జడమగుటం జేసి జనియించినదియెల్ల నచేతనము ప్రధానముగ గలదియగును. వైశేషికులు మొదలగువారిచే జగత్కారణములుగ నొప్పుకొనబడిన పరమాణువులు మొదలగు వానికిఁగూడ మూలకారణము ప్రకృతియే యగుటచే నాప్రకృతి (ప్రధానము)

సర్వస్వాతంత్ర్యముగుటంజేసి తనను నియమించుటకు దానికి వేఱొండు చేతనముయొక్క యపేక్ష లేమింజేసి యీశ్వరుఁడు సిద్ధించుట లేదు.

ఇక సేశ్వరసాంఖ్యమతస్వరూపనిరూపణ మెట్లనిన.

పాతంజలమతానుసారులగు సేశ్వరసాంఖ్యులు, (యోగులు) పురుషుఁడు మూలప్రకృతిచే వంచింపఁజేయఁబడినవాఁడగుటచేత నితనికంటె వేఱైగా నిరంజనుండగు నీశ్వరుఁడు గలఁడని యొప్పుకొనుచున్నారు. కావఁబడినందువల్ల నిరీశ్వర సాంఖ్యులకును సేశ్వరసాంఖ్యులకును సమానమైయున్నది.

పతంజలిమహర్షిప్రణీతమగు యోగశాస్త్రమునందును పరమపురుషార్థభూతమగు మోక్షమునకు ముఖ్యసాధనము యోగమేయైయున్నది. ఈయోగమునకు యమము నియమము మొదలగునవి యంగములై యున్నవి. గాన వీనియొక్క నిరూపణము సాంఖ్యశాస్త్రముకంటె నెక్కుడుగానున్నది. "యోగశ్చిత్తవృత్తి నిరోధః" అని యోగశాస్త్రమునందలి మొదటిసూత్రము. అనగా సంకల్పాత్మకమగు చిత్తముయొక్క వృత్తులను (వ్యాపారములను) నిరోధించుటయె యోగమనఁబడునని సూత్రార్థము। చిత్తముయొక్క వ్యాపారములు వృత్తులగును. వానియొక్క నిరోధమనగాఁ బరమపురుషునిద్వారా ఈశ్వరునితో నావృత్తుల నైక్యము సేయుట: యమము- నియమము. ఆసనము. ప్రాణాయామము. ప్రత్యాహారము. ధ్యానము- ధారణము. సమాధియు ననునియమిమిదియుఁ బూర్వోక్తయోగమునకు నంగములు. అందు నేప్రాణిని హింసింపమియు, సత్యమే మాటకయుండుటయు, దొంగిలింపమియు, బ్రహ్మచర్యమును, శౌచము ను ఋజుత్వమును మొదలగునవి యమములనఁబడును. పుణ్యతీర్థాదులయందు దానము నట్టికుండుటయు, త్రికాలములయందు మదప్పకి సంధ్యావందనాదినిత్యకృత్యములను నెఱవేర్చుచుండుటయు, భుజించునప్పుడు మాటలాడకయుండుటయు మొదలగునవి నియమములనఁబడును; పద్మాసనము స్వస్తికాసనము కూర్మాసనము మొదలగునవి యాసనములగును. ఒకముక్కుచెలమను వ్రేలితోనొక్కి మూసి తక్కినచెలమతో బాహ్యవాయువును లోనికిఁబీల్చుటయనఁబడు పూరకమును, అట్లు పూరింపఁబడిన వాయువును లోపల నిలుపుటయనఁబడు కుంభకమును, కుంభించిన యావాయువును వెలుపలకు క్రమముగ విడుచుటయనఁబడు రేచకమునను నీవాయుధారణము ప్రాణాయామమనఁబడును; చంద్రనాడితోఁ బూరకము సూర్యనాడితో రేచకము సుషుమ్నానాడియందుఁ గుంభకమును జేయునది- అను మొదలగు యోగశాస్త్రవిశేషములు నాచేరచియింపఁబడిన యోగచింతామణియందుఁ బరికింపనగును. ఇంద్రియార్థములనుండి డెందమును మరలించుట ప్రత్యాహారమనఁబడును. భ్రూమధ్యభాగము మొదలగు శరీరము సందలి యేకదేశమునందుఁ బ్రాణవాయువును నిలుపుట ధారణ యనఁబడును; ధ్యానమనగా ధ్యానింపదగిన స్వేష్టదేవ

తయందు పెరతలంపులు లేక తదేకపరత్వమ యగును. ఇది తప్పనిసరిగాఁ జేయవలయునను బుద్ధియొక్క అధ్యవసాయము (నిశ్చయము) సమాధియనఁబడును.

ఇట్లయినచో నధ్యవసాయము వికల్పము నను నీరెండును నిశ్చయము స్వరూపముగ గలవియగుటంజేసి వీనికి భేదమెద్దియని యాశంకింపఁబడదు. వికల్పమనునది విషయములయొక్క (ఇంద్రియార్థములయొక్క) నిశ్చయము స్వరూపముగ గలది. కర్తవ్యముయొక్క యధ్యవసాయ మన్ననో కృతినిఁగలుగఁజేయు తలంపు స్వరూపముగగలది. బుద్ధియుఁ జేతనోపరాగము, విషయోపరాగము, వ్యాపారావేశము ననబడు వంశత్రయమునందును బ్రవర్తింపుచుండును. ఎల్లయెడలను నాచే నిది చేయఁదగియున్నదియను మూడింటియొక్క స్వరూపము తోఁపట్టుచున్నదికదా? అందు మోముయొక్క యుపరాగము (ప్రతిఫలనము) అద్దమునకుంబోలి నాచేతనుఅను చేతనునియొక్క యుపరాగము భేదమును గ్రహింపకపోవుటంజేసి వాస్తవమైనదికాదు. ఇకను ఇదియను విషయోపరాగము ఇంద్రియములయొక్క ప్రణాళికచేత (ద్వారా) బుద్ధియందుఁ బ్రతిఫలించిన బుద్ధియొక్క పరిణామవిశేషము. ఇదియును నిట్టూరుపుగాలి సోకినతోడనే యద్దమునందుఁగలుగు మాలిన్యముం బోలి వాస్తవమైనదికాదు. ఇకను చేయఁదగినది యను వ్యాపారయొక్క యావేశము. పైరెండింటియొక్క వాస్తవమునకును నునికిపట్టయియున్నది. అందు నిట్టిస్వరూపముగు, వ్యాపారము లక్షణముగఁ గలబుద్ధియొక్క విషయములయందలి యుపరాగము జ్ఞానమగును; ఈజ్ఞానముతోఁగూడ వాస్తవముగాని మనుష్యోపరాగమునకు సంబంధము గలదు. కాగా నద్దమునందుఁ బ్రతిఫలించిన మోమునకు లేపసంబంధము (తత్తదుపరాగసంబంధము) లేనట్లు- సంబంధము దీనికిని లేదు. కనుక జ్ఞానమునకు నుపలబ్ధికిని భేదమున్నది. కర్తృరూపమగు బుద్ధియొక్క సామానాధికరణ్యముచేతఁ బ్రతీయమానమగుటంజేసి సుఖముమొదలగు నెనిమిది గుణములు గూడ జ్ఞానోపలబ్ధులయందే నిలచియున్నవి

ఇకను చేతనమనునది కూటస్థమును నిత్యమునగుటవలన, బుద్ధియే స్వభావమునుబట్టి పరిణామియగుటంజేసి చేతనస్వరూపమైనదని యనుటకు వలనుపడదు. అట్లుకాగాఁ బ్రకృతి, చేతనముకాకపోయినను బిడ్డ పెరుగుటకొరకు పాలునుంబోలి పురుషునియొక్క భోగమునకును నపవర్గమునకు (మోక్షమునకు) నుఁబ్రవర్తింపుచున్నది. ప్రకృతిపురుషులయొక్క వివేకము (తత్త్వజ్ఞానము) ఎప్పుడుగలుగునో యప్పుడు ముక్తినొందును. ప్రకృతిపురుషవివేకము శ్రవణమననాదులవలనఁ గలుగును.

ఇకను ప్రపంచము ప్రధానము మూలకారణముగ గలదనుటకు నెద్ది ప్రమాణము? అనిన విపరీతమగు (అనభిమతమగు) కార్యజ్ఞానమనునది త్రిపుటీవిహీన

మగు కేవలజ్ఞేయము (తెలియఁదగినది) నందే నిలచియున్నదని తమసిద్ధాంతముఁ జెప్పిరి. దీనినిగూర్చి విచారణ చేయఁదగియున్నది. బింబ ప్రతిబింబ భావమునందు స్వరూపముగల యద్దమునందు స్వరూపముగల కడవ మొదలగు దాని ప్రతిఫలనము గలిగియుండుటలో బింబభూతములగు కడవ మొదలగువానికంటె, దర్పణాదికముయొక్క నిర్మలత్వ మపేక్షింపఁబడియుండుట సుప్రసిద్ధము. ప్రకృతమునందుఁ బురుషుఁడొకదానిచేఁ దెలియఁదగనివాఁడును (అసంవేద్యుఁడును) కడునిర్మలుఁడును, బుద్ధితత్త్వమన్ననో సుఖము దుఃఖము మోహము మొదలగునవియను కటికచీకటిచేత నత్యంత మలినమైనదిగాన వీనికి నిట్లు పరస్పరము వైపరీత్యముచేత విరోధమగుటవలనఁ బురుషుఁడు బుద్ధియందుఁ బ్రతిబింబించుటయు, బుద్ధి పురుషునిఁ బ్రతిఫలింపఁజేసుకొనఁదగి యుండుటయు సంభవింపదు. కడవ మొదలగు విషయములుగూడ నాబుద్ధియందుఁ బ్రతిబింబమునొసగుటకుఁ దగినవికావు. ఏమనిన నద్దముకంటె వెరయదియు బింబభూతమునగు మోము నద్దమునందలి తన ప్రతిబింబమునకంటె వేఱొకచో నుండునట్లు బుద్ధియందలి ప్రతిఫలమునకు హేతుభూతమగు నీలము (నల్లనిది) లోనగు బింబవస్తుజాతమునకు బుద్ధికంటె వేఱగుతావున నునికి లేదు. తెలియఁబడుచున్న వస్తుజాతమెల్లఁ దమను దెలియఁజేయు బుద్ధిలోపలనే యుండుటచేత బుద్ధిలో నంతర్భూతముగాని ప్రదేశమే లేదు.

ఓయి! భాసిలమనికియే (వెలుంగమియే) స్వరూపముగాఁగల తమోగుణముయొక్క భాగమునందున్న బింబభూతములగు నీలాదులు, తేజోమయంబగు సత్త్వగుణముయొక్క భాగము లక్షణముగాఁగల బుద్ధియను నద్దమునందుఁ దోపట్టుచున్నవనినఁ దమోగుణముయొక్క భాగముగూడ బుద్ధిలోపలనుండియే వెలుంగుచుండుటవలన నట్లనుటకు వలనుపడదు. అట్లుకానిచో తమోగుణము రజోగుణము సత్త్వగుణము అని యొండొంటితోఁ గలియని విభాగము (యేర్పాటు) యొక్క స్ఫూర్తియే గలుగకపోవచ్చును. ఎయ్యదిస్ఫురియింపుచుండునో యదియెల్ల స్ఫూర్తియస్వరూపముగాఁగల బుద్ధిలో నంతర్భూతమగునని న్యాయము. బుద్ధియందుఁ బ్రతిఫలనము సంభవించెనేని యపుడు అప్రతిబింబము ప్రధానమగు ప్రకాశము కాకపోవుటచేత నద్దము మొదలగువానియందుఁ బ్రతిఫలించిన యగ్నిలోనగువానికి తృణాదికమును దహింపఁగలుగుట, బిఱ్ఱ్యము నడికించుట మొదలగు నర్థక్రియ (వస్తువునకుఁ దగినపని) సంభవింపనియట్లు కర్తృత్వము భోక్తృత్వములోనగు నర్థక్రియాసమూహము సంభవింపకపోవలసివచ్చును; నిక్కముగఁ గర్తృత్వముభోక్తృత్వము మొదలగునది లేదు; ఇక నేమనిన బుద్ధికినిఁ బురుషునకును నొండొంటికింగల భేదమును గ్రహింపకపోవుటవలననగు కేవలాభిమానము అని చెప్పఁబడినది అని యనవలదు; మంకెనపువ్వునందలి యెఱుపు స్ఫటికమునందుఁ దోపట్టునట్లు బుద్ధితత్త్వమునందున్న కర్తృత్వము మొదలగు

నవి పురుషునియందుఁ దోపట్టుచున్నవి. అట్లుకాగా, పురుషుఁడు బుద్ధికంటె వేఱువాఁడను కల్పన, కర్తృత్వాదికము బుద్ధి ధర్మమగుటంజేసి యప్రామాణి కం బగును.

ఇకను కర్తృత్వము మొదలగునది బుద్ధియొక్క ధర్మమయ్యె. జడంబగు టచేత బుద్ధికి జ్ఞాతృత్వము సంభవింపనేరదని యనవలదు. కర్తృత్వము మొదల గునదియును జ్ఞాతయొక్క ధర్మమగుటచేత బుద్ధితత్త్వమునకు సాకల్పనయు యుక్తముకాదు.

మఱియును బురుషునియందుఁగలట్టియే కర్తృత్వము మొదలగునది బుద్ధి యందుఁ బ్రతిబింబింపుచున్నదని యనవలదు; స్వభావమును నిరాకరించుటకు వీ లులేదు గాన ముక్తియే లేకపోవలసి వచ్చును.

ఇంతియకాక, ముఖ్యుఁడగు పురుషునకును బుద్ధితత్త్వమునకును సంబంధ ము లేకపోవుటవలనను, అప్రతిబింబమునకే సంబంధ ముండుటవలనను, ప్రతిబిం బము కర్తృత్వములోనగు సర్వక్రియలను జేయఁదగినదికాకపోవుటవలనను సూదం టురాతిపైని నినుపసూదిని వ్రాసి యాసూదికి నింకొకసూది దగిలియుండుట, సున్న ము పసపు కలిపిన నెఱుపుగలుగుట యనుదృష్టాంతముచేత ప్రకృతిపురుషుల క లయికవలనఁ గర్తృత్వము మొదలగునది యుపపన్నమగుచున్నదని యనుటకు వీలులేదు.

ముఖ్యపురుషునకే బుద్ధితత్త్వముతో సంబంధముగలదనుటకు వలనుపడదు అద్దమునందుఁగల గీటు, ఆయద్దమునందుఁ బ్రతిఫలింపకుండునట్లు దేనియందెద్ది యుండునో యది దానియందుఁ బ్రతిఫలింపదను న్యాయమున నట్లు ప్రతిబింబిం చుట సంభవింపదు. ఇక నిష్టాపత్తియందు (ఇందుకు నొప్పుకొనుటయందు) బు ద్ధి, పురుషునియొక్క స్వభావ మగుటంజేసి మాటుపరచుటకు వీలులేనిదగుటచే త మోక్షము గలుగకపోవుట తప్పనిసరిగ నగును.

ఇంతియకాక, బుద్ధియందుఁ బ్రతిబింబించిన కడవమొదలగువానికిం బోలి బుద్ధియందుఁ బ్రతిఫలించిన పురుషునకుఁగూడ కర్తృత్వము మొదలగు నభిమాన ముగూడ సంభవింపదు; కడవ జడమగుటవలన దానికి నభిమాన ముండదుగాని చిద్రూపుఁడగు బురుషునకుఁ గర్తృత్వాద్యభిమాన ముండవచ్చుననుటకును వీలు లేదు; పురుషుఁడు చిత్స్వరూపుఁడయ్యును నిష్క్రియుం డగుటవలన నతనికిఁ గర్తృత్వాద్యభిమానము సంభవింపదు; మట్టిముద్దతో సమానమగుదానికి మట్టి యందలి యభిమానముండదనునపుడు దానిప్రతిబింబమునకుఁదమామునుండదుగదా?

ఓయి! కడవవడువునఁ బురుషుఁడు కేవలము నిర్వ్యాపారుండని చెప్పఁబడ లేదు. మహదాదిప్రకృతివికృతులయందు మూలప్రకృతిని ప్రేరేపింపుచున్న వాఁ

డని తలుకఁబడినదని యంటిరేని, అట్లయినచోఁ బురుషుఁడు దాసీనుఁడగుటచేత నతనికి నుదాసీనత్వమే లేదని తాత్పర్యమునందు బర్యవసన్నమగుచున్నది "శైల తుల్యాత్ప్రకృత్యాదే స్స్వాత్మ్యముద్య మమాశ్రితః। యద్యసౌ నిష్క్రియో నస్యా ద్యత స్స్వాత్మాపి సక్రియా। స్వకీయసీం క్రియాం స్వాతే ప్రకృతౌ వికృతిష్వపి జడా అపి స్వభావేన దేహేంద్రియభువనాదయః। యత్ప్రభావాత్ప్రవర్తంతే సకథం నిష్క్రియో భవేత్।" అనగాఁ బురుషుఁడు ప్రకృతిమొదలగు వానికంటె విలక్షణుండగుచుఁ బరమసూక్ష్మమగుఁ బ్రయత్నము నవలంబించి యున్నవాఁడు; ఇతఁడు నిష్క్రియుఁడేయైనచో సూక్ష్మమగు (అవ్యక్తమగు) గ్రియయు గూడ నుండకపోవలయును. గావున ప్రకృతి వికృతులయందుఁ గ్రియనుఁ బుట్టించుచున్నాఁడు; శరీరములు ఇంద్రియములు లోకములు మొదలగునవి స్వభావసిద్ధముగ జడములేయైనను ఏపురుషుని ప్రాభవమును బట్టి ప్రవర్తిల్లుచున్నవో యాపురుషుఁడు నిష్క్రియుండెట్లగును? కాదుగావున క్రియయను నది సవిషయకమగుటచేత నిరంజనత్వమనఁబడు నపవర్గము గలుగదు. అను నీదూషణము సంఘటింపక మానదు. ఈచెప్పుటచేత సాంఖ్యైకదేశమగు యోగశాస్త్రముగూడఁ బ్రత్యాఖ్యానము చేయఁదగినదని తెలియనగును. యోగులచేత నొప్పుకొనఁబడిన ఈశ్వరుఁడు మూర్ఛయను నామాంతరముగల సమాధిలోఁ జేరినవాఁడగుటచేత నతనికి జడత్వము ప్రసక్తింపక తీరదు.

మ॥ ఇదిచింతామణిమంత్రచింతనసము- ద్దేద్ధాద్రిగీర్వాణగీ।
ష్పదచింతామణియజ్వకృత్యుపనిష-త్ప్రామాణ్యచింతామణిన్
విదితంబౌనిటుసాంఖ్యయోగిమతని-ర్వీర్యత్వనిష్పాదన।
ప్రదమైరెండవదౌమయూఖమలరున్- ద్రైలింగవాగ్గుంభనన్॥

ఇట్లు శ్రీమదంకిత వెంకట జగ్గరాయ ధరావర ప్రేరిత శ్రీవత్ససగోత్ర పవిత్ర
వద్దశీసీపతి నారాయణ యజ్వచింతామణి కవికృతులలో
శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణియందు
సాంఖ్యయోగి మత భంగమనబడు రెండవ
మయూఖము ముగిసెను.



శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీమదాంధ్రవేదాంత సిద్ధాంత చింతామణి- వచనకావ్యము.

జైమినీయమతనిరసనమను తృతీయమయూఖము ప్రారంభము.

జైమినీయుల్సనంబడెడు పూర్వ మీమాంసకులు "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అను వేదాధ్యయనవిధికి ఫలితముతోఁగూడిన యర్థజ్ఞానముదనుకయును తాత్పర్యము నెఱుంగుటవలన "అథాతో ధర్మజిజ్ఞాసా" అను మొదలుగాఁగల పన్నెండు లక్షణములచేత "విషయోవిషయశ్చైవ పూర్వపక్షస్తథోత్తరం। నిర్ణయశ్చేతి పంచాంగం ప్రాంచోఽధికరణంవిదుః" అనగా విషయము సందేహము, పూర్వపక్షము, ఉత్తరము, సిద్ధాంతము అను నైదంగములుగలది యధికరణ మనఁబడునను లక్షణముగల వేయి యధికరణములతోఁగూడిన మీమాంసాశాస్త్రమును వర్ణించిరి. అందు "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అనునది విషయవాక్యము; ధర్మమీమాంస యారంభింపఁదగినదియా? కాదా? అని సంశయము; ఇందునుగూర్చి, అధ్యయనవిధి యదృష్టార్థమా? లేక దృష్టార్థమా? అనియు, అక్షరములను గ్రహించుటమట్టుకు తుదగాఁగలదియా? లేక యర్థమును గ్రహించుట తుదగాఁగలదియా? అని సందియము; ఇకను పూర్వపక్షమన్ననో? వేదమంత్రముల యొక్క యక్షరములను ముఖస్థముగ వల్లెవేసి గ్రహించుటచేత నధ్యయనము చరితార్థమగుటచేతను, అదియును అదృష్టమునుబట్టి స్వర్గఫలము నొసఁగుటచేతను, వేరొండుఫలముయొక్క యపేక్ష లేకపోవుటచేతను, "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అనువిధి, కేవలాధ్యయనముచేతనే పర్యవసన్నమగుటచేతను, ఇట్టి కోరికగలవాఁడధ్యయనమునుఁ జేయునదియని శ్రుతిచెప్పకపోవుటచేత వేరొకఫలమునుఁ గల్పించుటకు శక్యముగాకపోవుటచేతను, వేదమంత్రాక్షరములను వల్లెవేసి గ్రహించినపిమ్మట స్నానము (సమావర్తనము) చేయఁదగినదనియర్థము స్పష్టమగుచుండుటంజేసి వేరేమీమాంసను మొదలుపెట్టఁబనిలేదు. అని పూర్వపక్షము. ఇందుకు సిద్ధాంతమెట్లనిన; తొలుత ముఖస్థముగఁజేయఁబడిన ప్రాబల్యములగమి నిరర్థకమగుటయుక్తముగాదు; అట్టి వేదార్థము, విచారణలేనిచో సాధ్యముకాదు; ఆవిచారణయు మీమాంసాస్వరూపమయి యున్నది. ఇట్లు వేదార్థజ్ఞానము దృష్టమగుచుండఁగా నదృష్టమని కల్పించుట యుక్తముకాదు. "యంయంక్రతు మధీతే తేనతేనాస్యేష్టం భవతి" అనగానే యేక్రతువుయొక్క భాగము నధ్యయనముచేయునో యాయాధ్యయనముచే నభీష్టము సిద్ధింపుచున్నదని వాక్యశేషమునందు ఫలము వినఁబడుచున్నది. వేదార్థజ్ఞానములేక కేవలాక్షరగ్రహణముచేత ఫలశ్రుతి దెలియఁబడదు. మఱియు "అర్థావబోధకామ అధీయీత" వేదార్థమునుఁ దెలియఁగోరువాడే యధ్యయనమునుఁ జేయవలయునను కల్పసూత్రవాక్యమునుబట్టి కేవలము వేదాక్షరములను వల్లవేసి గ్రహించుటచేతను స

మావర్తనము చేయఁదగదు. మీమాంసాశాస్త్రమును జదువుకొని వేదార్థము నెఱింగి స్నానము *(సమావర్తనము) చేయవలయును గాన మీమాంసాశాస్త్రము మొదలుపెట్టకతీరదు. అని సిద్ధాంతము.

ఓయి! అధ్యయనవిధికి భావన లేమింజేసి యిదియెట్లు విధియగును? "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" అను మొదలగు విధులయందు రెండుభావనలు దోపట్టుచున్నవి. అందొకటి శబ్దమునందును వేరొకటి యర్థమునందును లిఙ్గుకారణముగ గలదియై నిలచియున్నది. ఎట్లనిన, యజేత అను లిఙ్గుచేత వినఁబడిన పిమ్మట నేనుదీనిచేతఁ బ్రవర్తించెదనని పురుషునకుఁ బుద్ధిబొడముచున్నది. శబ్దభావన యనఁ బ్రవర్తనయేకదా? "అభిధా భావనామాహు రన్యామేవ లిఙాదయః। అర్థాత్మ భావనాత్వన్యా సర్వాఖ్యాతేషు గద్యతే" అని యిదియే యభిధాభావనయనియు ననఁబడుచున్నది. పురుషునియొక్క ప్రయత్నము స్వరూపముగఁగలది యర్థభావన, ఇది దేనిని భావింపవలయును? దేనిచే భావింపవలయును? ఎట్లు భావింపవలయును? అని ఫలము కరణము ఇతికర్తవ్యత్వము అను భేదమునుబట్టి మూడుభాగములు గలది. అందు యాగముచేత స్వర్గమును భావింపవలయునను మొదలగుపట్ల స్వర్గము మొదలగుఫలము దేనిని భావింపవలయునను దానియొక్క యంశము యాగము మొదలగువాని ధాతువుయొక్క యర్థము కరణముయొక్క యంశము, ప్రయాజములోనగు కరణమునకు నుపకారములు ఇతికర్తవ్యత్వముయొక్క యంశము. ఇట్లుకాగా ప్రయాజము మొదలగువానిచే నుపకరింపుచు యాగముచేత స్వర్గాదిఫలమును భావనజేయవలయునని యర్థమగుచున్నది. ఇట్లు శబ్దభావనయుఁ బ్రవర్తింపకయున్న పురుషుని ప్రవృత్తింగలుగజేయు వ్యాపారమగుటచేత మూడంశములు గలదియైయున్నది. ఎట్లనిన; పురుషునియందుగల ప్రవృత్తి,ఫలముయొక్క యంశము; లిఙ్గు కరణాంశము,అర్థవాదము ఇతికర్తవ్యతయొక్క యంశము. ఇట్లుకాగా అర్థవాదము మొదలగువానిచేతఁ బ్రరోచనజేసి, లిఙ్గు మొదలగువానిచేతఁ బురుషుఁడు ప్రవర్తింపఁదగినవాఁడగుచున్నాఁడు. అట్లు అధ్యయనవిధియందుఁ గూడ రెండుభావన లుండవలయును గదా? యనిన "స్వాధ్యాయ మధీయీత" అను వేరొండువాక్యమునందలి లిఙ్గునకు బదులుగ బ్రయోగింపఁబడిన "స్వాధ్యాయోఽధ్యేతవ్య" అను వాక్యమునందలి తవ్యప్రత్యయముచేతను రెండుభావనలును దోపట్టుచున్నవి. ఎట్లనిన, వేదాధ్యయనమునందు, అర్థవాదము మొదలగువానిచేతఁ బ్రరోచనముఁ బుట్టించి, లిఙ్గు మొదలగువానిచేతఁ బురుషుఁడు ప్రేరేపింపఁ బడుచున్నాఁడు. ఇట్లు శబ్దభావన; అధ్యయనము చేయఁబడిన స్వాధ్యాయముచేత మీమాంసచే నుపకరింపఁబడిన స్వాధ్యాయముయొక్క యర్థజ్ఞానము నెఱుంగుటను భావింపవలయునను నిదియర్థభావనయగును గాన నిట్లిచ్చటగూడ నెఱుంగుటంగల భావనలున్నవి గాన విఫలత్వమించుకయు నిందులేదు. ఈయధ్యయనవిధి,అపూర్వము నియమము

పరిసంఖ్య అను భేదముచేత ముత్త్రివిధములుగలది; యని "విధిరత్యంత మప్రాప్తే నియమః పాక్షికేసతి । అత్రచాన్యత్రచప్రాప్తే పరిసంఖ్యేతి గీయతే" అని వార్తికమునందు నాచార్యులచే (కుమారిలభట్టారకునిచే) జెప్పఁబడినది. అందు "వ్రీహీన్ ప్రోక్షతి" అని యపూర్వవిధి. ఈవిధిగానిలేనిచో దార్శపౌర్ణమాసములగు (అమావాస పున్నమలయందు జేయదగినయిష్టులయందలి) వ్రీహులయందు (ధాన్యభేదములయందు) ప్రోక్షణము ఏవిధముచేనైనఁ బొందఁబడదు. "వ్రీహీనవహంతి" అని నియమవిధి. ఈవిధిలేనియెడలఁ బురోడాశము, నిమిత్తము చేయఁబడిన వ్రీహులయందలి ఊకనుదీయుటకు లోకప్రసిద్ధమగు కారణముగలుగుటంజేసి దానిచేఁ గైకొనదగిన యవఘాతము పొందుచునేయున్నది. గాని లోకప్రసిద్ధమగు గారణముగలుగుటలో విశేషములేమింజేసి యొకప్పుడు గోళ్లతోఁజిల్చుటయును సంభవించుచున్నదిగాన వైకల్పికమునందు(పాక్షికమునందు) యది సమాక్షేపణమునుబట్టి ప్రాప్తించుచున్నది. "ఇమామగృభ్ణన్ రశనామృతస్యేత్యశ్వాభిధానీమాదత్తే" అని పరిసంఖ్యావిధి; ఈవిధిలేనిచో "అగృభ్ణన్ రశనాం" అనులింగమునుబట్టి అగ్నిచయనముయొక్క ప్రకరణమునందుఁ జెప్పఁబడినమంత్రము అచ్చోనున్న అశ్వరశనాగ్రహణమునందు (గుఱ్ఱపుపగ్గములను బట్టుటయందు) నియతముగనే పొందుచున్నది. ఆలింగముయొక్క యవిశేషమువలన (సామాన్యతవలన) కౌగిలించుకొనుటలో విశేషమేమియు లేమింజేసి, యనుటవచ్చుటనుండు గర్దభముయొక్క (గాడిదెయొక్క) రశనను గ్రహించుటయందును బొందునుగాన నచ్చుటను వేరొండుచోటను ప్రాప్తించును. నియతముయొక్కయు పరిసంఖ్యయొక్కయు నుదాహరణలయందు ప్రాప్తి, పాక్షికియు (వైకల్పికమయినదియు) నియతమయినదియు నయ్యును నిక్కముగ లేదు; తుషవిమోకరూపమగు (ఊకను విడదీయుటయను) కార్యముచేత నవఘాతము ఆక్షిప్తమగుటచేత (దంపుట గైకొనఁబడినదగుటచేత) పాక్షికి (వైకల్పికము) అగుప్రాప్తి చెప్పఁబడియున్నది. ఆక్షేపమునకు ముందుగనే "వ్రీహీనవహంతి" అను ప్రత్యక్షశాస్త్రము శీఘ్రముగఁ బ్రవర్తించుచున్నది. అటువిమ్మట ప్రత్యక్షసిద్ధమగు నొక యుపాయముచేత నైరాకాంక్ష్యమునుబట్టి (ఎట్టియాకాంక్షయు లేకపోవుటవలన) నియతముగాని యుపాయముయొక్క యాక్షేపము ప్రవర్తింపదు. శీఘ్రముగ బ్రవర్తించినమంత్రముయొక్క నైరాకాంక్ష్యమునుబట్టి ఆకాంక్షలేమింజేసి) రెండురశనలకును సామాన్యమగు పూర్వోక్తలింగసంబంధమయిన వినియోగమును గల్పించుటచేతనే ప్రవర్తించుచున్నది. ఇట్లుకాగా నియమమునకును పరిసంఖ్యకును నపూర్వవిధికిఁబోలి నిక్కముగ నత్యంతమును కామతము ప్రాప్తించనిదియేయగును; అట్లయ్యును, నియమశాస్త్రమునకును పరిసంఖ్యాశాస్త్రమునకును, బ్రవృత్తిలేకపోగా నర్థముయొక్క యాక్షేపణముచేత నధువిధిశేషముఁగూడ నొకప్పుడు ప్రాప్తింపగా నవఘాతముయొక్కప్రాప్తి పాక్షికియు (వైకల్పికియై

నదియే) యగును. మంత్రమునకుఁగూడ లింగముసాధారణమగుటచేత గర్దభరశనయొక్క గ్రహణమునందుఁగూడ వినియోగమగును; ఇకను నియమపరిసంఖ్యాశాస్త్రములకుఁ బ్రవృత్తికలుగఁగా నాక్షేపము మంత్రము లింగము అను వీనిప్రతిబంధమునుబట్టి యవఘాతమునకు నియతత్వమగును; మంత్రమునకు గర్దభరశనవలన నివృత్తియు లభించునుగావున నియమవిధియుఁ బరిసంఖ్యావిధియును బ్రవర్తింపఁగా నపూర్వవిధికంటెవిశేషము లేకపోయినను ఆక్షేపము మంత్రము లింగము అనునివి యవతరిలుటయొక్క ప్రతిబంధమునుబట్టి యవఘాతముయొక్క నియముచేత గర్దభరశనయందుమంత్రము వర్జించుటచేత నారెండువిధులును సఫలములగును; ఫలమునుబట్టి నియమవిధియనియుఁ బరిసంఖ్యావిధియనియును వ్యపదేశము. కావున నీవిధులకునపూర్వవిధికంటె భేదము.

నియమవిధియందు నఖవిదళనాదికముయొక్క నివృత్తియు పరిసంఖ్యావిధియందు గర్దభరశనయొక్క నివృత్తియు ననునివృత్తిరూపమగు లాభము రెండింటియందు సమానమేయయ్యె, మఱియు నవఘాతముచేతఁ దుషవిమోకము చేయఁదగినది, అశ్వరశనయందే మంత్రము చెప్పఁదగినది, అని ఏవకారముచేత ఫలముయొక్క వివరణముగూడ సమానమేయయ్యెను; అవఘాతశాస్త్రముచేత నవఘాతనియమసమాక్షేపణమువలన నవఘాతముచేఁ బొందఁబడిన వ్రీహులయొక్కయంశలయందు నవఘాతము నొందించుటను జేయకపోవుటయందు వేఱొకయుపాయమును నిరాకరించుటకు శక్యముకాకపోవుటచేత నదినివర్తించుట సంభవింపమిచే నియమము తొలుత నుపస్థితమగుటవలనను, రెండువిధులయందుఁ బొందియుండుటచేతఁ బ్రత్యాసన్నమగుటవలన (సమీపించియున్నదగుటవలన)ను, లభించినయంశనుఁ బూర్తిఁజేయుటయను నియమమే ఫలమగును.

ఇక వేఱొకయుపాయము నివర్తించుటయన్నది కడపటనుపస్థితమగుటవలనను, విధింపఁదగినదానిని బొందియుండకపోవుటచేత విప్రకృష్టము (దవ్వులనుండునది) యగుటవలనను, అటుపిమ్మట నిష్పాదించుటచేత సఫలమగును. పరిసంఖ్యావిధియొక్క యుదాహరణలయందు రెండింటికిని నిత్యముగఁ బ్రాప్తించుట సంభవించుటచేత స్వరూపముయొక్క ప్రాప్తియందు నియమవిధికిఫలము లేమింజేసి వెలియది నివర్తించుటయే ఫలము.

ఇట్లు నియమవిధికిని పరిసంఖ్యావిధికిని ఫలములో భేదముగలిగియుండఁగా ఏవకారముచేత ఫలమును వివరించుట యొకచోట యోగింపమియొక్క వ్యవచ్ఛేదమునిమిత్తము; వేఱొకచోట నింకొకటి యోగించుటయొక్క వ్యవచ్ఛేదము పంకింపఁదగినదియని విశేషము.

ఇట్లు తొలియధ్యాయముయొక్క మొదటిపాదముచేత చోదనమొదలగువానియొక్క సూత్రములసందర్భముచేత ధర్మవేదమునకును బ్రత్యక్షము మొదలగువానికవిఁ బ్రామాణ్యము సాధింపఁబడినది. రెండవపాదముచేత "వాయుర్వై

తే్ష్పి స్త్రా దేవతా'' అను మొదలగు నర్థవాదములకును, "అగ్నిర్మూర్ధాదివః" అనులోనుగాఁగల మంత్రములకును విధులకు నేకవాక్యము లగుటచేతను, విధులచేత విధింపబడిన యజ్ఞములను బోధించునది యగుటచేతను యజమానుని సంబంధములగు దేవతలను బ్రకాశింపఁజేయునది యగుటచేతను బ్రామాణ్యము సాధింపఁబడినది. మూడవపాదముచేత శ్రుతిమూలముగ గలదగుటనుబట్టి స్మృతికిని, స్మృతి మూలముగలదగుటనుబట్టి యాచారమునకును బ్రామాణ్యము సాధింపఁబడినది. ఇట్లు ప్రథమాధ్యాయమునందు ప్రమాణము నిశ్చయింపఁబడినది.

రెండవయధ్యాయమునందు శబ్దాంతరము, అభ్యాసము, సంఖ్య, గుణము, ప్రక్రియ, నామధేయము, అనువీనిచేతఁ గర్మలకు నొండొంటికినిగల భేదము చూపింపఁబడినది. ఎట్లనిన అందు "యజేత, జుహుయాత్, దద్యాత్." అని యజ మొదలగు శబ్దములయొక్క భేదమునుబట్టి కర్మలకు భేదము; ఇందు భావన యొకటే యయ్యు యాగాద్యుల విశిష్టత్వముయొక్క భేదమునుబట్టి భేదము. ఇట్లు అభ్యాసమువలనఁగూడఁ గర్మలకు భేదముగలదు; ఎట్లనిన, "సమిధోయజతి, తనూనపాతంయజతి, ఇడోయజతి, బర్హిర్యజతి, స్వాహాకారంయజతి" అని యైదుసారులు యజతియను పదమును నభ్యాసముచేయుటవలన (పలికినమాటనే పలుమారు పలుకుట యభ్యాసము) నైదుకర్మలు భేదింపుచున్నవి. మఱియు నట్లు "సప్తదశప్రాజాపత్యాన్పశూనాలభేత" అనుపట్ల సంఖ్యనుబట్టి కర్మలకు భేదము; ద్రవ్యమునకు దేవతకును నేకదేవతాకమగు కర్మయని యాశంకించి సంఖ్య కర్మను భేదింపనగునియగుటవలనఁ బదునేడుకర్మలని స్థాపింపఁబడినది. ఇకను గుణముగూడ ద్రవ్యము దేవతయులక్షణముగగలకర్మలను భేదించునదియగును; ఎట్లనిన "తప్తేపయసి దధ్యానయతి సావైశ్వదేవ్యామిక్షా వాజిభ్యోవాజినం" అని వాజినమనఁబడు ఆమిక్షాయనునట్టి గుణముయొక్క భేదమునుబట్టి వాజినమను ద్రవ్యముగగల యింకొకకర్మయగును. ఆమిక్ష ద్రవ్యముగగలది వేరొకకర్మయని తెలుపఁబడినది. వాజినమనగా ఆమిక్షపుట్టగా గారవడినయుదకము. ఆమిక్షయనగా, పాలును, పెరుగును కలువుటవలనఁ గలిగి గట్టిపడినద్రవ్యము. ఇకను ప్రక్రియ (ప్రకరణము) యొక్క భేదముగూడ కర్మలను భేదించును. ఎట్లనిన "అగ్నిహోత్రంజుహోతి" అనుపట్ల కుండపాయులయొక్క అయనమునందు నగ్నిహోత్రశబ్దముగలదు. "మాసమగ్నిహోత్రం జుహోతి" అనుపట్లగూడ అగ్నిహోత్రశబ్దముగలదు. అవి రెండని యాశంకించి ప్రకరణముయొక్క వేరుపాటునుబట్టి కర్మభేదము స్థాపింపబడినది. అట్లు నామములయొక్క వేరుపాటునుబట్టియును కర్మలు భేదింపుచున్నవి. ఎట్లనిన "అథైష జ్యోతి రథైష విశ్వజ్యోతి రేతేన సహస్రదక్షిణేన యజేత" అనుపట్ల జ్యోతియనియు విశ్వజ్యోతియనియుఁ బేళ్లయొక్క భేదమునుబట్టి కర్మలకును భేదము విచారణచేయఁబడినది. ఈతీరు రెండవయధ్యాయమునందుఁ గర్మలకుంగల భేదము నిరూపింపఁబడినది.

ఇక మూడవయధ్యాయమునందున్న నో వినియోగము మొదలగువానియొక్క విధి నిరూపింపఁబడినది. అది యెట్లనిన. ఉత్పత్తివిధియు నధికారవిధియు వినియోగ విధియుఁ బ్రాప్తి విధియు బ్రయోగవిధియునని విధి నాలుగువిధములుగలది; అందు, "ఆగ్నేయోఽష్టాకపాలోఽమావాస్యాయాం పౌర్ణమాస్యాం చాచ్యుతో భవతి" అను మొదలగుపట్ల ద్రవ్యము దేవత కాలము అనువీనితోఁగూడిన కర్మలయొక్క స్వరూపమును బోధించెడు విధి యుత్పత్తివిధియనఁబడును. "దర్శపూర్ణమాసాభ్యాం స్వర్గకామో యజేత" అను మొదలగుపట్ల ఫలమునకు గలవానియొక్క సంబంధమునుబట్టి యధికారమును దెలియఁజేయు విధి యధికారవిధి యనఁబడును. "ఐంద్ర్యాగార్హపత్యముపతిష్ఠతే" అను మొదలగుచోట్ల దీనిచే నిది సేయఁదగియున్నది అని వినియోగమును దెలిపెడువిధి వినియోగవిధి యనఁబడును. శ్రుతి లింగము మొదలగువానిచేత సాంగమగు బ్రధానము (అంగములతోఁ గూడినముఖ్యమైనది) బోధింపఁబడఁగా సాంగమగు బ్రధానము ఒక్కమారుగఁ జేయవలయును అనునది ప్రాప్తివిధి యనఁబడును. ప్రయోగమనగా శేష శేషిభావము. ఇది మూడవయధ్యాయమునందు శ్రుతియు లింగము వాక్యము ప్రకరణము స్థానము సమాఖ్యానమునువీనిచేత బోధింపఁబడుచున్నది. అందు ఐంద్ర్యా అను తృతీయావిభక్తిచేత "కదాచన స్తరీరసి నేంద్ర సశ్చసి దాశుషే" అనియెడు శ్రుతియొక్క యింద్రపదముగల ఋక్కుచేత గార్హపత్యముయొక్క యుపస్థానము బోధింపఁబడుచున్నది. అందు శ్రుతియన నపేక్షలేనిదైయుండునది. శబ్దము వేరొకదానియపేక్ష లేనిదైయే యర్థమును బోధించునో యాశబ్దము యర్థమునందు శ్రుతియగును. ఐంద్ర్యా యను తృతీయావిభక్తి శేషమును బోధించుటయందు సామర్థ్యముగలది; గార్హపత్యంఅను ద్వితీయావిభక్తియున్నను శేషముగలదానిని బోధించుచున్నది; ఈరెండింటికిని గుణగుణిభావముచేత నన్వయము వాక్యముచేఁ దోఁపట్టుచున్నది.

ఇకను లింగమనఁగా "సర్వభావకతాశక్తి ర్లింగమిత్యభిధీయతే" అను వచనమువలన సమస్తపదార్థములయందున్న సమర్థత. ఎట్లనిన "బర్హిర్దేవసదనం దామి" అనుపట్ల బర్హిః= దర్భముష్టి, దేవసదనం= వేల్పులకు స్థానము, దామి= త్రెంచెదను, అనునర్థము తోఁపట్టుచున్నది. దీనిచేత పదార్థములయొక్క సమర్థత దర్భముష్టియొక్క ఛేదనమని తోఁచఁబడుచున్నది. గాన బర్హిస్సును త్రెంచుటయనులింగముచేత నీమంత్రము దర్భముష్టిని ఛేదించుటయందు వినియోగింపఁబడుచున్నది. ఇట్లు "ఉరుప్రథస్వ" అనుమంత్రము పురోడాశమునొక్క ప్రథనమునందు వినియోగింపఁబడుచున్నది. మఱియు నిట్లు "అగ్నిర్మూర్ధా" అను మొదలగు దేవతాప్రకాశకములగు మంత్రములు లింగముచేత నే దేవతలయొక్క ప్రకాశమునందు వినియోగింపఁ బడుచున్నవి. కాగా మంత్రములయొక్క వినియోగము లింగప్రమాణముచేత నే తెలియఁదగినది.

ఇకను ఆకాంక్షతోఁగూడిన రెండుపదములు వాక్యము. ఇదియును విని యోజకమే యగును. ఎట్లనిన, "యస్యపర్ణమయీ జుహూర్భవతి నసపాపం శ్లోకం శృణోతి" అను మొదలగువట్లనిందు "పర్ణమయీ జుహూర్భవతి" అను వాక్యమువలన ఘృతహోమపాత్రరూపమగు జుహూవు శేషియగుటయు పలాశము శేషమగుటయుఁ దోపట్టుచున్నది.

దర్శపూర్ణమాసాది ప్రధానవాక్యము, "సమిధో యజతి" అను మొదలగు నంగవాక్యముల నాకాంక్షతోఁ గూడినదై ప్రకరణమగును. అందుఁ బ్రధానము మొదలుగ నంగముల ధ్యయనము చేయఁబడుటంజేసి ప్రకరణమే యంగాంగిభావమును బోధించునదియగును. దర్శపూర్ణమాసము ప్రధానము ప్రయాజాదిక మంగము. ఇట్లు వినియోజనమునందు, ప్రకరణమే ప్రధానమగు మానము.

స్థానము, సన్నిధి, క్రమము అని పర్యాయము. ఎట్లనిన, దేవతాకాండయందు, అగ్ని, అగ్నిషోమాదిదేవతలు క్రమముగ (వరుసగ) పఠియింపఁబడెను; మంత్రకాండయందు మంత్రములు క్రమముగఁ బఠింపఁబడినవి. అందు స్థానమను ప్రమాణముచేత ప్రథమదేవతాకమగు యాగమునకు మంత్రము తొలిదియగును. ఇట్లు రెండవదానికి రెండవదియు, మూడవదానికి మూడవదియు నీమొదలుగఁ దెలియఁబడును.

సమాఖ్యచేత నాహ్నికముయొక్క ప్రసిద్ధియగును: ఇది శ్రీసూక్తము పురుషసూక్తము అను మొదలుగఁ బ్రసిద్ధమై ఆయాదేవతాప్రీతి నిమిత్తము. ఆయా శ్రీసూక్తము మొదలగునది పఠింపదగినదియని వినియోగింపఁబడుచుండును.

ఇట్లు శ్రుతి మొదలగు నారు ప్రమాణములచేతను వినియోగము మూడవ యధ్యాయమునందుఁ జూపింపఁబడినది.

నాలుగవ యధ్యాయమునందు స్వర్గరూపమగు పురుషార్థముయొక్కయు విచారణ జేయఁబడినది. ఎట్లనిన, అమావాస్యనాడు అపరాహ్ణమునందుఁ బిండపితృయజ్ఞమును జేయుదురు" అనువట్లు పిండపితృయజ్ఞము దర్శపూర్ణమాసమునకు నంగభూతమా? లేక స్వాతంత్ర్యముగఁ బురుషార్థమైనదియా? అని సందేహించి అమావాస్యాకాలమునందు విధింపఁబడినది గాన దర్శపూర్ణమాసాంగమే యగునని పూర్వపక్షమును బొందింపఁజేసి యంగాంగిభావమును దెలియఁజేయు శ్రుతి మొదలగు ప్రమాణములిందు లేమింజేసియు ననారభ్యమునకు నతీతమైనదగుటవలనను నంగముకాదని రాద్ధాంతము చేయఁబడినది.

"స్వర్గస్సర్వాన్ప్రత్యవిశిష్టత్వాత్" అనగా స్వర్గరూపమగు ఫలము అన్నిటికిని సమానమైనది. అను న్యాయముచేత స్వర్గమే ఫలమగుటవలన, నిందు ఫలములేదుగదా పురుషార్థమెట్లగునని శంకింపవలదు. కనుక ఫలముగలదగుటంజేసి ఇది పురుషార్థమేయగునని విచారణచేయఁబడినది.

ఇక నైదవయధ్యాయమునందు, క్రమముయొక్క విచారణ చేయఁబడిన

ని. కర్మలకు సంగాంగిభావము నిర్ణయింపఁబడఁగా నందు సంగములతోఁగూడిన ప్రధానము నొకసారిగఁ జేయవలయును, అను విధిచేత సంగములు నంగియును నొక్కసారియే చేయుట విధింపబడఁగా నన్నియు నొకసారి చేయుటకు శక్యముకాదు గాన వరుసగ నొక్కొక్కటి చేయఁదగియుండుట ప్రాప్తింపగా శ్రుతియు నర్థము పాఠము స్థానము ముఖ్యము ప్రవృత్తియునను నారుప్రమాణములచే సిద్ధమగు క్రమము ననుసరింపఁదగియున్నది. ఎట్లనిన, "హృదయస్యాగ్రే౽వద్యత్యథ జిహ్వాయా, అథ వక్షసః" అనునట్లు మొదటి శ్రుతిచేతనే క్రమము. "అగ్నిహోత్రం జుహోతి- యవాగూం పచతి" అనునట్లు నర్థమునుఁబట్టి క్రమము. పాఠక్రమము పూర్వము నుండఁగా నగ్నిహోత్రమునకు నింకొకద్రవ్యము శ్రుతముగాలేదు. సాధనము స్వీకరింపఁదగినది. యవాగువుయొక్క పాకమునకు (కడుగునువండుటకు) దృష్టమగు నుపయోగము లేమింజేసి యదృష్టమగు నర్థముగలుగుట కల్పింపఁదగినది. అను నీరెండుదోషములను దొలగించుటకు యవాగువును పచనముజేసి యగ్నిహోత్రమును హోమము చేయవలయునని యర్థక్రమము కనిపెట్టఁదగియున్నది. అట్లయినచో వేరొండుద్రవ్యమును గల్పించుటయు నదృష్టదోషమనను నవి సంభవింపవు. సమిదాదులగు నంగయాగము లెట్లుపఠింపఁబడినవో ఆక్రమముగనే చేయఁదగినవి. అని పాఠక్రమము. "జ్యోతిష్టోమే ప్రాతరగ్నీషోమీయః- మధ్యాహ్నే సవనీయః- సాయమనుబన్ధ్యః పశుః" అనగా జ్యోతిష్టోమమునందు నగ్నీషోమీయము, సవనీయము, అనుబన్ధ్యము నను మూడుపశువులు క్రమముగ ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములయందు వేయవలయును. అని మూడు పశువులు వరుసగ నాలభింపఁదగి యున్నవి; తద్వికారమగు సాద్యస్క్రందయాగమునందు సవనీయపశువుయొక్క స్థానమునందు, "సహపశూనాలభతే" అని వినఁబడుచున్నది (శ్రుతిచే చెప్పఁబడుచున్నది) అందు మూడుపశువులకును యౌగపద్యము (ఒకసారివేయుట) సంభవింపదు గాన వరుసగా మూడిటియాలభనము (క్రమముగ మూడుపశువులను వేయుట) చేయఁదగియుండఁగా, నందుఁ బ్రకృతియందు నగ్నీషోమీయపశువు మొదటిదియగుటంజేసి వికృతియందు దానితోఁపాటుగ మూడిటికిని ప్రాప్తియగును, గాన నదియు తొలుత వేయఁదగినదని పూర్వపక్షమును పొందించి "సహపశూనాలభతే" అనునట్లు సహత్వము (సహాయత్వము) సవనస్థానమునందు బఠియింపఁబడినది గాన సవనీయపశువునే తొలుత వేయవలయును. తక్కిన రెండుపశువులకును నిచ్ఛవచ్చినట్లు క్రమము అని సిద్ధాంతము చేయఁబడినది. ఆలాగున గానిచోఁ బ్రకృతియందు నగ్నీషోమీయము మొదటిది గాన సవనీయపశువును వేసినతరువాత దానిని వేయవలసివచ్చును.

ఇకను ముఖ్యయాగక్రమమనగా దేవ్యంగయాగక్రమము. అది యెట్లనిన సవనస్పతియాగము సరస్వత్యాగము నను నీయాగములకుంబోలె వీనియంగములకు గూడ క్రమము. అని ఇట్లు ముఖ్యక్రమము.

ఇక ప్రవృత్తిక్రమం బెట్లనిన "సప్తదశ ప్రాజాపత్యా న్పశూనాలభతే" అనుపట్ల పదునేడు పశువులు యూపస్తంభములయందుఁ గట్టఁబడి యాయాప్రోక్షణము నభ్యుక్షణము మొదలగు పదార్థములే క్రమమునుబట్టి చేయఁదగినవను సందియము నందు నిందుకు వేరొండుప్రమాణము లేదుగాన మొట్టమొదట నిచ్ఛకునచ్చినట్లు జేయవచ్చును రెండు మొదలగు పదార్థములయందుఁగూడ నిచ్ఛయే నియమించునది యగుగాకయని పూర్వపక్షము ప్రాప్తింపగాఁ బ్రవృత్తినిఁబట్టియే క్రమముగాని యిచ్ఛకునచ్చినట్లు చేయఁగూడదు. అట్లయినచోఁ గాలవ్యవధానమగును. ఎట్లనిన, మొదటిగా నెప్పుడెవ్వేట ప్రోక్షణపదార్థము పదునేడవపశువునందు జేయఁబడునో అప్పుడు నెయ్యదిఁ దొలుత నభ్యుక్షణము చేయఁబడునో యప్పుడు దానికిఁ బదునారవపశువునందుఁ బ్రోక్షణకాలముతో వ్యవధియగును. ఇచ్ఛకునచ్చినట్లైనప్పుడు కడపటిపశువునందుగాని నడిమిపశువునందుగాని నేనియందో యొకదానియందు రెండవపదార్థము చేయఁబడునో యప్పుడు మొదటిపదార్థమునకుఁ గదా వ్యవధానమగును. గాన వ్యవధానము లేకయుండుటకొఱకు మొదటిదానియొక్క ప్రవృత్తిక్రమముచేతనే రెండవది మొదలగునవి చేయవలయునని సిద్ధాంతము.

ఇక నారవయధ్యాయమునందన్నియో యధికారి విచారణచేయబడినది. శాస్త్రముచేఁ బర్యుదాసము (తొలగింపబడుట) చేయఁబడనివాఁడును సమర్థుండును విద్వాంసుఁడును నర్థియు నగువాఁడిందు నధికారియగును; అందు నర్థిత్వమనగా సుఖము మొదలగు ఫలమును గోరువాఁడగుట. ఈయర్థిత్వము పశుపక్ష్యాదులకు లేక స్వర్గాంశాఫలమునుగూడఁ గలదనుటను నిరసించుకొఱకు సమర్థుఁడను విశేషణము. సమర్థుఁడనగా శరీరముయొక్కయు నింద్రియములయు బలిష్ఠ్యము. ఇది కర్మలను జేయుటకు దగినశక్తిఁ గలిగియుండుట. ఈయర్థిత్వము సామర్థ్యము గలిగియుండినను జ్ఞానములేనిచో నధికారి గానేరఁడు గాన విద్వాంసుఁడని విశేషణము. పండితుండైనను పాపాత్ముఁడయినయెడల నధికారి గాజాలఁడు గనుక శాస్త్రముచేఁ బర్యుదాసింపఁబడనివాఁడని విశేషణమునుంచఁబడినది. అనగా నధికారియగువాఁడు గురుశాస్త్ర వాక్య ప్రమాణబుద్ధితో నిషిద్ధకర్మలజేయక సత్కర్మలనే యాచరించువాఁడు గావలయునని తాత్పర్యము.

ఇట్లు పైనిచెప్పఁబడిన యారధ్యాయములయొక్క యంశములు పూర్వషట్కము. ఇది యుపదేశమనఁబడుచున్నది.

ఇక ముందుచెప్పఁబోవు నారధ్యాయముల యంశములు, ఉత్తరషట్కము, ఇది అతిదేశమని పలుకఁబడుచున్నది. అతిదేశమనఁగాఁ గర్మలయొక్క స్వరూపమునుఁ జెప్పుటకు నిరూపణచేయుట. ఎట్లనిన "సౌర్యం చరుం నిర్వపేత్" అని ప్రకృతిపదమువన వికృతియుఁ జేయఁదగినదని సామాన్యమగు నుపదేశము.

విశేషాధ్యాయమునందు సాంగముగఁ బ్రకృతులయుపదేశము. అందుఁ

ప్రయాజము మొదలగు నేధర్మము లేక్రమమునుబట్టియుపదేశింపఁబడినవో యాక్రమమునుబట్టియే వికృతియందును ధర్మములు స్వరూపమాత్రముగ గర్మయందుఁ జేయఁదగినవి అను విశేషరూపముగు నతిదేశము ఎనిమిదవయధ్యాయమునందు నిరూపింపఁబడినది. అందు నిష్టులన్నిటికిని దర్శపూర్ణమాసేష్టి ప్రకృతియైనది. దీనిధర్మములు వికృతులయందుఁ జేయఁదగినవి. సోమయాగములలో జ్యోతిష్టోమము ప్రకృతిగాన దీనిధర్మములు రాత్రిసత్రములోనగు వికృతులగు సోమయాగములయందు నాచరింపఁదగినవి. పశుయాగములన్నిటిలోను అగ్నిషోమీయము ప్రకృతి; దీనియంగములు వికృతులగు పశుయాగములయం దాచరింపఁదగినవి. అహీనములకెల్ల ద్వాదశాహము ప్రకృతి. దీనియంగములు సత్రములకుగూడఁ జేయఁదగినవి. అనునది యెనిమిదవయధ్యాయమునందు నిరూపింపఁబడినది.

ఇకను తొమ్మిదవయధ్యాయమునందు ఊహ నిరూపింపఁబడినది. ఎట్లనిన, ఆగ్నేయప్రకృతియందు "అగ్నయే త్వాజుష్టం నిర్వపామి" అని నిర్వాపము చేయఁబడుచున్నది. వికృతియగు సౌరయాగమునందు "సూర్యాయ త్వాజుష్టం" అని యూహింపఁబడుచున్నది.

ఇక పదవయధ్యాయమునందు బాధ నిరూపింపఁబడినది. సామాన్యముగ నతిదేశముచేతఁ బ్రాప్తించిన ధర్మము విశేషముచేత బాధింపఁబడును. ఎట్లంటేని, "బర్హిస్స్తృణాతి" అనుపట్ల దర్భలయొక్క పరిస్తరణము ప్రాప్తింపఁగా నభిచారకర్మయందు బర్హిస్సు శరమయము (రెల్లుగడ్డితోఁగలది) యగునని బాధింపఁబడినది. "ప్రాజాపత్యాన్ కృష్ణలాన్ నిర్వపేత్" అనుపట్ల కృష్ణలములనగా వ్రీహులయాకృతిగల బంగారుగింజలు వానిని నిర్వాపము చేయవలయును వీనికి నవఘాతము (దంపుట) ప్రాప్తింపగా నఖ[illegible]జేసి యవఘాతమునకు బాధకలిగినది.

ఒకతడవ నాచరించుటచేతఁ బెక్కింటికి నుపకరించునది తంత్రము. దీనియొక్క నిరూపణ పదునొకండగు నధ్యాయమునం దొనరింపఁబడినది. అది యెట్లనిన, "ఆగ్నేయోఽష్టాకపాలః పురోడాశః ఐంద్రం దధి ఐంద్రం పయః" అను నీ మూడుయాగములకును ప్రయాజములైదు నొకసారి యాచరింపఁబడినవై యుపకరించుచున్నవి. ఇది తంత్రముచే ననుష్ఠానము చెప్పఁబడినది.

ఇక పన్నెండవ యధ్యాయమునందన్ననో, ప్రసంగమునుబట్టి యుపకారముయొక్క సిద్ధి నిరూపింపఁబడినది. ఎట్లనిన, సాధారణముగ మామిడిచెట్టు మొదటను పితృతర్పణమును జేయగా, మామిడిచెట్టునకు నీరుపోయుటయుఁ బితరులకుఁ దృప్తియు నగును. అట్లుగాఁగా పితృతర్పణముయొక్క ప్రసంగముచేత మామిడిచెట్టునకు నీరుపోయుట సిద్ధించినది. ఇట్లు గోదోహనముచేత (ఆవుపాలను బిదుకుట) పశుకామునకు నుదకము ప్రణయనమునందు. "చమసేనాపః ప్రణయేత్ - గోదోహనేన పశుకామస్య" అను వాక్యముచేత విధింపఁబడిన ప్రణ

యానము దర్శపూర్ణమాస యాగములయందుఁగూడ నుపకరించుచున్నది. ఇయ్యది ప్రసంగము. ఇట్లు పన్నెండధ్యాయముల యందును విధివిచారణ ప్రదర్శింపబడినది.

ఇట్లుండఁగా మోక్షమను నామాంతరముగల స్వర్గమునందలి కోరికయందు "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" అను మొదలగు విధులచేఁ గర్మయే విధింపఁబడుచున్నది. కావున యజ్ఞకర్మము ముఖ్యమైనది. దీనినిమీమాంసయే జేయఁదగినది.

పరేకాని, అత్యంతశీఘ్రముగ నశించెడు కర్మ, వేరొక దేహమునందుఁ గాలాంతరమున నింకొక ప్రదేశమునందుఁ గాదగిన స్వర్గఫలము నెట్లుపొందింపదగిన దగును? అనినయెడల, జన్మములు మున్నుగాఁగల క్రియాకలాపము ప్రమాతయందు నపూర్వమును బుట్టించి నశించును. ఆయపూర్వము వేరొకదేహమునందు స్వర్గరూపమగు నమాఫలమును నొసఁగును.

ఓయి! "ముక్తాత్మన పునరావర్తతే" అను మొదలగు వచనములచేత బ్రహ్మజ్ఞానము లేనిచో ముక్తి లేదని వేదాంతములయందుఁ బ్రతిపాదింపఁబడుచున్నది. ఇక కర్మములన్ననో "తద్యథేహకర్మచితో లోకః క్షీయతే, ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే" "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" అను మొదలగు శ్రుతిస్మృతులచేత కర్మఫలము నశింపగా మరలఁ బుడమిని బుట్టెదరని వినఁబడుచున్నది గనుక కర్మయే మోక్షమునకు ముఖ్యసాధనమని యుపనిషద్వ్యాఖ్యానములకు విరుద్ధముగ నెట్లు చెప్పఁబడుచున్నది? అని యడిగెదవు. ఇది యిట్లు పొందదగినదని బోధించెడు విధివచనములే స్వార్థమునందుఁ బ్రమాణములు గాని, విధులకు నంగములుగానివియు సిద్ధమగు నర్థమును వచించునవియు "అగ్నిర్హిమస్య భేషజం" అను మొదలగునవియును వచనములు పదార్థమును పొందింపదగినవి కావు గాన ప్రమాణములు గానేరవు. మఱియు నర్థవాదములు మంత్రములు నామధేయరూపములగు వాక్యములు విధి విహితములగు నర్థము స్థానముగలవియు గానముచేయుటకై దేవతలను దెలుపునవియుఁ గర్మలకుఁ గల భేదమును బ్రతిపాదించునవియు నగుచుండెడి విధులకు శేషవాక్యములగుటచేతఁ బ్రమాణములు గాని స్వార్థమునందుఁ బ్రమాణములు గావు కావునఁ గర్మయే ప్రధానమైనది అని పూర్వమీమాంసకులు పలుకుచున్నారు.

ఈయాంశమునుగూర్చి ఇట్లు విచారింపఁబడుచున్నది.

కలదను జ్ఞానము లక్షణముగఁగలది విధియు, లేదను జ్ఞానము లక్షణముగ గలది నిషేధమును చోదనాస్వరూపముగఁగలయర్థమై యున్నది. ఇందు "అహరహస్సంధ్యాముపాసీత" అను మొదలుగ సంధ్యావందనము మొదలగువానియందు విధియును, "నకలంజం భక్షయేత్" అను మొదలుగఁ గలంజభక్షణాదికమునందు నిషేధమును జెప్పఁబడుచున్నది. అందు విధియొక్క వ్యాపారము. అను

ష్ఠాతలకుఁ (ఆచరించువారలకుఁ) బ్రవృత్తిరూప ప్రయోజనముఁ గలదియు, నిషేధ
ముయొక్క వ్యాపారము నివృత్తిరూప ప్రయోజనముఁ గలదియునై యున్నది. తె
లియఁబడని యర్థమును జ్ఞాపకము చేయునది కాక ప్రవృత్తి లేనిచో ప్రవృత్తినిఁ గ
లుగఁ జేయునది విధియని చెప్పఁబడినది. "స్వర్గకామో యజేత" అను విధివచనము
ను వినినతరువాత యాగము స్వర్గమునకు సాధనమగుచున్నదని యభీష్టమునకు
సాధనత్వజ్ఞానము పురుషునకు బోధించుచున్నది. అందు నభీష్టసాధనమగుట కే
వలజ్ఞానముచేతనే ప్రవర్తింపుచున్నదియా! లేక స్వేచ్ఛకు ననుగుణముగఁ బ్రవ
ర్తింపుచున్నదియా! దానిఁ గేవలజ్ఞానముచేఁ గాదు. ఏలనిన వెనుక జెప్పి
నట్లు అధీతయు సమర్థుఁడును విద్వాంసుఁడును శాస్త్రముచేతఁ బర్యుదాసింపఁ
బడనివాఁడునునగు నధికారిపురుషుఁడు తన యభీష్టమున కిది సాధనమైనదను కేవ
లజ్ఞానముచేత నెవ్వఁడును బ్రవృత్తిగలవాఁడు గాని నివృత్తిగలవాఁడు గాని గా
కడు. అయినను నెవఁడో యొకఁడు దీక్షితుఁడగుచున్నాఁడు. ఇటు గానిచో నె
ల్లరును దీక్షితులు గావలయును. అట్లగుట లేదు గాన నియమించునది వేరొకటి లే
మింకేసి ప్రవృత్తికిగాని నివృత్తికిగాని తన యిచ్ఛయే హేతువని చెప్ప-వలయును
(దగియున్నది) ఇట్లు కాగా- అనుష్ఠాతలకు (ఆచరించువారలకు) సంధ్యోపాసన
మొదలగు నర్థములలో దేనియందు రుచి (ఇష్టము) ఉండునో దానియందు విధి
యు, కలంజమును దినుటకు రుచిలేదు గాన నందు నిషేధమును నిర్ణీతమైన సంధ్యో
పాస్తిలోనగువానియందు నభిరుచి లేనిచో నందు నిషేధమును, కలంజభక్షణా
ము లోనగుదానియందు నభిరుచియున్నపు డందు విధియునని యర్థమునుబట్టి
నిర్ణయమగును. కనుక నాచరించువారల యిచ్ఛయే ప్రవృత్తికిగాని నివృత్తికిగాని
యభిముఖమగుచు విధియనియు నిషేధమనియు వ్యపదేశింపబడుచున్నది. ఇ
దియు మహామహేశ్వర సంవాదరూపమగు సంవిత్ప్రకాశమునందు "త్యాగశ్శక్త
క్రియాయాస్య సహాయా ఇతి నిశ్చితః। త్యక్తుం నశక్యతే యత్తు తదుపాదేయమిత్య
భూత్" అని చెప్పఁబడినది. అనఁగా దేనిని విడుదలచేయుటచే వలనుపడునో
యది హేయమని నిర్ణయింపఁబడినది. ఎద్ది విడుచుటకు శక్యము కాదో యది యు
పాదేయమగును. ఇంతియకాక "విమృశ్యైత దశేషేణ యథేచ్ఛసి తథాకురు"
అని శ్రీగీతాశాస్త్రమునందుఁ గూడఁ జెప్పఁబడినది. యాగమనగా నాయాదేవ
తల నుద్దేశించి యాయా ద్రవ్యములను విడచుట (త్యాగముచేయుట) అందు దే
వతయనగా నర్థము స్వరూపముగలదియా? లేక శబ్దస్వరూపమైనదియా? అని
యంటిరేని యర్థస్వరూపిణియనుటకు వీలులేదు. అర్థమయి యైనచోఁ బరిచ్ఛి
న్నములగు (కొలదిగలవియగు) దేశము కాలము ఆకృతి మొదలగు నుపాధుల
తోఁ గూడియుండుటనుబట్టి యొకదానికొకటి వేర్వేరగు స్వభావముగలది గావ
లయునుగదా? మీఁదఁ జెప్పఁబడిన లక్షణముగల యాగము వేర్వేరగు నాయాదేశ
ములు గ్రామములు పట్టణములు మొదలగువానియందు నొక్కకాలమునందే ను

ముహూర్తమునందు నాయాయాగఫలములను గోరువారిచేఁ జేయఁబడుచున్నది. ఇట్లుకాగాఁ బరిచ్ఛిన్నరూపములగు (మితిగలవియగు) స్వభావములుగల యింద్రుఁడులోనగాగల వేల్పులు, "వజ్రహస్తః పురందరః" అను మొదలగు శ్రుతులచేతఁ బ్రతిపాదింపఁబడినవారగుటవలనఁ దనతను హవిర్భాగములనుఁ గైకొనుటకు నిమిత్తభూతముగ నెట్లుగాఁగలుగుదురు? కేరొండుదికను తావునను నున్న దేవత యింకొకదిశకును నొకటకును వెళ్లుటకుసమర్థతఁగలది గానేరదు. ఇట్లొప్పుకొనఁబడుటయును లేదు. గాన సమర్థమయి దేవతయను మొదటిపక్షము సరిపడియుండలేదు. ఇక శబ్దమయియను రెండవపక్షముగూడ కట్టలేదు. శబ్దము శ్రోత్రేంద్రియముచే గ్రహింపఁబడుచుండుటచేత జడమగుటవలన నభీష్టమునొసగి యనిష్టమును దొలగించునదియను లక్షణముగల దేవత్వము, జడమునకు నట్టిసమర్థత లేమింజేసి యుపపన్నముకాదు (సరిపడియుండలేదు) కోరికల నొసఁగుటయును విఘ్నములను తొలఁగించుటయును నివెండును చేతనముయొక్క గుణములై యనుభూతము లగుచున్నవి కదా?

ఇకను ఫలమునొసఁగునది దేవతకాదు. అపూర్వమే ఫలమును సమకూర్చుటకు సామర్థ్యముగలదియని యనవలదు. ఆయపూర్వమునదిగూడ జడమగుటవలన ననుసంధానము (ఇది యిట్టిదని గ్రహింపఁదగిన తెలివి) లేనిదియగుటచేత నట్టిసామర్థ్యముగలదిగాదు.

ఇకను యాగక్రియచేత (జన్మములనుజేయుటచేత) నపూర్వమునునది పుట్టుచున్నదనుటయును యుక్తముకాదు. ఏలనిన, కర్మలుగూడ జడములగుటచేత చైతన్యముయొక్క వ్యాపారము లేక తమ కుచితము కార్యమును గలిగించుటకుఁ దగినసమర్థత గలవిగావు. ఇట్లు గానిచోఁ గుమ్మరివాని యపేక్షలేక మట్టిముద్దగూడఁ గడవను బుట్టింపఁదగినది గావలసివచ్చును. కనుక కర్మలకుదగిన ఫలము నొసగదగియుండుట వేఱుతీరున నుపపన్నము కాకపోవుటచేత సర్వస్వతంత్రమును బ్రకాశముగల యొకచేతనము నొప్పుకొనకతీరదు. ఇందుకు మూలభూతములగు శ్రుతిప్రమాణము లెట్లనిన "ఏకో దేవస్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా। కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసస్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ" అనగాఁ దేవుఁడొక్కఁడే, యాతఁడు సమస్తభూతజాతములయందునుఁ దెలియఁబడక యున్నవాఁడు, అంతటను వ్యాపించియున్నవాఁడు, సమస్తప్రాణికోటులకును నంతరాత్ముఁడైనవాఁడు (అంతర్యామియై- లోపలనుండి నియమించుచున్నాఁడు) కర్మములాచరించుచున్న కర్మలకెల్ల నధ్యక్షుఁడై యాయాచైవులను నగునట్లు ఫలముల నొసంగువాఁడు. మఱియు పృథివ్యాది పంచమహాభూతములకును నలువమొదలు చీమదబ్బదనుకగల ప్రాణికోటులకెల్ల నాశ్రయమైనవాఁడు, ఆయాప్రాణులొనరించెడు పనులకెల్ల సాక్షియైనవాఁడు శుద్ధచైతన్యస్వరూపుఁడు సజాతీయమును విజాతీయమును స్వగతమునగు భేదత్రయము లేని

వాఁడు, సత్వరజస్తమోగుణముల సంబంధము లేనివాఁడునై యున్నాఁడు. ఈశ్రుతియర్థవాదవాక్యముగాన స్వార్థమునందుఁ బ్రమాణము కాదనవలదు "ఆత్మా వా అరే ద్రష్టవ్యః- ధ్యాయాతేశం తదుపాసితవ్యం- తత్త్వజ్ఞానస్య- నిద్రష్టేతి- ఇతి ప్రాచీనగాంగ్యోపాస్య- తరతి శోకమాత్మవిత్- ఆత్మలాభాన్న పరం విద్యతే" అను మొదలగు బ్రహ్మవిషయకములగు నేకవాక్యములగుటచేత నతివగకుఁ బొందఁబడని పరబ్రహ్మముయొక్క మహాత్మ్యమును బ్రతిపాదించునదియగుటం జేసి యాది పరమప్రమాణమేయగును గాని కర్మనేమవచనము గాదు. గావున నీశ్వరుఁడు సమస్తకర్మలయొక్క ఫలముల నొసఁగువాఁడని తప్పక యొప్పుకొనకతీరదు.

ఇంతియకాక "యజేత స్వర్గకామః" అని స్వర్గఫలాభిలాషయందుఁ గర్మము విధింపబడుచున్నదను నంశమునుగూర్చి కర్మ తానిచే విధింపఁబడుచున్నదని విచారణఁ జేయుదము. వేరొకదాని యపేక్షలేని లిఙ్ప్రత్యయముచేత విధింపఁబడుచున్నదనిన యెడల నట్టిని యా లిఙ్ప్రత్యయము తనకుఁదానే విధింపుచున్నదా? లేక ప్రమాతయొక్క దవుడలు పెదవులు మొదలగువాని వ్యాపారము వలనఁ బొందఁబడిన తన బలిమి (యునికి) గలదగుచు విధింపుచున్నదియా? ప్రమాతయొక్క తాలువులు పెదవులు లోనగువాని వ్యాపారములేక తనకు సత్తగలుగనపుడు చేత లిఙ్ప్రత్యయము దేనిని విధింపఁగలదు? విధింపఁజాలదు గాన మొదటిపక్షము సరిపడియుండలేదు. ఇక రెండవపక్షమునందుఁ బ్రమాతయొక్క వ్యాపారముల వలనఁ బడయఁబడిన తనయునికిగల లిఙ్ప్రత్యయము- కడవ మొదలగు వానివలెనే జడమగుటచేతఁ దనకు స్వతస్సిద్ధముగఁ గర్తృత్వము లేమిం జేసి (వేరొకదాని యపేక్షలేక స్వతంత్రముగ పనిచేయునదికాదు గాన) నచేతనమది జ్ఞానముయొక్క ధర్మముగుటచేతన నితరాపేక్షలేక విధించునదికాదు. కనుక ప్రమాతయే ప్రధానుఁడు. ఇట్లుకాగా కృత్రిముఁడగు (కల్పితుఁడగు) అనఁగా మాయాబద్ధుఁడగు ప్రమాత దేశము కాలము ఆకారము వీనిలోఁ గూడినవాఁడగుటచేతఁ బరిచ్ఛిన్నుఁడు గాన నతఁడుగాక దేశకాలాదులచేతఁ బరిచ్ఛిన్నుఁడు గాని పరమప్రమాతయే ప్రధానుఁడై కర్మఫలముల నొసఁగుచున్నాఁడు.

"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై తం హ దేవమాత్మబుద్ధిప్రకాశం ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే" అనఁగా నేజగదీశ్వరుఁడు దొలుతఁ జతుర్ముఖబ్రహ్మను సృజియించి యతనికి వేదముల నెల్ల నొసగెనో నాబుద్ధికిఁ బ్రకాశకుఁడగు నాదేవుని ముక్తినొందఁదలఁపుగలవాఁడనై శరణునొందుచున్నాను. అను వర్ణనగల శ్రుతిచేత జగదీశ్వరుఁడగు నా పరమప్రమాత, వేదవాక్యములయందలి లిఙ్లోట్తవ్యఅను ప్రత్యయములను బట్టి కర్మలను విధింపుచు వలువలోనుగాగల శిష్యపరంపరను ప్రేరేపణచేయుచున్నాఁడు. అనువీయంశము నొప్పుకొనఁదలఁపు లేనివానిచేఁగూడ నొప్పుకొనఁబడక తీరదు.

ఇది యట్లుండగా, విధియొక్క లక్షణమునుబట్టి యాలోచించినను సక్లేశ తోఁచుచున్నది. అది యెట్లనిన, విధి యనగాఁ బ్రవర్తింపఁజేయునది. అది యేను మునుపటిపలెనే తనకు దానె ప్రవర్తింపఁజేయునదియా? లేక ప్రమాతయొక్క దర్శనములను [illegible] పదములయొక్క వ్యాపారముచేతఁ బడయఁబడిన తనయునికి గల దగుచుఁ బ్రవర్తింపఁజేయునదియా? ఇందు మొదటిపక్షము, వెనుకఁ జెప్పఁబడిన హేతువులవలననే సరిపడియుండలేదు. ప్రమాతయొక్క వ్యాపారము లేకగాని తనకు శక్తిలేమిచేసి స్వతంత్రముగా నెట్లు ప్రవర్తింపఁజేయునది యగును?

అయ్యా! కవనము చెప్పుము అను నుడినిబట్టి కవనము చెప్పుటకు బ్రవృత్తి యెట్లు పుట్టుచున్నదో యదియు నిప్పుడుఁ గూడఁగాకూడదా? యని నట్లుకాదు. ఈ వాక్యము నియోగించెను వృద్ధుయొక్క దర్శనములయు పదములయు వ్యాపారము వలనఁ బొందఁబడిన శక్తిగలదగుటచేత నా పెద్దవాని వ్యాపారమే యగుటుండెడి ప్రవర్తింపఁజేయునది గానచ్చును. ఇట్లే నియోగించువాఁడును గను వృద్ధును నగు పరమప్రమాతను నీవుఁగూడ నిర్ధారించెదవని నది యెవవన్నవగునుగాని వే రుతీరునగాదు.

ఇక రెండవపక్షము నవలంబించినను నిట్లు పడలేదు. ముఖ్యముగా స్వామి దర్శనరూపమగు వేదము వాక్యములవ్యాపారములుగఁ గలదగుటయు, వాక్యము పదములవ్యాపారములుగఁ గలదగుటయు పదము వర్ణములవ్యాపారములుగఁ గలదగుటయు, వర్ణములు (అక్షరములు) వక్తయగు (పలుకువాఁడగు) కల్పిత ప్రమాతయొక్క కంఠము మొదలగు స్థానములయు వాయువ్యాపారముల ప్రయత్నములయు వ్యాపారములుగఁ గలదగుటయు నా వ్యాపారము. (సమధికమగు) స్వాతంత్ర్యము గల స్వతంత్రుఁడగు పరమేశ్వరునియొక్క వ్యాపారము మూలముగఁ గలదగుటయుండెడి నా పారంపర్యముచేతనుండెడి విధినిబట్టి పరమేశ్వరుండే ప్రవర్తింపఁజేయుచున్నాఁడు. అతని యపేక్షలేక వేదములును (స్వతంత్రముగ) విధిచేఁ బ్రవర్తింపఁజేయుచున్నవని సాధించుటకు వలనుపడదు.

ఇట్లుకాఁగా, విధివలనఁ బ్రవృత్తియు నిషేధమువలన నివృత్తియు ననునది యుపపన్నమగునుగాని వేఱుతీరున గాదు. అనునది "ప్రాప్తే ప్రమాణనిశ్చితే నిషే [illegible] ప్రమాణం [illegible] శాస్త్ర [illegible] విధి [illegible] ఫలం [illegible] స్వతంత్రయా [illegible] తేషాం [illegible] స్థితి స్వాత్మ [illegible]" అని పూర్వాచార్యులచేఁ బరిగణింపఁబడినది. అనగా విధియు నిషేధము ననునికర (వాకిలి) యొకప్పుడు ప్రమాణసిద్ధమే యైనను వెనుకఁ జెప్పిన పారంపర్యమునుబట్టి తుట్టతుదకుఁ బరమప్రమాతియగు పరమేశ్వరుఁడే ప్రమాణభూతుఁడగును; సర్వలోకాతీతుఁడగు నా పరమేశ్వరుఁడు, అందు విధిని నిషేధముగను నిషేధమును విధిగను జేయుటకు సమర్థుఁడై యు

న్నాఁడు. ఓదేవాదిదేవ! చైవులయొక్క ఫలముగాని విభులయొక్క వస్తుతత్త్వముగాని నీస్వరూపమయే యున్నది. ఇందు ఫలముఁగోరువారలకు ననవస్థచేత (నిలుకడలేమిం జేసి) మోహమయముగు ననికయగును. అని శైవవచనముల క్రమము.

ఇదియునుంగాక "అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే। (నేనంతకును సమర్థుఁడను నావలననే సమస్తమును [illegible]) వేదాంతకృద్వేదవిదేవచాహం (ఉపనిషత్తుల [illegible] వాఁడను [illegible] తెలిసినవాఁడను నేనేనైయుంటిని) ఛందాంసి యస్య పర్ణాని (ఛందస్సులు [బ్రాహ్మణములు] పరమేశ్వరునివలన [illegible] కలిగినవి) యస్య నిశ్వసితం వేదాః (వేదములే [illegible] రుపువలన [illegible] వెడలినవో) అను మొదలగు [illegible] సత్యులను బట్టియు [illegible] వేదములకు కారణభూతుఁడగుటం జేసి పరమేశ్వరుఁడే సర్వోత్తముఁడని తోఁచుచున్నది. అదిగనుక కర్మయే ఫలము నొసగుచున్నది. ఈశ్వరుని నొప్పుకొనఁబనిలేదని చెప్పుట యించుకయు సరిపడియుండ లేదు. గాన పరమేశ్వరునికంటెఁ బెరలగు [illegible] నొలుమటయు [illegible] గములవలన గలిగెడు స్వర్గరూపమగు ఫలము. "యథేహకర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే" అను [illegible] "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" అను స్మృతివచనము [illegible] నైనదిగాని [illegible] గాదు. కృషి మొదలగు వ్యాపారములచే లభించిన ధాన్యాదికము భుజించుటవలన దొఱుగునట్లు యజ్ఞయాగాది పుణ్యకర్మలవలన గలిగెడు స్వర్గాదిసుఖము కూడ ననుభవించుటచే క్షీణించుననునది శ్రుతిస్మృతుల [illegible] సిద్ధాంతము.

[illegible] బట్టుచున్న కర్మఫలము [illegible] పరబ్రహ్మమును బడయుటకై [illegible] దిక్కునుండి [illegible] పొందగలవాఁడని "నకర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః" (కర్మలచేతగాని సంతతిచేతగాని [illegible] లభింపదు. [illegible] కర్మలయొక్క ఫలమును, సంతానాదికము [illegible], [illegible] దులయందుఁ గోరికను విడచి [illegible] పొందుటకు [illegible] రుదుఁ [illegible] మాత్రము మోక్షమునొందిరి) బ్రహ్మవిదాప్నోతి పరం - బ్రహ్మవేద బ్రహ్మైవభవతి (బ్రహ్మమును [illegible] పరమపదము నొందును, బ్రహ్మము [illegible] వాఁడు [illegible] బ్రహ్మమే [illegible] శ్రుతులుపదేశించుచున్నవి.

"తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసానాశకేన" (బ్రాహ్మణులగువారు [illegible] వేదాధ్యయనముచేతను యజ్ఞయాగాదికర్మలచేతను తపస్సుచేతను [illegible] తెలియఁగోరుచున్నారు) అను శ్రుతినిబట్టి [illegible] బ్రహ్మప్రాప్తికి సాధనభూతమైనదని తెలియఁబడుచున్నదే? [illegible] కర్మమే. [illegible] బడిన

వైఖరియందలి "ఆనాళకేన" అను విశేషణము బలిమిచే వినశ్వరమగు స్వర్గసుఖమునందుఁ గోరికను విడచి కేవలము జగదీశ్వరునికి నర్పణము జేయుదలంపుతో నెట్టికోరికయును లేక చేసినవైన్నలు డెందమునందుగల కామక్రోధాదిశాలుష్యమును దుడచి యాబుద్ధిశుద్ధినిబట్టి బ్రహ్మజ్ఞానమునకు సాధనములు గానోపునని మాకును సమ్మతమే. ఇదియును, "యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసియత్। యత్తపస్యసి కౌంతేయ! తత్కురుష్వ మదర్పణమ్" అను మొదలుగ శ్రీమద్భగవద్గీతాశాస్త్రమునందు ప్రతిపాదింపఁబడినది. అనగా కౌంతేయ! నీవు చేసినదానిని, తినినదానిని, వేల్చుదానిని, దానము సేయుదానినిఁ, [illegible] ఇట్టి [illegible] వ్యాపారములను నాకు సమర్పణము జేసి నాయందు [illegible] వాడవై [illegible]. అని శ్రీకృష్ణభగవాను లుపదేశించిరి.

మఱియును, "సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ। అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః" (నీవుచేయు వైదికకర్మలనెల్ల నాకర్పణముగ విడచి [illegible] శరణుపొందుము. నేను నిన్ను దోసముల న్నిటినుండిఁ [illegible] ముక్తునిగఁ జేయుదును. [illegible]) అను సగీతావాక్యముయొక్క తాత్పర్యము [illegible] ఈశ్వరోపాసనను [illegible] నైమిత్తికము [illegible] దప్పితము లేవని [illegible]. [illegible] ప్రత్యవాయము లేమింజేసి [illegible]. కర్మలను విడచుటవలని ప్రత్యవాయము [illegible] మున్నది. [illegible] "అహంత్వా సర్వపాపేభ్యః" [illegible] [illegible] [illegible] లేదని [illegible].

మ॥ ఇది [illegible] మంత్రచింతనము - [illegible]
స్పద [illegible] - [illegible] మూ [illegible]
వి [illegible] యమత [illegible]
ప్రద [illegible] మయూఖములను [illegible] వాగ్గుంభనన్॥

ఇట్లు శ్రీ [illegible] వెంకట [illegible] శ్రీవత్సగోత్ర పవిత్ర
[illegible] నారాయణ [illegible] కృతులు [illegible]
శ్రీ [illegible] చింతా [illegible]
[illegible]
మయూఖము ముగిసెను.

శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణి

విశిష్టాద్వైత మతనిరసనము

చతుర్థమయూఖము ప్రారంభము.

వైయాసిక [illegible] బాదరాయణ [illegible] సూత్రానుసారులలో [illegible] నొందరు [illegible] తెలియబలికిరి. [illegible] ప్రమాణ [illegible] ప్రత్యక్షముగ [illegible] నియొక్కయు [illegible] నియొక్కయు స్వరూపమును, జీవునియొక్కయు [illegible] నియొక్కయు [illegible] భేదనయు, బంధము నకు మోక్షమునకుంగల [illegible], ఇట్లు ప్రతి[illegible] చున్నారు. అదియెట్లనిన.

నీవు, నేను, [illegible] తెలియుచే [illegible] సత్యమును [illegible] పురుషము [illegible] లు [illegible] చున్నవి. [illegible] పురుషులు [illegible] మును, [illegible] విషయముల [illegible] యందును [illegible] స్వరూపము [illegible] కలి [illegible] కిని [illegible] సుఖము దుఃఖము [illegible] కి [illegible] నానాత్వము [illegible] ఇట్టిన కేతము [illegible] చున్నది.

ఇట్లుండగా [illegible] కను జీవ [illegible] ము [illegible] ము. ఇందుకు నేను సుఖముగ [illegible] వాడను నేను [illegible] (ఒక [illegible] న్న [illegible]) [illegible] ములకు ననుభవముగ లదు. [illegible] వాడనగుట [illegible] దలగు [illegible] వాడును, [illegible] వాడును, సర్వస్వ [illegible] గలవాడును, [illegible] బలము [illegible] దయన్న [illegible] వాడును, తెలియను [illegible] వాడును, [illegible] వాడును, [illegible] వారల [illegible] ములు [illegible] కలవాడును, పురుషోత్తము [illegible] లు ప్రదమకంగల [illegible] కోటులను నియమించుచున్నవాడును, “క్షరస్సర్వాణి భూతాని కూటస్థో౽క్షర ఉచ్యతే” అనునట్లు క్షరాత్మకమగు [illegible]

ల బ్రహ్మాండమును సగోత్పత్తులు నిత్యులు మనగు నతురపురుషులను లక్షణము గగలవాఁడును, కలుములజవరాలి యేలికయుఁ, బాడమి మొదలు చదలుదనుకఁగల జడములకు భూతజాతములకెల్ల నునికిపట్టైనవాఁడును, జేరేపింపువాఁడు నగుటచేత మహాభూతుఁడును పసిడిపుట్టము దాలుపును నసుని మొదలగు శుభలక్షణములచే నుపలక్షింపబడిన కోడెమేను గలవాఁడయ్యుఁ జావుపుట్టువులును నాకలిదగలును శోకమోహములు నను నీ షడూర్ములు లేనివాఁడును నెల్లెడలఁ గ్రమ్మియున్నవాఁడు నగువాఁడు శ్రీమహావిష్ణువని తొలుపలుకులయందిట్లు పలుకబడినది. "యస్సర్వజ్ఞ స్సర్వవిత్ (ఎవ్వఁడు సకలమును దెలిసిన సర్వజ్ఞుఁడో) ఏష ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకః సత్యకామః సత్యసంకల్పః (ఈపరమపురుషుఁడు సర్వపాపరహితుఁడును నాత్మభూతుఁడును, నిర్దోషుఁడును, రాజసగుణము లేనివాఁడును, జరము లేనివాఁడును, దుఃఖములేనివాఁడును, సత్యకాముఁడును, సత్యసంకల్పుఁడును), అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః (లోనను వెలుపలను ప్రపంచమునంతటను వ్యాపించి శ్రీమన్నారాయణుండున్నవాఁడు) ఏషసర్వభూతాంతరాత్మా దివ్యోదేవ ఏకో నారాయణః (ఈశ్రీమన్నారాయణుఁడు సర్వప్రాణులకు నంతరాత్ముఁడును దివ్యుఁడునగు నొక్క దేవుఁడు) అని శ్రుతిసంహితయందు వినఁబడుచున్నది.

అఖిలసంహితయందుఁగూడ "పంచాత్మకస్స భగవాన్ వ్యూహాత్మకో భూత్వా ప్రవర్తతే శతసహస్ర పరిమితైశ్చ ఏకస్మై ... షడ్గుణ ... త్రోపి సర్వత్ర ... గుణానామ్ ... భూత్ | నిర్దోష ... గుణ (గపా అత్యంత ...) జ్ఞానాత్మక శరీర ... ఆనందమాత్ర కరపాదముఖోదరాది సర్వత్ర చ స్వగత భేదవివర్జితాత్మా" అనగా "... స్వగతాభిన్న ... " అను మొదలగు వచనముల ... పంచభూతములును, ... లలును స్వరూపముగఁ గలవాఁడును పది యవతారములు గలవాఁడును, "సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్" అను మొదలగు శ్రుతిచేత ననేకపాదములును, శిరస్సులు కన్నులు, మొదలగు నవయవములు గలవాఁడును, భేదరహితుఁడును, సర్వజ్ఞుఁడును, అపహతపాప్మత్వగుణముచేత దోషములును లేనివాఁడును, ఎల్లయెడలను నిండిన అనంత కల్యాణగుణములు గలవాఁడును, సర్వస్వతంత్రుఁడును, చేతనరహితాత్ముల శరీరమును బోలు శరీరముగాని గుణములుగాని లేనివాఁడును, కేవలానందమయములగు కాలు సేతులు మోము మొదలగు నవయవములు గలవాఁడును, అంతటను తనను బొందిన (స్వగతమగు) భేదములేని స్వరూపముగలవాఁడును, పరమపురుషుఁడని ప్రతిపాదింపఁ బడినది.

"ఏష ఆత్మా అపహతపాప్మా" అను మొదలగు మీఁదనుదహరింపఁబడిన

శ్రుతియందుఁ బరమాత్మునకు మేనుగలదని యొప్పుకొని శరీరము గలిగినప్పుడు మన మేనులకుంబోలె చావుపుట్టువు లుండక తీరునాయను నాశంకయందు "విజరో విమృత్యుర్విశోకః" అని యాయాశంక పోఁగొట్టఁబడినది. ఇట్లుగానిచో సకలము లేని నిషేధమను దోషము సంభవించును.

"సూక్ష్మోపన్యాసాచ్చ" అను బాదరాయణ బ్రహ్మసూత్రముచేఁ గూడ మీఁద జెప్పఁబడిన లక్షణములుగల శ్రీమహావిష్ణువు దేశము కాలము ఆకారము లక్షణముగఁగల పృథివ్యాది భూతపంచకమునకును, జన్మించు నేలలకును నధిష్ఠానదేవతాస్వరూపుఁడైనను బ్రసిద్ధములగు వికారాకారములు లేనివాఁడుగాఁగల నెప్పుడును వికారములుగల నాఁడని ప్రతిపాదింపఁబడినదని తెలియునది.

సరే! ఈ చెప్పినచేతఁ బరమపురుషుఁడు నిత్యమంగళవిగ్రహము గలవాఁడనుటకుఁ బ్రమాణ ముపన్యసింపఁబడినది గాని జీవునకు నీశ్వరునకు గల భేదమునందుఁ బ్రమాణమేమి యున్నది?

ఈశ్వరుఁడు ప్రత్యక్షమైనవాఁడు కానందున వానికి జీవునియందలి భేదము గూడఁ బ్రత్యక్షముగా నుండదు. ప్రత్యక్షప్రమాణము లేదు. ఇకను కారణము లేని కార్యముండదను న్యాయమును బట్టి ప్రపంచమునకు మూలకారణుఁడగు నీశ్వరుఁడు లేడనుటకు వలనుపడదని యొప్పుకొనవలెను. శ్రుతివలెను నొప్పుకొనఁబడిన యీశ్వరునకు జీవునికింగల భేదము అనుటకు ననుమానమును శ్రుతియును బ్రమాణము. ఇట్లుగాఁగా నిందుకు "ద్వాసుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి" అని శ్రుతియు నీశ్వరుఁడు గానవు ననాభేదమును ప్రమాణము. ఇట్లు చెప్పఁబడిన లక్షణములుగల శ్రీమహావిష్ణువు దనకంటె భిన్నులును, తనకంటె నామికులును శరీరులకును భేదముగలవారును, మొదలు లేని యవిద్యతోఁ గూడినవారును, ఇంచుక కర్తృత్వమును గొంచెపు తెలివియుఁ గలవారును, నిత్యమును దనకు ననుగుణమునునగు జ్ఞానము స్వరూపముగాఁగలవారును నగు జీవులను వ్యాపించియున్న బుద్ధిగలవాఁడనయి మిగుల సాత్త్వికులు రాజసులు తామసులు నని ముత్తెఱంగులఁగల జీవుల యదృష్టము బట్టి యనకంటె వేఱగు జీవులకుంగల పరస్పరభేదము మొదలగు వాని వలనను, అప్రాకృతము కర్మవశ్యములేని నిత్యములగు పరమాత్మ లకమొక నిత్యస్వరూపములగు ప్రకృతియొక్క తో ద్వారా లనను అప్రకృతియను జడమునకు కారణములగు గలట్టియు, నొండొంటికి వేఱుపాటుగలట్టియు, మహత్తత్త్వము మొదలు పృథివిదనుక గల యిరువదినాలుగు తత్త్వములు స్వరూపముగఁగలట్టియును, నచేతనమగు ప్రపంచమును బుట్టించుచు పాలించుచు రూపుమాపుచు నున్నవాఁడు. గావున జీవకోటికిని జడవర్గమునకును జడవర్గమునకును జీవకోటికిని, జీవులలో జీవులకును, జీవులకు నీశ్వరునకును, జడవర్గ

మునకు నీశ్వరునకును, భేదముగలదు. ఇట్లు నైదుతెఱంగులంగల భేదము నిత్యమై యున్నది.

అట్లీశ్వర భేదము నిత్యమగునపుడు జీవకోటిని బొందియున్న బంధముగూడ నిత్యమగుటంజేసి మోక్షమనునది లేకపోవుటయు ముక్తుండగువానికి బంధమును బ్రసక్తించునని యనవలదు. బంధమనునది జీవులను ననాదిగా బొందియున్న యవిద్యచేం జేయంబడినదగుటచేత నాయవిద్యయుం బరమపురుషునిసాక్షాత్కారమువలన నశించునదియని చెప్పుకొనవలసినది. శ్రుతులయందు "భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః । క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" అనగా పరావరే = బ్రహ్మాదులకంటె యుత్కృష్టుడై యుండునట్టి శ్రీమహాలక్ష్మీదేవికిం బతియైన శ్రీమన్నారాయణమూర్తి ప్రత్యక్షముగాగా జీవాత్మలయొక్క హృదయములయందున్న యజ్ఞానరూపమగు గ్రంథియు విడిపోవును. ఆయజ్ఞానగ్రంథి విడినతోడనే వేదవిచారణ(పరత్వ)మునందుం బ్రతిపాదింపంబడినట్టి శ్రీహరికంటెం బరదేవతలు లేరనియు జీవేశ్వరులకు వేరుపాటు లేదనియు గలుగు నానావిధములగు సంశయములెల్లను బోవును. నిత్యములు నైమిత్తికములునగు కర్మలు చేయకుండుటవలనం గలిగెడు పాపములును, జ్యోతిష్టోమాదులగు కామ్యకర్మలవలనం గలిగెడు పుణ్యములును స్వరూపముగంగల కర్మలెల్లను క్షీణించును. మఱియును "ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞై ర్గచ్ఛంత్యమూఢాః పద మవ్యయం తత్" అనగా పాపకర్మలవలనంగలుగు దుఃఖములు, పుణ్యకర్మలవలనగలుగు సుఖములునను రెండులగు ద్వంద్వములవలన విడువంబడి కామమోహాదులుగాని శుద్ధస్వభావులు నాశరహితమగు నా పరమపదమును జేరుదురు. అని శ్రీకృష్ణభగవానులచే నుపదేశింపంబడినది.

అయ్యా! పరావరే=అనుటచేత లక్ష్మీపతియను నర్థ మెట్లుదోపట్టుచున్నది? రెండుసంఖ్యల మాత్రమునకు లక్షణములను బొందించి వచ్చుచున్నది? ...యను నర్థమేల వచ్చుచున్నది? అనినంగాదు. "ఏకో హవై నారాయణ ఆసీత్। న బ్రహ్మా నేశానో నాపో నాగ్నీషోమౌ నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి న సూర్యో న చంద్రమాః। స ఏకాకీ న రమతే। అథ పునరేవ నారాయణః సోఽన్యత్కామం మనసా ధ్యాయతి తస్య ధ్యానాంతఃస్థస్య లలాటాత్... తేషు వీర్య... స్వేదోఽపతత్। ...ఏకాదశ... చతుర్ముఖో బ్రహ్మా జాయతే। ...స్య ధ్యానాంతఃస్థస్య లలాటాత్ త్ర్యక్షశ్శూలపాణిః పురుషో జాయతే" అనగా శ్రీమన్నారాయణమూర్తియొక్కండేకలండు. నలువగాని పశుపతిగాని వరవ పురుషుండు గాదు. మఱియును, వైశ్వానరుడును, చదువులు, పదులు, పుడమి, దిక్కులు వేవెలుంగు మొదలుగు నాయాదశలను యందుం బ్రతిపాదింపంబడినట్లు పరబ్రహ్మము గానేరదు. అశ్రీహరియొక్కం

పరమపురుషుఁడు. ఇట్టి పరమపురుషుఁడగు నా శ్రీమదాదినారాయణుఁడు దేవ కోకోరి డెందమునఁ దలపోయఁగా సత్యసంకల్పుఁడగు నతని నుదుటినుండి చెమట పడెను. ఆ చెమటబిందువులయందు వీర్యమును సృజించెను. అందు సువర్ణమయ మగు నొకయండము (గోళము) బొడమెను. దానియందు నలుమోములుగల బ్రహ్మ పుట్టెను. మఱియు వేరొండు దానిం గోరుచు నా పరమపురుషుఁడు మనమున సంకల్పించెను. ధ్యాననిష్ఠుఁడగు నా శ్రీహరి ఫాలభాగమునుండి మూడుకన్నులను గలిగిన ముమ్మొనవాలునుంగల పురుషుఁడొకఁడు బుట్టెను. అని మహోపనిషత్తు నందుఁ దొలుతఁ జెప్పఁబడి తరువాత "ఏష సర్వభూతాంతరాత్మా దివ్యోదేవ ఏకో నారాయణః। శ్రోత్రంచ శ్రోతవ్యంచ నారాయణః। చక్షుర్ద్రష్టవ్యం చ నారాయణః॥" అనఁగాఁ బ్రాణికోటులకెల్ల నంతర్యామియు దివ్యుఁడునగు నా శ్రీమన్నారాయణుఁడొక్కఁడే పరమపురుషుఁడు. అతఁడు శ్రవణేంద్రియము ను శ్రవణేంద్రియముచే గ్రహింపఁదగిన శబ్దాదికమును, నేత్రేంద్రియమును దీనిచే గ్రహింపఁదగిన రూపాదికమును దానయియున్నవాఁడు. అని చెప్పఁబడినది.

ఇంతియకాక, "నారాయణ ఏవేదగ్ం సర్వం యద్భూతం యచ్చభవ్యం" అని సృష్టికిముందుఁ దనకంటె వేరొండు లేనివాఁడగు (అద్వితీయుఁడగు) శ్రీనారాయణుని యునికిని జెప్పి, నలువశివ్రుఁడు మొదలగు సమస్తమైన చిదచిదాత్మక ప్రపంచముయొక్క నిషేధమును నిశ్చయించి విశేషముగఁ బ్రతిపాదించి, అటుపిమ్మట, శ్రీమన్నారాయణుని యిచ్ఛాశక్తిచే బుట్టిన చతుర్ముఖుఁడు రుద్రుఁడు లోనుగాఁగల స్థావరజంగమాత్మకమగు ప్రపంచముయొక్క సృష్టిని నుడివి, సమస్త ప్రాణికోటులకును నతఁడంతర్యామియని ప్రతిపాదించి, జరుగుచున్నట్టియు గటచినట్టియుఁ గాఁగలట్టియుఁ బ్రపంచమంతయు నాదినారాయణునకు నధీనమై యున్నదని నుతింపఁబడినది. గావున శ్రీమన్నారాయణుని సృష్టిలోఁ జేరిన నలువఁడు ముక్కంటి క్షరపురుషులపఙ్క్తులలోఁ జేరిన రుద్రుఁడు తనకు నధీనుఁడై యక్షరపురుషుండనఁబడుచు లక్ష్మీపతియైన పరమపురుషుఁడు గానోపఁడు. ఇకను పారిశేష్యన్యాయముచేత (అంతరను మిగిలియున్నవాఁడగుటచేత) పరమపురుషుండన లక్ష్మీపతియనియె యర్థము దోఁపట్టుచున్నది.

నారాయణుఁడను పేరును నిర్వచింపఁగాఁ బురుషోత్తముండను నర్థము ప్రతీయమానముగ నున్నది. ఎట్లనిన, నరులయొక్క సమూహము నారము; క్షరాక్షరాత్మకమగు నానారమునకు (జీవకోటికి) అయనము (ఆశ్రయము) అయినవాఁడు గాన నారాయణుండనఁబడుచున్నాఁడు. మఱియు నరములనగాఁ బుట్టుట గిట్టుట లోనుగాఁగల దోషములు, వీనికి నాశ్రయమైనవాఁడు గాఁడు గాన నారాయణుఁడనను నిర్వచనముచేత నా పరమపురుషుఁడు జననమరణాదిదోషరహితుండని యర్థము దోఁపట్టుచున్నది.

ఇంతియగాక, కేశవుండను నామముచేత నతఁడు నలువకంటెను, ముక్కం-

టికంటెను నధికుండని వక్కాణింపఁబడుచున్నది; ఎట్లనిన, ''కశ్చ ఈశశ్చ కేశౌ బ్రహ్మరుద్రౌ తౌ వహతి సన్మార్గే ప్రేరయతీతి కేశవః'' అనఁగా క యనఁగా బ్రహ్మ ఈశయన రుద్రుఁడు, వీరినిరువురను సృష్టి మొదలగు పనులయందు నియమింపుచు సన్మార్గమునందుఁ బ్రేరణజేయుటంజేసి కేశవుఁడనఁబడుచున్నాఁడు. ఈయర్థమునందు శ్రీమన్నారాయణమూర్తి వేల్పులనుఁగూర్చి పలికినవాక్యము ''ద్వావిమౌ పురుషశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ మమ। తదా దర్శితపంథానౌ సృష్టిసంహారకారణౌ'' అనఁగా సురపురుషులలో నుత్తములగు నలువ రుద్రుఁడు నను నీయిరువురును క్రమముగ నాయొక్క ప్రసన్నతవలనను గోపమువలనను బుట్టినవారు. వీరు నాచే సృష్టినిఁజేయుటకును లయముఁజేయుటకును జూపఁబడిన మార్గములు గలవారై యున్నారు. అని యుపబృంహణము; (శ్రుత్యర్థమును వివరించు పురాణాదికము)

ఇదియునుంగాక పురుషసూక్తమునందుఁగూడ ''వేదాహం''అను మొదలుకొని ''హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ'' అని చెప్పఁబడినది. అందుఁ బురుషోత్తముఁడను లక్షణముగల దొల్లిచెప్పఁబడిన పరమపురుషునిని మాహాత్మ్యవర్ణనపూర్వకముగ నెవ్వఁడెఱుంగునో యతఁడు మోక్షము నొందునని ప్రతిపాదించి, తరువాత నట్టిమహాపురుషుండెవ్వఁడను నాకాంక్షయందు ''ప్రజాపతిశ్చరతి గర్భే అంతః'' అని ప్రపంచముయొక్క సృష్టిని జేసెడు నలువకు జనకుఁడగుటయు, ''అజాయమానో బహుధా విజాయతే'' అని శ్రీరామాదులగు పది యవతారములు లోనుగాగల రూపములతో నావిర్భవించుటయు (నవతరించుటయు) ''హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ'' అని భూదేవికిని లక్ష్మీదేవికినిఁ బెనిమిటియగుటయు జూపింపఁబడినది.

ఇట్లుకాఁగా ''సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్'' అనుమొదలుగాఁగల సత్తు బ్రహ్మ, ఆత్మ, ఈశ్వరుఁడులోనుగ గలవానియందు సాధారణముగఁ బ్రవర్తింపుచున్న కారణవాక్యములు.(ప్రపంచకారణమును బ్రతిపాదించెడు వచనములు) మహోపనిషత్తునందు విశేషముగఁ బ్రతిపాదింపఁబడిన శ్రీమన్నారాయణపరము చేయుమని చెప్పుకొనవలెను. ''సదేవసోమ్యేదమగ్ర ఆసీత్''అను వాక్యమునందలి ఆసీత్-అనుపదము సాధారణమయియున్నది. పూర్వమీమాంసయందు (కర్మకాండయందు) ''అగ్నీషోమీయం పశుమాలభేత'' అనువిధివాక్యమునందు సాధారణముగ గోవు మొదలగువానియందు సామాన్యమగుటచేఁ బలుకఁబడినపశుపదము, ''ఛాగస్య వపాయా మేదసోనుబ్రూహి'' అని మేకదానికి సాధారణముగాకుండ శ్రుతమగుచున్న మంత్రవర్ణపదమగుటవలన మేకనే తెలుపుచున్నది ''ఛాగో వా మంత్రవర్ణాత్'' అని పూర్వమీమాంసయొక్క యారవయధ్యాయము 8 పటి యధికరణముయొక్క న్యాయము. మఱియు నిట్లు ''యథాగ్నేయోఽష్టాకపాలః'' అనుపట్లగూడ నెనిమిది కపాలములయందు సంస్కరింపఁబడిన పిం

డి మొదలగు సామాన్యద్రవ్యము "అపశ్యన్ పురోడాశం కూర్మంభూతం సర్పంతం" అను వాక్యశేషమువలన (కొఱవడిన వాక్యమువలన) సామాన్యముగాని పురోడాశమని యొప్పుకొనఁబడినది. గావున నట్లు పురాణములు ఇతిహాసములు మొదలగు నుపబృంహణములు ముఖ్యప్రమాణమగు శ్రుతికి విరుద్ధములుగామింజేసి ముఖ్యముగ శ్రీమన్నారాయణ ప్రతిపాదకములని యంగీకరింప నలయును. ఇందుకు, "వేదేరామాయణేచైవ" అను మొదలగు హరివంశవాక్యము దార్కాణము.

ఇట్లుకాగా, ఇట్టి పరవస్తువుయొక్క సాక్షాత్కారము నారదమహర్షి మొదలగు దేశికేంద్రులచే నుపదేశింపఁబడిన అష్టాక్షరిలోనగు నెనిమిదిమహామంత్రములయొక్కయు ముద్రలను ధరించుటయొక్కయు సామర్థ్యమువలన నుపాసించుటచేత సాధనసంపత్తి సిద్ధింపగా నీశ్వరానుగ్రహముచేత విరజానదిని దాటునపుడు ఆనదియందు మునుగుటవలన లింగశరీరభంగముగాగా శ్రీమన్నారాయణమూర్తి మేనునుఁ బోలినట్టియు ప్రకృతిసంబంధముగానట్టియు నానందఘనంబగునట్టియు దివ్యమగు దేహములభింపగా బ్రహ్మాండములను సృజింపఁదగుటయు శ్రీమహాలక్ష్మీదేవికిఁ జెనిమిటియగుటయుఁ దప్పయాఖండానందావిర్భావము స్వరూపముగగల మోక్షసామ్రాజ్యమును శుద్ధసాత్త్వికుఁడగు జీవుఁడు బడయఁగలఁడు.

ఇంతియకాక "మాము పేత్యఁతు కౌన్తేయ యేపిస్యుః పాపయోనయః। స్త్రియోవైశ్యస్తథా శూద్రాస్తేపి యాంతి పరాం గతిం" అని శ్రీకృష్ణభగవానులుపదేశించిన పదువున మంగలివాఁడు గుమ్మరివాడు సాలివాఁడు మొదలగువారును పశువులు పక్షులులోనుగాగల తిర్యగ్జంతువులును ముక్తినొంది శ్రీవైకుంఠపురమునందు నానారూపములుగల దివ్యమంగళవిగ్రహములవలనఁ గలిగెడు నానందమునను భవింపుచునుండును. ఇట్టి ముక్తియందును హెచ్చుతగ్గులు గలవు.

జీవులయు నీశ్వరునియు స్వరూపమునుబట్టి జీవులుమూఁడుతెఱంగులనుండుటకుఁ బ్రమాణమెద్ది? యనిన "ఊర్ధ్వంగచ్ఛంతి సత్వస్థా మధ్యేతిష్ఠంతి రాజసాః। జఘన్యగుణవృత్తిస్థా అధోగచ్ఛంతి తామసాః" అనగా కేవలసాత్త్వికజీవులు మీదుగ వెళ్లుదురు. రజోగుణప్రధానులగువారు నడుమనుందురు. తమోగుణముయొక్క వృత్తులుగలవారు క్రిందుగఁబోవుదురు. అని శ్రీగీతాశాస్త్రమునందుఁ జెప్పఁబడినది.

ఇట్లుకాగా, జీవులయు నీశ్వరునియు స్వరూపముయొక్క నిశ్చయమును, చిదచిత్తులయొక్క (స్థావరజంగమములయొక్క) ఏర్పాటును బంధమునకు మోక్షమునకు గల వ్యవస్థయు నుపపన్నమగునుగాని యద్వైతమతమునందది కిట్టుబడికాదు. అందు బ్రహ్మమునకంటె వేఱొండు వస్తువు నొప్పుకొనక జీవేశ్వరులకు నభేదము ప్రతిపాదింపఁబడినది. ఎద్దియో యొకతిరుస నవిద్యచే భేదమును గల్పిం

చితను అవిద్యయనునది యెవ్వనికిఁగలదను విచారణలో బ్రహ్మమునకు నజ్ఞత్వము ప్రసక్తించును. ఇదియునుంగాక శ్రుతియుఁగూడ నవిద్యామూలమగుటచే మృషాభూతమే (అనృతమైనదియే) యగును. అట్లు మిథ్యారూపమగు శ్రుతిచేఁ దెలిసికొనఁదగిన బ్రహ్మము మిథ్యావాదముచేఁ దోపట్టెడు నర్థమువడువున ననృతాత్మకమే యగును.

కనుక నీయద్వైతవాదము ప్రామాణికులచే నాదరింపఁదగినది కాదు. మీదఁబ్రతిపాదింపఁబడినతీరున నిర్దుష్టము (ఎట్టిదోసగులును లేనిది) అగుటవలన భేదవాదమే యొప్పుకొనఁదగినది. అని భేదవాదులు (ద్వైతులు) పలుకుచున్నారు. దీనింగూర్చి చెప్పఁబడుచున్నది.

ఈభేదవాదులు వచించెడు భేదమన నెయ్యది? అన్యోన్యాభావమా, (ఒకదానికొకటి లేకపోవుటయా) విరుద్ధధర్మము గలుగుటచేనగు నత్యంతాభావమా, (తమామును లేకపోవుటయా) వస్తువుయొక్క స్వరూపమా, ఏకత్వమునకు బ్రతియోగియా, (ఒకటియగుటకు విరోధియా) పెక్కులగుట నాక్రమించుటయా, భేదములేమి తమామును లేకపోవుటయా;

ఇందు నన్యోన్యాభావమనుటకు వలనుపడదు. అన్యోన్యమనుపట్ల నన్యత్వము (వేఱయదియగుట) పదార్థములకు స్వభావమా? లేక భేదము నిబంధనముగగల యొండొక యుపాధియా? ఇందు నన్యత్వము పదార్థస్వరూపమగుటంజేసి ఏకత్వముచే (ఒకటియగుటచే) గ్రమ్మబడియున్నను కడ: మొదలగునది తనకంటె దాను వేఱయదియని తోఁపట్టవలసి వచ్చునుగాన స్వభావమనుటకు వలనుపడదు. ఇకను భేదము మూలముగగల యుపాధియు భేదముగలుగునపుడు సరిపడదు. భేదముగూడ నిప్పటికిని సిద్ధింపకపోవుటచే నాత్మాశ్రయమను దోషముపట్టును.

ఇకను, కడవ వలువగానగుటయు వలువ కడవయగుటయు సంభవింపదను మొదలగునదియకదా ధర్మముగలవియగు (ధర్ములగు) ఘటపటములయందు ఘటత్వము పటత్వమునను ధర్మములను నిషేధించుట లక్షణముఁగలవైధర్మ్యము. ఈవైధర్మ్యము కడవయందే గడవయగుటయు, వలువయందే వలువయగుటయు నని నియమించునది యెద్దియేనున్నచో నపుడు సందర్భించును. భేదమే నియామకము (నియమించునది)యగుననిన దీనికిగమకము (తోఁపింపఁజేయునది) ఇప్పటికిని గన్పట్టదు; తెలుచుగ నూలుపోగులును మట్టియు గలుగుటయే భేదమును దోఁపట్టజేయునది యగునని యనవలదు. వలువయందే తంతుమయత్వమును (నూలుపోగులు తెలుచుగగలుగుటయు) కడవయందే మృణ్మయత్వమును (మట్టితెలుచుగగలుగుటయు) నను నసాధారణములగు (వేరొకదానికి లేని) ధర్మములు దోపట్టుట ధర్ములగునా ఘటపటములకు భేదము సిద్ధింపగా నుపపన్నమగును. ఆభేదమిప్పటికిని సిద్ధింపలేదుగాన నన్యోన్యాశ్రయమను దోషముపట్టును. ఇంతియకాక తంతుమయత్వము మొదలగు ధర్మములకు భేదముగూడ వానియవయవ

ముల వైధర్మ్యముచే నైనదని పైపైని చర్చింపఁబడెడు ననవస్థనే స్థాపింపుచున్నది గావున విరుద్ధధర్మముచేనగు నత్యంతాభావమే భేదమనబడునను రెండవపక్షము కిట్టుబడికా లేదు.

కడవ వలువ మొదదలగువాని స్వరూపము, వెఱువానిస్వరూపము ననుసరించి పొందకయున్నదని చెప్పనగలయును; లేనిచో స్వరూపములకుఁ గలియక (సాంకర్యము) గలుగును. వెఱువానిస్వరూపముల ననుసరించి యుండకపోవుట యేకారణముచేతనని పర్యాలోచింపఁగా భేదమునుబట్టియని చెప్పఁదగియున్నది. ఆభేదము ఇప్పటికింకను సాధింపఁదగినవాని కోటిలోనే జేరియుండుటంజేసి వెనుకఁజెప్పఁబడిన దోషమునే యవలంబించియున్నది. ఇదియునుంగాక తొంటివలె వెఱువానిస్వరూపములఁ జర్చజేయగా నన్యత్వము (ఇతరమైనదగుట) చేనగు దోషము పట్టును; మఱియును నిది వెండి యను మొదలగు తెలివి మింటిపువ్వును బోలినది యగును. అందు ముత్తెపుచిప్పయొక్క స్వరూపము వెల్లడికాకపోవుట చేత (తేటపడకపోవుటవలన) ఇదియని మట్టుకు దోషపట్టుచుండును. వెండియని మాత్రము నిశ్చయింపఁబడును. భేదము వస్తువుయొక్క స్వరూపమగుటవలన నిదియును (శుక్తికారజతజ్ఞానముగూడ) నుపపన్నము గాకపోవలసి వచ్చును.

అయ్యా! కనులకుంగల కామిల మొదలగు దోషములనుబట్టి శంఖమునందుఁ బచ్చదనముతోఁ పట్టునట్లు రశతళలాడుటలోనగువాని సామ్యముచేత దవ్వగుట మొదలగువాని దోషమునుబట్టి ముత్తెపుచిప్ప (మొక్కకలరూపు) వంగరూపు తేటపడక వెండివడువున తోఁపట్టుచుండునని యనవలదు. చేరువయందే యిది కడవయను మొదలగుప్రమారూపములగు తెలువులయందుఁ గూడ గడవమొదలగువాని స్వరూపములయం ప్రతిపాదింపదగినవానియు భేదముచేత యిదియను ననువృత్తమగు నేర్పాటుచేతను, కడవయను భేదముచే వ్యావృత్తమగుటచే భాసిలుట, వస్తువుయొక్క స్వరూపమే భిన్నమగుటంజేసి, లేకపోవలయును గావున వస్తుస్వరూపము భేదమను మూడవపక్షము సరిపడలేదు.

కడవ వలువ మొదలగు ప్రతినియతములైన వ్యక్తులలో నొక్కటియే యాక్రమింపఁబడుటచేత దానికిఁ బ్రతియోగి యెచ్చోటనున్నదిగాదో మేమెఱుంగము. ఇదియొకటి యిది యొకటి యను నపేక్షాబుద్ధిచేత ద్విత్వము (రెండగుట) బుట్టుచున్నదని యనవలదు. ఇట్లగుట యెచ్చటను గనపట్టలేదు. రెండుపట్లను బుట్టుచున్నదంటిరేని ఎచ్చటను గనుపడకపోవుటచే మింటిపువ్వువగిది నుండుటంజేసి యది యెచ్చోటనున్నదో తేలియఁబడకయున్నది. గాన నేకత్వమునకు బ్రతియోగి భేదమనబడునను నాల్గవపక్షముగూడ సమీచీనముగాదు.

(ఒకటి కాకపోవుట) అనేకత్వము రెండగుట మొదలగునది రూపుగఁ గనపడగుటచేత దానికి నాధారమగునది యెద్దియో తెలియఁబడదు గాన ననేకత్వాకారాంతి, భేదమను నైదవపక్షముంగిట్టుట లేదు. రెండుపిండముల యందు నిదియు

కటి యిది యొకటియను నపేక్షాబుద్ధిచేత ద్విత్వము జనింపుచున్నదనుటకు వీలు లేదు. ఆద్విత్వము మొదటిపిండమునందున్నదియా? లేక వేరొక పిండమునందున్నదియా? దేనియందున్నట్లును గన్పట్టలేదు. రెండింటియందును నున్నదనరాదు. అది ద్విత్వమునకు మారుపేరగుటచేత సాధింపఁదగినవాని కోటిలోనే చేరియుండుటంజేసి మనుపటివలె నాత్మాశ్రయములోనగు దోషములు ప్రసక్తించును.

ఇకను నీమతమునందించుకయు నభేద మొప్పుకొనఁబడలేదు గాన వేరుపాటులేమితమామును లేకపోవుట భేదమను నారపపదమునందుఁగూడ భేదము స్పష్టముగ గన్పట్టుటలేదు. శ్రీరామచంద్రుఁడు శ్రీకృష్ణుఁడు మొదలగు నవతారవిశేషములయొక్క బలమువలన నొండొంటికి వేరుపాటుగలుగుచుచే భాసిలుచున్న (దోపట్టుచున్న) లెక్కకెక్కుడగు కళ్యాణగుణములకు సమానముగ వేరుపాటులేమినే జేసెదు సకలసద్గుణ పరిపూర్ణుఁడగు పరమాత్మునకుఁగూడ నైక్యాంతము నభేదమని యొప్పుకొనుటవలన స్పష్టమనవలదు. అట్లొప్పుకొనినను, అభేదమనునది భేదమునకు వేరగుటంజేసి యొకదానియపేక్ష యొకదానికిఁ గలుగుటవలన నన్యోన్యాశ్రయమను దోషము పట్టును. ఇదియునుంగాక, కడవ వలువ మొదలగువానియందుఁ దోపట్టెడు భేదము వానికంటె భిన్నముకానిదియా? లేక భిన్నమయినదియా? భిన్నముకానిచో నభేదమేయగును. భిన్నమయ్యెనేని నాభేదమెట్టిదిగానాయని విచారణచేయఁబడదు. పైనైన భేదములవలనను మిక్కుటముగఁ బైకొనుటవలన ననవస్థనే నెలకొల్పును. ఇదియునుంగాక ఈభేదము స్వతస్సిద్ధముగ భిన్నములగు ఘటపటాదులయొక్క భేదమా? లేక వానికి భిన్నముకానిదియా? భిన్నమేయైనచో నాగంతుకముగ (నడుమ వచ్చినదగు) భేదముచేత సిద్ధమగు సాధనము గలదియగును. ఇకను భేదమునకు నభేదమునకును విరోధమువలన భిన్నమనుటకు వలనుపడదు.

ఓయి! ఒకదానితోఁ గలియక గన్పట్టుచున్న భేదమ్మును మాటిమాటికి చెప్పుచుటకు వీలులేదు గాన దానికేమిగతి? అనిన వినుము. రెండు మొదలగు పదార్థములకుంగల వేర్వేరగు లెక్కయొక్క వ్యవహారము (వాడుక) ...... చే నాక్రమింపఁబడిన పదార్థముయొక్క ఆవృత్తిమూలముగ ...... టవలనను దానిని మాని కనుపడకుండుటవలనను ఇట్లన్యాయ ...... రెండు మొదలగు వేర్వేరు లెక్కయొక్క వాడుక యేకత్వముచే ...... భిన్నమగు పదార్థముమూలముగఁ గలపని (కోరిక) యిష్టము ...... ప్పుకొనకతీరదు.

అన్యోన్యాభావము నిబంధనముగగల భేదముయొక్క వ్యవహారము ...... గాక స్వరూపమునందు మాత్రము నిలచియున్న ఘటపటములవలె నిది ...... వేరు ...... సామానాధికరణ్య ...... మగు నభేదమును దెలుపుచున్నది. గావున నీభేదవ్యవహారము అభేదమును ......

ముగఁగలది. ఇందు నభేదము ప్రకృతియు భేదము వికృతియు నగుటంజేసి ఘట పటాదులవలె భేదము కార్యకోటిలోఁ జేరినది. కనుక నైమవిధము లంబరగు భేదము నిత్యమని చెప్పుట యుక్తముకాదు.

అయ్యా! అభేదము మూలముగఁగలదని యొప్పుకొనఁబడిన ఈభేదము వెనుక జెప్పఁబడినవానిలో నొకటిగ్రామైనచో భేదమువడువున దూషణముచే నాక్రమింపఁబడుటంజేసి మొఱఁవోయినదగును. వానికంటె వెరయదిగ్రామైనచో దీని స్వరూపము మింటిపువ్వువడువునఁ గనుపడదు. అనినం జెప్పెదము. "ఏవ మ న్యోన్యస్య భిన్నానా మపరస్పర వేదినాం। జ్ఞానానా మనుసంధాన జన్మా నశ్యేజ్జని స్థితిః। నచే దంతః కృతానంత విశ్వరూపో మహేశ్వరః। స్యాదేక శ్చిద్వపు ర్జ్ఞప్తి స్మృత్యపోహన శక్తిమాన్॥ సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతి ర్జ్ఞాన మపోహనం చ। అమృతం చైవ మృత్యు శ్చ సదస చ్చాహ మర్జున॥ కార్య రూపేణ నానాత్వ మభేదః కారణాత్మనా। హేమాత్మనా యథాఽభేదః కటకాద్యాత్మనా భిదా" అనగా సమస్తప్రాణికోటులకు నంతర్యామియై యపరిమితమగు ప్రపంచము స్వరూపముగఁగల మహేశ్వరుఁడొకఁడు చైతన్యస్వరూపుఁడును, సర్వజ్ఞుఁడును, స్మృతిని నపోహనమును (ఊహాపోహలను) గలిగించెడు శక్తిగలవాఁడును నైవెలుఁగొందుచుండెనేని పరస్పరమును భిన్నములును నొకదానినొకటితెలసికొనజాలనివియునగు తెలువులయనుసంధానమువలన బుట్టినయుత్పత్తియొక్క యునికి నశించును అనియు, సకలప్రాణులహృదయములయందు నేనున్నవాఁడను. నావలననే స్మృతియు, జ్ఞానమును, నపోహనమును, నమృతమును (మోక్షమును) మరణము, నగుచున్నవి. సదసత్తులు (నిత్యానిత్యములు) నేనయైతిని. అనియు, బంగారులో భేదము లేకపోయినను కటకకుండలాదులకు భేదమున్నట్టులు కార్యస్వరూపముచే భేదమును గారణస్వరూపముచే నభేదము నగును. అనియు నిట్లు ఈశ్వరప్రత్యభిజ్ఞ మొదలగు సిద్ధాంతములరీతిచేత, భావము నభావము లక్షణముగఁగల సకలపదార్థములయొక్క యునికియు, న్యాప్తియు, మాత్రము స్వభావముగఁగల పరమప్రమాతయగు పరమేశ్వరునియొక్క స్వాతంత్ర్యతవలనఁ గడలితగఁగల రీతిచేత గట్టిపడి గడ్డకట్టినయుప్పతీరునను నీచే నొప్పుకొనఁబడిన యన్యోన్యాభావమునకు విలక్షణమగు భేదముయొక్క దౌర్భాగ్యమును నిష్ఫలమగు నభేదముయొక్క సౌభాగ్యమును కలియుటవలనఁ గలిగిన ఏర్పాటునిబంధనముగఁగల భేదమే విశ్వమునకును విశ్వేశ్వరునకును మాచే నొప్పుకొనఁబడుచున్నది. ఇందుకు "యతో వా ఇమాని భూతాని జాయంతే—ఏకోఽహం బహు స్యాం ప్రజాయేయేతి—అజాయమానో బహుధా విజాయతే" అనుమొదలగు శ్రుతులును, "భూమి రాపోఽనలో వాయుః ఖం యనో బుద్ధి రేవచ। అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా" అను శ్రీభగవద్గీతా

స్మృతియునుఁ బ్రమాణములు. అనగా నేపరమేశ్వరునివలనఁ బుడమి మొదలగు జడవర్గమును నలువ మొదలగు పురుషుడనుకగల చేతనజాతమును బొడముచున్నదో; నేనొక్కరుఁడనే సృష్టికొఱకు పెక్కురూపులగుచున్నాడను; పుట్టువులేనివాఁడగు నాయీశ్వరుఁడు పెక్కుతెఱంగులఁ బుట్టుచున్నాఁడు; పృథివ్యాపస్తేజోవాయురాకాశములను పంచమహాభూతములును మనోబుద్ధ్యహంకారములు మూడునుం గలసి యెనిమిదివిధముల నాయొక్క ప్రకృతి భిన్నమైయున్నది. అనియును పైశ్రుతిస్మృతులకు నర్థము.

అయ్యా! విభాగమనునది సంయోగము మొదటగలదగుటంజేసి మేరుమందర పర్వతములకును, పూర్వాపరసముద్రములకును, పూర్వాపరదిక్కులకును, సంయోగ మెప్పుడును లేకపోవుటచేత భేదము లేకపోవుననినం గాదు. కల్పాంతసమయమున నీచేనొప్పుకొనఁబడిన ప్రకృతియందుఁ జిదచిద్రూపములగు నెల్లపదార్థముల సంయోగముంబోలి మాచే నంగీకరింపఁబడిన పరమేశ్వరుండను నామాంతరముగలట్టియు జ్ఞానక్రియలు లక్షణముగఁగలట్టియు విమర్శశక్తి భావములునభావము స్వరూపముగఁగల ప్రపంచమునెల్ల సత్తనిచ్చుచున్నది. శక్తికిని శక్తిగలవానికిని భేదము నభేదము నను వికల్పము చేఁగల్పింపఁబడిన శక్తియందుఁగూడ నిదిసంభవింపదు. ఆవిమర్శశక్తియే భేదమును నభేదమును సమకూర్చుటకుందగిన సామర్థ్యము గలదిగానై యున్నది. మీచేనొప్పుకొనఁబడిన యాన్యోన్యాభావము నిబంధనముగఁగల భేదమునకుంబోలి మాచేనొప్పుకొనఁబడిన విభాగమునిబంధనముగఁగల భేదమునకు నభేదముతో విరోధములేదు. గావునఁ బట్టె కడవ యని యభేదమువలన విభజింపఁబడుటంజేసియా యభేదముతో విరోధములేదు. మాచేఁగూడ నాభేదమే యంగీకరింపఁబడదుగాక యనిన నట్లయినచో భేదమభేదమునందేఁ బర్యవసన్నమగుటంజేసి యపసిద్ధాంతమగును. గాన నీయధికప్రసంగమింతతోఁ జాలును.

కులక్రమమునుండివచ్చిన సద్గురువువలన నుపదేశింపఁబడిన మంత్రము నుపాసించుటవలనఁ బరమేశ్వరునిసందర్శనము గలుగగా జీవునకు ననాదిగాగల యవిద్య నశించును దానినిబట్టి యాపరమేశ్వరునితో సామ్యము లక్షణముగఁగల మోక్షములభించునని యెద్దిచెప్పఁబడినదో యది సరిపడలేదు. వారిమతమునందు జీవునకుఁ బరమేశ్వరుని సందర్శనమగుటయే సంభవింపదు. ఏలయనిన; జీవుడన నెట్టివాఁడు? అణుపరిమితిగలవాఁడనిన నాయణువు నిరవయవమగు పరమాణువువంటిదియా? సావయవములగు త్రసరేణువులు మొదలగువాని లక్షణములను బోలియున్నదియా? ఆజీవాణువు పరమాణువువంటిదనుటకు వలనుపడదు. అణువు ప్రత్యక్షముకానిదగుటచేత నేనను స్వరూపముగల యింద్రియమునకు బ్రత్యక్షమగుట లేకపోవలయును. అట్లుకాగా ప్రత్యక్షముకానిది మింటిపువ్వువలెవునఁ బ్రసిద్ధముకాకపోవుటచేత బంధమునకు మోక్షమునకును నాశ్రయములేక

పోవుట ప్రసక్తించును.

అయ్యా! కనులు చెవులు మొదలగు బాహ్యేంద్రియములకుఁ బ్రత్యక్షమగుటనుగూర్చియే పెద్దదియగుటయుఁ బొడమినరూపునుఁ గారణములగును గాని మనస్సు మొదలగు నంతఃకరణమునకుఁ బ్రత్యక్షమగుటనుగూర్చి కాదనిన నట్లయినచో నణువు నేననియెడుపరామర్శ, లక్షణము స్వరూపమునుగల యింద్రియములకు వేరుగా నిదియని భాసిలుచున్నదియా? ఆయింద్రియములతో వేరుపాటు లేకయున్నదియా? వేరుగా నిది యని కన్పట్టకుండుటంజేసి మొదటిపక్షము కిట్టులేదు. నేనను స్వరూపముగల యింద్రియములవలనఁ గలుగు తెలివికంటె వేఱుగాక వెలుఁగొందుటయందు వానిస్వరూపముకంటె విశేషము లేమింజేసి యనిత్యత్వము ప్రసక్తించును. గాన రెండవపక్షముగూడ కిట్టుటలేదు.

బుద్ధిమొదలగు గుణములచేఁ ననుమానింపబడుచుండుననియంటిరేని నట్లనుమానించువాఁడు గన్పడకపోవుటచే నెవనిచే ననుమానింపఁబడుచుండెనో మేమెఱుంగము. బుద్ధిమొదలగు గుణములే యనుమానింపుచుండెనేని నట్లనుమానింపఁబడెడు జీవునకును నితనిగుణములగు బుద్ధిమొదలగువానికిని వేరుపాటు కలదా, లేదో? అనిత్యములగు బుద్ధిమొదలగువానికంటె భిన్నము కాకపోవుటంజేసి యీజీవాత్మకు ననిత్యత్వము ప్రసక్తించునుగాన జీవునకు బుద్ధిమొదలగువానికిని వేరులేదనుటకు వలనుపడదు. ఇకను వేరుపాటు గలిగెనేనిఁ గడవ లోనగు నదియుంబోలి యాత్మ, తాదాత్మ్యరూపమగు సంబంధముచేత బుద్ధియొక్క పుట్టువునకు నధికరణరూపమైన చెప్పఁబడునుఁ గానేరదు. ఇంతియకాక బుద్ధికిని నాత్మకును కడవకును వలువకునుఁ బోలి వేరుపాటుగలుగఁగా తాదాత్మ్యము సంభవింపకపోవుటచేత బుద్ధిమొదలగునవి, యాత్మధర్మములు కాకపోవలసి వచ్చును. అట్లుకాగా బుద్ధిమొదలగు లింగములచేత ననుమానించుటకు శక్యముకాదు గాన నాత్మకును బుద్ధ్యాదులకును భేదముగలదనుటకు వీలులేదు.

ఇకను జీవాణువు సావయవములగు త్రసరేణువులు లక్షణముగ గలదను రెండవపక్షము చెప్పఁబడిన దూషణముచేతనే గ్రమ్మబడియుండుటంజేసి సమీచీనము గాదు.

ఈయపవాదము త్రసరేణువుయొక్క కల్పనకు మధ్యమమగు పరిమాణము నిత్యముకాకపోవుటచే వ్యాపింపఁబడుటంజేసి దీనికి విశేషమగును. మఱియును, జీవుఁడు స్వరూపములగు నింద్రియములచేత (అంతఃకరణముచేత) దెలిసికొనఁదగినవాఁడయినచో జడప్రాయుఁడు గావలసివచ్చును. కడవ మొదలగునవి కన్నులు మొదలగు బాహ్యేంద్రియములచేఁ దెలిసికొనఁదగిన జడములయ్యె నంతఃకరణరూపమగు స్వరూపేంద్రియమునకు గోచరమగు నాత్మ జడమనుటకు వీలులేదని నుడువవలదు. అంతఃకరణమునకు మాత్రము గోచరమగు సుఖదుఃఖాదికము స్మరింపఁబడెడు కడవ మొదలగునవియుంబోలి జడము తప్పనిసరిగనగును. ఇప్పా

పత్తియందు (ఇట్లొప్పుకొనినయెడల) నేను దీనిని నిశ్చయించుచున్నాను; తెలిసికొనుచున్నాను. చేయుచున్నాను. అను మొదలుగ స్వప్రకాశమును దెలియఁజేయుఁదగుట లేకపోవలసివచ్చును. లేనిచో మాకేమికొదువ? అనిన నట్లైనచో నాత్మజడవర్గములోఁ జేరుటంజేసి, "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను మొదలగు నౌపనిషదశాస్త్రమెవ్వనింగూర్చి ప్రవర్తిల్లినది? పరమేశ్వరుఁడెవ్వనికిఁ బ్రత్యక్షమగును (సాక్షాత్కరించును?)

ఇంకొకటి, బ్రహ్మమునుఁ దెలసికొనఁదలఁపుగల జీవుఁడు తనకుఁ దాఁ బ్రకాశిలుచున్నవాఁడా? లేక వేరొంకుదానిచేఁ బ్రకాశింపఁబడుచున్నవాఁడా? ఇందు వేరొకదానికి లోఁబడిన ప్రకాశముగలవాఁడయ్యెనేనిఁ గడవమొదలగువానింబోలి జడుఁడగుటవలనఁ దెలసికొనఁదలఁపుగలుగుట సంభవింపదు. గాన రెండవపక్షము సరిపడలేదు. ఇకను దనకుఁ దానెలుగొందువాఁడైనచో నా జీవుఁడెట్టివాఁడు? కడవలోనగువాని ప్రకాశమువడువునఁ గొలదిగాగు తనవెలుగుగలవాఁడా? అపరిచ్ఛిన్నమగు (కొలదికి మీరిన) తనవెలుగు గలవాఁడా! ఇందుఁ దనమట్టుకుఁ బ్రకాశిలఁజేసికొనువాఁడయ్యెనేనిఁ దనయందుమాత్రము నిలచియున్న కడవయొక్క ప్రకాశము వెలుదానిం బ్రకాశిలఁజేయఁదగనిది యగునట్లు వేరొకదానిని వెలిగింపఁదగినవాఁడు కాకపోవలయును.

అయ్యా! జీవుఁడు కడవమొదలగువానివడువున నొక్కతననుమట్టుకే ప్రకాశిలఁజేసుకొనువాఁడుగాడు. మఱియేమనిన దీపముపగిది వేరొకదాని యపేక్షలేని వెలుగుగలవాఁడగుచుఁ దనవిషయమును దాఁబ్రకాశిలఁజేసి కడవ వలుసలోనుగాగల పదార్థములనుగూఁడ బ్రకాశిలఁజేయువాఁడగుచున్నాఁడు. అట్లగుటంజేసి జీవుఁడణుస్వరూపుఁడై మేనులో నొకతావున నున్నవాఁడయ్యు నతని తెలివి యెల్లయెడలఁ గ్రమ్మెడు గొనముగలదగుటవలన "నాకు కాలియందు నొప్పియుఁ దలయందు సుఖమును గలదు" అని యొడలంతటను దెలివి గలుగుట సంభవింపుచున్నది. ఇందుకు "ప్రజ్ఞయా శరీరం సమారుహ్య" అను శ్రుతియు "వ్యతిరేకో గంధవత్" అను బాదరాయణసూత్రమును బ్రామాణము. గుణముగలదానిని విడచి గుణముండదను నియమమువలన జీవాత్మ యణుస్వరూపముగాగా నాజీవాత్మయొక్క ధర్మమైన బుద్ధియు నాత్మయందు మాత్రము నిలచియుండునని చెప్పఁదగియున్నది. ఉదహరింపఁబడిన బ్రహ్మసూత్రమునందలి "గంధవత్" అను దృష్టాంతముగూడ సరిపడియుండలేదు. గంధముగూడ గుణముగలదానిని మానియుండనోపదు. పువ్వులొక తావున నుండినను వానియందలి వాసి యాపువ్వులు లేనిచోటనుగూడఁ గన్పట్టుటంజేసి పైనిఁజెప్పఁబడినదోషము లేదనవలదు. గుణిని విడచి గుణముండదను నియమమువలన వాసనగలపట్ల పువ్వుల యవయవములు సూక్ష్మరూపమున నుండునని కల్పింపఁబడుచున్నది. గా

న వెనుకఁ జెప్పఁబడిన దోషము పట్టకతీరదని యనవలదు. పువ్వులయొక్క యవయవములు వాసనతోఁ గలసివచ్చునవియా? లేక కలయకుండ వచ్చునవియా? కలసివచ్చెనేని బువ్వులు దగ్గిఓలి చిన్నచిన్న వగుచుండవలయును. జీవునియొక్క భోగింపఁదగిన యదృష్టమునుఁబట్టి యెన్నెన్ని యవయవములు వెడలుచుండునో మఱల నాయవయవములన్నియుఁ బూర్తియగుచుండుననిన నిట్టికల్పనకు బ్రమాణము లేదు. ఎన్నియవయవములు వెడలునో యన్నియవయవములు నిండుచుండుటయు నట్టియదృష్టమునుఁ గల్పించుటయుఁ జాలగౌరవము. లాఘవముగఁ దావి లేనితావున గుణము గలదానిని విడచి గుణముండదను నియమము గల్పింపఁదగియున్నది. సంబంధముగలదానిని విడచి సంబంధముండదను నియమము సమవాయము లేనిపట్టున సమవాయము నిత్యమగుటంజేసి సంయోగము నంగీకరించునట్లు ఇచ్చటఁగూడ వాసన వ్యాపించెడు గుణముగలదగుటచేతఁ దావి లేనితావున నీనియమము కల్పింపఁదగియున్నది.

ఇంతియగాక, వాసనతోఁగూడి పువ్వుల యవయవములు వెడలివచ్చెనేని నప్పుడు వానియందలి వాసనయుఁ బడయఁబడినదై తెలియఁబడిన నోరుగలవానికి నాగంధమునందుఁ గలరసముగూడ (చవిగూడ) గంధముతోఁ గూడియుండుటవలనఁ దెలియఁదగినది గావలయును. మఱియును సందులేకుండ మూయఁబడినట్టియు లోహముచేఁ జేయఁబడినట్టియు నొక బరిణియ నడుమనున్న కస్తూరియొక్క మిక్కుటమగువాసన; యెల్లవారియనుభవమునకును గోచరమగుచు వెలుపలకు వెడలివచ్చును. ఇందు నవయవములతోఁ గూడివచ్చుటనుఁ గల్పించుట యొంచుకయును సరిపడియుండ లేదు. ఆబరిణియకుఁ గన్నమైన నుండవలయును. లేక మఱల నాకస్తూరిని దూనిక సేయునప్పుడు తక్కువగునైనఁ గావలయును. అట్లు గన్పట్టుట లేదు. కనుక పువ్వుల యవయవములు గంధముతోఁగూడి వచ్చునను మొదటిపక్షము గిట్టుబడికాలేదు. ఇకను ఇంద్రియములకు గోచరములుగాని పరమాణువులవడువున యోగ్యములు (వాసనతోఁ గూడినవి) కానిచో గంధమునకుయొక్క యుపలబ్ధియుఁ (ఎఱుకయు) గలుగదు. గావున రెండవపక్షముఁగూడ సరిపడుట లేదు.

ఇట్లగుటంజేసి జీవుఁడణుస్వరూపుఁడయ్యు నిల్లు మొదలగువానిలో నొకమూలనున్న దీపము మొదలగువానింబోలి తనయొక్క వెలుగు వ్యాపించెడు గుణముగలదని యొప్పుకొనుటవలన నొడలంతటను గ్రమ్మినతెలివిని గ్రహించుచుండుటయుఁ గడవ మొదలగు విషయములనుఁ బ్రకాశింపఁజేయుటయు జీవునకు సంభవింపుచున్నదనిన నిట్లు కాదు. ఏమనిన వినుము.

గుణమునకును గుణము కలదానికిని వేరుపాటు (భేదము) కలదా లేదా? చైత్రుఁడనువానికిని మైత్రుఁడనువానికినిఁబోలి భేదము కలుగఁగాఁ బ్రపంచమునందలి సుఖదుఃఖాదుల యనుభవమునకుఁ దక్కినవాని యుపలబ్ధి యుండదు.

మఱియునవి తద్ధర్మములు కాకపోవలసివచ్చును. ఇక భేదములేనిచో వ్యాపించు టను ప్రకాశమునకు వేరగుటంజేసి యణుస్వరూపుఁడగుటకు భంగము ప్రసక్తించు ను. నీచేనొప్పుకొనఁబడిన భేదమునకు నభేదముతో విరోధమువలన గుణ గుణు లకు భేదాభేదసునుటకును వీలులేదు.

అయ్యా! రాహువుయొక్క శిరస్సు, బ్రహ్మముయొక్క ఆనందము, శిర స్సుయొక్క స్వరూపము, అను మొదలుగ వేరుపాటులేని వస్తువులయందు భేదము యొక్క వ్యవహారము వేరొండుతీరున నుపపన్నము కాకపోవుటచేతను, "భిద్య తే అనేన" దీనిచే వేరుపాటుసేయఁబడుచున్నది యను కరణవ్యుత్పత్తిచేతను బుట్టినట్టివిభేదము (భేదించుట) లక్షణముగఁగల విశేషము తప్పక యొప్పుకొ నఁదగియున్నది. అట్లుకాగా వ్యాపించుట యనుగుణముతో వేరుకానట్టియు గు ణమునగలట్టియు జీవునియందు నణువని విశేషమువలనఁ గలుగు భేదము సంభవిం పుచున్నది. అనినంగాదు. మీచేనొప్పుకొనఁబడిన యావిశేషమనునది తన (జీ వుని) యొక్క ధర్మమా? లేక పెరదాని (జడమగు వేరొకదాని) ధర్మమా? జీ వునకంటె వేఱదియగు జడమునకు ధర్మమైన విశేషముతో భేదములేనిచే తన స్వరూపమునందు భిన్నముగఁజేయుటకు శక్యముకాదు. శక్యమైనచో నపుడు వి వర్తవాదిచే నంగీకరింపఁబడిన యవిద్యయను నామాంతరముగలుగుట విశేషమున కు సంభవించును. గాన విశేషము జీవునికంటె వేరొండుగాని ధర్మముగాదు. తన (జీవుని) ధర్మమైనచో నణువుయొక్క ధర్మమగు విశేషమునకును నణువు నకును భేదముగలదా? లేదా? భేదము గలిగెనేని కడవకును వలువకును బోలి వానిధర్మము కాకపోవలసివచ్చుటచే నిక నేనిధర్మమో మేమెఱుంగము. అట్లొ ప్పుకొనఁబడుటయులేదు. కన్పట్టుటయు లేదు. ఇక విశేషమునకు నణువున కు భేదములేనియెడ విశేషము,దాని (అణువుయొక్క) స్వరూపమగుటలో విశే షము లేమింజేసి విశేషముచేఁజేయఁబడునదని చెప్పుటయు సమీచీనముగాదు. అట్లుగాగా నణువనిచెప్పుట పారిభాషికమే (జీవుఁడు చక్షురాదీంద్రియములకు గోచరుడుగాక "అణోరణీయాన్" అనుటచేతఁ బరమసూక్ష్మస్వరూపుఁడగుట చే నణుస్వరూపుఁడను వ్యవహారమువూత్రమే) యగును. ఇకను మీదఁజెప్పఁబడిన తీరున "భేదమునకు నభేదముతో విరోధమగుటవలన" నను హేతువునుబట్టియే భేదాభేదముఁగూడ సంభవింపదు. మఱియు నణువునకును విశేషమునకును భే దములేకపోయినను వానికి భేదమును గలిగించెడు వేరొండు విశేషమునొప్పుకో నవలయుననిన నావేరొండువిశేషముగూడ ఎట్టిది? అని విచారణజేయఁబడుచు నోలినిఁబైపైని ననవస్థనే నెలకొలుపుచున్నది గాననట్లంగీకరించుటకువలనుపడదు.

పోనిమ్ము విశేషముండుగాక; ఆవిశేషముచేత, నభిన్నమగు వస్తువునందు, భేదవ్యవహారమును గలిగించెడు జ్ఞానముబుట్టుచున్నదా? లేక యభేదజ్ఞానము బుట్టుచున్నదా? "అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయం" అని శ్రీకృష్ణభగవానులచే

నుపదేశింపఁబడుటవలన నాత్మయొక్క స్వరూపము జ్ఞానమయమగుటచే భేదించుటకు వీలులేనిదిగాన మొదటిపక్షము కిట్టుబడికాదు. ఇకను అభిన్నమగువస్తువునందు భేదవ్యవహారమును బుట్టించెడువిశేషము, అదిలేకపోవుట గలదానియందు దానిప్రకారముగలజ్ఞానమును గలిగించునదియగు దోషముయొక్క స్వరూపము నొందినదై నిన్ను సగమువివర్తవాదినిగఁజేయుచు ముగియునని సూక్ష్మమగు దృష్టికి గోచరమగుటవలన రెండవపక్షముగూడ సరిపడుటలేదు.

అయ్యా! ఈవిశేషము దానియభావముగలదానియందు దాని ప్రకారముగల జ్ఞానమును గలిగించునదియని మేమనలేదు. మఱియునిన నొకవస్తువునందు రెండుబుద్ధులను గ్రహించునదియని మాచేఁ జెప్పఁబడుచున్నది. అని చెప్పుటయును సరికాదు. ఒక్కటియయగు చంద్రమండలమునందు రెండు చందురులను బుద్ధినిగలిగించెడు చిపిటీకరణముం (వ్రేలితోఁ గనురెప్పపై నొక్కుటయుం) బోలి, దోషరూపంబగుటను దప్పకయుండును. ఒకవస్తువునందు రెండగుటలేమింజేసి అదికానిదానియందు నదియను జ్ఞానమును గలిగించునది యగుటచేత మరల ఘట్టకుటీప్రభాతన్యాయము (సుంకమునుడీయు పాకను దప్పించుకొనవలెనని రాత్రిరంతయుం బెడత్రోవలం దిరిగితిరిగి తెల్లవారుసరికిఁ దుదకాపాకకడకే జేరుకొనుట) పైఁబడకమానదు. అట్లుకాగాఁ బ్రకృతమునందు నణుత్వమునకును, వ్యాపకత్వమునకును విరోధమగుటవలన వ్యాపించునట్టి ప్రకాశము ముఖ్యస్వరూపముగఁగలజీవునియందు నణుత్వములేమింజేసి, అణువునందు వ్యాపకత్వములేమింజేసి విశేషము, తదభావవతితత్ప్రకారకజ్ఞానసంపాదకము (అది కానిదానియందు నదియను జ్ఞానమును గలిగించునది) కాకతీరదుగాన నీవేల వివర్తవాదిని నిందించెదవు? పైదోషము మీయిరువురకును సమానమేకదా? పాముకుండలము (చుట్ట) అనుపట్ల పామునకునుఁ గుండలమునకును భేదము నభేదముంబోలి, అణుత్వమునకును వ్యాపకత్వమునకు విరోధములేదు. పామునందును బంగారుమొదలగువానియందు నుంగల కుండ్రదనమనుపాధినిబట్టి కుండలమను ప్రతీతి యాగంతుకమైనది. విశేషము ఆయాపదార్థములకు (వస్తువులకు) ధర్మమని యొప్పుకొనఁబడుటచేత నది యుపాధికాదు. రాహువుయొక్క శిరస్సనుపట్ల రాహువుకంటె వేరుగ శిరస్సునకుదృశ్యత్వము (ఉనికి) లేమింజేసి యభేదమునందు షష్ఠీతత్పురుషసమాసము. భేదముయొక్కవాడుక (వ్యవహారము) అన్ననో ప్రమాతయొక్క యిచ్ఛనుబట్టి చెప్పఁబడుచుఁబారిభాషికమైనదిగాని వాస్తవమైనదికాదు. బ్రహ్మముయొక్క ఆనందము అనుమొదలగుపట్లగూడ షష్ఠీవిభక్తి యీతీరుననే వివరింపఁదగియున్నది. ఇట్లుకాగా విశేషముచేనగు భేదముయొక్క వాడుకయుఁబారిభాషికమగుటకంటె వేరొండువిశేషములేదుగాన మామతముచేత విరోధమును బరిహరించుట వాస్తవమగు భేదముయొక్క వ్యవహారమును బుట్టించునదియగుట సంభవింపకపోవుటవలన సులభసాధ్యము. అట్టివ్యవహారము వాస్తవమగుభేదము నపేక్షించునది

యగుటను, అన్యోన్యాభావముయొక్క నిబంధనము రూపముగఁగల వాస్తవములగు భేదాభేదములకు విరోధమువలనను, నొకచోసమావేశము సంభవింపకున్నది గావున మేనిలో నొకచోనున్న యణుజీవునకు నెల్లయవయవములయందును చైతన్యముయొక్క నుపలబ్ధియు, (ఎఱుకయు) తనకంటెఁ బెరలగు విషయములను బ్రకాశిలజేయఁగలుగుటయు సంభవింపదు. ఇట్లు జూపఁబడినతీరున వ్యాపించెడుగుణము గలుగుటయు సంభవింపదు.

ఆర్యా! అణువను నీవ్యవహారము పారిభాషికమేగాని పారమార్థికము గాకపోయినను నాత్మ, వ్యాపించెడుప్రకాశము ముఖ్యస్వరూపముగ గలదియే యగును. గానఁ జెప్పఁబడినదోషము లేదనినంగాదు. ఆత్మ- మేనునకుండదగిన పరిమాణముగల ప్రకాశము (వెలుగు) స్వరూపముగలదియా? లేక అపరిచ్ఛిన్నమగు (కొలదిగాని) వెలుగు స్వరూపము గలదియా? ఇందు మొదటిపక్షమునందు మేనునందుమట్టుకు నిలచియున్న వెలుగుగలదగుటచేత మేనునకు వెలుపలనున్న కడవలోనగు విషయములనుఁ బ్రకాశిలజేయునది కాకపోవలసివచ్చును. మఱియు మధ్యమమగు బరిమాణముగలది యనిత్యత్వముచే వ్యాపింపఁబడినదియగుటంజేసి నిత్యమైనదియుం గాకపోవలయును.

ఈచెప్పుటచేత "జీవోఽణుమూర్తి ర్విభుబుద్ధిశాలీ జ్ఞానస్వరూపో గణనీయకర్మా। జ్ఞానక్రియాశక్తి సమ స్త్వయాహం దాసైకభూతో భగవన్ వపుస్తే" అనగా ఓభగవానుడా! జీవుఁడణుస్వరూపుఁడును, వ్యాపకమగు చైతన్యముగలవాఁడును, జ్ఞానము స్వరూపముగఁ గలవాఁడును, లెక్కింపఁదగిన కర్మలుగలవాఁడును, నగును. ఇట్టి జీవాత్మనగు నేను జ్ఞానశక్తిచేతనుఁ గ్రియాశక్తిచేతను నీతో సమానుఁడనుగాక నీకు దాసుఁడనై నీశరీరమయితిని. అని పలుకుచున్న చిదచిద్విశిష్టేశ్వరవాది నిరసింపఁబడినవాఁడని తెలియునది.

ఇకను ఆత్మ, అపరిచ్ఛిన్నమగు (తెంపులేని) ప్రకాశము స్వరూపముగగలదయ్యోనేని తానట్టిదియగుచు నెట్టి ఈశ్వరునిఁ దెలసికొనును? ఉపాసించును? సాక్షాత్కరింపఁజేసికొనును? తెంపులేని వెలుగుగలదానిని వెలుగించునది వేరొండుండదు. జీవేశ్వరులిరువురును నపరిచ్ఛిన్నమగు స్వయంప్రకాశము స్వరూపము గలవారగుటవలన రెండుదీపములవడువున నొండొరులయపేక్షలేని స్వాతంత్ర్యముగల స్వయంప్రకాశమగు స్వరూపము గలవారగుటచేత నీజీకీశ్వరులకు- వేద్యవేదకభావము (తెలసికొనఁదగినవాఁడు దెలసికొనువాఁడు నగుట) సేవ్యసేవకభావము (కొలువఁదగినవాఁడు, గొలుచువాఁడు నగుట) నియమ్యనియామకభావము (నియమింపఁదగినవాఁడు నియమించువాఁడు నగుట) అను మొదలగునవి సంభవింపవు. పరిచ్ఛిన్నమగు (కొలదియగు) తన వెలుగుగల ఈశ్వరునిఁ దెలసికొనఁగోరుదనిన నట్టియీశ్వరుఁడు బరిచ్ఛిన్నములగు ఘటపటాదులను మాత్రము వెలుఁగొందఁజేయుఁ జిమ్మాపమగు వెలుఁగుగలవాఁడే యగును. జీవుని జ్ఞా

సమునకు గోచరుఁడగుటచేత కడవలోనగువానివలె జడుండగుటయుఁ బ్రసక్తించును. కనుక యెవ్వనిచేత నుపాసింపఁదగినవాఁడును గానేరఁడు. జ్ఞత్వము కర్తృత్వముగల యపరిచ్ఛిన్నుఁడనుటచేత సృష్టికి తరువాతఁ గాదగినవాఁడు సృష్టికి ముందు లేకుండబోఁడు.

అయ్యా ! సమస్తమును సమస్తమును గానిదియు సృష్టియైన తరువాత గనిగనున్నను బరమేశ్వరునకు మూఁడుకాలములయందుఁగల యెల్లవస్తువులయొక్క జ్ఞానముగలదని యంటిరేని యట్లు గాఁదు. జ్ఞానము- సవిషయకము (కడవలోనగు విషయములతోఁ గూడియుండునది) అగునను నియమముకలన, సృష్టికిముందుఁ గడవమొదలగు విషయములు లేమింజేసి ఈశ్వరుఁడు సర్వజ్ఞుండెట్లగును? ప్రకృతి నిత్యమగుటవలన నపుడు వ్యక్తమగు (పెద్దరూపుగల) కడవమొదలగు విషయములు లేకపోయినను సూక్ష్మరూపములతో నావిషయము లున్నవని యనవలదు. సృష్టికిముందు- స్థూలములగు (పెద్దవియగు) కడవమొదలగు-విషయములు దనకు హేతుభూతమగు బ్రకృతియనఁబడు బరమాణుస్వరూపముతో నున్నవియని యొప్పుకొనఁబడుటచేతను, పరమాణువుల కలియకవలనఁ గలిగిన స్థూలములగు కడవలోనగు విషయములు లేమింజేసి పరమాణువులఁ దెలసికొనువాఁడగుటయే లేకుండును. కలించినట్టియు గాకలట్టియుఁ గడవమొదలగువానినిఁ దెలసికొనువాఁడగుటలేమింజేసి సర్వజ్ఞుఁడగుటలేదు. అప్పుడు (సృష్టికిముందు) పరమాణుస్వరూపమగు బ్రకృతికంటె, విలక్షణముగ (వేరుగ) గార్యరూపముతోఁ బ్రపంచము గలదని యొప్పుకొనఁబడదేని, నపుడు ప్రపంచమును బ్రహ్మము బ్రకృతియు ననాదులగుటచేతనే కకాలీనములగుటంజేసి వీనికిఁ గార్యకారణభావము(బ్రహ్మప్రకృతులు కారణములు ప్రపంచము కార్యమునగుట) లేకపోవలసివచ్చును.

అయ్యా! తనకుఁ గారణమగుదానియందు సూక్ష్మరూపమునఁ బరిణమించియున్న జ్ఞానకర్మేంద్రియములకు (చక్షురాదులకును వాగాదులకును) గోచరమగుచు నున్నప్రపంచము ఆయింద్రియములకు నెట్లుగోచరమగునో అట్లు స్థూలాకారముతో వ్యక్తమగుటయే-(ఏర్పడుటయే)యుత్పత్తియనఁబడును గానఁ గార్యకారణభావము సంభవింపుచున్నదని యంటిరేని నట్లుకాదు. అట్లయినచోఁ బ్రకృతి పగిదినిఁ గార్యరూపమగుఁ బ్రపంచముఁగూడ నిత్యముగావలసి వచ్చుటచేత నాప్రపంచాంతర్భూతమగు బంధమును నిత్యమగుటంజేసి మోక్షము గలుగకపోవలయును. ముక్తినొందినవానికిఁగూడ బంధము ప్రసక్తించును. ప్రపంచము ప్రాగభావమును (మొదటలేకపోవుటను) బోలి యనాదియగుట నొప్పుకొనుటయే నిత్యమని యొప్పుకొనుటగానఁ బైనిఁజూపఁబడిన తప్పితము లేదని యనవలదు. అట్లయినచో నీశ్వరునకు నశించిన వస్తువులయొక్క జ్ఞానము సంభవింపకపోవుటవలన- సర్వజ్ఞత్వము (సకలమునుఁ దెలసినవాఁడగుట) లేమి, యనివార్యమేయగును. అది వెరొకతీరున నుపపన్నము గాకపోవుటచేత నశించిన పదార్థ

ముగాద సూక్ష్మమగు రూపుతోనున్నదని యొప్పుకొనగాఁ బ్రపంచము నిత్యముగావలసివచ్చుటచేఁ దొల్లిఁ జెప్పఁబడిన దోషము దుర్నివారమే యగును.

అయ్యా! నశించినవస్తువుయొక్క జ్ఞానమావస్తువు నశించినదగుటచేత ననుభవము స్వరూపముగఁగలది కాకపోవుఁగాక, ఆజ్ఞానము మునుపటియనుభవముయొక్క సంస్కారమువలనఁ బొడమిన స్మరణస్వరూపముగఁగలది యగుననిన నట్లుగాదు. అట్లయినచో నీశ్వరుఁడు భావనయనఁబడు సంస్కారముతోఁగూడినవాఁడగుటవలన జీవునితో సమానుఁడగువాఁడు గాకపోవలయును. ఇకను మూఁడుకాలములయందలి వస్తువుల యనుభవమును గలుగదు. గావున నశించినపదార్థముల జ్ఞానము సంభవింపకపోవుటంజేసి జీవునకు సర్వజ్ఞత్వము లేదు.

ఓయీ! నశించిన వస్తువులజ్ఞానముయొక్క స్మరణ సంభవింపకపోవుటవలన భూతభవిష్యద్వర్తమానకాలములయందలి సమస్తములగు గార్యములను వాని కారణములనుఁ దెలిసికొనుటయనఁబడు సర్వజ్ఞత్వము లేకపోయినను, బరమేశ్వరుఁడు పుడమి మొదలగువానికి నుపాదానకారణములగు బరమాణువులులోనగు స్వవిషయముల యపరోక్షమగు జ్ఞానముచేఁ జేయఁదలంపురూపమగు ప్రయత్నముగలవాఁడని యొప్పుకొనుటవలన నతనికిఁగల సర్వజ్ఞత్వమునకు భంగము లేదు. సృష్టికిఁ బూర్వమునందుఁగూడఁ గార్యమగు బ్రపంచమునకు నుపాదానకారణమయియున్న ప్రకృతిరూపమగు బరమాణువులగమి నెఱుంగుట లక్షణముగఁగల సర్వజ్ఞత్వము గలిగియేయున్నది. జీవునకు నిట్టి సర్వజ్ఞత్వము లేదని యంటివేని నట్లుకాదు. ప్రపంచమునకు నుపాదానకారణములుగ నీచేనొప్పుకొనఁబడిన పరమాణువులు సావయవములా? లేక నిరవయవములా? నిరవయవములగు నణువులకు వేర్వేరగు దేశములు కాలములు నాకారములు ననువిభాగము (ఏర్పాటు) లేకుంజేసి వ్యాపింపఁదగిన వృత్తిగల సంయోగము సంభవింపదు. నిరవయవములగు బరమాణువుల సంయోగము (కలయిక) వ్యాపింపఁదగిన వృత్తిగలదని యొప్పుకొనినయెడల నపుడు గలయుచుండెడు బరమాణువులు దమకు నాశ్రయభూతమగుదానియందే మనుగుటచేత ద్వ్యణుకములోనగువాని ప్రథిమ(ప్రసిద్ధి)యుపపన్నముకాదని నైయాయికసిద్ధాంత నిరసనమునందుఁ బ్రతిపాదింపఁబడినది. కావునఁ బరమాణువులు నిరవయవములనుటకు వలనుపడదు. ఇకను సావయవములంటివా జడములగు పరమాణువులు కడవ మొదలగునవియుంబోలె యనిత్యములగుటంజేసి ప్రపంచమునకు నుపాదానకారణములు గానేరవు.

అయ్యా! "అజామేకాం లోహితశుక్లకృష్ణాం" అను శ్రుతియొక్క బలిమినిబట్టి జనియింపకయునికి నిత్యమగుటచే వ్యాపింపఁబడి యుండుటంజేసి ప్రకృతికి నిత్యత్వము సిద్ధింపుచున్నదని యంటివేని లింగశరీరము (సూక్ష్మదేహము) అనాదియగుటంజేసి పుట్టువులేనిదియయ్యు నిత్యముకాదని యంగీకరించుటవలన నట్లనుటకు వీలులేదు. లింగదేహము (సూక్ష్మాంగము) పంచభూతములును, శ్రో

శ్రమ మొదలగు జ్ఞానేంద్రియములైదును వాక్కులోనగు కర్మేంద్రియములైదును మనోబుద్ధిచిత్తాహంకారములను నంతఃకరణచతుష్టయమును ననఁబడు పదియాఱవయవములుగలది యగుటచేతఁ బ్రకృతియొక్క కార్యములోఁ జేరియుండుటంజేసి, యనాదియనుటకు వలనుపడదు. లింగశరీరమనాది యనెడువాడుక యన్ననో స్థూలమగు కార్యజాతము స్వరూపముగఁగల ప్రపంచముయొక్క యపేక్షం బట్టి యుపచరింపుచున్నదని యంటిరేని నిట్లుకాదు. అట్లయినచోఁ దొల్లియెట్టినిర్బంధమును లేక స్వస్వరూపముగు నఖండానందముతోనున్నట్టి జీవులకు నడుమ సుఖమును దుఃఖమును మోహమును నొసఁగెడు లింగదేహమనఁబడు సంకెళుల కట్టును బట్టి దుఃఖమును గలుఁగఁజేయుటవలనఁ బరమేశ్వరునకుఁ బక్షపాతరూపమగు వైషమ్యమునుఁ గనికరము లేకపోవుటయు నను దోసఁగులు సంభవింపక మానవు.

ఓయి లింగశరీరము జీవునకు ననాదిగాఁ బరికల్పింపఁబడినదిగాని నడుమ వచ్చినదికాదు అనిననట్లుకాదు.కల్పితమగునదియెల్లఁ గార్యరూపమగుటచేతఁ గారణమునకుఁ దరువాతఁ గాఁదగియుండుననను నియమమువలన నడుమవచ్చినది యగుటలో నెట్టియాటంకమును లేదు. ఇకను దనకుఁ గారణమయియున్న ప్రకృతికి సమానమగు గాలముగలదియగుననినచో నపుడు ముందొకటి తరువాతనొకటియుఁగాదగుట లేకపోవుటవలనఁ బ్రకృతివడువున జనియించునది కాకపోవుటచేత సూక్ష్మదేహ మనాదియగుటచేత నశించునది కాకపోవలయును. కావున జనియించునది కాదని తెలిపెడు శ్రుతియొక్క బలిమినిబట్టి నిత్యత్వము సిద్ధింపలేదు. మఱియు నవయవములతోఁగూడి జడమైన ప్రకృతి నిత్యమైనదని ప్రత్యక్షముగఁ జెప్పుచున్న శ్రుతియొక్క బలిమినిబట్టియు నిత్యత్వము సిద్ధింపలేదు.

నీయొక్క మతమునందు "బ్రహ్మైవేదగ్ంసర్వం" అను మొదలుగ బ్రహ్మమునకును బ్రపంచమునకును, జీవులకు నీశ్వరునకును వేరుపాటులేమిని (అభేదమును) దెలిపెడు శ్రీబలుకులకుఁ దోపట్టెడు నర్థము సంభవింపదని యెట్లు చెప్పఁబడుచున్నదో అట్లు సావయవమగు(అవయవములతోఁ గూడినదియగు)నచేతనమెల్ల ననిత్యత్వముచే వ్యాపింపఁబడినదగుటవలన స్థూలాకారమగు బ్రపంచముయొక్క యపేక్షచే ముందుండునదియగుటచేఁ జిరకాలమునుండి యుండుటయనఁబడు నిత్యత్వమును బ్రతిపాదించుటచే దాత్పర్యమును గల్పించుటవలన జడమగు నణువు వలువ మొదలగునదియుంబోలె సావయవమగుటచేతఁ గార్యకోటిలోఁజేరిన తానుగూడ వేరొండుగారణమును గోరఁదగినదగుటచేత బ్రహ్మమునకంటె వేరొండుకారణములేమింజేసి తనకంటె వేరగు ప్రపంచమునకు నుపాదానకారణమును నెఱుంగుటయనఁబడు సర్వజ్ఞత్వముగూడ సంభవింపదని యనుసంధింపఁదగియున్నది.

అయ్యా! పరమేశ్వరుఁడు కేవలమును జిదానందముస్వరూపముగఁ గల

వాఁడగుటచేతఁ జైతన్యమునకు వ్యతిరిక్తమగు జడత్వము స్వరూపముగఁగల ప్రపంచమునకు మూలకారణుండగుట సంభవింపకపోవుటవలన నది వేఱొండుతీరున నుపపన్నము కాకపోవుటచేత జడమగు ప్రకృతియనఁబడు పరమాణువు సాధనయయ్యు నిత్యమని యొప్పుకొనక తీరదని యంటిరేని నట్లు కాదు. "చిదాత్మైవ హి దేవోఽన్తః స్థితమిచ్ఛావశాద్బహిః । యోగీవ నిరుపాదాన మర్థజాతం ప్రకాశయేత్" అనగా చిత్స్వరూపుఁడగు నా దేవుడే (పరమేశ్వరుఁడే) అణిమాది సిద్ధులు గల యోగీశ్వరుని పగిది వేఱొక కారణము లేక తన లోపల నున్న పదార్థముల నెల్ల నిచ్ఛాశక్తి వలన వెలుపలను బ్రకాశింపఁజేయును. అను నీశ్వర ప్రత్యభిజ్ఞయొక్క యుక్తిని బట్టి స్వతంత్రత యను మాఱు పేరు గల జ్ఞాన క్రియా శక్తుల సమరస భావము స్వరూపముగఁగల పరమేశ్వరుని యొక్క ఇచ్ఛా జ్ఞాన శక్తుల క్రియాంశము, జడమగు ప్రపంచమునకు మూల కారణమయి యుండుట వలనను, "పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబల క్రియా చ" అనగా నా పరమేశ్వరుని యొక్క పరా శక్తి, జ్ఞానము బలము క్రియ గలదియు స్వభావసిద్ధమయినదియుఁ బెక్కు తెఱంగుల నుండు నదియు నై వినఁబడుచున్నది." అను మొదలగు దోలు బలుకుల వలననుఁ, బైయాశంకకు నవకాశము లేదు. ఇట్లు గానిచోఁ బరమేశ్వరునకుఁ దనకంటెఁ బెఱయది యగు వేఱొక కారణము యొక్క యపేక్ష గలుగఁగా మట్టి దండము పలిక మొదలగు వస్తువులకు నధీనుఁడగు కుమ్మరి వానికిం బోలి పరతంత్రత యే యగును గాని స్వతంత్రత యను నది యుండఁబోదు. మాయా పదము నందు శక్తికిని శక్తి గలవానికిని భేదము గలదని యొప్పుకొనుట వలన నిందుకేమి దూషణము లేదు.

ఇట్లు గాగాఁ దనకంటె భిన్నమగు జడమైన ప్రపంచమునకు నుపాదాన కారణమగుట వేఱొండు తీరున నుపపన్నము కాకపోవుటచేత జడమగు ప్రకృతికి నిత్యత్వము సిద్ధించుట లేదు. గాన, జన్యత్వమును నిత్యత్వమును బ్రతిపాదించు శ్రుతియొక్క బలమును బట్టి కూడఁ దనకంటెఁ బెఱయది యగు కారణము నెఱుంగుట లక్షణముగఁగల సర్వజ్ఞత్వము సంభవింపలేదు. గాన, సర్వజ్ఞుఁడును, సర్వజ్ఞుఁడుగానివాఁడును, ననియెడు వివేచన యేది? ఎన్నఁడును సర్వజ్ఞుఁడు కించిజ్ఞుఁడును, కించిజ్జ్ఞుఁడు సర్వజ్ఞుఁడునుఁ గాఁబోఁడు. (సకలమునుఁ దెలిసిన వాఁడు కొంచెపు తెలివి గలవాఁడును, ఇంచుక తెలివి గల వాఁడు సర్వము నెఱుంగు వాఁడునుగా నేరఁడు) ఇట్లు సర్వజ్ఞాసర్వజ్ఞు లిరువురును, వికల్పము యొక్క పక్షములుగాఁ దడఁబడిన వారగుట చేత కడవ వలువ మొదలగు వానికిం బోలి యనిత్యత్వము ప్రసక్తింపక మానదు. ఇంతతో నీవిచారణము ముగించెదము.

కావున, సమస్తము నెఱుంగుట, సకలమునుఁ జేయుట, పరమ ప్రమాత యగు బరమేశ్వరునకు లక్షణము గానోపదు. ఇక నేమనిన, స్వాతంత్ర్యమగు దన వెలుగు గలుగుట యను నామాంతరము గల కర్తృత్వమును జ్ఞాతృత్వమును (కర్త

యము జ్ఞాతయగుటయో) మహేశ్వరుని లక్షణమని యంగీకరింపఁదగినది. ఇట్లొప్పుకొనిన యెడలఁ బరమేశ్వరుండట్టివాఁడగుట సంభవించుటచేఁ దనకంటెఁ వేఱవాఁడగు నెట్టి బరమేశ్వరునిఁ దెలసికొనును? ఉపాసన సేయును? ప్రత్యక్షము చేసికొనును? అని మేము ఎకసక్కెములాడము.

అయ్యా! "యస్సర్వజ్ఞ స్సర్వవిత్" అను శ్రుతి బలుకు బలిమినిఁబట్టి పరమేశ్వరునకు సర్వజ్ఞత్వము మొదలగు నది యొప్పుకొనఁబడినదని యంటిరేని నట్లన కలదు. శ్రుతియు, సంభవించెడు నర్థమును బోధింపుచున్నదియా? సంభవింపని యర్థమును బోధింపుచున్నదియా? సంభవింపని యర్థమునుఁదెలుపుచుండె నేని ప్రమాణము కాక పోవలసి వచ్చును. ఇకను, సంభవించెడు నర్థమును బోధింపుచున్నదనిన, సృష్టికి ముందు సమస్తము సమస్తము కానిదియు నగు పదార్థము లేక పోవుటం జేసి మీదఁజెప్పఁబడిన తీరున స్వతంత్రమగు తన ప్రకాశము కలుగుట యను వేరొక పేరు గల జ్ఞాన క్రియల సంపత్తి గల పరమ ప్రమాతయొక్క యిచ్ఛాశక్తి చేతఁగల్పింపఁబడిన యహంతకును నిదంతకును గల సామానాధికరణ్యము లక్షణముగఁగల శుద్ధవిద్య యను పదము నందుఁబ్రవేశించి యున్న శ్రీమత్సదాశివుని పరమేయగుచు "యస్సర్వజ్ఞః" అను శ్రుతి యుపపన్నమగుచున్నది.

అయ్యా! సర్వజ్ఞత్వము మొదలగు లక్షణము సదాశివుని వరమెట్లగును? అనినం జెప్పెదము వినుము. "ఈశాన స్సర్వ విద్యానాం") అను శ్రుతినుడివినిఁబట్టియు, "కృశాను రేతా స్సర్వజ్ఞః" అను నామ లింగానుశాసనోక్తినిఁబట్టియు శ్రీసదాశివ పరబ్రహ్మమునకే సర్వజ్ఞత్వాదికము సిద్ధమగుచునున్నది. "సర్వ విద్యానాం= చతుష్షష్టి కళా రూపములగు విద్యల కన్నిటికిని, ఈశానః=ఉపదేశించు దేశికేంద్రుఁడు; ఈ చెప్పుట చేత సర్వజ్ఞత్వము ప్రతిపాదింపఁబడినది. సర్వ భూతానాం= స్థావర జంగమాత్మకము లగు నెల్ల భూత జాత ములకును, ఈశ్వరః= నియమించు వాఁడు; ఇట్లనుట చేత సమస్తమునకునుఁగర్తయగుట సూచింపఁబడినది. బ్రహ్మాధిపతిః= సృష్టియు స్థితియు సంహారమును, తిరోధానము (సృజించుట, నిలుపుట, సమయించుట, మాటుపరచుటయు) నను నాలుగు కృత్యముల యందు నియమింపఁబడిన వారగు సద్యోజాతుఁడు వామదేవుఁడు, అఘోరుఁడు, తత్పురుషుఁడు నను నామాంతరములు గల నలువ, వెన్నుఁడు, రుద్రుఁడు, ఈశ్వరుఁడు నను నీ నలువురకు నధిపతియైన వాఁడు; ముందుండు వాఁడగుటచే ననుగ్రహించు వాఁడని యర్థము। బ్రహ్మణః= తపస్సునకు, అధిపతిః= ఫలము నొసఁగు వాఁడని యర్థము॥ బ్రహ్మ= ప్రవృద్ధరూప స్వరూపము గఁగల వాఁడు. బృహి యను ధాతువునకు వృద్ధి యర్థము । అఖండమగు నానందముచే నిండి యున్న వాఁడని తాత్పర్యము । శివః= తనకుఁదా వెలుంగు వాఁడు, సదాశివః= ఎల్లపుడును శుభము స్వరూపముగఁగల వాఁడు పరమాత్మ య

గుట, సర్వోత్తమ మగుట గొప్ప తనమును ననియెడు ప్రణవము యొక్క యర్థము స్వరూపముగఁగల వాఁడు అని “ఈశాన స్సర్వ విద్యానా మీశ్వర స్సర్వ భూతానాం బ్రహ్మాధిపతి ర్బ్రహ్మణోఽధిపతి ర్బ్రహ్మ శివో మే అస్తు సదాశివోం” అని యుదహరింపఁబడిన మహా మంత్రమునకు ఫలితార్థము. ఈ మహా మంత్రము నందు శ్రీశైవ పంచాక్షరము, అంతరంగ మగుచు నున్నదని సద్గురువుల యుపదేశమునుఁబట్టి తెలిసి కొన వలయును.

అయ్యా! మహోపనిషత్తు యొక్క వాక్యముల సమూహమునుఁబట్టి వాఁడుగా నలువ లోనగు వారెల్లరును శ్రీ మహా విష్ణువు యొక్క సృష్టిలోఁజేరి యున్న వారని శ్రుతమగు చుండుటం జేసి సర్వజ్ఞత్వము మొదలగు లక్షణ మెట్లు సపన్నమగుచున్నదని యంటిరేనిఁ జెప్పెద మాలకింపుము. “ఏకో హ వై నారాయణ ఆసీత్” అను పట్ల ఆసీత్ - అను పదము చేత శాశ్వతమగు నునికి చెప్పఁబడుచున్నది. అనిన న్వినుడు, అథర్వ శిఖోపనిషత్తు నందు “కిం తద్ధ్యానం కో వా ధ్యాతా క శ్చ ధ్యేయః” అని యుపనిషత్తు యొక్క యుపక్రమ మందలి ప్రశ్నకు ననురూపముగ నిట్లు శ్రుతమగుచున్నది. “ధ్యాయీతేశానం ప్రధ్యాయితవ్యం సర్వ మిదం బ్రహ్మ విష్ణు రుద్రేంద్రా స్సంప్రసూయంతే సర్వాణి చేంద్రియాణి సహ భూతైః। స కారణం కారణానాం ధాతా కారణం తు ధ్యేయ స్సర్వైశ్వర్య శ్శంభు రాకాశ మధ్యగః। శివ ఏకో ధ్యేయ స్సర్వ మన్య త్పరిత్యజ్య” అనగా, ధ్యానము సేయఁదగిన పరమేశ్వరుని ధ్యానము సేయవలయును. ఆ మహేశ్వరుని వలన నలువ వెన్నుడు రుద్రుఁడు నింద్రుఁడు జనించిరి. మఱియుఁ, బుడమి మొదలగు భూతములతోఁ బాటుగ నెల్ల యింద్రియములునుఁ బుట్టుచున్నవి. గావున, నా పరమేశ్వరుఁడే ప్రకృతి మొదలగు గారణములకుఁ మూల కారణమైన వాఁడు. ఇట్లు సమస్తమునకునుఁ బ్రధాన కారణభూతుఁడును మహేశ్వరుఁడును నగు శ్రీశంభుఁడే హృదయాకాశమధ్యమునందు ధ్యానము సేయఁదగిన వాఁడు. అనియుఁ బెరవాని నెల్ల విడచి పరమ శివుఁడొక్కరుఁడే ధ్యానింపఁదగిన వాఁడు. అని యును “యో వేదానాం ప్రథమః పురస్తాత్” ఎవ్వఁడు బ్రాఁ పలుకులకు మొదటిది యగు ప్రణవము స్వరూపముగఁగలవాఁడో యా సదాశివుఁడే ప్రపంచమునకెల్లఁ బ్రధానకారణుఁడు, అను మొదలగు వేద వచనముల చేతఁ బరమ శివుఁడే జగత్తునకుఁ గారణ భూతుఁడని వక్కాణింపఁబడినది. గాన సదాశివుఁడే సర్వోత్తముండని ఫలితము.

ఇంతియ కాక “శివో వా ప్రణవః ప్రోక్తః ప్రణవో వా శివ స్స్మృతః। వాచ్య వాచకయో ర్భేదో నాత్యంతం విద్యతే క్వచిత్” అనగా సదాశివుఁడే ఓంకార స్వరూపుఁడు. ఓంకారమే పరమ శివుఁడు. ప్రణవముచేఁ బ్రతిపాదింపఁబడుచున్న పరమేశ్వరునకును, బరమేశ్వరునిఁ దెలుపుచున్న ప్రణవమునకును నించుకయు భేదము లేదు. అని ప్రణవము యొక్క యర్థము వక్కాణింపఁబడి

నది. ఇట్లు గాగా సమస్తములగు వేదములు శాస్త్రములు పురాణములు నితిహాసములు ధర్మశాస్త్రములు లోనగు వాని యందును సర్వజ్ఞుండును, సర్వకర్తయు, దహరోపాసన మొదలగు సగుణ విద్యలచే నుపాసింపందగిన వాండును, మహేశ్వరుడే యని స్పష్టముగం జెప్పుచున్న యుపనిషద్వచనములు, శ్రీసదాశివ తురీయ పరబ్రహ్మ పరము లగుటయే యుచితమయి యున్నది గాని గౌతముండు దధీచి మొదలగు వారి యొక్క శాపము చేతం దిగోహితార్థములగు (బోధపడని యర్థములు గల) కళల (దర్శనముల) యందుం బట్టుదలగల డెందములు గలవారు సెప్పునట్లు కాదు. మఱియును, జీవునకు నీశ్వరునకును భేదము లేమిని, విధి నిషేధములను, బంధ మోక్షములనుం బ్రతిపాదించెడు శ్రుతివాక్యములు, వెనుకం జెప్పంబడిన లక్షణములు గల పరమ ప్రమాత నాంబడు పరమేశ్వరుని యొక్క యిచ్ఛా శక్తి చేతం గల్పింపంబడిన స్థూల రూపయి, ఇదంతా (ఇదియని యింద్రియములకు గోచర మగు శబ్దాది విషయ జాతము) యందు శుద్ధ విద్య యను వేరొండు పేరు గల మాయా పదమునందుం బ్రవేశించి యుంచుక కర్తృత్వమునుం గలిగి, కొంచెపు తెలివియును, స్వచ్ఛంద నాదివిషయములయందలి వ్యసనము చేతం దలపోయు వాని నెల్ల నోలినిం బాటు పడి సంపాదించుకొనుటకు నేర్పు గలట్టియుం గళలు నవిద్యయు ననురాగము కాలము నియతియు ననుకవచమును గొని (మూలావిద్యాదులచే నావరింపంబడి) పంసారము నందు పడి యున్నట్టియు, నా యా పైవులకుం దగిన ఫలము ననుభవింపుచున్నట్టియు, తమ భోగములకుం దగు సాధనములం జేకొనుచున్నట్టియు జీవకోటుల లోనుండి నియామకుండగు పరమ పురుషుని పరములగుటయే సమీచీనము,

ఇంతియ కాక "సదేవ సౌమ్యేద మగ్ర ఆసీ దేక మేవాద్వితీయం బ్రహ్మ। త దైక్షత బహు స్యాం ప్రజాయేయేతి" అనగా సృష్టికిం బూర్వము నందు సజాతీయాది భేదము లేనట్టియుం, గాలత్రయాబాధ్యమానమగు నట్టియు, శ్రీసదాశివ పరబ్రహ్మ మొక్కటియే గలదు. ఆ బ్రహ్మము నేను సృష్టి రూపమునం బలు తెఱంగుల నయ్యెద నని తన యిచ్ఛా శక్తిచే సంకల్పించెను. అను మొదలు గొట్టి, "హంతాహమిమా స్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య- నామ రూపే వ్యాకరవాణి" సదాశివ పరబ్రహ్మమునగు నేను (బ్రహ్మవిష్ణురుద్రు)లను నీ మువ్వురు వేల్పులలోను జీవాత్మరూపమున నంతర్యామినై ప్రవేశించి నామరూపాత్మకమగు ప్రపంచము నెల్ల వ్యక్తపరచెదను. అని పరామర్శచేసి (విమర్శించి) "ఏషోఽణిమైతదాత్మ్య మిదం సర్వం। స ఆత్మా। తత్త్వమసి శ్వేతకేతో" అనగా నిదియే పరమసూక్ష్మమగు పరవస్తువు పరిదృశ్యమానమగు నీ ప్రపంచమెల్ల నీ పరమాత్మ స్వరూపము. అదియే జీవాత్మయుం గాన నీ వా బ్రహ్మమవ యైతివి. అను నుపసంహారము తుదగాంగల సామ వేదోపనిష ద్వాక్యములును, మఱియు "బ్రహ్మవి దాప్నోతి పరం। సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" అనగా

బ్రహ్మము నెఱింగినవాఁడా పరబ్రహ్మ యగును. బ్రహ్మము కాలత్రయాబాధ్యమగు సద్రూపమును, శుద్ధచిద్రూపమును నపరిచ్ఛిన్నమునై యున్నది. అనియుపక్రమించి, "స వా ఏష పురుషోఽన్నరస మయః" ఆపరమాత్మయేయన్నమయ కోశము మొదలగు నదిగ్నై యున్నది. అని పరామర్శ చేసి, "పరమే వ్యోమన్ ప్రతిష్ఠితం" అని యుపసంహరించుచున్న యజుర్వేదోపనిషద్వనములును, "ఆత్మా వా ఇద మేక ఏవాగ్ర ఆసీ న్నాన్య త్కించన మిషత్" ఈ పరిదృశ్యమానమగునదియెల్లఁ గల్గ, సృష్టికిఁ బూర్వమునందు నొక్క పరమాత్మయే గలఁడు. అని యుపక్రమించి, "యత్ర త్వస్య సర్వ మాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్ తత్కేన కం జిఘ్రేత్" సమస్తమునుఁ బరమాత్మస్వరూపమయి యుండఁగా నెవఁడు దేనిచే దేనిం జూచును? దేనిచే దేనిని వినును? అను మొదలుగఁ బరామర్శించి, "ప్రజ్ఞాన మానందం బ్రహ్మ ప్రజ్ఞా ప్రతిష్ఠా" అనునుపసంహారము తుదగాఁగల ఋగ్వేదోపనిషద్వచనములును, వెనుకఁ జెప్పఁబడిన లక్షణములు గల పరమ ప్రమాత యగు పరమేశ్వరుని పరములగుటయే యుపపన్నము. (సరిపడియుండును.) ఇట్లు కాగాఁ దొలుపలుకులలో నొకదానికిఁ బ్రామాణ్యమును వేరొకదానికి బాధనుఁ గల్పించుటయును నుండఁబోదని విమర్శింప వలయును.

గుణాదులు గుణములు గలదియు నను దీనిచే నగు నాధేయము నాధారము నాఁబడు భేదము నొప్పుకొనక పోవుటవలనను, వెనుకఁ జెప్పఁబడిన వదువున విశేషమునుఁ బట్టి వచ్చిన భేదము యొక్క వాడుక, పారిభాషికము గాని వాస్తవము కాక పోవుట వలనను, వెనుకఁ జెప్పఁబడిన తీరున స్వరూపమునకు వేఱగ విశేషమునుఁ జెప్పులకు వలను పడక పోవుటవలనను, అడ్డు లేని తలంపు గలుగుటయును, సంఘటింపని దానినిఁ గూడ సంఘటన చేయఁదగిన శక్తి గలుగుటయు లోనుగాఁగల గుణములు భేదము చేఁ గల్పింపఁబడి యుండుట వలననుఁ, బరమ పురుషుఁడు పెక్కులగు మేలి గుణములచే నిండి యున్నవాఁడని యొద్ది చెప్పఁబడినదో యది యును సరిపడి యుండలేదు.

మఱియునుం, గొలది యగు (పరిచ్ఛిన్నమగు) మేను గల వాఁడని యొప్పుకొనుట చేత నొక తావున నుండు వానికి వ్యాపకత్వము (ఎల్లయెడలం గ్రమ్మి యుండుట) సంభవింపక పోవుట వలన సర్వాన్తర్యామిత్వము వ్యాపకత్వము నను నివియును సంభవింపవు. సమర్థతనుఁ బట్టి సంభవింప వచ్చునని యంటిరేని స్వరూపమునకు వేఱుగ సామర్థ్యము నొప్పుకొనక పోవుటవలన స్వరూపము పరిచ్ఛిన్నము (కొలది గలది) యగుట వలన నట్లనుటకు వీలులేదు. స్వరూపము పరిచ్ఛిన్నము కానిచోఁ బరిచ్ఛిన్నమగు మేను గలుగుట సంభవింపదు. ఇది యని చూపుడు వ్రేలిచేఁ జూపఁదగి యుండుటచే నలువు తెలుపు మొదలగు వాకారములలోఁ గన్పట్టుచుండెడు సావయవము (అవయవములలోఁ

గూడి యున్నది) జడము కాక తీరక పోవుటం జేసి యామేను చిదానంద ఘనమని చెప్పుటకును వలను పడదు.

ఇదియునుఁగాక, హిరణ్యగర్భుఁడు (నలువ) మొదలగు వారు క్షరులనియు శ్రీమహాలక్ష్మీ దేవి యక్షర స్వరూపిణి యనియు నెయ్యేది వచింపబడినదో యదియును సరిపడి యుండ లేదు. ఏల? యనిన "న త్వేవాహం జాతు నాసం నత్వం నేమే జనాధిపాః। న చైవ న భవిష్యామ స్సర్వే వయ మతః పరం" అనగా నేనెన్నడును లేనన్నమాట లేదు నరేకదా నీవును నీరాజులునుఁగూడ లేరన్న మాట లేదు. మనమెల్లరమును నిక ముందుండని వారము కాము. అక్షరులమని యర్థము. అని యిట్లు పక్రమించి "న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః। అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే" అనఁగా నీజీవుఁడు బుట్టువాఁడు గాని చచ్చువాఁడు గాని కాడు. మఱియు నిట్లుండి యిక ముందుండని వాఁడునుఁగాఁడు. వీఁడు బుట్టువు లేని వాఁడును, కాలత్రయము నందును నుండు వాఁడును, శాశ్వతుఁడును, (అక్షరుఁడును) పురాతనుండునుఁగాన శరీరమునుఁ గొట్టినంత మాత్రముచేఁ గొట్టఁబడు వాఁడు కాఁడు. అని చెప్పుట చేత జీవుఁడక్షరుండనియు మేను క్షరమనియు శ్రీగీతా శాస్త్రము నందలి మొదటి షట్కము నందు (తొలి యారధ్యాయముల యందుఁ) గను పరచి, "యయేదం ధార్యతే జగత్" అనఁగా నే పరా ప్రకృతిచే నీ ప్రపంచ మంతయును ధరింపఁబడి యున్నదో యను మొదలగు వచనముల చేత జడ జాత మెల్ల నపరా ప్రకృతి యనియుఁ బ్రాణి కోటి పరా ప్రకృతి యనియు నడిపి షట్కము నందుఁ (మధ్య నున్న యారధ్యాయముల యందుఁ) గూడఁజెప్పఁబడినది. తరువాతఁ గడపటి షట్కము నందు (తక్కిన యారధ్యాయముల యందు) "ఇదం శరీరం కౌంతేయ క్షేత్ర మిత్యభిధీయతే । ఏతద్యో వేద తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః । క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వ క్షేత్రేషు భారత । క్షేత్ర క్షేత్రజ్ఞయో ర్జ్ఞానం యత్త జ్జ్ఞానం మతం మమ॥" అనఁగా నీ శరీరము క్షేత్ర మనఁబడుచున్నది. దీని కలరూపు నెఱింగిన వాఁడు క్షేత్రజ్ఞుఁడనఁబడుచున్నాఁడు. శరీర రూపములగు నీ క్షేత్రములన్నిటి యందు నన్ను క్షేత్రజ్ఞునిఁగాఁ దెలిసి కొనుము. క్షేత్రములను క్షేత్రజ్ఞునిఁ దెలిసి కొను తెలివి యే తెలివి యని నా యభిప్రాయము, అని యుపక్రమించి, "యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోక మిదం రవిః। క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత" అనఁగా సూర్యుఁడొకండు జగముల నెల్ల వెలుగొందఁజేయుచున్నట్లు క్షేత్రజ్ఞుఁడు క్షేత్రముల నన్నిటినిఁ బ్రకాశిలఁజేయుచున్నాఁడు. అని యుపదేశించుట చేత మేను మొదలగు వానిరూపు గల జడ మెల్లఁ బ్రకృతి యనియు

నా జడ వర్గమును వెలుగొందఁజేయుచుఁ దెలిసికొను జీవుఁడు పురుషుఁడని యును బోధింపఁబడినది. పిమ్మట పురుషోత్తమ యోగము నందు, ఈ చెప్పుట చేత నీశ్వరుఁడు లేడని యెడు కాపిల మత సిద్ధాంతమే చెప్పఁబడినది గాని పరమేశ్వరుఁడు గలఁడను నౌపనిషద రాద్ధాంతము ఉపదేశించుట లేదని యాశంకించిన కవ్వడినిఁగూర్చి శ్రీకృష్ణ భగవానులు శాస్త్రము యొక్క యెల్లయర్థమును సంగ్రహించి "ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ । క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే" క్షరుఁడనియు నక్షరుఁడనియు లోకమునం దిరువురు పురుషులుగలరు. అందుఁబుడమి లోనుగాఁగల భూతములన్నియుం గలసి క్షర పురుషుఁడనఁబడును. జడ రూపముగు నీక్షరమున కంతరు నధ్యక్షుఁడయి తెలసికొను వాఁడక్షర పురుషుఁడని పలుకఁబడుచున్నాఁడు అను మొదలుగ "ప్రథితః పురుషోత్తమః" అని జడ జాతము క్షరము జీవుఁడక్షరుఁడు. ఈ క్షరాక్షర పురుషులకంటె నుత్తముఁడగు పరమాత్మను శ్రీసదాశివునిం బెరలకు సామాన్యముగఁ జెల్లుబడి కాని పరమేశ్వర శబ్దముచే నుడివి మంత్రమునందు గరుడుఁడను తలఁపుచే గరుత్మంతుఁడగు నను నట్లు ఆ యా యుపాసనచేత వాని వాని తాదాత్మ్యమునుఁ బడసిన నేనుఁగూడ క్షరాక్షర పురుషుల కంటె నుత్కృష్టుఁడ నగు బురుషోత్తముఁడ నైతినని యుపదేశించిరి. ఇట్లు వక్రమము పరామర్శ యుపసంహారము, నను వీనిచేతఁ దేటతెల్లముగఁ గాపట్టుచుండుటంజేసి బ్రహ్మ తుదగాఁగల జీవులెల్లరును క్షర పురుషులని చెప్పుట తగియుండలేదు. జీవులు కూటస్థ చైతన్య స్వరూపులగుటచేత నక్షరులని స్పష్టముగఁ దోపట్టుచున్నది, జీవులు క్షర పురుషుల నదువఁ బడినచో జడులగుటచేత బంధమునకును, మోక్షమునకును, నాశ్రయము లేక పోవుట ప్రసక్తించును. గానఁ బుడమి మొదలగు జడ వర్గము క్షర పురుషాత్మక మగుటయు, పురువు మొదలుకొని నలువ తుదగాఁగల చేతన జాత మక్షర స్వరూప మగుటయు యుక్తము.

మహాలక్ష్మి దేవి అక్షర పురుషులనఁబడు జీవ కోటిలోఁజేరినచోఁజావు, పుట్టువు, ఆకలి, దప్పి, శోకము, మోహము, నాఁబడు నారూర్ములచే దూషితగాలగుటంజేసి పరమ పురుషుని పరిగ్రహమునకుఁ బాత్రురాలు కా నేరక పోవలసి వచ్చును. ఇదియునుం గాక ఇది యని క్షరము స్వరూపముగఁగల జడమునకును, నే నని యక్షర స్వరూపము గల జీవునకునుఁబోలి లక్ష్మి దేవికి లోక ప్రసిద్ధి లేదు. పరమాత్మ కన్నన్యో ప్రపంచమునకుఁ గారణుండగుట వేరొక తీరున నుపపన్నము కాక పోవుట చేత లోక ప్రసిద్ధి కలదు.

ఇకను, జ్ఞానేంద్రియములు మొదలు గాఁగల పదియారు కళలు స్వరూపముగఁగలిగి జీవునికిఁ గంచుకము వడువున నున్న లింగ శరీరము విరజా నదిలో మునిగిన తోడనే నశించు నని చెప్పుటయును, జీవునకును, వీనికిఁగవచము పగిది

నున్న లింగ శరీరమునకును, సంబంధ మెయ్యది యని విచారణ చేసినచో నించుకయును సరిపడి యుండలేదు. ఎట్లనిన; జీవాత్మయును, లింగశరీరమును, అనాదులగుటచేత నొకటిముందుది, యొకటి వెనుకటిదియు నగుట లేమింజేసి, యారెండింటికిని సంయోగము సంభవింపదు. మఱియు నొకటి గుణము నొకటి గుణము కలదియుఁ గాకుండుటచే సమవాయమును, విరుద్ధములగు ధర్మములు గలుగుట చేతఁ దాదాత్మ్యమును, వానికిఁ గలుగదు. కావున, జీవునిఁ బొందియున్న యనాది యగు నవిద్యచేఁ జేయబడిన సంబంధము గలదని చెప్ప వలయును. ఆసంబంధము, అవిద్యయొక్క నివృత్తియే మూలముగఁ గలది ఆ యవిద్యా నివృత్తియు విద్యయే మూలముగఁగలది. యని నియమము. విద్యయు, సద్గురువుయొక్క కరుణాకటాక్షముచే లభించిన శ్రవణ మననాదులచే సాధింపఁదగియున్నది. విరజానది యను మాట ప్రాజ్ఞులుకులలో వినబడలేదు. కావున, విరజా నదీ నిమజ్జనము లింగ శరీర భంగమునకు మూల మనుట మిగుల నసంగతము.

ఇకను, మాగురువుచే మంత్ర ముపదేశింపఁబడును నను నంశమునుఁగూర్చి చర్చించెదము. ఈమంత్రమన నెయ్యది? ఆకసపు ధర్మముగ నొప్పుకొనఁబడి పూర్వాపరభావము గలిగి యతిశీఘ్రముగ నశించెడు నక్కరముల గమియా? లేక యట్టి యక్కరముల గమి లక్షణముగఁగల సుబంతములు తిఙంతములు లోనుగాగల పదముల (నుడుల) గమియా? పూర్వాపర భావమును నాశమును లేని చైతన్యము యొక్క ధర్మమా? ఇందు సుప్తిఙాది పద సమూహము మంత్ర మని యంగీకరింపక పోవుటచే రెండవ పక్షము సరికాదు. అక్షరములు మొదలగు వాని సమూహము అచేతన ధర్మమని యొప్పుకొనుటచేత జడము గుటంజేసి మొదటి పక్షముగూడ సమీచీనము కాదు. తన విషయము నందే సామర్థ్యము లేనపుడు పర విషయమున నేమి సిద్ధినింజేయఁగలుగు నను న్యాయమున నట్లు జడమగు వర్ణ సమూహము రూపుగాఁగల మంత్రము స్వయం ప్రకాశ మగు స్వరూపము గల పూజింపఁదగిన దేవత నెట్లు ప్రకాశిలఁజేయఁదగినదగును.

వర్ణసమూహము గగన ధర్మమయియున్న నుచ్చరించు వాని యొక్క దవుడలు పెదవులు మొదలగు వాని వ్యాపారముచే నేర్పడుచు వినువాని వీనుల నందులనుండి లోనికిం జొచ్చి వాచ్య వాచకములకుం (చెప్పఁదగినదానికినిఁ జెప్పెడు దానికిని) గల సంబంధముచేత నారాధింపఁదగిన దేవతనుఁ బ్రకాశింపఁజేయునని యన వలదు. పూజింపఁదగిన దేవతనుఁ దెలుపఁగలుగుట యొకదానితోనొకటి గలసియున్న యక్కరములకుఁగలదా? లేక వేర్వేరుగనుండు నక్షరములకుఁ గలదా? వేర్వేరుగనుండువర్ణము లర్థమును దెలుపఁగలిగినచోఁ బైపైయక్కరములు నిరర్థకములగుటంజేసి రెండవపక్షము కిట్టియుండలేదు. వర్ణములన్నియుంగలసి. దేవతను బ్రకాశిలఁజేయఁదగినేని పైపైయక్కరమును వినుచుండునపుడు తొలితొలియక్కరము నశింపుచుండుటచేత సమూహము లేమింజేసి వర్ణసమూహ

నెట్లు ప్రకాశింపఁజేయఁగలుగును? కావున మొదటి పక్షము గూడ సరిపడి యుండదలేదు. ఇట్లు పదములకుంగూడ దేవతాప్రకాశకత్వము సంభవింపదు.

ఇకను ''స్ఫుట్యతే వ్యజ్యతే వర్ణైరితి స్ఫోటః'' (అక్షరములచేఁ దోఁపట్టు చుండుటచేత స్ఫోటమనఁబడును) అను వ్యుత్పత్తినిబట్టి వర్ణములచే నభివ్యంగ్యము (తోఁపట్టదగినది) ''స్ఫుటతి స్ఫుటీభవత్యస్మాదర్థ ఇతి స్ఫోటః'' (దీనివలన నర్థము తెల్లమగునుగాన స్ఫోటమనఁబడును) అను వ్యుత్పత్తిచేత నక్షరంబులకుం వేఱయదియై యక్షరములచేఁ దోఁపట్టఁదగినయర్థమును గోచరింపఁజేయు స్ఫోటము నిత్యము అని శాబ్దికులచేత నవలంబింపఁబడిన స్ఫోటవాదము నొప్పుకొనుటచేతఁ దొలితొలి యక్షరములు నశించినను నర్థమును దెలుపఁదగుట సంభవించుచున్నదని యంటిరేని, గోవు అనుపట్ల నక్షరములకు వేఱుగ స్ఫోటముయొక్క ప్రతీతి గలుగుటంజేసి యట్లనుటకు వలనులేదు.

వేఱొండుతీరునఁ గిట్టుబడి కాకపోవుటచే నట్లొప్పుకొనఁబడుచున్నదని యంటిరేని, నీయొప్పుదల, స్ఫోటము, అభివ్యక్తమగుచు నర్థమును బ్రకాశింపఁజేయునదియనియా? అభివ్యక్తముగాక యే యర్థప్రకాశమగుచున్నదనియా? ఇందు నభివ్యక్తముగాకనే యను రెండవపక్షమునందు స్ఫోటము నిత్యమని యొప్పుకొనుటచే వేఱొకదాని యపేక్షలేని కారణమెల్లప్పుడు నుండునది యగుటచేతఁ గార్యమునకు విలంబము లేమింజేసి యెల్లయర్థములు వెలుఁగొందఁజేయుటయను కార్యము సదా గలుగఁజేయునని యతిప్రసంగము సంభవించును. అభివ్యక్తమగు స్ఫోటము అర్థప్రకాశకమగునను మొదటిపక్షమునందు వర్ణములు వేర్వేఱుగనున్నవై స్ఫోటమును వ్యక్తపఱచుచున్నవియా? వర్ణములన్నియుంగలసి వ్యక్తపఱుపుచున్నవియా? పైపైవర్ణము నుచ్చరించుచున్నపుడు తొలితొలియక్షరములకు వినాశము నుండుటంజేసి యన్నియుం గలసియని చెప్పుటకు వీలుపడదు. ఇక నొకయొక యక్షరము వ్యక్తపఱచునను తొలిపక్షముగూడ నొకయక్షరమువలననే స్ఫోటము స్ఫుటముగాఁగాఁ బైపైయక్షరములు నిరర్థకములగునని వెనుక జెప్పఁబడిన హేతువుచేతనే కిట్టుబడి కాలేదు.

అయ్యా! ఈపక్షమటులుండనిండు, ఇక నేమనినఁ దొలితొలి యక్షరములనుచ్చరించుటయొక్క యనుభవమువలనఁ గలుగు సంస్కారముయొక్క తోడ్పాటుగల తుదివర్ణములసంబంధముచేత పదములుజనించెడునంటేని గైకొనఁబడిన శ్రవణేంద్రియమునుబట్టి యొకసారిగనే లేనట్టియు నున్నట్టియు పెక్కులగు నక్షరములచే గ్రహింపఁదగిన పదములు వాక్యములు మొదలగు వానియొక్క ప్రతీతి, ప్రత్యభిజ్ఞ పగిదిని సంస్కారమనఁబడు తోడ్పడుదాని బలిమివలనఁ గలుగుచున్నది. ''ఆదేవదత్తుఁడే వీఁడు'' అనుమొదలగుపట్ల ప్రత్యభిజ్ఞ ప్రత్యక్షమునందుఁగూడ గలించినట్టి యపూర్వమగు (తొల్లిలేని) యవస్థ స్ఫురింపుచునే

యుండునను నీరీతిని నారాధింపఁదగిన దేవతను బ్రకాశిలఁజేయుట సంభవింపు చున్నదనిన నిట్లు కాదు. ఏమనిన, సంస్కారమనునది, విషయములతోఁగూడినదియా? కూడకున్నదియా? (సవిషయమా? లేక నిర్విషయమా?) నిర్విషయమయినచోఁ గడవ యొక్క యనుభవము వలనఁ గలుగు సంస్కారముచేత గడవ మొదలగు వాని యొక్క స్మరణము నొండొక నియామకము లేమిం జేసి కలుగ వలయును. ఇకను సవిషయమగా విషయముతోఁగూడి యుండుట కదా! ఇది విషయము నశించుట వలన సంభవింపదు.

ఓయి! సంస్కారము బోధమైన తఱిని విషయము భ్రాంతి వలనఁ గలుగునది గామిం జేసి యది యే విషయమునఁ గలదియై కలిగిన సంస్కార మాత్రమయుం దాఁగూడిన దగుచు నుండును. గాన దొల్లి యనుభవింపఁబడిన కడవ మొదలగునవి నశించినను నవి విషయములుగఁ గల స్మరణ సంభవింప వచ్చుననినం, గాదు. సంస్కారము విషయముతోఁగూడినదైనచో ననుభవము గలిగిన పిదప స్మరణ గలుగక ముందు నెట్టి విషయముతోఁగూడి యుండును? స్థూలములగు నాకారముగల విషయములతోఁగూడియుండునా? ఆ విషయము యొక్క వాసనారూపమగు సూక్ష్మమైన విషయముతోఁగూడి యుండునా? ఇందు మొదటి పక్షము నందు స్థూలములగు విషయము నశించుట వలన నెట్టి విషయమును లేమింజేసి పలువలోనాగాఁగల విషయములతో సాంకర్యము నియామకము లేక పోవుట వలనఁ గలుగకే పోనదు.

కడవ లోనుగాఁగల విషయము నశించినను ఘటత్వము మొదలగు జాతి నిత్యమగుటచేతఁ గడవ మొదలగు విషయముల యొక్క స్మరణ గలుగఁగా ఘటత్వము మొదలగు జాతియే స్వపరిచ్ఛిన్నములగు (తనలో నిమిడి యున్న) కడవ మొదలగు వానిని నెలకొలుపుచున్నది. గాన సాంకర్యము లేదని పలుక వలదు. ఏలయనిన, ఘటత్వము నాఁబడు జాతి యొక్క స్మరణ గలుగఁగాఁ దొల్లి యనుభవింపఁబడిన కడవను నెలకొల్పునా? లేక యనుభవింపఁబడని దానిని నెలకొల్పునా? ఇందు తొల్లి యనుభవింపఁబడినది నశించుటంజేసి మొదటి పక్షము నఱపడి యుండ లేదు. ఇక ననుభవింపఁబడినది వేరొండు కడవను నెలకొల్పుట కాక స్పష్టమగుటచేతనే ముందనుభవింపఁబడక పోవుటం జేసియే దాని స్మరణ గలుగదు. మఱేమనిన, నిది యను ననుభవమే యగును. గాన సంస్కారము విషయముతోఁగూడి యుండును నను నియమముంబట్టి స్థూలమగు వేద్యము (తెలిసికొనఁదగిన దాని)యొక్క వాసనారూపమయి సూక్ష్మమగు విషయముతోఁగూడి యుండును నని యొప్పుకొనఁదగి యున్నది. సంస్కారము వాసనా రూపమగుటవలన ఆత్మ సంబంధమగు స్థూలమయిన కడవ యొక్క వాసనారూపమగు సంస్కారము లక్షణముగఁ గల సూక్ష్మమగు కడవ సమవేతము (కలసినది) అగుచు నుండు నని తప్పని సరిగ నొప్పుకొనక తీరక పోవుట చేతఁ దొల్లి యిది యిట్టి

దీని భేదమునకు గోచరముగఁ జేయఁబడిన కడవ వేరొండు విషయమునఁ గనుగొనుటవలన మఱువఁబడి మరలఁ గాలాంతరమునందు సంస్కారమునుఁబట్టి తెలిసికొనఁబడినదగుచు నట్టిది యని స్మరణయందు భాసిలుచుండు నని యెల్లరకును ననుభవసిద్ధ మగుటంజేసి యట్లనుభవదశయందును, సంస్కారదశయందును, స్మరణావస్థయందునుఁ గడవ కలదని యంగీకరింపఁదగి యుండుటచేతఁ గడవ నిత్యమని తోఁపట్టుట వలన, నీకుటమునుఁబట్టి యుపలక్షింపఁబడిన సకలపదార్థములునుఁగల ప్రపంచము గూడ నిత్యమని యొప్పుకొనఁదగియే యున్నది. ఇత్తెఱంగుననే పదములయు వాక్యములయు ప్రతీతి వేరొండు తీరున నుపపన్నము కాక పోవుట చేత సంస్కారము లక్షణముఁగల సూక్ష్మములగు నక్షరముల యొక్క సత్తను (నిత్యత్వమును) నంగీకరించుట వలన నాకసమువలె నాశమినదయ్యు శబ్దప్రపంచము (వాఙ్మయము) నిత్యమని తెలియఁదగినది. ఇట్లు గాఁ బలుకఁదగినది (వాచ్యము) పలుకు (వాచకము) వీనియొక్క విస్తారము పలుకు వాని (వక్త) వలె నిత్యమని ప్రాప్తింపగా దీనిలోఁ జేరిన బంధముగాడ నిత్యమగుటం జేసి మంత్రము నుపదేశించుటచేతఁ గూడ మీకు ముక్తి లేక పోవుటయు, ముక్తి నొందిన వానికి బంధమునుఁ బ్రసక్తింపక మానదు.

అయ్యా! సంస్కారమునకు నిత్యత్వము నొప్పుకొనినప్పు డిట్టి దూషణము వైఁబడును. చిన్ననాఁడు బాగుగ నధ్యయనము చేయఁబడిన వేదశాస్త్రములకు నింకొక కాలమున మఱపు గలుగుట గన్పట్టుచుండుట వలన సంస్కారమునకు నాశ మొప్పుకొనక తీరదనినం గాదు. ఏమనిన, శబ్దము, బుద్ధియుఁ, గర్మము, ననునివి మూఁడు క్షణములు మాత్రముండుటచే వీని వలనఁగలుగు సంస్కారము గూడ నట్టిదయ తప్పక కాదగి యుండుటం జేసి తొలి యక్షరముల యనుభవము యొక్క తోట్పాటు కడపటి యక్షరమునకు సంభవింపదు గాన వెనుకఁ జూపఁబడిన దోషము నడ్డుటకు నించుకయు వలను పడదు. దాని వాఁనయ స్వరూపముఁగలదగుటచేత యాగ సంబంధమగు నపూర్వముం బోలి చిరకాలము నిలుకడఁగ నుండుటయు నసంగతము. అది కాఁగల తన విషయము గలదగుట చేత మూఁడు క్షణములు మాత్రము యాగ విషయము గామిం జేసి యుండవలసి వచ్చును. కడవ యొక్క యనుభవము మూఁడు క్షణములు మాత్రముండునదియయ్యు దాని వలనఁగలుగు సంస్కారము, ఘటము విషయముగఁగలుగుటచేఁ జిరకాలము నిలుకడఁగ నుండుట యుక్తము. ఇచ్చో నన్ననో యక్షరములను నుతులను నుచ్చరించుట యొక్క యనుభవము వలనఁగలుగు సంస్కారము వర్ణములు నుతులు మొదలగు నవి విషయములుగఁ గలదగుటంజేసి యాయక్షరములు మొదలగు నవి శబ్దస్వరూపము లగుట చేత మూఁడు క్షణములుండఁదగినవి యాగును. అట్టి శబ్దముల వాసనా రూపమగు సంస్కార మట్టిదయ తప్పక కాదగి యున్నదని నియమము.

అయ్యా! ఇట్లు పలుకుచున్న నైయాయికులకే నీ తప్పితము పట్టును. మా యొక్క యభిప్రాయమేమనినఁ, కార్య రూపముఁ గారణ రూపము అని శబ్దమి ట్లు రెండుగుల నున్నది. అందుఁ గార్య రూపమగు నది చప్పుడు స్వరూపముగఁ గ లదియు ననిత్యమును; కారణాత్మక మగునది. వర్ణమయము, ఇయ్యది, ఇది యా గకారము అను ప్రత్యభిజ్ఞనుఁబట్టి నిత్యమైనది. ఇట్లు కాగాఁ గటిక చీకటి యం దుండు గడవ మొదలగు నవి దీపపు వెలుగు చేతఁ గన్పట్టు చుండు నట్లు ప్రమా త యొక్క పెదవులు మొదలగు వాని వ్యాపారము చేత నేర్పడుచు విను వారి వీనులయందు వ్యాపించి యున్న యాకసమునుఁబట్టి యా ప్రమాత యొక్క యం తఃకరణ ప్రదేశమునందుఁ జొచ్చి పిమ్మట నేక రూపము గు జ్ఞానము నొందుచు నర్థమును వెల్లడి పరచు చున్నదని యంటిరేని, ఇది నిజమే కాని, అట్లయినచో శబ్ద మాకాశము యొక్క గుణమని చెప్పుటకు వీలులేదు. ఏల యనిన కడవకును వలువకును బోలి శబ్దాకాశములకు వేరు పాటు గలుగఁగా శబ్ద మాకాశ ధర్మము కాదు. భేదము లేనిచో నక్షర సమామ్నాయము నకు నాకసముతో సమానమగు రూపమగుట సంభవించుట చేత స్వరములు, స్పర్శములు, అంతస్థములు, ఊష్మ ములు, అను మొదలగు క్రమము యొక్క నియమము కలుగ నేరదు. గుణమునకు ను, గుణముగలదానికిం బోలి తాదాత్మ్యము అంగీకరింపఁబడుచున్నదని యంటి రేని; మీ మతము యొక్క రీతిచేతఁ దాదాత్మ్యము భేదముచేతను నభేదముచేత ను సంఘటిల్లుటచే నారెంటికిని విరోధము వలన నట్టనుటకు వలను పడదు. విశే షమునుఁబట్టి వచ్చిన భేదము యొక్క వాడుక (వ్యవహారము) నిక్కము గామిం జేసి యిందుఁ బ్రయోజకము గాదు. భట్ట వాదుల మతమునుం బట్టి వర్ణప్రపంచము (అక్షరసమామ్నాయము) ధర్మముగలదగుట (ధర్మియని) నొప్పుకొనుటచేఁ జెప్పఁ బ డినదోసగు లేదనియనవలదు. ప్రమాత యొక్క వ్యాపారముచే నభివ్యక్తమగు (ఏ ర్పడిన) భావ రూపమగు పదార్థము నిత్యము గాక పోవుటచే వ్యాప్తమైనది. దీ పము యొక్క ప్రకాశము దీపము యొక్క ధర్మము గాని ప్రమాత యొక్క స్వ రూపము గాదు. గాన, గడవ ప్రమాతచేఁ బ్రకాశింపఁ జేయఁబడుచున్నది గాని దీపముచేఁ బ్రకాశింపఁబడ లేదు. దీపవుఁ జ్వాల, తనను పట్టును బ్రకాశింపఁజేసి కొను రూపము గలది గాన, నదియుఁ (వర్ణ ప్రపంచమును) ప్రమాత యొక్క వ్యా పారముచే నేర్పడుటం జేసి నిత్యమైనది కాదు. ఈ గకారమదియే యనుఁ బ్ర త్యభిజ్ఞయును, నీ భేరీ ధ్వని యదియే యను నట్లు దాని సామ్యము మొదలగు వానిం దెలుపునది యగుటం జేసి నిత్యత్వమును సాధించుటకుం దగినది కాదు. నిత్యమైన నది యని యొప్పుకొనినచో నీ న్యాయమునుఁబట్టి ఘటముచేత నుపలక్షింపఁబడి న ప్రపంచము గూడ నిత్యము గాఁదగి యుండుటం జేసి ప్రపంచము నందంతర్భూ తమగు బంధముగూడ నిత్యమని తోపట్టుటం జేసి మోక్షము లేక పోవలసి వచ్చు ట తప్పని సరిగఁ బ్రసక్తింపక మానదు.

అయ్యా! గాయత్రి లోనుగాఁగల మంత్రముల యుపదేశము వీరి యాచా ర్యులచేఁగూడఁ జేయఁదగినది యగుటంజేసి మంత్రములు పదార్థములనుఁ దా కెలఁ జేయఁదగినవి యగు టెట్లు? అనిన న్వినుము. శబ్దమాకసము యొక్క ధర్మ మే యగును గాని, గాలి మొదలగు వాని ధర్మము గాదని నియమించుట స్వయ ముగఁ జేసుకొనఁబడినదియా? లేక ఈశ్వరునిచేఁ జేయఁబడినదియా? జడమగు దా నికి స్వాతంత్ర్యము లేక పోవుట చేతఁదనకుఁదా నియమముఁజేసి కొనుట సంభ వింపదు. కాన మొదటి పక్షము సరిపడదు. ఇకను రెండవ పక్షమునందు నీశ్వ రుని యిచ్ఛచే నియమింపఁబడినదయ్యె నేని నియమించుటకు ముందు నీశ్వరుఁడు చిన్మాత్ర స్వరూపుఁడయి దేనికి ధర్మమగుచు నున్నదని విచారణ చేయఁగాఁ గ ర్త్రంతరము (వేరొండుదారి) లేక పోవుటచేత నీశ్వరుని విమర్శకు ధర్మమై యున్నదని యిష్టము లేక పోయినను నొప్పుకొనక తీరక పోవుట చేత దేశకా లము లేని యవస్థయందుఁబలికెడు ప్రమాతయందుఁ దెలియఁబడుట యొక్క వాస నను గూడ సహింపని సామరస్యము లక్షణముగఁగల పరాస్వరూపముతో నున్న శబ్దము పలుకఁదలఁపునకు ముందు మొదలు పెట్టుతఱిని నాలుగవ కక్ష్యయందు (ప్రమాతృమునందు) ముందుఁగాఁదగిన వేద్యము (తెలియఁదగినదాని) యొక్క భావన యొక్క సంస్కార రూపముతోడను, విమర్శింపఁబలుకఁదలఁచెడు నరు నందు నిండుక పోవఁజూపిన వేద్యత్వము (తెలసికొనఁదగుట) లక్షణముగఁగల దగిన కారణస్వరూపముతోడను, తరువాత నిట్లు పలికెద ననునంతరంగమునకు గోచ రమగు నొండొంటం గలియుని యుక్తావసాయము లక్షణముగఁగల మధ్యమావస్థ యందు సూక్ష్మమగు రూపముతోను, ఆ వెనుకను తాలువులు పెదవులు మొద లగు వాని వ్యాపారము లోనగు వాని చేతఁ బరవారి వీనులకు వినఁబడు నాద రూ పముఁగల వైఖరి యనఁదగు స్థూలమగు క్రియయొక్క రూపముతోడను ధర్మ నను వచించునది యగుచుఁ బ్రకాశింపు చున్నదను పట్ల నారంభము ఇం జ్ఞానము శ్రుతి యనుభవ సిద్ధము లగుటం జేసి యట్టి వివాదయును లేదు.

కావున శబ్దము ఈశ్వరుని యొక్క విమర్శ శక్తి స్వరూపముగఁగలదగు టకేన మననము త్రాణనము (విచారణయు రక్షణమును) లక్షణముగఁగల మం త్రము యొక్క స్వరూపము నొందినదగుచు నారాధింపఁదగిన వేల్పును నర్థ స్వరూపముగు శబ్దము ప్రతిపాదింపు చున్నది. అనుట యుక్తము. ఈ యంశము ను "శ్రోత్రం చ శ్రోతవ్యం చ నారాయణః" అనియు "వాచం గంధర్వా ఉపజీవంతి విశ్వే" అను మొదలు కొని "వాచీమా భువనా న్యర్పితా" అని చెప్పు దగాఁగల శ్రుతి పరా స్వరూపమునుఁ బ్రతిపాదించి తరువాత "చత్వారి వాక్ప రిమితా పదాని- తాని విదు ర్బ్రాహ్మణా యే మనీషిణః। గుహా త్రీణి నిహితా నేం గయంతి- తురీయం వాచో మనుష్యా వదంతి" అని సూక్ష్మరూపిణి యగు పర యు పశ్యంతియు మధ్యమయు వైఖరియు నను నాలుగు విధములు గల వాక్కు

యమును బ్రతిపాదించినది. మఱియు నీయర్థమిట్లు "యా సామితాప్రసన్న వదనా దుచ్చరంతీ త్రిషష్టిం వర్ణానత్ర ప్రకట కరణైః ప్రాణ సంగాత్ప్రసూతే। తాం పశ్యంతీం ప్రథమ ముదితాం మధ్యమాం బుద్ధి సంస్థాం వాచం వక్త్రే కరణ విశదాం వైఖరీం చ ప్రపద్యే॥" అని సాంబ పంచాశికయందు వివరింపఁబడినది. ఇట్లు గాని యొప్పుకొనని యెడల శబ్దము అనిత్యము నపరిశుద్ధము నగు ప్రకృతి యొక్క కార్యమగుటం జేసి యా వాఙ్మయములకెల్ల నంతర్భూతమగు మంత్రముఁ గూడ నట్టిదయి (ఆ శబ్దముం బోలినది) యాగుట చేత నిత్యుఁడును బరిశుద్ధుఁడును నగు బరమేశ్వరునిఁ దెలియఁజేయు నదియగుట యసంభవమే యగును. మంత్రమను శబ్దమును విచారణ జేసి చూచిన నిట్లే తోఁపట్టుచున్నది. ఇదియు నీశ్వర ప్రత్యభిజ్ఞ యందు వక్కాణింపఁబడినది; "మనన మయీ నిజ విభవే నిజ సంకోచే భయే త్రాణ మయీ। కబళిత విశ్వ వికల్పా అనుభూతిః కాపి మంత్ర శబ్దార్థే" అనగా, తనయొక్క వైభవమునందు (వికాసదశయందు) మననము స్వరూపముగఁ గలదియుఁ, దన యొక్క ముకుళితావస్థయందు నడలుగలుగు తఱిని రక్షణము స్వరూపముగఁ గలదియుఁ దనలో లీనముఁజేసి కొనఁబడిన ప్రపంచము యొక్క వికల్పము గలదియు నగు నొకానొక యనుభవము మంత్రమను శబ్దమునకు నర్థము.

ఇకను ముద్రలనుఁ బూనుట ముక్తికి ముఖ్య సాధన మను నంశమునుఁ గూర్చి విమర్శించెదము. ముద్రలను ధరించుట సంస్కారము స్వరూపముగఁ గలదగుటం జేసి యీ సంస్కారము దేనికిఁ జేయఁబడుచున్నది? మేనునకంటిమా మేను ముదిమి చావు మొదలగు దోసములు గలదగుటచే దీనికి సంస్కారము నిష్ఫలము. మఱియు నింద్రియములకంటిమా యవి నిత్యములు గామిం జేసి వానికిం గాదు. జడము లగుటచేఁ బ్రాణములకుం గాదు. రూపము లేని వగుటచే మనో బుద్ధులకుం గూడ గాదు. ఆకారము లేనిది యగుటచే నాత్మకును గాదు. పోనిమ్ము మేనును బట్టి మేనుతోఁ గూడుకొని యున్నట్టి జీవాత్మనుఁ బొంది యున్న పాపములకమి నివర్తిల్లుట కంటిమా? పాప నివృత్తికిం దగిన ప్రాయశ్చిత్తములను విధించుటకు ధర్మశాస్త్రములు వెక్కులున్నవి. ఎఱ్ఱఁగ గాల్పఁబడిన ముద్రలను మేనునఁ బూనినంతమాత్రముచేఁ బాపములు నివర్తిల్లినచోఁ బైనిఁ జెప్పఁబడినట్లు ప్రాయశ్చిత్తములను విధించెడు ధర్మశాస్త్రము లెల్ల నిరర్థకములు గావలసివచ్చును.

ఇక నిష్టాపత్తి యందు మీరు (చిదచిద్విశిష్టేశ్వరవాదులు) వేదబాహ్యులగు మతములలోఁ జేరిన వారగుదురు. ఈ సంస్కారమునకు నజ్ఞానము నివర్తించుట ప్రయోజన మంటిరా? ఉపనిషద్వచనములను మననము జేయుట వలనఁ గలిగిన బ్రహ్మజ్ఞాన సంపత్తి వలన నా యజ్ఞానము నశించుచున్నది. గాని యిట్టి సంస్కారములచే నశించునది కాదు.

అయ్యా! మీ మతము నందును నుపనయనము మొదలగు వానియందు మీ

క్షణము ప్రోక్షణము మొదలుగాఁగల సంస్కారములు సేయఁబడు చున్నవి; వానికేమి ప్రయోజన మంటిరేని వినుఁడు చెప్పెదము. "సేకేక్షణోపదేశస్తు గురుణా క్రియతే తు యత్। తదహం సుస్ఫుటం సమ్యగ్వక్ష్యే గుహ్యాతరం పరం। యదవాప్య త్యజంత్యాశు సంశయాఖ్యం మహాలం। దేహేంద్రియ మనః ప్రాణ సాక్షిణ స్త్వాత్మనః ప్రియే। సంస్కారః క్రియతే సమ్యగ్గురుణా తత్త్వ వేదినా సేకేన దేహే యత్కించి దశుభం త న్నిరస్యతే। వీక్షణా దాత్మనో బుద్ధే రయథార్థ నికృంతనం। ఉపదేశేన పాపస్య చిరారూఢాం తు వాసనాం। దుస్తరాం తాం ధియ స్స్వాత్మ విమర్శేన వినాశయేత్।" అనగా సద్గురువుచేఁ బ్రోక్షణ ఈక్షణము ఉపదేశము నెందుకుఁజేయఁబడుచున్నదో చెప్పెదను వినుము. ఈప్రోక్షణము మొదలగు సంస్కారములు శరీరములు నింద్రియములు డెందము ప్రాణము మొదలగు వానికి సాక్షి యగు నాత్మకుఁజేయఁబడుచున్నది. అందు ప్రోక్షణము చేత మేనునందుఁగల యపవిత్రత పోఁగొట్టఁబడుచున్నది. వీక్షణము చేతఁ దన యొక్క బుద్ధి యందుండు మాలిన్యము దొలగింపఁబడుచున్నది. సదుపదేశము చేతఁ జిర కాలము నుండి బట్టియున్న దుర్నివార మగు పాప వాసన తూలఁదోలఁబడుచున్నది. ఆత్మ విచారణ చేతి బుద్ధి యందుఁగల దోసగు లన్నియుఁ దొలగింపఁబడుచున్నవి. అని ప్రత్యభిజ్ఞ యందుఁజెప్పఁబడినది.

ఇట్లయినచో మాకుఁగూడఁ దప్తముద్రలనుఁ బూనుట యను సంస్కారమునకుఁ గాయికములగు దోసగులు నివర్తిల్లుటయే ప్రయోజన మంటిరేని "సార్వత్రికం తప్త ముద్రా లింగ ధారణ మాయుధం। ఏక జాతే రయం ధర్మో న ద్విజాతేః కదాచన" అని యాజ్ఞవల్క్యస్మృతి యందుఁదప్త ముద్రాధారణము మొదలగు సంస్కారములు త్రైవర్ణికేతరులకుఁ గాని ఉపనయన రూపమగు వైదిక సంస్కారముచే రెండవ పుట్టువు నొందిన ద్విజన్ములకుఁ గావని చెప్పఁబడినది. గాన శంఖచక్రాది రూపములగు తప్త ముద్రలనుఁబూనుట తంత్రములయందుఁ జెప్పఁబడుటచే జేసి వైదికులకుఁ జేయఁదగినది కాదు.

తంత్రములయందు విధింపఁబడిన కర్మలను వైదికులు గూడఁజేయ వచ్చునని పలుక వలదు. తంత్రములయందుఁ బ్రతిపాదింపఁబడిన వైవులు ప్రాబల్యకుల యందుఁజెప్పఁబడిన కర్మలయం దధికారము లేని యువిదలు నాలవ జాతి వారు పతితులు సంకర జాతులవారు లోనుగాఁగల వారలకు నాచరింపఁదగినవని పురాణాదుల యందుఁ జెప్పఁబడినది. ఎట్లనిన "శాపా ద్వా గౌతమాదీనాం పాపా ద్వా మహతో నరాః। యే గతా వేద బాహ్యాత్వం యే చ సంకీర్ణ యోని జాః। తేఽధిక్రియన్తే తంత్రాదౌ స్త్రీ శూద్రా శ్చ యథాయథం" । అనగా గౌతమ మహర్షి మొదలగు వారి శాపము వలనను బ్రహ్మహత్యాదులగు మహా పాతకముల వలనను నే మనుజులు వేద బాహ్యులగుదురో మఱియు నెవ్వరు సంకర యోనుల యందుఁ బుట్టి యుందురో వారికిని స్త్రీలు

శూద్రులు మొదలగు వారికినిఁదంత్రములు మొదలగు వాని యందలి విధులకు
నధికార మున్నది గాని తక్కిన వారికి లేదు. కూర్మ పురాణము నందలి పదు
నేనవ యధ్యాయము నందు గౌతమ శాప మిట్లు వర్ణింపఁబడినది "యేషాం
మాయా వశా జ్జ్ఞాతం గోవధం గౌతమో మునిః । కేనాపి హేతునా జ్ఞాత్వా
శశాపాతీవ కోపనః। భవిష్యథ త్రయీ బాహ్యా మహా పాతకిన శ్శ్యతాః॥---॥
సర్వే సంప్రాప్య దేవేశం విష్ణు మానంద మవ్యయం । అస్తువన్ లౌకికై స్తో
త్రైః రిత్యారాధ్య పినాకినం" । అను మొదలుగ శివ కేశవుల సన్నిధానము
నందు వారల ప్రార్థనఁజెప్పిన పిమ్మట "తస్మా ద్వై వేద బాహ్యానాం రక్ష
ణార్థం చ పాపినాం । విమోహనాని శాస్త్రాణి కరిష్యామో యథా యథం ।
ఏవం సంచోదితో రుద్రో మాధవేన మురారిణా । చకార మోహ శాస్త్రాణి
కేశవోపి శివేరితః। కాపాలం గారుడం శాక్తం భైరవం పూర్వ పశ్చిమం। పాం
చరాత్రం పాశుపతం తథాన్యాని సహస్రశః॥ అని చెప్పి యాశాప దగ్ధులగు జ
నులను మోహ పెట్టుటకు శివకేశవుల చేఁగాపాలిక పాంచరాత్రాదులగు తంత్ర
ములు రచింపఁబడిన వని స్కాంద పురాణము నందుఁ జెప్పఁబడినది. మఱి
యు గౌతమ మహర్షి పెట్టిన శాపమిట్లు వచింపఁబడినది. "పాంచరాత్రే చ
కాపాలే తథా కాలాముఖేఽపి చ। శాక్తే చ దీక్షితా యూయం భవేయుర్బ్రా
హ్మణాధమాః । బౌద్ధే చార్హన్మతే చైవ తథా పాశుపతేఽపి చ॥" అని యిట్లు
పూర్వ కాలమున గౌతముఁడు తన గోవును వధించిన బ్రాహ్మణులను మీరు వే
ద బాహ్యులగు కాపాలిక మతము నందునుఁ, పాంచరాత్ర మతము నం
దును, శాక్త మతము నందును, దీక్ష నొంది యుందురు గాక; మఱియు
నార్హత మతము నందును, బౌద్ధ మతము నందునుఁ, బొత్తురు గాక; పా
శుపత మతము నందుఁ బడుదురు గాత మని శపించి నట్లు చెప్పఁబడిన
ది. మఱియుఁ, బరాశరపురాణమునందు "ఆయుధై శ్శంఖ చక్రాద్యై స్తప్తై
ర్యై రంకితా జనాః । అగ్ని తప్తై ర్మహా మోహా ద్భవేయు శ్శంసయో ర్ద్వ
యోః । త్వదీయే పాంచరాత్రే చ తంత్రే భాగవతే తథా । దక్షితా శ్చ ద్వి
జా నిత్యం భవేయుర్గర్హితాః పరే" అని శంఖము చక్రము మొదలగు నా
యుధ రూపములగు లోహ ముద్రల చేత రెండు భుజముల యందుఁ గాల్పఁ బడిన
వారై జనులు కొందరు మహా మోహాక్రాంతు లగుదుఁ బాంచరాత్ర తంత్రోక్త దీ
క్షలనొంది వేద బాహ్యులై యుందు రని బ్రహ్మ శాపము వక్కాణింపఁబడినది.
మిక్కుటమగు పాపమునకుఁ బాంచరాత్ర దీక్షను గొనుట కారణమని పరాశర
మహర్షిచే నిట్లు చెప్పఁబడినది. "శంఖ చక్ర గదా పద్మ చాప వజ్రాంకుశా
దిభిః । అంకితా శ్చ భవిష్యన్తి దేవతాయుధ లాంఛనైః । నరాణాం నామధా
హాభ్యాం యుగాన్తే సముపస్థితే । పాంచరాత్రం ప్రశంసన్తి కేచి ద్భాగవతం
మునే । కేచి త్కాపాల మిచ్ఛన్తి కేచి త్పాశుపతం మునే । కేచి ద్బౌద్ధం

ప్రశంసన్తి కేచి ద్దైగంబరం మునే।అన్యాని యాని శాస్త్రాణి విరుద్ధాని మహా మతే। స్వతః ప్రమాణ భూతేన వేదేన ముని సత్తమ। తా న్యేవ శ్రద్ధయా యుక్తాః పరిగృహ్య ద్విజాతయః । ఆచరంతి మహాపాపా యుగాన్తే సముపస్థితే । శ్రుతి భ్రష్ట స్మృతి ప్రోక్త ప్రాయశ్చిత్తే భయం గతః। క్రమేణ శ్రుతి సిద్ధ్యర్థం మనుష్య స్తంత్ర మాశ్రయేత్।'' అనగాఁ గొందరు మూఢులు యుగాంతము (కలియుగము) రాగా శంఖము చక్రము గద మొదలగు దేవతాయుధ చిహ్నలచేత నంకితులగుచుఁ బాంచరాత్ర తంత్రమునుఁ గొనియాడుదురు. మఱియుం గొందరు కాపాల మతము నిచ్ఛగింతురు. మఱియు నిట్లు కొందరు పాశుపత మతము నవియ్యకొందురు. కొందరు బౌద్ధ మతమునుఁ, గొందరు దైగంబర సిద్ధాంతమును నంగీకరింతురు. ఇంతియ కాక, స్వతః ప్రమాణమగు వేదమునకు విరుద్ధములగు నా యా దర్శనములనుఁగడు శ్రద్ధతోఁ గైకొని కొందరు ద్విజులు వాని యందుఁ జెప్పఁబడిన కర్మల నాచరింపుదురు. వేద భ్రష్టుఁడగు జనుఁడు వేదమూలమగు స్మృతులం దు విధింపఁబడిన ప్రాయశ్చిత్తములకు భయ పడిన యెడలఁ గ్రమముగఁ దనకు వేదాధికారము గలుగుటకు గాను తంత్రముల యందుఁ జెప్పఁబడిన వైవుల నాచరింప వలయును. అను మొదలుగఁ జెప్పఁబడినది. మఱియు నా పారాశరము నందే "పాంచరాత్రం పాశుపతం తంత్రం వైఖానసాభిధం । వేద భ్రష్టాన్ సముద్దిశ్య కమలాపతి రుక్తవాన్।'' (వేదాధికారము లేని మానవులం గూర్చి పాంచరాత్రము పాశుపతము వైఖానసము నను తంత్రములను మాధవుఁడు చెప్పెను) అని వక్కాణింపఁబడినది. మఱియు సూతసంహిత యందుఁగూడ "అత్యంత భ్రష్టితానాం హి ద్విజానాం వేద మార్గతః । పాంచరాత్రాదయో మార్గాః కాలేనైవోప కారకాః।'' అనియును "శ్రుతి పథ గళితానాం మానుషాణాం హి తంత్రం హరి రపి ముని ముఖ్యాః ప్రాహ తంత్రే స్వకీయే । శ్రుతి పథ నిరతానాం నైవ సంసేవనీయం శ్రుతి పథ సమ మార్గో నైవ సత్యం మయోక్తం॥'' అనగాఁ బ్రాహ్మణుల దారిం దప్పిన ద్విజులకుఁ బాంచరాత్రము మొదలగు దారులు క్రమముగఁ గొండొక కాలమునకు మేలు చేయు నవి యగును. వేద మార్గ భ్రష్టు లగు జనులకుఁ దంత్రోక్త కర్మల నాచరింప వలయు నని యా యా తంత్రములనుఁ జెప్పిన శ్రీహరియు నో మహా మునీంద్రులారా! తనదగు తంత్రమునందుఁ జెప్పెను. గాన వైదిక మార్గ తత్పరులగు త్రైవర్ణికులకు (బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు) తాంత్రిక మార్గ మాశ్రయింపఁదగినది కాదు. వారలకు వేద మార్గముతో సమానమగు వేఱొండు దారి లేదు. ఇట్లు నాచే నిక్కముగఁ జెప్పఁబడినది. అని పలుకఁబడినది. మఱియు నిట్లు తంత్రోక్త కర్మల యందు సంకరజాతులకే యధికారము గలదని శ్రీకూర్మ పురాణము నవియుఁ బన్నెండవ యధ్యాయము నందుఁ గనుపఱుపఁబడినది. "అథాంశో సాత్వతో నామ విష్ణుః

క్తః ప్రతాపవాన్। మహాత్మా దాన నిరతో ధను ర్వేద విశారదః। స నారదస్య వచనా ద్వాసుదేవార్చనే రతః । శాస్త్రం ప్రవర్తయామాస కుండ గోళాదిభి శ్శ్రితం । తస్య నామ్నా తు విఖ్యాతం సాత్వతం నామ శోభనం । ప్రవర్తతే మహా శాస్త్రం కుండాదీనాం హితావహం।'' అనగా సాత్వతుఁడను పుడమి ఱేఁడయుఁడొకఁడు విష్ణు భక్తుఁడు నారదునిచేఁ బ్రేరేపింపఁబడి తనపేరున సాత్వత మనఁబడు నొక గొప్ప తంత్రమును, కుండుఁడు (పెనిమిటి బ్రతికి యుండగా జారునకుఁబుట్టిన కొడుకు) గోళుఁడు (పెనిమిటి చచ్చిన తరువాత జారునకు జనించిన బిడ్డఁడు) మొదలగు సంకర జాతుల వారికి నుపయుక్తముగ రచించెను. అని, మఱియు భాగవతమున దశమ స్కంధము నందు ''తేనోక్తం సాత్వతం తంత్రం యజ్జ్ఞాత్వా ముక్తిమార్గ భవేత్ । యత్ర స్త్రీ శూద్ర దాసానాం సంస్కారో వైష్ణవ స్స్మృతః।'' అని స్త్రీలు శూద్రులు దాసులు మొదలగువారికే చక్రాంకణాది వైష్ణవసంస్కారమునందు నధికార మున్నట్లు వర్ణింపఁబడినది. మఱియు నిట్లు పద్మ పురాణ వచనము ''శృణు రామ మహా బాహో లింగ చక్రాది ధారణం । శూద్ర ధర్మ రతానాం హి తేషాం నాస్తి పునర్భవః । విప్రస్యైత ద్విగర్హ్యత్వా త్ప్రాయశ్చిత్త ముదీరితం'' అని లింగాంక చక్రాంక ములనుఁ బూనుట శూద్రుల ధర్మములు గలవారికేఁగాని బ్రాహ్మణునకు నిది నింద్య మగుటచే ప్రాయశ్చిత్త మని చెప్పఁబడినది; అని హేమాద్రి యందలి ప్రాయశ్చిత్త కాండమునందుదహరింపఁబడినది. మఱియు బ్రహ్మ పురాణము నందలి పదియవ యధ్యాయము నందు ''తప్త ముద్రా త్వంత్య జాయ బ్రహ్మణా నిర్మితా పురా।భూదేవ స్తప్త ముద్రాం తు చిహ్నయిత్వా తు మూఢ ధీః।ఇహ జన్మని శూద్ర స్స్యా త్ప్రేత్య శ్వా చ భవిష్యతి।'' అని తప్త ముద్రా ధారణము పంచములకేఁగాని బ్రాహ్మణులకుఁ గూడ దని జెప్పఁబడినది. ఇంతియ కాక ఆశ్వలాయన స్మృతిలో నారవ యధ్యాయమునందు ''శివ కేశవయో శ్చిహ్నం చక్ర శూలాదికం ద్విజః । న ధారయేత మతిమాన్ వైదికే వర్త్మని స్థితః । త్యక్త్వా వైదిక కర్మాణో నాస్తికా నట నర్తకాః । తే ధారయేయు శ్చిహ్నాని శివయో ర్భిన్న బుద్ధయః। వేదానుగ విహీనానాం నాస్తికానాం ద్విజన్మనాం । విహితం ధారణం నిత్యం చిహ్నానాం కేశవేశయోః।'' అని శివ కేశవుల చిహ్నాలనుఁబూనుట వేద బాహ్యులకేఁగాని వైదికులగు పుడమి వేల్పులకుఁదగదని నుడువఁబడినది.

ఇంతియ కాక తప్తముద్రలనుఁబూనిన యెడలఁబ్రాయశ్చిత్తమునుఁజెప్పియు ప్రాయశ్చిత్తమునుఁజేసి కొనిన యెడల నరక ప్రాప్తియుఁ బలు తెఱంగుల నా యా స్మృతి పురాణాదుల యందుఁ జెప్పఁబడి యుండుట చేత నా పనినిఁ జేయఁగూడదు. ఇదియును బృహన్నారదీయము నందలి పదు నాల్గవ యధ్యాయము నందిట్లు జెప్పఁబడినది. ''యా స్తు సంతప్త శంఖాది లింగ చిహ్నా తను ర్న

రః । స సర్వ యాతనా భోగీ చండాలః కోటి జన్మసు । యో ద్విజం తప్తశంఖాది లింగాంకిత తనుం నృప। సంభాష్య రౌరవం యాతి యావ దింద్రాశ్చతుర్దశ । చక్రాంకిత తను ర్యత్ర తత్ర కోపి న సంవసేత్। యది తిష్ఠే న్మహా పాపి స నృప బ్రహ్మహా భవేత్। గంగా స్నాన రతో వాపి చాశ్వమేధ రతోపి వా । చక్రాంకిత తనుం దృష్ట్వా రౌరవం యుగ మశ్నుతే। చక్రాంకిత తనుం దృష్ట్వా పశ్యే త్సూర్యం జపే న్నరః। రౌద్రం చ పౌరుషం సూక్తం మన్యథా నరకం వ్రజేత్ । చక్రాంకిత తను ర్వాపి రాజన్ లింగాంకితోపి వా । నాధికారీ స విజ్ఞేయ శ్శ్రౌత స్మార్తాది కర్మసు'' అను నీ శ్లోకముల కర్థము సులభము.

ఇదియునుం గాక కూర్మపురాణము నందలి యుపరి భాగములోని పదియారవ యధ్యాయము నందిట్లు చెప్పఁబడినది. ''పాషండినో వికర్మస్థాన్ ధర్మాచార్యాన్ తథైవచ। పాంచరాత్రాన్ పాశుపతాన్ వాఙ్మాత్రేణాపి నార్చయేత్।'' మఱియు నిందుఁ బంతొమ్మిదవ యధ్యాయము నందు శ్రాద్ధ కర్మల యందు విడువఁదగిన బ్రాహ్మణులనుఁగూర్చి ''బౌద్ధ శ్రమణిక గ్రంథ పాంచరాత్ర విదోజనాః కాపాలికాః పాశుపతాః పాషండా యే చ తద్విధః।'' అను మొదలుగఁ జెప్పఁబడినది. మఱియు నీయంశమునుఁగూర్చి హేమాద్రియందలి ప్రాయశ్చిత్త కాండ యందుఁ బెక్కులు పురాణవచనములు పలు తెఱంగుల నుదహరింపఁబడినవి. గ్రంథ వైపుల్య భీతిచే వాని నెల్ల నిందు వ్రాయ లేదు.

''చరణం పవిత్రం——'' అను మొదలగు శ్రుతుల యందలి చరణ శబ్దము ''చర గతి భక్షణయోః'' అను ధాతువునుఁబట్టి పరమాత్మ పరమగుటచేతను ''లోకస్య ద్వార మర్చిమ త్పవిత్రం'' అను మొదలగు విశేషణముల బలమునుఁబట్టిసుదర్శన పర మయ్యును బరమాత్మ యొక్క మాహాత్మ్యమునుఁ దెలుపుట వలన నచ్చట చక్ర ముద్రా ధారణ యొక్క ప్రసంగము లేదు.

ఇకను నీచే స్వీకరింపఁదగిన గురు వెవ్వఁడని యొప్పుకొనఁబడు చున్నది? శరీరము నింద్రియములు ప్రాణములు డెందము (అంతఃకరణము) అను నివి యపరిశుద్ధములును సదుపదేశమునుఁ జేయఁజాలనివియు నగుటచే గురువనుటకు వలను పడదు. పోనిమ్మణువు గురువు గాఁగూడదా? యనినచో నది ప్రత్యక్షము (ఇంద్రియములకు గోచర మగునది) కాదు. మేను ఇంద్రియములు లోనగు వానితోఁగూడి యిది యని చూపుడు వ్రేలితోఁ జూపఁదగుచుఁదో పట్టు మండుటంజేసి యణువు గోచర మగుచున్నదని యన వలదు. చైత్రునకుఁ గటకమునకు (కడియమునకు) నుఁబోలి సమాన మగు (ఒకటియ యగు) కక్ష్య యందు నున్న వానికే విశేషణ విశేష్య భావము గాని పెర వానికి లేదను నియమము వలన రూపముగలుగుట రూపము లేక పోవుట, యచేతనము చేతనము నగుట, వ్యక్తము నవ్యక్తము నగుట, యనిత్యము నిత్యము నగుట లోనుగాఁగల విరుద్ధములగు ధర్మములచేత సమాన మగు కక్ష్య యందు లేనట్టి జడము జీవుడు నను ద్రవ్యములకు

విశేషణవిశేష్య భావము సంభవింపదు.

ఇంతియ కాక కాలిలోఁ గ్రుచ్చుకొనిన ముంటి కొనకుంబోలి మేనిలో నొకచో నుండిన తనకు నొడలంతటనుఁ గ్రమ్మియున్న తెలివి యొక్క యెరుక లేని యీ యణువునకుఁ బెరలకు నుపదేశము సేయుట లోనగు నవి సంభవింపవు. దీపపు వెలుగునుబోలి యీ యణువు యొక్క వెలుగు వ్యాపించు నది యని యొప్పుకొనుట చేత నొడలెల్లఁ గ్రమ్మియున్న చైతన్యము యొక్క యుపలబ్ధి దానికి (ఆయణు ప్రకాశమునకు) సంభవింపుచున్నదని యన వలదు. ఏల యనిన, అణువునకును అణు ప్రకాశమునకును వేరుపాటు కలదా? లేదా? చైత్రునకును మైత్రునకునుంబోలి యణువునకునుఁబ్రకాశమునకును భేదము గలుగుటం జేసి ఒకని యందుఁగల సుఖ దుఃఖాదులు వేరొకనికి గోచరింపక పోవుట చేత మొదటిపక్షము సరి కాదు. ఇక నభేద పక్షము నందుఁబ్రకాశమునకుఁగూడ నణువగుటలో విశేషము లేమిం జేసి పైనిఁజెప్పఁబడిన తప్పితమే యగును. మఱియు, గాలనుఁగొట్టెడు సేనము వడువున నీ భేదము ఛేదింపఁబడు నది గాదు గాన దీనిని విశేషము బెకలింపఁదగినది కాదు. ఇక నేమనిన రాహువు యొక్క శిరస్సు అను పట్ల విశేషము వేరు పాటు లేని వస్తువు నందు భేదము యొక్క వ్యవహారమునుఁగలిగింపఁదగినది. ఆ వ్యవహారము (వాడుక) మాట మట్టుకేఁగాని యాథార్థము గాదు గాన నణువునకునుఁబ్రకాశమునకును యథార్థమగు నభేదమే యని పైనిఁజెప్పఁబడిన దోషము మరల వచ్చుట ఖండింపఁబడదు. తొల్లి విశేషము యొక్క స్వరూపమునుఁజర్చించుటలో నిది దోష రూపమైనదియు స్వరూపము కంటె విశేషము గాదనియు నదృశ్యమైన దనియుఁబారిభాషిక మనియును మును పే నిరసింపఁబడినది.

అట్లయ్యును, మీ యాచార్యులచేఁజీవునకును నీశ్వరునకును నభేద ముపదేశింపఁబడుచున్నదియా? లేక భేదము బోధింపఁబడు చున్నదియా? ఇందు నభేద మనినచో నపసిద్ధాంత మగును. ఇకను, నే నీశ్వరుఁడను గానని యెల్లర చేతను భేదమే యవలంబింపఁబడుచుండుటం జేసి రెండవ పక్షమును గాదు.

ఓయి! సాధారణముగ భేదమున్నను నాత్యంతిక మగు భేద ముపదేశింపఁబడుచున్న దని యంటివేని, యించుక యభేదముచేఁగూడఁ బొందఁబడకుండుటంజేసి యట్లనఁదగదు. జీవునకు నీశ్వరునకు నభేదమును బోధింపుచున్న తొలినుడులచే సందేహగ్రస్తమగు డెందముగలవానికి నట్టి శ్రుతివచనములకుఁ గూడ దాత్పర్యమునుఁ గల్పనసేయుటనుబట్టి యాత్యంతికమగు భేదము నుపదేశించుటచేత నాసందియము దొలగింపఁబడుచున్నదని యంటివేని, ఆత్యంతికమగు భేదము దొల్లి ఖండింపఁబడినదిగాన నట్లనుటకు వలనుపడదు.

అయ్యా! ఈశ్వరునకుంగల సర్వజ్ఞత్వము లోనగునవి గలుగుటయును మాహాత్మ్యము తొల్లి తెలియఁబడకపోవుటచే నది యుపదేశింపఁబడుచున్నదని

యుంటిరేని, ప్రపంచమునకుఁ గతికా యగుట వేఱొండు తీరున నుపపన్నము కాక పోవుట చేతను నామ్నాయము చేత నా మాహాత్మ్య మువదేశింపఁ బడి సుప్రసిద్ధ మయి యుండుట చేతను నట్లనుటకును వీలు లేదు. కావున మునుపు తెలియఁబడక యున్న రహస్య మెద్దియును నుపదేశింపఁ దగినది లేదు. కనుక, ఇది లోకులను మోస పుచ్చుటకుం దప్ప వేఱొండు కాదు.

ఇట్లు కడవ మొదలగు వాని ప్రకాశనముం బోలి గాజు స్వరూపుఁడగు శిష్యుఁడు గూడఁ దన యందు నట్టుకు నిలచి యున్న ప్రకాశము గలవాఁ డగుట వలన నని చెప్పఁ బడిన హేతువుఁ బట్టియే యట్టి శిష్యుండు శాస్త్రియుట, గ్రహించుట, గ్రహించిన యర్థమునుఁ బూనుట, మొదలగు వాని యందు సహగ్రహ గాదు. కనుక నిట్టి శాస్త్రగ్రంథముఁ బ్రచారణ జేయుటకుఁ బ్రవర్తించు చున్న యాచార్యులు ప్రపంచమునకు మోసము (ప్రతారణ) నొనర్చువారలే యని తోఁపట్టు చున్నది.

ఈ యంశము, ఈమత ప్రవర్తకులగు వారిచేత నే మహా భారత వచన మని యుదహరింపఁబడిన యీ శ్లోకము వలనఁ దెల్లమగు చున్నది. ఎట్లనిన, "ప్రథమో హనుమా న్నామ ద్వితీయో భీమ సేనకః। పూర్ణప్రజ్ఞ స్తృతీయ స్తు భగవ త్కార్య సాధకః" అని, యిందు "భగవ త్కార్య సాధకః" అని చెప్పుట చేత నీ యర్థము తోఁపట్టు చున్నది. మొట్ట మొదటఁ ద్రేతాయుగము నందు వాయు దేవుఁడు హనుమానని రూపముతో నవతరించి జానకీ దేవిని వెదకుట మొదలగు కార్యములను నెరవేర్చిన వాఁడయ్యెను. తరువాత ద్వాపర యుగము నను భీమ సేనుఁడై పుట్టి దుష్టులగు దుర్యోధనాదులను సంహరించుట మొదలగు పనులం జేసెను. ఈ కలియుగము నందు బుద్ధ దేవుని రూపమున నవతరిల్లి ప్రపంచమును మోహ పెట్టుట యను కార్యము నందు శ్రౌత మతమునకు సాత్త్వికాగమమునకును విరుద్ధ మగు వంచనా రూప మగు నొక మతమునుఁ గల్పించి దాని ననుసరించిన వాఁడయ్యెను.

అయ్యో! బుద్ధావతారము నందు జేసిన కార్యము ప్రపంచ వంచనా రూపమైన దని యెట్లు తెలియఁబడు చున్న దనిన భాగవతము నందు "బుద్ధావతారే త్వధునా హరౌ తద్వశగా స్సురాః। నానామతాని విశ్వేషు భూత్వా కుర్వన్తి మోహనం" అని చెప్పఁబడినది. ఇందు 'నానా మతాని' అను పట్ల శ్రీవైష్ణవ మతము మొదలగు నవియు నాయా మతములకు ననుగుణములగు పాంచరాత్రాగమము మొదలగు నవియు నని తెలిసికొనఁదగి యున్నది. ఇది యును శ్రీకృష్ణార్ణవము నందుఁ జెప్పఁబడినది. "వైష్ణవాద్యాస్తు యే కేచి ద్విద్యా రాగేణ రంజితాః। న విందంతి పరం దైవం తే శివం సర్వ కారణం" అని యును మఱియు "శంభో స్సిద్ధాంతికా యే స్వ మతి విభవతో ... గర్వాః ప్రమాణై రీశ్వ హాలసం తే భవంతం బహుమత జనకై రావృతా శుద్ధ విద్యైః। అన్యోన్యస్య స్పర్ధి

స్తి తవ కథ మిహ తత్త్వ మీయు స్స్వ తేజ స్సర్వాతీతం వికల్ప గ్రహర
హిత మజం మాన తర్కాద్యగమ్యం" అని శ్రీదూర్వాసో మహాముని చేతఁ బలు
కఁబడినది. అనఁగా ఓ శంకరా! కొందరు సిద్ధాంతులు తమ తమ బుద్ధి బలముల
తో మిక్కుటము గు గర్వము గలవారై పెక్కులు ప్రమాణముల చేత నీయొక్క త
త్త్వమునుఁ దెలుపుటకుఁ బ్రయత్నించెదరు. ఒండొరులయెడల నసూయయు నత్యన్త
మును స్పర్ధయుఁ గలవారు పలు విధములగు మత భేదములను గలిగించెడు నపరిప
క్వ విద్యలచేఁ జుట్టుకొనఁ బడిన వారగుచు, స్వయం ప్రకాశమును, నన్నిటికి
నతీత మైనదియు, వికల్ప మను పిశాచము లేనిదియు, ప్రమాణముల చేతనుఁ, ద
ర్కముల చేతనుఁ బొంద రానిదియు, నగు నీ యొక్క తత్త్వము నెట్లు పొంద
గలరు? అని పైదూర్వాసుని వచనమున కర్థము.

అభేద వాదిచే నొప్పుకొనఁబడిన బ్రహ్మమునకు నజ్ఞత్వము మొదలగు దో
షములు బట్టుచున్న వని యే తప్పితము జూపఁబడినదో యది వివర్త వాదుల
యందే బడు నని తెలియఁదగినది. మేమన్నో భేదమును నభేదమునుఁ గూర్చుట
కు సమర్థత గలట్టియు, సర్వ స్వాతంత్ర్యము గలట్టియు, దనకుఁదా వెలుగొం
దు చున్నట్టియు, స్వరూపము గలిగి తన యొక్క లీలా శక్తి చేతఁ బరిబృంహిత
మగు (ప్రపంచ రూపమునఁ బరిణమించిన) పరమ శివ బ్రహ్మము యొక్క యాద్వై
తమునుఁ బలుకుచున్నారము. కనుక మాకే దోసగును లేదు. ఇట్లేని మా మతము
నందు బంధము మోక్షము నను మొదలగు వాని యొక్క యేర్పాటు ఎట్లనిన
ముందు సిద్ధాంత ప్రకాశము నందు సవిస్తరముగఁ బలుకఁబడు చున్నది.

మ॥ ఇదిచింతామణిమంత్రచింతనసము- ద్బుద్ధాద్రిగీర్వాణని।
ష్పదచింతామణియజ్వకృత్యుపనిష- త్ప్రామాణ్యచింతామణి
వికృతం బౌసటు భేద వాది మత ని- ర్వీర్యత్వ సంపాదన।
ప్రదమై నాల్గవదౌ ప్రకాశ మలరుం- శ్రీలింగ వాగ్గుంభనన్॥

ఇట్లు శ్రీమదంకిత వెంకట జగ్గరాయ ధరావర ప్రేరిత శ్రీశ్రీవత్ససగోత్ర పవిత్ర
పద్దిగానీ పతి నారాయణ యజ్వ చింతామణి కవి కృతులలో
శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణియందు
శ్రీవైష్ణవ మత విశేష నిరసనము నాబడు
నాల్గవ మయూఖము ముగిసెను.



శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణియందు
వివర్తవాది మతనిరసనమను నైదవమయూఖము ప్రారంభము.

ఇకను వైయాసికులలో (బాదరాయణ దర్శనానుసారులలో) గొందరు వివర్తవాదులు వ్యాస సూత్రములకుఁ దాత్పర్యము నిట్లు ప్రతిపాదింపుచున్నారు. లోకమునందు ముత్తెపుచిప్పయందు నిది వెండియను భ్రాంతి సిద్ధమగు వెండియందు నిది వెండియను నధిష్ఠాన సామాన్యమునకును నారోపింపఁదగిన విశేషమునకును నేకత్వ జ్ఞానము చేతఁ గూర్పఁబడిన సంస్కారము వలన జనింపఁదగినదియై కన్పట్టుచున్నది. గాన నీ యాత్మయందలి యహంకారము యొక్క యధ్యాసయందునుఁ దొల్లిటి ప్రమ (వాస్తవ జ్ఞానము) జెప్పఁదగి యున్నది. యీ ప్రమయు నాత్మకు ననాత్మకును నిక్కమగు నేకత్వము నపేక్షింపుచున్నది. చీకటియు వెలుతురుం బోలి యాత్మయు ననాత్మయు నొకటికొకటి యేకత్వమునకు దగినవి కావు గాన వానికి నేకత్వము లేదు. అని తలఁచి హేతుభూతమగు విరోధమును వస్తువును బట్టియుఁ బ్రతీతిని బట్టియు వ్యవహారమును బట్టియుఁ దొలుత సాధించుటకు భాష్యకారులు "యుష్మదస్మత్ప్రత్యయ గోచరయోః" అని మొదలు పెట్టిరి. ఇందు గోచర పదమునకు యోగ్యులని యర్థము. గాన జీవాత్మ అస్మత్ప్రత్యయ యోగ్యము (మేమనుఁ బ్రతీతికిఁదగి యున్నది) "అస్మత్ప్రత్యయ విషయత్వాత్" అని భాష్యమునందుఁ జెప్పుట వలన నీ చిదాత్మ కేవలము విషయము కాక పోవుట లేదు. అహంకారము మొదలగు నదియు నస్మత్ప్రత్యయమునకుఁ దగి యున్నను జీవాత్మకంటె మిక్కిలి భేదము సిద్ధించుట కొఱకు యుష్మత్ప్రత్యయ యోగ్యము (మీరనుఁ బ్రతీతికిఁదగి యున్నది) అని చెప్పఁబడినది. ఇందు యుష్మదర్థములగు నాత్మలు పెక్కులగుటం జేసి యస్మదర్థమగు చైతన్యము గూడ నుపాధులను బట్టి పెక్కులగుచున్నది. యుష్మత్ అస్మత్ అను నీ పదములచేత నాత్మ ప్రత్యక్కు అగుట చేతను, అనాత్మ పరాక్కగుట చేతను వస్తువునుఁబట్టి విరోధము చెప్పఁబడినది; ప్రత్యయ పదము చేతను "ప్రతీయత ఇతి ప్రత్యయః" అను వ్యుత్పత్తి వలన నహంకారము మొదలగు ననాత్మ దృశ్యమగుచున్నది, ఆత్మ యన్ననో "ప్రతీతిరాత్మా ప్రత్యయః" అను వ్యుత్పత్తి చేత స్వప్రకాశమగుచు భాసిల్లుచున్నది. ఇట్లు ప్రతీతిని బట్టి విరోధము చెప్పఁబడినది. ఇకను యుష్మదర్థమగు నహంకారాదికము ప్రత్యగాత్మను దిరస్కరించి (మాటు పరచి) నేను గతిను అను మొదలగు వ్యవహారముచే గోచరమగుచున్నది. అస్మదర్థమగు నాత్మయు ననాత్మయగు నహంకారాదికమును నడఁగఁద్రొక్కి నేను బ్రహ్మము నైతి నను వ్యవహారమునకు గోచరమగుచున్నది. ఇట్లు గోచర పదముచే వ్యవహారమును బట్టి విరోధము చెప్పఁబడినది. ఈ తీరున నాత్మానాత్మలకు మూఁడు వి

ధములుగ విరోధము స్పష్టపరుపఁబడినది. ఇట్లు ముత్తెఱంగుల విరుద్ధమగు స్వభావము గలవి యగు, అని విషయ విషయులకు విశేషణము.

ఆత్మానాత్మలకు నేకత్వము సంభవింపక పోయినను, తెల్లనిది కడవ యను నట్లు తాదాత్మ్య మేల కాఁగూడదు? అనినం జెప్పుచున్నారు "విషయ విషయిణోః" అని. చిదాత్మ విషయము. జడవర్గము విషయియుఁ గాఁబట్టి దీపమునకుఁ గడవకుం బోలి వీనికిఁ దాదాత్మ్యము లేదని భావము. "యుష్మదస్మత్ప్రత్యయ గోచరయోః" అను పట్ల యుష్మత్ అనగాఁ బరాగ్వస్తువు, అస్మత్ అనగాఁ బ్రత్యగ్వస్తువు, ఇవియేఁ గ్రమముగఁ బ్రత్యయమును గోచరము నగు చున్నది; ఇందుఁ బ్రత్యయ పదముల చేత నాత్మ ప్రత్యక్కు అగుటకుఁ జిద్రూపమును, అనాత్మ పరాక్కు అగుటకుఁ జడత్వమునుఁ గారణములుగఁ జెప్పఁబడినవి. ఇందుకు "విషయ విషయిణోః" అని హేతువు గ్రహింపఁదగిన దగుట చేత ననాత్మకు జడత్వమును, గ్రహించునది యగుట చేత నాత్మకుఁ జిద్రూపమునుఁ జెప్పఁదగియున్నది.

సరే కాని యిట్లు ఆత్మ, ప్రత్యక్కునుఁ జిత్తును గ్రహించునదియు నగుట చేతను, అనాత్మ పరాక్కును, జడమును గ్రహింపఁదగినదియు నగుట చేతను, వీనికి నొండొంటికి విరోధము వలన వెలుఁగునకును జీకటికినిఁబోలి ఏకత్వము గాని తాదాత్మ్యము గాని కిట్టుబడి రాక పోయినప్పుడు వీనికి యథార్థ జ్ఞానము లేమిం జేసి యధ్యాసము లేక పోయినను నాత్మ ధర్మములగుఁ జైతన్యము సుఖము మొదలగు వానికిని, అనాత్మ ధర్మములగు జడత్వము దుఃఖము మొదలగు వానికిని మార్పడి నధ్యాస మగుఁ గాక యనిన "తద్ధర్మాణామపి సుతరా మితరేతర భావానుపపత్తిః" అని చెప్పుచున్నారు. అనగా నా యాత్మానాత్మల యొక్క పైనిఁ జెప్పఁబడిన ధర్మములకుఁ గూడ నొక దానితో నొకటికి భేదము లేక పోవుట గాని తాదాత్మ్యము గాని యుపపన్నము గాదు; లేక యితరేతర భావమనగా నొండొక ధర్మి యందు (ధర్మములు గలదాని యందు) వేఱులగు ధర్మముల యొక్క సంసర్గము సరిపడదని యర్థము. ధర్మిలకు (ధర్మములు గలవానికి) సంసర్గము (కలయిక) లేనప్పుడు ధర్మములకు వినిమయము (మార్పు) గలుగదు. స్ఫటికము నందు నెఱ్ఱని వస్తువు చెంత నుండుట వలన ధర్మము గలవాని సంసర్గము ముందుగాఁ గల ధర్మముల సంసర్గమెచ్చో నుండి వచ్చును? అని తలఁచి సుతరా మని చెప్పఁబడినది.

సరే కాని ఆత్మానాత్మలకు నభేదము గాని తాదాత్మ్యము గాని లేక పోయినను, వాని ధర్మములకు సంసర్గము (కలయిక) గలుగకున్నను, అధ్యాస మేల కాఁగూడదు? అనిన "ఇత్యతోఽస్మత్ప్రత్యయ గోచరే విషయిణి చిదాత్మకే యుష్మత్ప్రత్యయ గోచరస్య విషయస్య తద్ధర్మాణాం చాధ్యాసః, తద్విపర్యయేణ విషయిణః తద్ధర్మాణాం చ విషయేఽధ్యాసో మిథ్యేతి భవి

తుం యుక్తం'' అని చెప్పుచున్నారు. అనగా, పైనిఁజెప్పిన తీరునఁ దాదాత్మ్యము గాని అభేదము గాని లేక పోవుట చేత వీనిని గూర్చి ప్రమ (యథార్థజ్ఞానము) లేమింజేసి యధ్యాసకు మూలమగు నిశ్చయ జ్ఞానము లేక పోవుట వలన నధ్యాసము దబ్బర (కల్ల) యనుటకుఁదగి యున్నది. యని యన్వయము.

దేని యందు దేని యొక్క యధ్యాసము నిరసింపఁబడుచున్నది? అని యాశంకించి యాత్మ యందు ననాత్మ యొక్కయు ననాత్మ ధర్మములయు, ననాత్మ యందు నాత్మ యొక్కయు నాత్మ ధర్మముల యొక్కయు నధ్యాసము నిరాకరింపఁబడు చున్నదని ''అస్మత్ప్రత్యయ గోచరే'' అను మొదలుగఁ జెప్పు చున్నారు. నేనను ప్రతీతికిఁ దగి యున్నదియు, బుద్ధి మొదలగు వానికి సాక్షియు నేను నేనని తోఁపట్టు చున్నదియు నగు చిత్తు యొక్క యంశమగు నాత్మ యందు, నీవనుఁ బ్రతీతికిఁ దగి యున్నవియు సాక్షి చైతన్యముచే భాసిల్లఁజేయఁబడు చున్నవియు నగు బుద్ధి మొదలగు వానికిని వీనిధర్మములకును నధ్యాసము, మిథ్య యగును;

ఆత్మ యందు ననాత్మకును ననాత్మ ధర్మములకును నధ్యాసము లేక పోవు గాక, అనాత్మ యందు నాత్మకును నాత్మ ధర్మములకు ''నేను స్ఫురింపు చున్నాను, నేను సుఖము గలవాఁడను అను మొదలగు ననుభవమును బట్టి యధ్యాసమేల కాఁగూడదు? అని యాశంకించి''తద్విపర్యయేణ''అను మొదలుగఁ జెప్ప చున్నారు. అనగా, నా యనాత్మకు విరుద్ధ మగు స్వభావము గల చైతన్య రూపము చేత సాక్షికిని సాక్షి ధర్మములకును నహంకారము మొదలగు విషయ జాతము నందు నధ్యాసము, అధ్యాస మునకుఁ గల సామగ్రి లేక పోవుట వలన మిథ్యా భూత మగుట యుక్తము

నిరవయవమును, నిర్గుణమును, స్వప్రకాశము నగు నాత్మ యందు గుణములయు, నవయవములయు, సాదృశ్యము గాని యజ్ఞానము గాని సంభవింపక పోవుట వలన నిందుఁ దొల్లిటి నిశ్చయ జ్ఞానముచేఁ గూర్పఁబడిన సంస్కారము గాని సాదృశ్యము గాని యజ్ఞానము గాని లేదు-

న కాని యాత్మ, నిర్గుణమైనచో ''తద్ధర్మాణాం'' అని భాష్యము నందేల జెప్పఁబడినది? అనినం జెప్పఁబడుచున్నది. బుద్ధి యొక్క వృత్తి యందు నభివ్యక్తమగు (ఏర్పడిన) చైతన్యము (జ్ఞానము) విషయముతో (గోచరమగు వస్తువుతో) నభేదముగ నభివ్యక్తమగుఁజైతన్యము స్ఫురణము, సత్కర్మల వలనఁగలిగిన వృత్తి యందు నభివ్యక్తమగుఁజైతన్యము ఆనందము అని యిట్లు వృత్తి రూపములగు నుపాధులచేఁజేయఁబడిన భేదమును బట్టి జ్ఞానము మొదలగు నవి యాత్మ ధర్మము లని చెప్పఁబడినవి. గాన నిర్గుణ బ్రహ్మ మాత్మ యను మతము నందు, నేను స్ఫురింపు చున్నాను. నేను తెలిసి కొను చున్నాను. నేను చేయు చున్నాను. అను ప్రతీతి యధ్యాస మనుటకు వీలు లేదుగాన నిదియథార్థజ్ఞానమేయగును.

నేను మనుజుండ ననుసామానాధికరణ్యము (ఆత్మకు మనుష్యత్వము నందలి తాదాత్మ్యము) గౌణము గాని ముఖ్యము గాదను మతము నవలంబింప వలెను. ఇట్లు కాగా బంధము నిక్కమను జ్ఞానమును బట్టి, నివృత్తి యనంబడు ఫలము సంభవింపక పోవుట వలనను, బద్ధుండగు జీవునకును నిత్యముక్త మగు బ్రహ్మమునకు నేకత్వము గలుగక పోవుటచేం జెప్పందగిన విషయము సంభవింపక పోవుట వలనను వేదాంత శాస్త్రము (బ్రహ్మమీమాంస) మొదలు బెట్టందగినది కాదు. అని పూర్వ పక్ష భాష్యమునకుం దాత్పర్యము.

ఈ పూర్వ పక్షము బలిమి కలది కాదు; ఏల? యనిన, వినుము.

అసంగమును స్వయం ప్రకాశము నగు నాత్మ యందు నధ్యాస యను నది లేక పోవుట నిక్కముగ నుచితమే. ఇట్లయ్యును "నేను తెలివి మాలిన వాండను, పని చేయు వాండను మానవుండనునను మొదలుగం బ్రత్యక్షమగు ననుభవము వలన నధ్యాసము లేదనుటకు వలను పడదు. ఈ ప్రత్యక్షము కర్తృత్వాదికము విషయమయి ప్రమ (యథార్థజ్ఞానము) అనుటకు వీలు లేదు. అపౌరుషేయ మగుట చేత నిర్దుష్ట మగుం దత్త్వమస్యాది మహా వాక్య జాతము చేత సకలజ్ఞ యగు బ్రహ్మమును బోధించుటచే నీ ప్రత్యక్ష మెల్ల భ్రాంతి మాత్రమే యని నిశ్చయింపంబడినది. జడత్వము ధర్మముగంగల యహంకారము నందుం జైతన్యము ధర్మముగంగల యాత్మయు నిట్టి యాత్మ యందు నా యహంకారమును, జడత్వము నందుం జైతన్యమునుం, జైతన్యము నందు జడత్వమును, నారోపించి యొక దాని నొకటి తెలిసి కొన లేక పోవుటచే మిక్కిలి భిన్నములగు నా యహంకారమునకును, నాత్మకునుం, గలిగిన దబ్బఱ యగు నజ్ఞానమే మూలముగంగల యీ లోక వ్యవహారము పైనిం జెప్పిన యట్లు నిక్కమగు దానిని దబ్బఱ యగు దానిని జోడించి యిది నేను నాదిది యని స్వభావ సిద్ధమయి యున్నది. నేనిది యనుకొనుట తాదాత్మ్యాధ్యాసము; నాదీశరీర మను కొనుట సంసర్గాధ్యాసము.

ఇక నీ యధ్యాస మనగా నేమి? యనిన నధ్యాస లక్షణము జెప్పంబడుచున్నది. తొల్లి కను గొనంబడిన వెండి మొదలగు పదార్థము, ముత్తెపు చిప్ప లోనగు వేరొండు వస్తువు నందు స్మృతి రూపమునం దోపట్టుట యధ్యాస యనంబడును. స్మరింపంబడెడు వెండి మొదలగు దాని రూపమును బోలిన రూపు గలదియై తోపట్టుట యని యర్థము. ఈ యధ్యాసము అర్థాధ్యాసము జ్ఞానాధ్యాసము అని రెండు విధములు. అందు నేను మనుష్యుండను బ్రాహ్మణుండను సుందరుండను అను మొదలగునభిమాన పడుట యర్థాధ్యాసము. నాదీమేను అను మొదలగు మమకారము జ్ఞానాధ్యాసము. ఈ రెండింటిలో నర్థాధ్యాసము నందు స్మరింపంబడుచున్న దానితో సమాన మగు నది వేరొండు పదార్థము నందు నది తొల్లి చూచి యుండుట వలనం దోపట్టు చున్నది; జ్ఞానాధ్యాస యందన్ననో స్మృతికి సమాన మగు నది యింకొక వస్తువునందు ముందుంగనుంగొనియుంటవలనందోపట్టు చున్నది.

ఈ యధ్యాసమునుగూర్చి పెక్కండ్రు పెక్కు తెఱంగులఁ జెప్పుచున్నారు. అధిష్ఠానమునకును నారోపింపఁబడు దానికిని స్వరూపము నందు వివాదమున్నను నొక పదార్థ మింకొక వస్తువుగఁదోఁపట్టుట యను నధ్యాస లక్షణము సర్వ సమ్మతము గాన యుక్తులచేత నిక్కమగు నధిష్ఠానము నందు భ్రాంతి కల్పితమగుటచేఁ గల్ల యగు నింకొక వస్తువు తోఁపట్టు నని యెల్లరును నొప్పుకొనిరి. వారిలో నన్యథాత్మ ఖ్యాతి వాదులు ముత్తెపు చిప్ప మొదలగు నొండొక వస్తువు నందుఁ దనయవయవధర్మమగు వేరొకచో నున్న రూప్యాదికము యొక్క యధ్యాస మని నుడువు చున్నారు; ఆత్మ ఖ్యాతి వాదు లన్ననో వెలుపల నున్న ముత్తెపు చిప్ప మొదలగు దాని యందు బుద్ధి రూపమగు నాత్మ యొక్క ధర్మమగు వెండి యొక్క యధ్యాస మని చెప్పు చున్నారు.

ఇక నఖ్యాతి వాదులు దేని యందెయ్యది తోఁపట్టునో యా రెండు వస్తువులకును నా రెండిటి తలఁపులకునుఁగల భేదమును గ్రహింపక పోవుట వలనఁగలిగిన భ్రమ యధ్యాస మని చెప్పుదురు. మఱియుం గొందరు శూన్య వాదులు ముత్తెపు చిప్ప మొదలగు నా యధిష్ఠానమునకు విరుద్ధ ధర్మము గల కల్ల యగు వెండి మొదలగు దాని కల్పనయ యధ్యాస మని వక్కాణింపు చున్నారు. ఇట్లెవ్వ రెట్లన్నను, ఒక పదార్థ మింకొక వస్తువుగ దోఁపట్టుట యను నధ్యాస లక్షణ మెల్లరకును సమానమే యగును.

కాగా ముత్తెపు చిప్ప వెండి వడువునఁ తోఁపట్టుటయు, నొక్క చందురుఁడు చిపిటీ కరణము నందు (కంటి మీఁది రెప్పను వ్రేలితో నొక్కినపుడు) నిద్దరు చందురులుగఁ గన్పట్టుటయు లోకమునం దనుభవ సిద్ధము.

సరే కాని సర్వ పరిపూర్ణమై యింద్రియాదులకు నగోచర మగు బ్రత్యగాత్మ యందు నహంకారము లోనుగఁగల విషయములకును వీని ధర్మములకును నధ్యాస మెట్లు సంభవించును? ఎల్లరును నెదుట నున్న వస్తువు నందు నింకొక వస్తువు నధ్యసము సేయుదురు కదా? ఇట్లేని యాత్మయు నధిష్ఠాన మగుటకై విషయ మగు గాక యనిన నిది యను ప్రతీతికి ననర్హ మగు బ్రత్యగాత్మ "న చక్షుషా గృహ్యతే" అను మొదలగు శ్రుతి వచనము ననుసరించి యింద్రియాదులకు గోచరము కానిది యని నీవు చెప్పు చుంటివి కదా యని యంటివేనిఁ దెల్పెదము వినుము. నేనను ప్రతీతికి గోచర మగుట వలనను, నపరోక్షం బగుట వలనను (స్వానుభవ సిద్ధ మగుట వలనను) నీప్రత్యగాత్మ, నియమముగ నగోచర మనుటకు వీలు లేదు. మఱియు నెదుట నుండెడు వస్తువు నందే వేరొక వస్తువు నధ్యాసము చేయ వలయు నను నియమము లేదు. అప్రత్యక్ష మగు నాకసము నందు నవివేకులు నల్లగ నున్నది యని పచ్చగ నున్నది యనియు నధ్యసించెదరు. ఇట్లు ప్రత్యగాత్మ యందు నహంకారము లోనగు ననాత్మల యధ్యాసము విరుద్ధము కాదు. ఇట్లు పైనిఁజెప్పఁబడిన లక్షణముగల యధ్యాసమును విద్వాంసులు అవి

ద్యయని దలఁచెదరు. అధ్యసింపఁబడిన రజతాదికమును నిరసించి ముత్తెపు చిప్ప మొదలగు నధిష్ఠానము యొక్క స్వరూపమును నిశ్చయించుట యధ్యాస నివర్తక యగు విద్య యని చెప్పిరి. పైనిఁజెప్పిన యట్లు ఆ యధ్యాసము అవిద్యారూప మగుచు నుండగా నధ్యసింపఁబడి న రజతాదికము యొక్క దోషము చేతగాని గుణముచేతగాని యధిష్ఠాన భూతమగు ముత్తెపు చిప్ప మొదలగు నది యించుకయు సంబంధింపను. ఇట్లు ప్రతిపాదింపఁబడినట్టియు, సాక్షి చైతన్య మునకుఁ బ్రత్యక్ష సిద్ధమయి నట్టియు, నవిద్య యనఁబడెడు నాత్మకును ననాత్మకును నొండొంటికిం గల యధ్యాసమునుఁ బురస్కరించు కొని ప్రమాణము ప్రమేయము ప్రమాతయు ననియెడు బ్రపంచ ప్రసిద్ధములును వేద చోదితములును నగు నెల్ల వ్యవహారములును, ఋగ్వేదము మొదలగు విధి నిషేధ పరములగు కర్మ శాస్త్ర ములును, విధి నిషేధ ప్రతిపాదకములు గాక కేవల ప్రత్యక్ తత్త్వ పరములై మోక్ష మార్గ ప్రదర్శక ములగు నుపనిష ద్వాక్యములునుఁ బ్రవర్తిల్లినవి.

సరే కాని ప్రత్యక్షము లోనగుఁబ్రమాణములును, కర్మ కాండజ్ఞాన కాండ మొదలగు శాస్త్రములును దేహాదికమే నేననియెడు నధ్యాస రూపమగు మూలావిద్యగల ప్రమాత యాశ్రయ ముగఁగలవి యెట్లగు చున్నవి? అనగా నాయా ప్రమేయ జాతమునకు హేతు భూతమగు ప్రమ యను నది కేవలాధ్యాస స్వరూపమగు ప్రమాతృ చైతన్యము నాశ్రయించి యుండుటం జేసి ప్రమాణము లవిద్యావ ద్విషయకము లగుట ప్రత్యక్ష సిద్ధమే యయ్యు నే ప్రమాణమునుఁబట్టి యవి యవిద్యా విషయకము లగుచున్నవి? అనినం జెప్పఁబడుచున్నది, శరీరము ఇంద్రియములు మొదలగు వాని యందు నేను నాది యను నభిమానము లేనిచోఁ బ్రమాతృత్వ ముపపన్నము కాదు గానఁ బ్రమాణముల యొక్క ప్రవృత్తియు నుపపన్నము కాదు. ఎట్లంటేని, దేహ దత్తుఁడనువానికి సుషుప్త్యవస్థ యందు నధ్యాసము లేక పోగా నే వ్యవహారమును లేకుండుట జూపట్టు చున్నది; జాగ్ర దవస్థ యందును స్వప్నావస్థ యందును బూర్వోక్త లక్షణము గల యధ్యాస ముండగా వ్యవహారము గనఁబట్టు చున్నది. ఈ లింగమును (గుఱుతును) బట్టి వ్యవహార రూప కార్యమునకు నధ్యాసము కారణ మని సిద్ధించు చున్నది.

సరే కాని మానుషత్వము మొదలగు జాతి విశిష్ట మగు మేనునందు నేననియెడు నభిమానమునుఁబట్టి వ్యవహారము సిద్ధించు గాక ఇంద్రియములు మొదలగు వానియందు నాది యను నభిమానముచే నేమి ప్రయోజనము? అనినం జెప్పఁబడు చున్నది.

ప్రత్యక్షము లింగము మొదలగు వాని వలనఁ గలిగెడు "నేను ద్రష్టను నేననుమానించు వాఁడను" నేను వినువాఁడను అను మొదలగు వ్యవహారము ప్రమాతృత్వమునకు నాస్పదములగు నింద్రియములనుఁగ్రహింపక గాని, సంభవింపదు. తమకు నాశ్రయమగు శరీరము లేనిచో నింద్రియముల యొక్క వ్యాపారము సం

భవింపదు. మఱియును, అధ్యసింపఁబడని యాత్మ తాదాత్మ్యము గల శరీరము చేత నెవ్వఁడును వ్యవహరింపఁజాలఁడుగాన నాత్మతోఁగూడుకొనిన శరీరము ఇంద్రియముల కాశ్రయమగు గాక యధ్యాస మేల యని యన వలదు. "అసంగో హి" అను వేదవలుగు శ్రుతి వలన దేహాత్మలకుఁగల సంబంధము అధ్యాసము వలననే కాని సంయోగాదుల వలనంగాదు. సరే కాని యాత్మకు శరీరాదులతోడి సంబంధ మను నది యధ్యాస సిద్ధము కాక పోవు గాక, ఆత్మ చిద్రూప మగుట చేత స్వతస్సిద్ధముగఁ బ్రమాత యగుట యుపపన్నమయి యున్నది. సుషుప్తి యందున్నను ఇంద్రియముల వ్యాపార ముపరమించుట వలన నాత్మకు ప్రమాతృత్వము లేదు. అని చెప్పుటకు వీలు లేదు. ప్రమాతృత్వ మనగాఁ బ్రమకు నాశ్రయ మగుట గదా. ఆప్రమయే నిత్య మగుఁ చిద్రూప మైనచో నాశ్రయ మగుట సరి పడదు. ఇంద్రియములకు వైయర్థ్యము గూడ సంభవించును. పోనిమ్ము ప్రమ యను నది వృత్తి మాత్ర మంటిమా వృత్తి జడ మగుట వలన నపుడు జగమునకు నంధత్వము సంభవించును. గావున వృత్తి విశిష్ట మగు బోధయే ప్రమ యనఁబడును. అట్టి ప్రమకు నాశ్రయ భూత మగుట యాత్మకు వృత్తి విశిష్ట మగు మనస్సుతోఁ దాదాత్మ్య రూప మగు నధ్యాసము లేనిచో సంభవింపదు.

ఇట్లేని యాత్మకుఁ బ్రమాతృత్వము లేక పోవు గాక యనినం జెప్పఁబడు చున్నది. ఆత్మకుఁ బ్రమాతృత్వము లేనిచోఁ బ్రమాణముల ప్రవృత్తి లేక పోవలసి వచ్చును గాన శరీరాదుల యందు నేనని యెడు నభిమాన రూప మగు నధ్యాసము ప్రమాతలో నుండుట చేతఁ బ్రత్యక్షము లోనుగాఁగల ప్రమాణములునుఁ, గర్మ కాండ జ్ఞాన కాండ మొదలగు శాస్త్రములును, నధ్యాస విశిష్టుఁ డాశ్రయముగఁ గలవియే యగును.

'ఓయి ! వ్యవహార మను నది యన్వయము చేతను వ్యతిరేకము చేతనుఁగూడ నధ్యాసము యొక్క కార్య మయి యున్న దని చెప్పుట, జ్ఞానులకు నధ్యాసము లేక పోయినను వ్యవహారము గన్పట్టు చుండుట వలన సరిపడి యుండ లేదు; అనినం జెప్పఁబడు చున్నది. విద్వత్త్వ మను నది (జ్ఞానియగుట) నేను బ్రహ్మమునైతి నను సాక్షాత్కారమా? లేక యుక్తినిఁబట్టి యాత్మకును ననాత్మ యగు దేహాదిక మునకును భేదము గలదని తెలిసి కొనుట యా? మొదటి పక్షము నందు బ్రహ్మ జ్ఞానముచే బాధింపఁబడిన (దొలగింపఁబడిన) యధ్యాసము యొక్క యనువృత్తి చేత జ్ఞానులకు వ్యవహార మని సమన్వయ సూత్రము నందుఁ జెప్పఁబడును రెండవ పక్షము నందుఁ గేవల యుక్తినిఁబట్టి వచ్చిన పరోక్ష జ్ఞానము ననుభవైకసిద్ధ మగు భ్రాంతినిఁ దొలగింప లేదు గాన నాత్మానాత్మ వివేకము గలవారుఁ గూడ వ్యవహార సమయము నందుఁ బశువులు లోనగు వానితో భేదము లేక యధ్యాసము గలవా రగుట చేత సమాను లగుట వలన వారి వ్యవహారము అధ్యాసము యొక్క కార్య మనుట యుక్తము. "వివేకులు గూడ నధ్యాసము గలవారే

లగుదురు. ఏల? వ్యవహారము గలవా రగుటం బట్టి, ఎట్లు? పశువులు పక్షులు మొదలగు వాని వడువున'' అని యిందు ప్రయోగము। పశువులు పక్షులు మొదలగు నవి శబ్దాదులతోఁగూడ శ్రవణము మొదలగు నింద్రియములకు సంబంధము గలుగఁగా నా శబ్దము మొదలగు వాని విజ్ఞానము ప్రతికూలము గాఁగా నా శబ్దాదుల నుండి మరలును. అనుకూల మయ్యె నేని యెదురుగఁ జనును. అది యెట్లనిన, బడియఁ జేఁబట్టుకొని యెదురుగ వచ్చుచున్న వానిం జూచి వీఁడు నన్ను గొట్ట వచ్చుచున్నాఁడని తలఁచి పరువిడ టకు దొరకొనును; పచ్చని గడ్డిఁ జేతఁ బట్టుకొని వచ్చుచున్న మనుజుం గని వానికి నెదురు సనును; ఇట్లు వివేక వంతులగు మనుష్యులు గూడఁ గసరుచుఁ గొఱకొఱఁ జూచుచుఁ గత్తిఁ జేబూని యెదురుగ వచ్చుచున్న బల్లిదులం బరికించి వారి వలనం దొలఁగుదురు. ఇట్టి క్రూరులు గాక ప్రసన్నులగు వారిం జూచి యెదురఁ బోవుదురు. గావునఁ బశువులు మొదలగు వానితోఁగూడ మనుష్యులకుఁ బ్రమాణను ప్రమేయము నను నీ వ్యవహారము సమానమై యున్నది.

సరియే కాని, పశువులు మొదలగు నవి యధ్యాసము వలనఁ బ్రవృత్తిగలుగు చున్నదని మనకుఁ జెప్పఁజాలవు. ఇతరులకుఁగూడ నిది ప్రత్యక్షము గాదు. గాన నీ దృష్టాంతము సాధ్య వికలమై యున్న దనిన నిట్లు కాదు; పశువులు మొదలగు వానికి నవివేక పూర్వక మగు ప్రత్యక్షము లోనుగాఁగల వ్యవహారము సుప్రసిద్ధమై యున్నది. ఆ పశువులు మొదలగు వానితోఁ బాటుగ సమానమగు ప్రవృత్తి గలిగి యుండుట జూపట్టుట వలన నా యధ్యాస సమయము నందు వివేకము గలవారికిఁగూడ నీ వ్యవహారము సమానమై యున్నదని నిశ్చయింపఁబడుచున్నది. గాన వ్యవహార రూప మగు లింగమునుఁబట్టి యాత్మానాత్మ వివేకము గలవారికిం గూడ శరీరము మొదలగు వాని యందు నేను నాది యను నభిమానము గలదు.

లోక సిద్ధ మగు వ్యవహారము అధ్యాస మూల మయ్యు జ్యోతిష్టోమాది రూప మగు వ్యవహారము శరీరము కంటె నాత్మ వేఱను తెలివితోఁగూడి యుండుటం జేసి యధ్యాస కార్య మనుటకు వలను పడదని యాశంకించి యిందలి హేతు వొప్పుకొనఁబడు చున్నది. జ్యోతిష్టోమము మొదలయిన వేద చోదిత వ్యవహారము నందు నాత్మకుం గల పర లోక సంబంధము నెఱుంగక బుద్ధి పూర్వకముగ నాచరించు వాని కధికారము లేక పోయినను, ఉపనిష ద్వాక్యములచేఁ దెలిసికొనఁదగినదియు, క్షుత్పిపాసాదులు లేనిదియు, బ్రాహ్మణ్యము క్షాత్రము మొదలగు జాతి భేదము లేనిదియు, సంసార సంబంధము లేనిదియు నగు నాత్మ తత్త్వము అధికారము నందపేక్షింపఁబడదు. అనగానే ఆకలి దప్పి మొదలగు వానిచేఁ బీడితుండను బ్రాహ్మణ్యాది జాతి విశిష్టుఁడను సంసారిని నను జ్ఞానము వేద విహిత మగు జ్యోతిష్టోమాది కర్మల యందు నపేక్షింపఁబడి యున్నది

దీనికి విరుద్ధ మగు నాత్మ తత్త్వ జ్ఞాన ముపయుక్తము కాక పోవుట వలనను బ్రవృత్తికి బాధక మగుట వలనను నపేక్షింపఁబడదని ఫలితము.

పైనిఁజెప్పఁబడిన వేదాంత వేద్యత్వము మొదలగు విశేషణ ములతోఁగూడిన యాత్మజ్ఞానమునకు ముందుఁబ్రవర్తించిన కర్మకాండ రూప మగు శాస్త్ర మజ్ఞానుల విషయ మగుట తప్పదు. ఇందుకు నాగమము ప్రమాణము. ఎట్లనిన "బ్రాహ్మణో యజేత న హ వై స్నాత్వా భిక్షేత అష్ట వర్ష ముపనయీత కృష్ణ కేశోఽగ్నీ నాదధీత" అను మొదలగు వేద విధులు ఆత్మ యందు బ్రాహ్మణ్యాది వర్ణములయు గార్హస్థ్యాద్యాశ్రమ ములయు వయస్సు యొక్కయు, నవస్థలయు నధ్యాసమునుఁబురస్కరించుకొని ప్రవర్తిల్లు చున్నవి.

ఇట్లధ్యాసము ప్రమాణ సిద్ధ మయ్యె. దేనియందు దేని యొక్క యధ్యాస మను జిజ్ఞాస విషయ మయి యుదహరించుట కొరకు జ్ఞాపకము నిమిత్తము. అధ్యాస లక్షణ మెట్లనిన; నధ్యాస యనఁగా [illegible]దది కాని దాని యందు నది యను తలఁపని చెప్పఁబడినది. అది యెట్లనిన, నాలు బిడ్డలు మొదలగు వారు వికలురుగ నుండునపుడు దాను నెమ్మదిగ నుండు నట్లును వార లస్వస్థతగ నుండెడెనని తానుఁగూడ నస్వస్థతగ నుండునట్లును, తన మేనునకుఁ జెరలగు వారి సాకల్య వైకల్యాది ధర్మములను దనయందు నధ్యసించును; ఇట్లు నేను బలసితిని. చిక్కితిని. తెల్లనివాఁడను. కూర్చుంటిని. నడచితిని. దాటితిని. అను మొదలుగ శరీర ధర్మముల నెల్ల నాత్మయం దధ్యసించును. మఱియు నేను మూగి వాఁడను. చెవిటి వాఁడను. గ్రుడ్డి వాఁడను. పొట్టి వాఁడను. అను మొదలుగ నింద్రియ ధర్మ ములను నాత్మ యందారోపించును. ఇంకనుఁ గామము సంకల్పము సంశయము నిశ్చయము మొదలగు నంతఃకరణ ధర్మములను నాత్మ యందు నధ్యసించును. ఇట్లు సమస్తములగు మనో వ్యాపారములకు ద్రష్టయగుఁ బ్రత్యగాత్మ యందు నాయా ధర్మముల నెల్ల నధ్యసించి సర్వ సాక్షి యగు నా ప్రత్యగాత్మనుఁగూడ విలోమముగ నా యంతఃకరణాదుల యందు నధ్యసించును. ఇట్లాత్మయందు బుద్ధి మొదలగు వానిని నధ్యసించుట వలనఁ గర్తృత్వాదికమును, బుద్ధ్యాదుల యందు నాత్మ నధ్యసించుట వలనఁ జైతన్యమును లభించు చున్నది. ఇట్లధ్యాసము మొదలు లేని మూలావిద్యా రూప మగుటచే ననాదియు, నధ్యాసము వలన సంస్కారము, సంస్కారమువలన నధ్యాసము, నని యిట్లు ప్రవాహ రూప మున స్వభావ సిద్ధ మయినదియు, మాయచేఁ దోపట్టెడు [illegible] గార్య ప్రపంచ స్వరూపమును, గర్తృత్వమునకును భోక్తృత్వ మునకునుఁ బ్రవర్తక మును నై సర్వ లోక ప్రత్యక్ష మయి యున్నది. సంసార రూప మగు ననర్థమునకు మూలమగు నీ యధ్యాసమును రూపు మాపుటకును, బ్రహ్మాత్మైక్య సాక్షాత్కారము లభించుట కొరకును, నెల్ల యుపనిషత్తులును మొదలు పెట్టఁబడినవి. అని ప్రతినఁజేసి యాప్రతిజ్ఞను నెఱవేర్చుకొనుటకొఱకు నాలుగధ్యాయములుగ నున్న శాస్త్రము వివర్తవా

ముచే బ్రతిపాదింపఁబడినది, అందువిషయమయి పరిణామ వాదుల మగు మాచే విచారణ చేయఁబడుచున్నది. "యుష్మదస్మత్ప్రత్యయ గోచరయో ర్విషయ విషయిణోః" అను పట్ల యుష్మత్ప్రత్యయ గోచర మగు నది ఇది యను ప్రతీతికి విషయములగు దేహము ఇంద్రియములు మొదలగు వాని విషయ మగుట యసంభవము. శరీరాదు లిదం ప్రత్యయ విషయములు (ఇది యను ప్రతీతికి గోచరములు) అగుటకు "ఇదగ్ సర్వమసృజత" అను శ్రుతియు "ఇదం శరీరం కౌంతేయ క్షేత్ర మిత్యభిధీయతే" అను భగవద్వచనమును బ్రమాణములు.

త్వం ప్రత్యయము గూడ (నీవను బ్రతీతియును) చేతన విషయమే యని చెప్పఁదగి యున్నది. ఎట్లనిన చైత్రుఁడు మైత్రుఁడు నను నిరువురకును వివాద గలుగఁగాఁ జైత్రునిచేఁ బ్రయోగింపఁబడిన నీవను పదముచేత మైత్రునకు నేనను బోధ గలుగును గాని వేరుగఁదోపట్టదు. ఇట్లు మైత్రుఁడు నీవను నపుడు చైత్రునకు నేనను బోధ బొడముసు. గాన నీవు నేనను ప్రత్యయములకుఁ జైతన్యమే విషయ మగుచున్నది. గాని వేరొండు గాదు. ఇట్లు కానిచోఁ జైత్రుఁ నిగూర్చి మైత్రుఁడు పలికిన నీవను మాట చేతఁ జైత్రునకు నేను చైత్రుఁడ నని యహం భావ ప్రకారక మగు బోధ గలుగక పోవలసి వచ్చును. గావున నీవు నేనను ప్రతీతులు, చేతన విషయకము లగుటంజేసి పర్యాయములే యగును. వాఁడను పట్లఁగూడ నిట్లే యోజన చేయఁదగినది. పంచాశిక యందు నిదియుం జెప్పం బడియె; నెట్లనిన "న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః న చైవ న భవిష్యామ స్సర్వే వయ మతః పరం" అను పట్ల నేను నీవు వీరు అను నర్థముగు మధ్యమా ధమ పురుషములు మూఁడును మనమని యస్మత్ప్రత్యయము లో నంతర్భూతములుగఁ గ్రోడీకరించి చెప్పుట వలన నేను నీవు వీఁడు వాఁడు ను ప్రతీతులు చేతన విషయములే యగును. ఇంతియ కాక నీవు చెప్పిన తీరున నేనను బ్రతీతియుఁగూడ నీవను బ్రత్యయము వడువున దేహ ధర్మముల సామానాధికరణ్యముచేఁ దోపట్టు చుండుటం జేసి దేహము మొదలగు వాని విషయమే యగుఁగాక: మఱియును నీవను బ్రతీతి యొడలు నింద్రియములు మొదలగు జడముల విషయమే యైనచో "తత్త్వమసి" అను నుపదేశము గూడ జడమును గూర్చియే యగును.

ఇట్లనుట చేత "నిద మస్మత్ప్రత్యయ గోచరయోః" (ఇది నేను అను ప్రతీతికి విషయములు) అని చెప్పఁదగి యుండగా "యుష్మత్" అను పదమును గ్రహించుట మిక్కిలి భేదమునకు నుపలక్షణము కొఱకని చెప్పుట నిరసింపఁబడిన దని యెఱుంగు నది. యుష్మదస్మత్ప్రత్యయములు చేతన విషయము లగుట చేత వానికి నించుకయు భేదము లేదని మీఁదఁజూపఁబడినది కదా; కావున నేనే నీవు నేను అను ప్రతీతికి గోచరములగు వానికి విషయము విషయియును నగుట గూడ సంభవింపదు. విషయ విషయీభావము భిన్న జాతులకుఁగాని సం

ఘటింపదు. ఇకను పైనిఁ జెప్పబడిన తీరునఁ బ్రతీతు లేక విషయము లగుట చేత విరోధము లేమింజేసి చీకటికిని వెలుతురునకునుబోలి విరోధము గూడఁ దోపట్టదు. వెలుతురునకును చీకటికినివిరోధముఅనుపట్లనే యా వెలుతురు చీకటులు రెండునొకయాత్మ ప్రకాశము నందునేవిరోధమును లేక భాసిల్లుచున్నవి. ఇదియుం జెప్పం బడియె "అహ మేకోఽనస్తమిత ప్రకాశ రూపోఽస్మి తేజసాం తమసాం। అంత స్థితో మమాంత స్తేజాంసి తమాంసి చైకస్య" అనగా నేనొక్కఁడనే సూర్యుడు చంద్రుఁడు మొదలగు వెలుగులయుఁ జీకటులయు లో నుండి యస్తమింపని దేజస్సు స్వరూపముగఁ గలవాఁడనైతిని నాయొక్కని లోపలనే యా వెలుగులు జీకటులు నున్నవి. అని యర్థము ఇట్లు కానిచోఁ గడవకునుఁ బట్టకుఁ గూడ విరోధముండును. గావున "యుష్మదస్మత్ప్రత్యయ గోచరయోః" అను మొదలగు యుక్తిసరిపడి యుండలేదు. గాన నీపైని "ఇదమస్మత్ప్రత్యయ గోచరయోః" అనిచెప్పఁదగియున్నది.

అందుఁగూడ నిది యను బ్రతీతికి గోచరమయి విషయమగుఁ బ్రపంచమునకును, నేననుఁబ్రతీతికి గోచరమయి విషయి యగుఁ జిదాత్మకును "నేను దీని నెఱింగితిని. నాచే నిది చూడఁబడు చున్నది. నాకుఁదోపట్టు చున్నది." అను మొదలగు ననుభవమునుబట్టి క్రమముగఁ బ్రకాశింపఁజేయఁదగినదియుఁ బ్రకాశింపఁజేయు నదియు నగుట చేత వెలుతురు చీకటులకుం బోలి విరోధము లేదు. విషయ మగు ఘటాదికము (కడవ లోనగు నది) వృత్తి యందు వ్యాపించిన చైతన్యముచేఁ దెలియఁదగినది యని యొప్పుకొనఁబడినదియే కదా.

మఱియును స్వయం ప్రకాశ స్వరూప మగు(తనకుఁదా వెలుగొందు చుండెడు) చిదాత్మకు నస్మత్ప్రత్యయ గోచరత్వమే (నేనను ప్రతీతికి విషయమగుట యే) సంభవింపదు; నేనను ప్రతీతి యను నది, యజ్ఞానముయొక్క వృత్తియా? లేక యంతఃకరణము యొక్క వృత్తియా? జడమును జడ వృత్తియు నాత్మ ప్రకాశము నవలంబించి ప్రకాశింపు చుండుటం జేసి అచేతన మగు నజ్ఞానము యొక్క వృత్తికి స్వయం ప్రకాశ స్వరూప మగు నాత్మ గోచర మగుట సంభవింపదు. సంభవించు నంటివా? కడవ నన్నుం జూచు చున్నది కడవకు నేను గోచరుఁడ నైతిని. అను బ్రతీతిఁగలుగును. వృత్తి స్వచ్ఛమైన దయ్యు స్ఫటికపు మణియు నద్దమును మొదలగు దానికిం బోలి వేదకత్వమగుట (తెలిసి కొనఁదగినది యగుట) సంభవింపనే సంభవింపదు; ఓయి? వృత్తికి గోచరమగుటయనఁగా వృత్తిచేఁ బ్రకాశింపఁ బడు నది యగుట కాదు; ఇక నేమి యనిన వృత్తి స్వచ్ఛ మగుట వలనఁదాని యందుఁ బ్రతిఫలించుటయే యగును; అని నుడువుట, రూపు లేనిది యొకదానియందుఁ బ్రతి బింబించుట యసంభవముగాన యుక్తము గాదు; రూపు లేని యాకసము నీరు మొదలగు దాని యందుఁ బ్రతిబింబించుట కనపట్టు చుండుట వలన నాత్మ రూపము లేనిది యైనను వృత్తి యందుఁ బ్రతి ఫ

లించుట సంభవింప వచ్చునని యన వలదు. అవివేకులగు బాలురు ప్రత్యక్షముగా నీ యాకసము నందు నలుపు నారోపించెద రను తీరున బింబ భూత మగు నాకసము గూడ గోచరము గాక పోవుటం జేసి దాని ప్రతిబింబము గూడఁ దమాముగ ప్రత్యక్షముగాదు, అది గాన నీటి యందాకసము ప్రతి ఫలించు నట్లు లను దృష్టాంతము ఆకసము కంటికిఁ గనుపడక పోవుట చేత దాని ప్రతిబింబము సుతరాముసుఁ బ్రత్యక్షము గాదు గాన సరి పడి యుండ లేదు.

నీరు మొదలగు దాని యందు, మీఁదుగ నున్న మేఘ మండలముతోఁ గూడు కొని యున్న సూర్యుని కాంతి పుంజమే ప్రతి ఫలింపుచుఁ దోపట్టుచుండుట వలన నాకసము ప్రతిఫలించు చున్న దను ప్రతీతి భ్రాంతి మాత్రమే యగును. కంటికిఁ గను పడని రూపము ప్రతిబింబ రూపముసఁ గంటికగు పడు నని యొప్పు కొనిన యెడల గాలి యును నేత్ర గోచరము గాదు గానఁ బ్రతిబింబ రూపమున గోచరము కావలసి వచ్చును.

ఇంతియె కాక యద్దము నందలి గీటు ఆ యద్దము నందుఁ బ్రతిబింబింపని యట్లు ఏది దేని యందుండునో యది దాని యందు బ్రతిఫలింపదు; అట్లు గావున శుద్ధచైతన్యము అంతటను నిండియుండుట వలన నజ్ఞాన కార్యమగునంతఃకరణము యొక్క వృత్తి యందుఁగూడ వ్యాపించి యుండుట వలన నందుఁ బ్రతిఫలించుట యసంభవము.

ఇంతియగాక, మీ వివర్త వాది మతమునందు మలిన సత్వ ప్రధానయగు నవిద్య యొక్క పరిణామ రూపమగు నంతఃకరణము యొక్క వృత్తి యందుఁ బ్రతి ఫలించిన జీవునకేఁ గర్తృత్వము భోక్తృత్వము మొదలగునవి గాని బింబభూతమగు శుద్ధ చైతన్యము నకు నవి లేవు; ఇట్లయ్యును నద్దము నందుఁ దోపట్టెడు నగ్ని మొదలగు వానికి దాహ కత్వము (దహింపఁ జేయుట) లోనగు బనులం జేయుట లేని వధువునఁ బ్రతి ఫలించిన చైతన్యము నకుఁ గూడఁ గర్తృత్వము భోక్తృత్వము దెలిసి కొనియెడు దలంపు మొదలగు నర్థక్రియా కారిత్వము (పదార్థ ములను సంబంధించిన పనులం జేయుట) కలుగదు. శుద్ధ సత్వ ప్రధాన యగుమాయ యందుఁ బ్రతి ఫలించిన ఈశ్వర చైతన్యము నకుఁ గూడఁ బ్రపంచ కర్తృత్వము లోనగు నర్థక్రియా కారిత్వము లేదు. ఇట్లు కాగా బంధ మోక్షములును, జగత్కర్తృత్వమును నెవనికున్న వో యెఱుంగము.

ఇది యట్లుండగా మీ మతమునందు జీవత్వమనునది యవిద్య యందుఁ బ్రతి బింబించినచైతన్యమా? అవిద్యయందు వ్యాపించిన చైతన్యమా? ప్రతి బింబ చైతన్య మంటి "యో విజ్ఞానే తిష్ఠన్" అను మొదలగు నంతర్యామి బ్రాహ్మణమునకు సరి పడి యుండదు. మఱియుఁ గృతహానియు నకృతాభ్యాగమమును సంభవించును, అది యెట్లనినఁ బ్రతి బింబవాదము నందు నుపాధియందు నంతర్యామిత్వము గాని చైతన్యమునకే ప్రతి బింబము చెప్పఁదగి యున్నది.

పాధియందు నంతర్భూతమగు చైతన్య భాగ మాయోపాధి యందుఁ బ్రతిబింబిం చుట యసంభవము. మేఘము నందు నంతర్భూతమగు మిన్నుగాని నీరుగాని నీటి యందుఁ బ్రతి ఫలింపనియట్లు నీటిలోనుండెడు నామిన్నా నీటియందుఁ బ్రతిఫలిం చుట కనుపడదు గదా? మోము మొదలగునవి పైనుండు నపుడు ప్రతి బింబించి నట్లు నీటిలో మునిగి యుండు నప్పుడు ప్రతి ఫలింపవు కదా? కనుక నీటియందుఁ బ్రతి ఫలించుటను గూర్చి మేఘము మిన్ను మొదలగు వానికింబోలి యంతఃకర ణము మొదలగు నుపాధుల యందుఁ జైతన్య ప్రతి బింబమును గూర్చి యా యు పాధుల యందు నంతర్గతముగాని చైతన్యమే బింబభూతమగును. కావున బింబ భూతమగునది యొండొక వికారము నందుండుట సంభవింపదుగాన బింబ భూ తుఁడగు నీశ్వరుఁడు ప్రతిబింబ భూతమగు జీవచైతన్యము నందుండుట సంభ వింపకపోవుటం జేసి యా యీశ్వరుడంతర్యామి బ్రాహ్మణమునందుఁ జెప్పబడిన రీతిని జీవాంతర్యామి యని నుడువుట సరిపడియుండక పోవలసి వచ్చును.(య సంగతమై యుండును).

చైతన్యమెల్ల యెడల నిండి యుండుటచేతను నంతః కరణములో నగు ను పాధులు పచిర్ఛిన్నములు(చిన్న చిన్నవి)అగుట చేతను జలచంద్ర న్యాయము న (నీటియందుఁ జందురుఁడు ప్రతి ఫలించునట్లు) పూర్తిగఁ బ్రతి బింబించుట గ లుగదు. ఇక నే మన్నను. ఉపాధులయందు నంతర్గతముకాని చెంతనుండెడు చై తన్యము యొక్క ప్రదేశము ఆ యుపాధుల యందుఁ బ్రతి బింబించుననిచె ప్పఁ దగి యుండుటచేత నాయాలోకాంతరములకు నుపాధి పోవు నప్పుడు, ఆ యా ప్రదేశ విశేషముల యందు వ్యాపించిన బింబ భూతము లగు చైతన్యముల కు భే దము వలన నాప్రతి బింబములకుఁ గూడ భేదము తప్పని సరిగ నుండును గానఁ గృత హానియు నకృతా భ్యాగమమును (చేసినది చెడుటయు నవసరము లేనిది వచ్చి పడుటయుఁ) బ్రసక్తించును.

ఇకను జీవత్వ మనగా నవిద్య యందు వ్యాపించిన చైతన్య మంటిమా? అ దియును సరిపడి యుండ లేదు. ఎట్లనిన, నీ పక్షము నందుఁ గూడ నుపాధియందు వ్యాపించిన చైతన్య మునకు జీవత్వమును, వ్యాపింపక యుండిన చైతన్యమునకు నీ శ్వరత్వమును నగును. కాగా నట్టి ఈశ్వరుడు ఉపాధియందు నవచ్ఛిన్న మగు (వ్యాపించియున్న) జీవ చైతన్యము నందుండుట సంభవింపదు. గాన నంతర్యామి బ్రాహ్మణమునకు విరోధమును, అవిద్య యందు నవచ్ఛిన్నమగు (వ్యాపించిన) చైతన్యము జీవుఁడైనచోఁ గర్తృత్వ భోక్తృత్వ ములకు నా యా యంతః కరణ రూపములగు నుపాధులయందు వ్యాపింపఁదగిన చైతన్యము వేరు వేరగుట చేతఁ గృతహానియు, నకృతా భ్యాగమమును, నంభవించును. గావున, నౌపాధికాత్మ వాదము నందు (ఆత్మ యుపాధి నిష్ఠమైన దను మతము నందు) నన్ని విధముల

చేతను జీవునకు వైయధికరణ్యము వలన (వేర్వేరాశ్రియము గలుగుట వలన) పైనిఁజెప్పిన దోషము సంభవింపక మానదు.

ఇంతియ కాక, మీ వివర్త వాదము నందుఁ బ్రతిబింబమునునవచ్ఛిన్నమును (వ్యాపించు నదియును) గల్పితమగుట చేత నది బంధమునకు నాశ్రయ మగుట వలనను, నకల్పిత మగు శుద్ధ చైతన్యమును మోక్షమునకు నాశ్రియ మగుటవలనను బంధ మోక్షములు రెంటికిని వైయధికరణ్యము (వేరువేరు ఆశ్రియము గలుగుట) సంభవించినది. విశిష్టము వేరగు నపుడు విశేషముచే నిరూపింపబడుట చేత బంధము, విశేష్యముచే నిరూపింపఁబడుట చే మోక్షమును, ఇట్లు వైయధికరణ్యము. మఱియును, విశిష్టము వేరు కానప్పుడు జీవుఁడు ఈశ్వరుడు అను విభాగమే లేకుండును. విశిష్టమును శుద్ధము నొకటియే కదా, కనుక నేనను బ్రతీతి యవిద్య యొక్క వృత్తియగుననుపక్షము అసంగతమే యగును.

ఇకను నేనను ప్రతీతి యంతఃకరణ వృత్తి యగు నను పక్షము గూడ సరిపడి యుండ లేదు. అంతఃకరణ వృత్తియును జడ మగుట వలనఁ జైతన్యము జడము చేతఁ దెలియఁదగినది యగుట యసంభవ మని కనుపరుపఁబడినదియే కదా। ప్రతిబింబ పక్షము నవచ్ఛేదక పక్షమును సరిపడి యుండ లేదని వివరింపఁబడి యుండుట వలన నా కల్పన యుక్తము కాను.

మఱియును, అవిద్యయు నవిద్యా కార్యమగు నంతఃకరణమును, వీని వృత్తులును, జడము లగుట వలన నివి చిత్ప్రకాశము లేక నెలుగొందుట సంభవింపక పోవుటంజేసియు, చిత్ప్రకాశము జడ రూప మగు నంతఃకరణ యొక్క వృత్తి నపేక్షించి యుండుటంజేసియు, నన్యోన్యాశ్రియ రూప మగు దోషము గలుగును గాన నాత్మ యస్మత్ప్రత్యయ గోచర మగుట (నేనను ప్రతీతికి విషయ మగుట) యే యసంభవము। చిదాత్మ యస్మత్ప్రత్యయ విషయుమగు గాక ఇందును గూర్చి యిట్లు విచారణ సేయఁబడుచున్నది.

నేనను ప్రతీతికి వేరుగ నితఁడనుట (నిదియనుట) కనుఁబడు చున్నదా? వేరు లేక కన బడు చున్నదా? అట్లు (భిన్నముగ) గన్పడుట లేమింజేసి వేరనుటకు వలను పడదు. అ యహం ప్రత్యయము (నేనను ప్రతీతి) అవిద్యా కార్యమగు నంతఃకరణము యొక్క వృత్తి రూప మగుట చేతఁబుట్టి నట్టి జ్ఞాన మగుట వలన, నిద్రించెడవ యను మొదలగు జ్ఞానము గలుగు నపుడును, సుషుప్తికి ముందుగ మొదలగు పట్లను లేక పోవుటం జేసి యభిన్నమనుటకు వీలు లేదు. విజ్ఞాన వాది మతము నందు బోలి క్షణికమగు జ్ఞాన సంతతియే యాత్మ యని యొప్పుకొనవలెనట్టులే యగును. “ఏతేన వృత్తిగమ్యాత్మకత్వం వా నావగమ్యతే। అవివేకాదతో దేహాద్యాత్మన్యధ్యస్త మిష్యతాం” అనగా నిట్లు చెప్పుట చేత నాత్మవృత్తికి విషయమైనదనుటయు దోపట్టదు. కావున నవివేకము వలన శరీరాదుల

యందు నాత్మ యధ్యసింపఁబడుట నొప్పుకొనవలయును. అని పలికెడు నతఁడును, విశిష్టము గూడ నిత్యము కాక పోవుటంజేసి నిరసింపఁబడెను.

మఱియును, శ్రుతివలన నాత్మ తోపట్టుచున్నది యనుటలో శ్రుతికేఁదోపట్టుచున్నదా? శ్రుతి వచనమును బట్టి శ్రవణేంద్రియ మునకు విషయ మగుచున్నదా? అందు శ్రుతియవిద్యాకార్య మగుటవలన జడ మగుటం జేసి దానికి గన్య మగుట (తోపట్టుట) యసంభవము. ఇక రెండవ పక్షముగూడ శ్రోత(వినువాఁడు) నేనను ప్రతీతికి గోచరుఁడగుటచేత దలఁపఁబడెడు కడవ మొదలగు వానివలె జడుఁడగుటంజేసి యుపపన్నము కాదు. గాన నిక దేనికిఁ దోపట్టుటయో తెలియఁబడ కున్నది; ఇట్లు దేనికిని దోపట్ట కుండుటచేత నప్రసిద్ధ మగుట వలన జగత్తునకు నంధత్వము ప్రసక్తింపు చున్నది. కావునఁ బ్రాపంచిక వ్యవహారము వేరొక తీరున నుపపన్నము కాక పోవుట చేత నహం ప్రత్యయమే (నేనుప్రతీతియే) సర్వ స్వతంత్రమైనది స్వచ్ఛ మగు నాత్మయే యని యొప్పుకొనఁదగి యున్నది గాని యహం ప్రత్యయ గోచరముగ నేదియును నంగీకరింపఁదగినది కాదు. గావున దృశ్యమును జడము నగుట వలన నహం ప్రత్యయము (నేనను ప్రతీతి) సుషుప్తికి ముందు మొదలగు పట్ల లేదు. అను మొదలగు దూషణములకుఁ బరిహారము సిద్ధాంత పరిచ్ఛేదము నందుఁ జెప్పఁబడుచున్నది. అది గావున "ఇతరేతర భావానుపపత్తి స్తద్ధర్మాణా మపి సుతరాం" అను మొదలుగ వివర్త వాదులచే నెద్ది యుపన్యసింపఁబడినదో యది యసఁగతమే యగును. "నాచేఁజూపఁపడు చున్నది; నాచే భాసిలఁజేయఁబడు చున్నది" అను మొదలుగ నాత్మ ప్రకాశము నాశ్రయించుకొని జడవర్గము వెలుగొందు చుండుటవలన నెయ్యది దేని నవలంబించుకొని ప్రకాశించునో యది తదాత్మకము (తత్స్వరూపము) అగు నని నియమము; దీనికి జలమునకు లోబడి పొడచూపుచున్న తరగలు నురగ బుడగలు మొదలగునవి జల స్వరూపము లగుట నిదర్శనము గావునఁ, దొలుత ననువదింపఁబడిన పూర్వపక్షగ్రంథ మెల్ల నసంగతమే యగును.

ఇకను సిద్ధాంత గ్రంథము నందుఁగూడ "అన్యోన్యస్మి న్నన్యోన్యాత్మకతా మన్యోన్యస్య ధర్మాం శ్చాధ్యస్య" అని యెద్ది ప్రతిపాదింపఁబడినదో యది చర్చింపఁదగి యున్నది. "అధ్యాస మనగా నది కాని దానియందు నదియను తలఁపు" అని నుడువుట వలన నాత్మయందు నిది యాత్మ కాదను బుద్ధియు; నాత్మకాని దానియందు నాత్మయను బుద్ధియు నధ్యాసమగు నని లక్షణము కదా ఇందు బ్రహ్మము నందుఁ బ్రపంచ మధ్యసింపఁబడు చున్నదా? ప్రపంచమునందు బ్రహ్మ మధ్యసింపఁపడు చున్నదా? రెండవ పక్షము నందు బ్రహ్మము కల్లయగుటయు నధిష్ఠానము యొక్క సత్తచేతఁ బ్రపంచము గూడ సత్యమగుటయుఁ, బ్రసక్తించును. మొదటి పక్షము నందు "ఒకదాని యందుఁ జూపబడిన దానిని వేరొక దానియందు నారోపించుట; తొల్లి చూడఁబడినది వేరొక దానియందు

స్మరణ రూపమునఁదోఁచుట'' అని పలుకుట వలనఁద్రాడు మొదలగు దాని కంటెఁ బెరయది యగు పుట్ట మొదలగు తావునందుఁదొల్లి చూడఁబడిన పాము ఎదుట నున్నట్టియు, నాపామును బోలి నిడుపును గుండ్రదనమును మొదలగు నాకారాదికము గల రజ్జువు లోనగు దానియందు నారోపింపఁబడినట్టులు స్వప్రకాశ స్వరూపమగు బరబ్రహ్మమునకంటె భిన్నమగు దేశమునందు దానికి సమానమగునట్లు ప్రపంచము తొల్లి యనుభవింపఁబడినది! బ్రహ్మమునకంటె వేరగు దేశము గాని కాలము గాని యాకారము గాని లేదు గదా? మఱియు, నధ్యాసము నందుఁదొల్లి చూడఁబడియుండుటయె కారణము గాని వేరొండు దానియందు లేదను నియమము లేదు. అట్లుకాగాఁ దొల్లి చూడఁబడియుండుట, దానికి మునుపటి పుట్టువునందు ననుట యుపపన్నమై యున్నది. ఆజన్మయందుఁ గూడఁ దొల్లి చూడఁబడి యుండుట, దానికి మునుపటి జన్మయందు నని యిట్లు అనవస్థ సంభవించు నని యన వలదు. బీజాంకుర న్యాయమున ననాది యగుట చేత నీ యనవస్థ యొక తప్పితము లోనిది కాదు; అని పలుకుట యుక్తము కాదు, ఈ యనాదిత్వము (మొదలు లేనిది యగుట) యనగా నేమి? తొల్లి లేకపోవుటకుఁ బ్రతియోగి కాకపోవుటయే యైనచో బ్రహ్మము, అవిద్య, ప్రపంచము, నను నివి మొదలులేక సమ కాలికము లగుటచేత నొకటిముందు నొకటి వెనుక యను విభాగము లేమింజేసి వీనిలో నొండొంటికిఁ గార్య కారణ భావము లేకపోవును.

ఇకను సృష్టికిఁబూర్వమునందుఁ దనకుఁ గారణ భూతమగు నధిష్ఠానమునందు సూక్ష్మ రూపమున (నవ్యక్త రూపముతో) నున్న ప్రపంచము స్థూలాకారముగ నగుటయే సృష్టి గావునఁ గార్య కారణభావ ముపపన్నము కాక పోవుట లేదనవలదు. సృష్టికి ముందుఁ దన కారణము నందుఁ బ్రపంచము సూక్ష్మరూపమున నున్న దనుటను గూర్చి విచారణ జేయఁదగి యున్నది.

ఇంద్రియములకుఁ బ్రపంచ మప్పుడు గోచర మగు చున్నదా? లేక గోచరముకాక యున్నదా? ఇందు మొదటి పక్షమునందు నింద్రియములకు గోచరమగునది స్థూలరూపముగ నుత్పన్నమగుట యసంభవము గానఁ గార్య కారణ భావము సరిపడదు. రెండవ పక్షము నందు నింద్రియములకు గోచరముగాని దానికిఁ దొల్లిఁ జూడఁబడి యుండుట లేక పోవుటంజేసి యధ్యాసము సంభవింపదు. అధ్యాసము నందు వేరొక దాని యందుఁ జూడఁబడుట యపేక్షింపఁబడ లేదని యెద్ది చెప్పఁబడినదో యది యుక్తఁ గల్లయే యగును. అందుఁ జూడఁబడిన దాని దానియందే యారోపించుట యసంభవము గదా? లోకమునందట్టి యారోపణ మనుభవములోనికి వచ్చి యుండలేదు,

ఇట్లు కానిచో వెండి యందుఁ జూడఁబడిన వెండి యగుట వెండియందే యారోపింపఁబడుఁగాక యను వట్ల భ్రమ ప్రమలకు రెండిటికి నేర్పాటు లేక పోవును. గావునఁ బ్రపంచమునకు వేరొక దాని యందు ముందుఁ జూడఁబడి

యుండుట లేమింజేసి యధ్యాసము యొక్క సంపర్కము లేదని తెలయుగది.

ఓయి! ప్రపంచము ముందుఁజూడఁబడనిది యగుటచే మొదలు గలది యగుట ప్రాప్తింపఁగాఁ బలు తెఱంగులం గల సృష్టినిఁ గలిగించెడు దొల్లిటి కర్మ లేమింజేసి యకస్మాత్తుగఁ గలుఁగ వలసి వచ్చును. అట్లు కలిగె నేని ముక్తులగు వారికిఁ గూడ భంగము ప్రసక్తించును. కృత హానియు నకృతాభ్యాగమమును, సంభవించును. సుఖము దుఃఖము మొదలగు నానాత్వము గూడ నిర్ణిమిత్త మగుననియనవలదు. "సదేవ సౌమ్యేద మగ్ర ఆసీత్" అని చెప్పఁబడిన తీరున "స్వాత్మభేద ఘనాన్ భావాన్ తదపోహన టంకతః। ఛిందన్ య స్స్వేచ్ఛయా చిత్ర రూప కృత్తం స్తుమ శ్శివం" అనఁగాఁ దనకంటె భిన్నములు గాని పదార్థముల నెల్ల మాటు పరచుట యనెడు గొడ్డలిచేఁ గొట్టుచు నెవ్వఁడు స్వేచ్ఛగ బలు తెఱంగులగు రూపులను జేయుచున్న వాఁడో యట్టి బరమ శివుని నుతించెదము" అని శ్రీమదీశ్వర ప్రత్యభిజ్ఞవచనము నవలంబించి ప్రపంచ మధ్యసింపఁబడక నెమలి గ్రుడ్డులోని రసము వడువునఁ దనకు నుపాదాన కారణ మగుచున్న పరమేశ్వరుని సంబంధమగు సర్వ స్వాతంత్ర్య మనఁబడు మాయా శక్తి యొక్క సామరస్యము చేత జ్ఞాన కర్మేంద్రియములకు గోచరము గాక యుండుట యొప్పుకొనఁబడి యున్నది.

ప్రపంచ మధ్యసింపఁబడినది కానియెడల వాస్తవ మైన దగును గాన నా ప్రపంచములో నంతర్భూతమగు బంధము గూడ వాస్తవమైనదియే యగుటంజేసి మోక్ష మనునదియే యిక లేకపోవును, ముక్తినొందినవానికిఁ గూడ బంధము గలుగక తీరదని యనవలదు. ఏమనిన యుక్తియనునది తర్కమా? లేక ప్రమాణమా? అందు తర్కము ప్రమాణమునకు లోబడియుండి పదార్థజ్ఞానమును గలిగించునని యొప్పుకొనఁబడుట వలన నది స్వతంత్రముగ (యొకదాని యపేక్ష లేకయే) పదార్థముల నిర్ణయమును జేయందగినది కాదు; ఇక నా ప్రమాణము ప్రత్యక్షమా? ఆగమమా? అనుమానమా? ఇందు మొదటి పక్షమునందు బ్రత్యక్షముగఁ బ్రపంచమునకు బాధ యనుభవసిద్ధము కాదు; సరేకదా మీఁదిమిక్కిలిగఁ బ్రపంచ వ్యవహారము అర్థము క్రియ మొదలగు వానిచే నిర్బాధకమై నడచుచున్నది. ఇకను "ఏకమేవాద్వితీయం బ్రహ్మ, నేహ నానాస్తి కించన" అను మొదలగు నాగమము గూడ యుక్తి కాదు. ఎట్లు? అనిన "ఏకం, ఏవ, అద్వితీయం" అను నీ మూఁడు విశేషణములచేతను బ్రహ్మమునందు స్వగతమును, సజాతీయమును, విజాతీయమును నగు భేదము తొలఁగింపఁ బడినది. ఓయి! ఇట్లయినచో ప్రపంచము బ్రహ్మముకంటె వేరుగఁ దోఁపట్టుచున్నదే? యని మరలఁబొడమిన యాశంకను నణచుటకు "నేహ నానాస్తి కించన" అని పలుకఁబడినది. అనగా సచ్చిదానంద ఘనంబగు పరబ్రహ్మమునందు నిదం భావముచే (నిదియనుటచేత) నీరు గాలి మొదలగు స్వరూపములోఁ దోఁపట్టుచున్న ప్రపంచము పరమాత్మయొక్క ప్రకాశము

నందు నంతర్భూతమగుచుం గడవసత్తు (సత్యము) వలెవసత్తు అనియు, నీఘటవ టాదికము భాసిల్లు చున్నది. యిది నాకుం బ్రియమై యున్నది. అనియు సత్తను స్ఫూర్తియును (కలుగుటకును బ్రకాశించుటకును) ననుపపత్తి లేకపోవుట కిన్నడు చుండుట వలన భేదము లేదు- ఇట్లు కానిచో "నేహానత్యమస్తిన కించ న" అనియే శ్రుతి యుండును, లేక శూన్యవాదమేని సంభవించును. ॥శ్రు॥ ఆ త్మైవేదం సర్వం; పురుష ఏవేదగ్ం సర్వం, సర్వఖల్విదం బ్రహ్మ, ఐతదాత్మ్య మిదగ్ం సర్వం, ॥సూ॥ తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః" అను మొదలగు శ్రు తుల వలనను సూత్రముల వలనను, బ్రపంచమునకును బ్రహ్మమునకును నించు కయుం వేరులేమియే బ్రతిపాదింపం బడుచున్నది.

ఓయి! ఇట్లు బ్రపంచమునకును బ్రహ్మమునకును భేదము లేనియెడల బ్రహ్మమునకుం గూడం బ్రపంచమునకుంబోలి వికారిత్వము (పుట్టుట గిట్టుట మొ దలగు మార్పులు గలుగుట) లోనగు దోషములు పట్టవలసి వచ్చును. అనియనవ లదు. ఇందుకుం బరిహారము ముందుం జేయం బడును'

ఇక ననుమానప్రమాణ మొకయుక్తి యంటిమా? అదియుంగాదు. ఏల ననిన, బ్రపంచము దృశ్యమగుట వలన ముత్తైపుచిప్ప యందు వెండివలెవునం గ ల్లయగును. నను మొదలగు లింగము కాలముచే నతిక్రమింపం బడిన దగుటచే సి ద్ధింపలేదు. బంధావస్థయందు హేతువును, మోక్ష దశ యందు సాధ్యము, న ని కాలాతిక్రమణము. ఇంతియకాక, బ్రపంచము దృశ్య మగుట చేత నను నీ హేతువును బట్టి కల్ల యగుట సాధింపంబడె నేని బ్రహ్మము గూడ మిధ్యాభూత మన వలసి వచ్చును.

ఓయి! దృశ్య మగుట యనగా వృత్తి యందుం బ్రసరించి యున్న చైత న్యమునకు గోచర మగుట కావునం బ్రపంచము మిధ్యాభూతమగుట సరిపడియు న్నది; బ్రహ్మము ఇట్లు దృశ్యముకాదు. వృత్తికి మట్టుకు గోచరమయియున్నది. కనుక మీచేం జూపంబడిన దోషము పట్టుటలేదు. అనవలదు. ఇట్టి వైషమ్యము గలుగుటకుం బ్రమాణమెద్దియును లేదు. జడస్వరూపమగు వృత్తి బ్రహ్మమునుం బ్రకాశింపంజేయుచున్నది (తెలియం జేయుచున్నది) అని యొప్పుకొని నప్పుడు బ్రపంచమునుగూడ నావృత్తి భాసిలం జేయుచున్నదని యొప్పుకొందురు గాత.

ఓయి! వృత్తి జడమగుటచేతం దెలుపం దగినది కాదని వృత్తియందు వ్యా పించిన చైతన్యమునకు గోచరమగుట యొప్పుకొనం బడినదని యంటిరేని నట్లు కా దు. బ్రహ్మమును దెలుపుటకుం గూడ నావృత్తి సమానమై యున్నది; మఱియు ను వృత్తియును బ్రహ్మమును స్వచ్ఛము లగుట చేత నొండొంటియందుం బ్రతి ఫలించుటంబట్టి వృత్తికి బ్రహ్మము గోచరమగుట సంభవింప వచ్చును. బ్రపంచ మునందు వృత్తి బ్రతిబింబింప లేదు గాన వృత్తి బ్రపంచమునుం బ్రకాశింపం జే యు ననుట యుక్తము కాదు గావున వృత్తియందుం బ్రతిఫలించిన చైతన్యము

నకు గోచరమగుట యొప్పుకొనఁ బడుచున్నదని యనవలదు. ఒకదానియందొకటి ప్రతిఫలించుటంబట్టి యంతఃకరణము చిత్స్వరూపంబగునని తలఁపఁబడుచున్న దని చెప్పఁబడుచున్నదా? లేక చైతన్యమును బ్రకాశింపఁజేయుచున్నదని యూహింపఁబడుచున్నదని పలుకఁబడుచున్నదా? ఇందు మొదటిపక్షము అంతఃకరణమును నంతఃకరణవృత్తియు జడములగుటంజేసి సరిపడి యుండలేదు; ఇకరెండవపక్షమునందుఁగూడఁ జైతన్యము సర్వవ్యాపకమగుటచేత నిదమాకారిక యగు (ఇది యనిదృశ్యరూపమగు) వృత్తియందుఁగూడఁ జైతన్యముయొక్క ప్రతిఫలనము తప్పక కాదగియుండుటచేతఁ జైతన్యముతోఁ గూడియుండునుగానఁ గడవలోనగువానిని నవశ్యముగఁ బ్రకాశిలఁజేయును. ఇందుకు నద్దములోనగువానియందు స్వచ్ఛములు గాని మోము మొదలగునవి ప్రతిబింబించుట నిదర్శనము. కడవ మొదలగునవియును స్వచ్ఛములుగావు గాన స్వచ్ఛమగు వృత్తియందుఁ బ్రతిఫలింప వచ్చును; ఒకదానియందొకటి ప్రతిఫలనము లేనిచో వృత్తి యనర్థమును (బదార్థముకాని దానిని) బ్రకాశిలఁజేయుటచే బ్రహ్మముగూడ నిర్మలమగు నద్దము లోనగు వాని యందుఁ బ్రతిఫలించెడు మోము లోనగు నదియుంబోలి జడము గావలసి వచ్చును. తన యొక్క ప్రకాశము పెర దాని ప్రకాశమునందు మునిగి యుండుట చేత సర్వాత్మ యందుఁ బెరదాని యొక్క స్వచ్ఛత్వము గలుగుట లేదంటిరేని; సర్వాత్మలోఁ గొంత భాగమైన జడము కాక మానదు. కావున నొండొంటికిఁ బ్రతిబింబము సంభవింపదు. ఏల ననిన; నహమాకారికయు, నిద మాకారికయు (నేననియెడు రూపు గలదియు, నిది యను రూపు గలదియు) నగు వృత్తి యందు సామాన్యముగఁ జైతన్యము స్ఫురించుటకు విశేషము నందుఁ బ్రమాణము లేదు. ఇట్లు దృశ్య మగుట యను హేతువుచేత బ్రహ్మము గూడఁ బ్రపంచము వడువున మిథ్యా భూత మగుట దుర్వారము.

౬.యి బ్రహ్మము గూడ దృశ్యము (గోచరము) అగు ననియే యొప్పు కొనఁ బడు చున్న దన వలదు. ఏల ననినఁ బ్రత్య గాత్మ యొక్క ప్రసిద్ధి నేననుఁ బ్రతీతికి గోచరమును ననుభవైక వేద్యము నని చెప్పఁబడినది గదా?

“కశ్చి ద్ధీరః ప్రత్యగాత్మాన మైక్ష దావృత్త చక్షు రమృతత్వ మిచ్ఛన్। అత్మా వా అరే ద్రష్టవ్యః” అను మొదలగు శ్రుతుల చేతఁ బ్రత్య గాత్మ గోచర మగు చున్న దని ప్రతిపాదింపఁ బడుట చేత నేననుఁ బ్రతీతికి జీవుఁడే గోచరుఁ డగు చున్నాఁడు గాని ఈశ్వరుఁడు గాడనుటకు వీలులేదు. పరమేశ్వరుఁడు పరిదృశ్యమానుఁడగుట వ్యావహారిక మనుటకు వలను పడదు. ప్రపంచము గోచర మగుట గూడఁ బారమార్థిక మని చెప్పఁబడ లేదు గదా? అది దృశ్య మగుట వ్యావహారిక మగుట చేత మిథ్యా భూత మని సాధింపఁబడినది. అట్లు లీశ్వరునికిని మిథ్యాత్వము దలంపఁబడు చునే యున్నది.

మఱియుఁ బ్రత్యక్షముగఁ బ్రపంచము పదార్థములు గ్రియలు మొదలగు

వాని చే నే బాధయును లేక యుండుట చేత నిప్పునకు వేడిమి లేమినిఁ గల్పిం చెడు గల్పిత మగు ననుమానముం బోలి బాధింపఁబడినదియే యగును.

ఓయి! ఏదే నొక విశేషము గనుపడిన పిదప బాధ గలుగునని నియము ము వలనఁ బరబ్రహ్మము గోచర మయిన తరువాతఁ బ్రపంచమునకు బాధ యొ ప్పుకొనఁబడు చున్న దని యన వలదు. ఏమనిన; ఛాందోగ్యోపనిషత్తు నందు నుద్దాలకునకును శ్వేత కేతువునకును జరిగిన సంవాదములోఁ దొమ్మిది సారులు పదేశింపఁబడిన సత్య వస్తువు నొక దానినిఁ దెలియుటచే నన్నియుం దెలియఁబ డు ననుఁ బ్రతిజ్ఞకు విరోధ మగును. ఎట్లనిన, మట్టి యని తెలియఁబడిన తోడ నే కడవలు మూకుడులు మొదలగు నవి యెల్ల నా మట్టి యొక్క కార్యము లని తెలియఁబడుచున్న వి.మట్టియను జ్ఞానములేనిచో నవి దాని కార్య ములను జ్ఞానము గలుగదు. ఇట్లు బంగారు చూడఁబడిన తోడనే కడియములు కుండలములు మొ దలగు నవి యెల్ల నా బంగారు కార్యము లని తెలియఁబడును. ఇట్లు బ్రహ్మము తెలియఁబడగా సకల ప్రపంచమును నా బ్రహ్మము యొక్క కార్య మని తెలియ బడును. అని యిట్లు ఆఛాందోగ్యోపనిషత్తు నందుఁ బ్రతిపాదింపఁబడిన సర్వ విజ్ఞాన ప్రతిజ్ఞ బ్రహ్మము చూడఁబడి తెలియఁబడిన తోడనే ప్రపంచ మెల్ల బా ధింప బడినది యగును; గావున నుపపన్నము కాదు. ప్రపంచము బ్రహ్మము యొక్క కార్య మను విజ్ఞానము గలుగదు గాన సర్వవిజ్ఞానమునకు బాధ యే యగును.

ఇంతియ కాక; బాధ్య బాధక భావము (బాధింపఁదగినది, బాధించు నది యనుట)దండమునకు భాండమునకుం బోలి ఏక ప్రదేశము నందును నేక కాల ము నందును నుండఁదగి యుండ వలె నను నియమము చేత బ్రహ్మము సాక్షాత్క రించు నపుడు ప్రపంచము యొక్క జ్ఞానము లేక పోవుట వలననుఁ బ్రపంచము గోచర మగు చున్నపుడు బ్రహ్మ సాక్షాత్కారము లేక పోవుట వలనను బాధ యే సంభవింపదు. లోకము నందుఁ గూడ ముత్తెపు చిప్పకును వెండికిని కడవ కును పలువకును బోలి విరోధము లేక పోవుట వలనను వాని యొక్క జ్ఞానముల కుఁగూడ నట్టి విరోధము లేక పోవుట వలనను ముత్తెపు చిప్పచే వెండియును వెండిచే ముత్తెపు చిప్పయును బాధింపఁబడవు; ఇక నేమనిన; నిది వెండి యను తెలివి, ఇది వెండి కాదనియెడు దెలివిచే బాధింపఁబడు చున్నదని చెప్పఁదగి యున్నది. కాని యిదియును సంభవింపదు. ఎందు చేత ననగాఁ దనకు గోచర మగు దాని యందునుఁ దన యందును నిలచి యున్నట్టియు వేరొక దాని స్వరూ పము నందును వేరొక దానికి గోచర మగు దాని యందును సంధ తుల్య మగు న ట్టియు, నిది వెండి కాదని యెడు వెండి లేక పోవుట యందు మాత్ర మున్నట్టి యు, జరుగు చున్న తఱి నున్నట్టియు, జ్ఞానము వెండి విషయ మగు గడచిన కా లము నందలి జ్ఞానమును బాధించుటకు నెట్లు సమర్థమగును? కుమ్మరి చేతి కర్ర

కడవ మొదలగు వాని వలె నేక కాలము నందు నుండుట లేమిం జేసి సమర్థము కాదు. వెండియను జ్ఞానము వలనం బురుషునకుం బ్రవృత్తియు, నది కాదను జ్ఞానము వలన నివృత్తియు, నగు గాక.

ఓయి! ఇది వెండి యని నిశ్చయింపఁబడిన వస్తువునకు వెండి కాదను విషయమయి నిశ్చయ జ్ఞానము నందు నిమిత్త మెయ్యది? యని విచారణ సేయఁబడగా నొక విశేషమును జూచుట చేతం దొలుత ననుసరించి వచ్చెడు వెండియొక్క తెంపు లేని జ్ఞానము నివర్తింపగా నిది రజతము గాదను వెండి లేక పోవుటను గూర్చి నిశ్చయ జ్ఞానము బొడమునని యెల్లరకు ననుభవసిద్ధము గాన నా విశేష దర్శనమే దానికి నిమిత్త మగు నని నడుమ నొప్పుకొనక తీరదు.

అట్లే బ్రహ్మ సాక్షాత్కారము నందుం గూడం దొలి నుండి ననుసరించి వచ్చెడు బ్రపంచము నందలి తెంపు లేని లోకుల ప్రవృత్తియు నగును. గాన బాధ్య బాధక భావము సంభవింప వచ్చు ననిన నట్లు కాదు. ఏమనిన, కార్యమును జేయఁదగియుండుట, యున్నట్టి కారణమునకా? లేనట్టి కారణమునకా? అందు నాకసపు పువ్వు మొదలగు నది కార్య కారి గాదు గాన లేని కారణము కార్య కారి గాదు; విశేష దర్శన ముండెడు క్షణము నందు వెండి యొక్క జ్ఞానము లేక పోవుట చేత సరి యగు తఱిని సరి యగు ప్రదేశము నందును నుండుట లేమి గాన నున్నట్టి కారణము కార్య కారి కాదు. విశేషమును గను గొనుట గలిగిన (పొడమిన) క్షణము నందు నశించెడు నవస్థను బొందిన వెండి యొక్క జ్ఞాన ముండినను వెండి యొక్క యునికి యుండదు; పుట్టిన పిమ్మటను, పుట్టక ముందును, కడవ లేదని యొప్పుకొనఁబడినది. గనుక విశేష దర్శనము రజత జ్ఞానము యొక్క బాధకు హేతు వగుట సరి పడి యుండ లేదు. తాను (రజతజ్ఞానము) బొడమిన క్షణము నందు తన యొక్క (రజత జ్ఞానము యొక్క) యునికి లేదు. వెండి లేమియొక్క తెలివి గలుగుటకు విశేషదర్శనము హేతు వగుట యుక్తము. ఏల యనిన నా రజతాభావ జ్ఞానము బొడమెఁడు క్షణము నందు నశించెడు నవస్థను బొందిన విశేష దర్శనముండుట వలన పుట్టిన క్షణము నందు గూడం గడవ యుండెనేని నపుడు కడవ యుండుట వలనం బుట్టుకయే లేకపోవలసి వచ్చును.

ఓయి! లేని దాని పుట్టుకకుం గారణ మను నది నైయాయికులకే దూషణ మగును. మేమన్ననో సత్తు యొక్క యుత్పత్తిని (కలదాని పుట్టుకను) జెప్పువారము. ఏమనినం బుట్టుకకు ముందు సూక్ష్మాకారమున (అవ్యక్తరూపమున) నున్నట్టి కడవయే మట్టి కఱ్ఱ చక్రము గుడ్డ పీరిక లోనగు దాని చేత స్థూలాకారమున (వ్యక్త రూపమున) నేర్పడుటయే దాని పుట్టుక యని మాచే నొప్పుకొనఁబడినది. గావున నా విశేష దర్శనము చేత నుత్పత్తి క్షణము నందుఁగూడ నది యుండుట వలన (దాని యునికి వలన) బ్రహ్మావలోకనము గలిగిన క్షణము నం

దును నట్టిదియ తప్పక కాదగి యుండుట చేత నశించెడు నవస్థను బొందిన ప్రపంచము యొక్క జ్ఞానము బోధమునకు కలుగుట చేత సమాన కాలము నందును సమ ప్రదేశము నందును నుండుట వలన బాధింపఁబగినదియు, బాధించు నదియు, నగుట సంభవించును. అనిన నట్లు కాదు. సూక్ష్మాకారమున (అవ్యక్త రూపమున) నుండుట యనగా నేమి? కార్య స్వరూపము గాదు గానఁ గారణ రూపమున నుండుటకు వీలు లేదు. తనకుఁ గారణ భూత మగు మట్టి ముద్ద మొదలగు దాని యందు దానికి విలక్షణ మగుట చేత (భిన్న మగుట చేత) జ్ఞానేంద్రియ ములకునుఁ గర్మేంద్రియ ములకును, విషయము కాక యుండు నది ప్రత్యక్షము కాకుండుటంజేసి బ్రహ్మావలోకనము కలిగిన క్షణము నందు బ్రహ్మదర్శనము ప్రత్యక్షము కాదు గాన నవ్యక్త రూపమున (సూక్ష్మ రూపమున) గడవ కలదని చెప్పుట యుక్తము కాదు. ప్రత్యక్షము కాక యుండు నది యెన్నఁడునుఁ గార్యకారి కాదు. అను నియమము వలనఁ బ్రపంచ జ్ఞాన మునకుఁ దరువాతిది యగు బ్రహ్మావ లోకనము యొక్క క్షణము నందు నా ప్రపంచ జ్ఞానము ముందుగనే నశించినది యగుట చేత సమ కాలము నందు గాని, సమాన ప్రదేశము నందుగాని, యుండునది కాక పోవుటం జేసి యనుసరించి వచ్చుట తెగి పోలేదు గాన బాధ్యబాధక భావము (బాధింపఁదగినది బాధించు నదియు నగుట) లేదు; ఇక నేమన్నను, ప్రపంచము కార్య స్వరూప మగుట వలన జ్ఞానములు (తెలువులు) వేఱొండు తెలివి బోధము దనుక నిలచు నను నియమము వలన ననిత్యమని తలంపఁబడుచున్నది.

ఓయి ! శుక్తి రూప మగు విశేషమునుఁ గను గొనుట ఇది వెండి కాదను తెలివికి హేతు వగు నట్లు బ్రహ్మదర్శనము ప్రపంచము కల్ల యను జ్ఞానమునకు నిమిత్త మని యంటి రేని, నిజము. మీ మతము నందు నభావ మను నది యధికరణ రూప మగుట చేతఁ బ్రపంచము యొక్క యభావ మునకును బ్రహ్మమునకును భేదము లేదు గానఁ బ్రపంచము కార్యము బ్రహ్మము కారణము అను నీ కార్య కారణ భావము సరి పడి యుండదు. గాన నీ యధిక ప్రసంగముతో నిక చాలును.

కావున ననుమాన ప్రమాణము చేతను గూడఁ బ్రపంచము కల్ల యని సాధించుటకు వలను పడదు. ఇంతియ కాక, బ్రహ్మము నందీ ప్రపంచము ఏ ప్రమాతచే నారోపింపఁబడు చున్నది? బ్రహ్మము చేత ననినచో, బ్రహ్మ మారోపించు నది గా నియ్యకొనఁబడుట చేత నధిష్ఠాన భూత మగుట సంభవింపదు గాన, నధిష్ఠానమును గూర్చి భ్రాంతి ప్రసక్తించును. పోనిమ్ము బ్రహ్మము ఆరోపకము, (ఆరోపించునదియు) నధిష్ఠానమును, నగుఁగాక యని పలుక వలదు; అట్లు బ్రహ్మ ముభయాత్మక మైనచో భ్రాంతి గలదగుట ప్రసక్తించును. పోనిమ్మన్నేని జీవుఁడారోపించు వాఁడును, బ్రహ్మ మధిష్ఠానము, నగు గాక యనిన, జీవ బ్ర

హ్మలకు భేదము ఇష్ట పడక పోవుటం జేసి యదియును సరి పడదు.

ఓయి! జీవ బ్రహ్మలకు నీ భేదము కల్పిత మని స్వేచ్ఛగ నియ్యకొనం బడు చున్నదనుటకును వీలు లేదు. ఆ కల్పితభేదమే యధ్యాస యను మాటచేం బలుకుటకు నుపక్రమింపఁబడుట వలన నన్యోన్యాశ్రయ దోషము పట్టు నని యెరుక. కనుక యధ్యాసము సంభవింపక పోవుటం జేసి'' అన్యోన్యాత్మకతా మన్యోన్యధర్మాంశ్చాధ్యస్య'' (పరస్పర స్వరూప మగుటను, నొండొంటి ధర్మములను, నధ్యాస మొనర్చి) అని యెద్ది చెప్పఁబడినదో యది యుక్తము కాదు. '' మిథ్యాజ్ఞాన నిమిత్తోఽయం లోక వ్యవహారః '' (ఈప్రపంచ వ్యవహారము మిథ్యాజ్ఞానము నిమిత్తముగఁ గలది) అనునట్లు '' త మేన మేవం లక్షణ మధ్యాస మవిద్యేతి మన్యంతే'' (ఇట్టి లక్షణము గల ఈ యధ్యాసమును నవిద్య యని తలఁచు చున్నారు) అని మిథ్యా జ్ఞానమునకు నవిద్యయను మారుమాటతోఁ జెప్పుటవలన మిథ్యాజ్ఞానమనగా నవిద్యయే యగును. ఇందువిషయమయి విచారింపఁబడు చున్నది.

అవిద్యకును బ్రహ్మమునకును సంబంధ మెట్టిది?

(౧)సంయోగ సంబంధమా? (౨)సమవాయ సంబంధమా? (౩)ఆశ్రయాశ్రయీ భావ సంబంధమా? (౪)కార్య కారణ భావ సంబంధమా? (౫)లేక, స్వరూప సంబంధమా? రెండును ననాదు లగుట చేతఁ బుట్టువు లేనివానికి సంయోగ మొప్పుకొనమని సంయోగసంబంధము లేదు; అవిద్యయు, బ్రహ్మమును ధర్మధర్మియుఁగాదు. అట్లైనచో బ్రహ్మమునకు నజ్ఞత్వముప్రసక్తించునుగాన సమవాయ సంబంధమును లేదు; అవిద్యయు బ్రహ్మమునుఁ జీకటియు వెలుతురుంబోలి పరస్పర విరుద్ధస్వభావములగుటంజేసి యాశ్రయాశ్రయీభావ సంబంధముగూడ సరి పడలేదు; రెండును ననాదులగుటంజేసి ఒకటి తొలిది యొకటితరువాతిదియుం గావుగానఁ గార్య కారణ భావ సంబంధమును సంభవింప లేదు; స్వరూప సంబంధమను నది తన తన స్వరూప ముల యందు మాత్ర ముండు నది గాన సంబంధము రెండింటి యందు నుండుట లేదు. గాన స్వరూప సంబంధము గూడ సరి పడదు ఇట్టెట్టి సంబంధమును, సరి పడక పోవుట చేత నవిద్యా బ్రహ్మములకు నధ్యాసము లేక పోవుటం జేసి ప్రకాశ్య ప్రకాశక భావము (ప్రకాశింపఁబడునది ప్రకాశింపఁజేయు నదియు నగుట) తమాముకు లేదు. ఇక నవిద్యా బ్రహ్మములకు సంబంధ మను నది యధ్యాస సిద్ధ మనినచో బ్రహ్మమునకు నజ్ఞత్వము ప్రసక్తించునుగాన నదియును సిద్ధింపదు.

జీవునకుఁగూడ వాస్తవము గాని మూలావిద్య యొక్క సంబంధమును బట్టియే యజ్ఞత్వము లోనగు నవి గలిగిన వని యొప్పుకొనుట వలన నధ్యాస సిద్ధమగు సంబంధము వాస్తవము కాదని యన వలదు.

ఇంతియ కాక, అవిద్య విద్యకు గోచర మగు నదియా? గోచరము కానిది యా? విషయముల యందలి తగులాటము అధ్యాసము వలనఁగలుగుట చేత విద్య యే ముఖ్య స్వరూపముగఁగల బ్రహ్మమునకు నజ్ఞత్వము ప్రసక్తించును గాన న విద్య విద్యకు గోచర మనుటకు వీలు లేదు; గోచరము కాదనినచో నిది యవిద్య యని స్ఫురింపక పోవలసి వచ్చును. ఇట్లగుటచే ననాది యనియు ననిర్వచనీయ మనియు నా యవిద్య యొక్క స్వరూపమెట్లు తెలియఁబడినది యగును.?

ఓయి! పరిశుద్ధ మగు విద్యయే ముఖ్య స్వరూపముగఁగల బ్రహ్మము చేత నవిద్య ప్రకాశిలఁజేయఁబడక పోయిననుఁ దన చేత (అవిద్య చేత) కల్పింపఁబడ న యంతఃకరణముతోఁ గూడిన జీవుని యొక్క యపరిశుద్ధ విద్యచేత నే నజ్ఞుఁడ నను ప్రతీతిని బట్టి ప్రకాశిలఁజేయఁబడు నది యగు గాక యనిన, నట్లు కాదు. ఏల? యనిన, అవిద్య యను నది మిథ్యా జ్ఞానము స్వరూపముగఁగలదగుట చేత జీవ సృష్టికి ముందు నెవ్వని ధర్మ మగుచు నెవనిచేఁ బ్రకాశిలఁజేయఁబడుచు నున్నదో యని తెలిసికొనుటకు వీలు పడదు.

ఇందు జీవుఁడు అవిద్య యొక్క కార్య భూతుఁడగుట చేత నయ్యావిద్య కు వెనుకఁగాదగియుండుటం జేసి కారణ భూత యగు నవిద్య కార్యమున కంటె ముందుండ వలయు నను నియమము వలనను, జీవుఁడు నవిద్యయు నొక తతినే బాడమె నేని నొకటి ముందు, నొకటి వెనుకయు, నగుట లేమిం జేసి బ్రహ్మము యొక్క యవిద్యచేఁ గల్పితమౌ లగుట తటస్థించును గానఁ కల్ల యగుటను దెలిపెడు హేతువు లేక పోవుట వలన వాస్తవములే యగును; బ్రహ్మము జడము కాక పోవుట వలన నిష్ప్రాపత్తి యందు భేద వాదమే యొప్పు కొనఁబడినది కాన నపసిద్ధాంతము అగును; మూలావిద్య జీవుని ధర్మ మని యొప్పు కొనఁబడినది. బ్రహ్మము యొక్క ధర్మమైనచో బ్రహ్మమునకు నజ్ఞత్వము లోనగు దోషము సంభవించును. అని ముందేఁ జూపింపఁబడినది.

మఱియు, నవిద్య స్వతంత్రయా? పరతంత్రయా? స్వతంత్రయే యైనచో మీకు మోక్షమే కలుగదు. పరతంత్ర యయ్యెనేని బ్రహ్మమునకు నజ్ఞత్వాదికము సంభవించు నను దూషణము చూపఁబడినది కదా? కావున జీవునకు లోబడి యున్న దని చెప్ప వలయును. ఆజీవుఁడు అవిద్య యొక్క కార్యభూతుఁ డగుట చేత నా జీవకల్పనకు ముందు నెవనికి లోబడి యున్నదో మేమెఱుంగము; కావున నీ యవిద్య యొక్క ప్రసంగము మింటి పువ్వు వంటిది గాన "తస్యానర్థ హేతోః ప్రహాణాయాత్మైక విద్యా ప్రతిపత్తయె సర్వే వేదాంతా ఆరభ్యంతే" (అవిద్యా రూప మగు ననర్థ హేతువును రూపు మాపుటకొఱకును, బ్రహ్మాత్మైక్య జ్ఞానము గలుగుట కొఱకును, నుపనిషత్తు లెల్ల మొదలు పెట్టఁబడినవి) అని యెద్ది చెప్పఁబడినదో యది యసంగత మని తెలియు నది. ఈ చెప్పుట చేత మూలవిద్యా రూప మగు బుద్ధినిఁ బుట్టించెడు దోషమునిరాశ్రయ మగుటచే

మింటి పువ్వు వంటిది గాన "అతస్మిన్ తద్బుద్ధి రధ్యాసః" (అది కాని దాని యందు నది యను తలపు నధ్యాస మనఁబడును) నను నది గూడ ఖండింపఁబడినది. తూలావిద్యా రూపమగు మూలావిద్య యొక్క కార్యము గూడ నట్టిదియే యగును గాన జీవునియందున్న యజ్ఞానము నేనజ్ఞుడనను ననుభవముచే సిద్ధించినది యనియు ననుటకు వలను పడదు. జీవుఁడు పరమేశ్వరుని యొక్క ఇచ్ఛచేత నియమింపఁబడినట్టి యాఈశ్వరుని సంబంధమగు జ్ఞాన శక్తి యొక్క సంకోచావస్థా రూపమగు గించి జ్ఞత్వము నొసఁగెడు నవిద్యామయుఁడగుట వలన వివర్తవాదులచే నొప్పుకొనఁబడిన మిథ్యాజ్ఞాన స్వరూపుఁడగుట సంభవింపదు. "వైవర్తే బహు తర్క కర్కశమతి గ్రస్తాః పరం న్యాయయా భాట్టాః కర్మ ఫలా కులా హతధి యోద్వైత తేన వైశేషికాః । అన్యే భేదరతా వివాద నిరతా స్తత్త్వతో వంచితా స్తస్మాత్సిద్ధ పదం స్వభాసక మయం ధీర స్సదా సంశ్రయేత్" అనగా వివర్త వాది (శంకర మతము ననుసరించు వాఁడు) పెక్కులగు కుతర్కములచేఁ గఠినమగు బుద్ధిగలవాఁడై మూలావిద్యచే మ్రింగఁబడినవాఁడు; భట్టమతాను సారులగువారు జ్యోతిష్టోమాది క్రతురూపములగు చెవుల యొక్క స్వర్గభోగాది ఫలముల యందు లోలుపులై యున్నారు. వైశేషికులును ద్వైత వాదముచేఁ గొట్టఁబడిన తెలువులు గలవారై యున్నారు. మఱియుఁ గొందఱు సాంఖ్యులు మొదలగు భేదవాదులు ఇతర మతస్థులతో వివాదము నందు నభిలాష గలవారై సద్రూపమగు పరతత్త్వము విషయమయి మోసము నొందుచున్నారు; గాన స్వయం ప్రకాశమాన స్వరూపమైన స్వతస్సిద్ధపదవిని ధీరుఁడగు పురుషుఁడు నిరంతరమును నాశ్రయింప వలయును. అని పరమేశ్వరుని వచనము.

మ॥ ఇదిచింతామణిమంత్రచింతనసము- ద్ధద్ధాంధ్రగీర్వాణగీ।
ష్పదచింతామణియజ్వకృత్యుపనిష- త్ప్రామాణ్యచింతామణి
విదితం బౌచువివర్తవాది మత ని- ర్వ్యర్థత్వ నిష్పాదన।
ప్రదమైయైదవదౌమయూఖమలరుం-గ్రైలింగ వాగ్గుంభనన్॥

ఇట్లు శ్రీమదంకిత వెంకట జగ్గరాయ ధరావర పేరిత శ్రీవత్సగోత్ర పవిత్ర
షడ్దర్శనీ పతి నారాయణ యజ్వ చింతామణి కవి కృతులలో
శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణియందు
వివర్తవాద నిరసనంబను పంచమ
మయూఖము ముగిసెను.



శ్రీపరదేవతాయై నమః.

శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణి

సిద్ధాన్త స్వరూప నిరూపణ మను నారవ మయూఖము.

శ్లో॥ శ్రీమద్వేంకట జగ్గరాయ ధరణీపాలాగ్రణే రాజ్ఞయా
శ్రీచింతామణి సత్కవీశ్వర మణి నాగరాయనోపాధ్యాయః
అద్వైతస్య కరోతి చౌపనిషదే సిద్ధాంత చింతామణౌ
త్రైలింగోక్తి మనోహరే సురుచిరే షష్ఠం పరిచ్ఛేదకం॥

షోడశ పదార్థ వాదులగు నైయాయికులు, సప్త పదార్థ వాదులగు వైశేషికులు మొదలగు వారి యొక్క మత విశేషములను ఖండించుట యుక్తమే. భగవంతుఁడగు శ్రీవేదవ్యాసునిచే రచింపఁబడిన బ్రహ్మ మీమాంసా శాస్త్రము మనయిరువురకును సమానమగు ప్రమాణమై యున్నది. అందు వివర్త వాదమునుఁబట్టి అద్వైతమును నిర్వహించుట సంభవింపదని చెప్పబడినది. అట్లైనచో నద్వైత మతమును నీవెట్లు నిర్వహించెద వనిన, నిజమే వినుము.

వివర్త వాదులచే నద్వైతమును నిర్వహించుటను గూర్చి యిట్లు చెప్పఁబడు చున్నది. సత్తును, చిత్తును, ఆనందమును, స్వరూపముగఁగల యొండొక యాత్మ, కేవల సత్య స్వరూపమై వెలుగుచు నహంకార మమకారములు లేనిదియు, నిరుపాధికమును, శాంతస్వభావమును, ప్రపంచము యొక్క ఉత్పత్తి వినాశములకుఁ గారణ మైనదియు, శుద్ధ చిద్రూప మగుటచే భావములకును, నభావమునకును, లోబడనిదియు, దనకుఁదాఁ బ్రకాశింపుచున్నదియు, నగుచు నిత్య ముక్త మైనది యని నిరూపింపఁబడినది.

ఇది యంతయును యుక్తముగనే యున్నది. కాని, సర్వ వ్యాపక మగు నా యాత్మ విమర్శ శీలము కానిది, (అకర్త) అనుట యుక్తము కాదు. ఏల? యనిన, నా యాత్మకుఁ గర్తృత్వ రూప మగు శక్తి స్వభావమును మారని స్వతస్సిద్ధ ధర్మమయి యున్నది. మఱియు, నాత్మకుఁగల కర్తృత్వము జ్ఞానమునకును, శక్తతకును, సామరస్యముగ నున్నది. శక్తి వలనఁగలుగు క్రియ యొక్క సంపత్తి నెఱుంగుటయే జ్ఞాత యొక్క ధర్మమగును. ఇట్లు జ్ఞానమును, క్రియయునుఁ గర్తకు స్వభావము లగుట వలన నీరెండును సృష్టికి నభిముఖము లగుటయ యిచ్ఛ యనఁబడును. కర్త యొక్క యీ యిచ్ఛా జ్ఞాన క్రియా శక్తుల వలన నీ ప్రపంచ మంతయు నిట్లు విజృంభింపు చున్నది. కనుక నాత్మకుఁ గర్తృత్వ రూప మగు విమర్శము స్వభావ మని మేము వక్కాణింపు చున్నారము.

ఆత్మ యొక్క కర్తృత్వ రూప మగు నా విమర్శనమునకే శక్తి యనియు, నైశ్వర్యమనియు, మహత్త్వమనియు, స్పంద మనియు, స్వాతంత్ర్య మనియు, నాద్యనియు, నోజస్సనియు, కళ యనియును బర్యాయ పదములు (పేళ్లు)

సరేకాని, ఈవిమర్శనమను దానినంగీకరింపనిచో నేమి బాధక మున్నది? అనినచెప్పెదము వినుము; నే నెఱింగితిని; నాకిట్లు తోచుచున్నది; అను మొదలగు సమస్త లౌకిక వ్యవహారము నందును దగిలి యున్న (అంటియున్న) ప్రకాశాత్మకమగు నర్థము కనుపడు చున్న ఘట పటాదులగు సకల వస్తు జాలమునకును, కనుపడని యట్టి గుండేటి కొమ్ము, గగనారవిందము, లోనగు నభావ సమూహమునకును, సమాన మగుచు స్ఫురించు చున్నది. అందు ప్రధాన మగు వృత్తిచే దనకుందా వెలుగొందుటయే స్వభావముగ గలుగుట వలన నొండొక ప్రమాతయు, నిప్రమాతయే యాధారముగ గలిగి ప్రకాశింపం బడు చున్న ప్రమేయమును, గ్రహింపం బడు దానికిని గ్రహించు దానికిని (ప్రమాతకు ప్రమేయమునకును) సంయోగమునకు (కలియికకు) సాధనభూత మగు నొండొక ప్రమాణమును, నను నీప్రమాత మొదలగు వాండునా బరమార్థముగ గల ప్రపంచమునకు ప్రకాశ మగు చున్నది. ఇట్టి ప్రమాత నొప్పుకొననిచో ప్రపంచ మెల్లగ నటికి చీకటిగ నుండ వలసి వచ్చును.

అనగా బలువిధములగు సిద్ధాంతములచే వికల్పింపబడుచు నొండొంటికి బాధ్య బాధకత్వము గలిగినను అంతటను భాసిల్లు చున్న ఘట పటాది పదార్థములు పండిత పామరులకు సమానముగ ప్రత్యక్షముగ గనుపడు చున్న వనుటలో నేవివాదమును లేదు. చూచుట యనునది చెట్టును గొట్టుటకు గొడ్డలియుం బోలి యొండొక యుపకరణము (సాధనము) లేక గాని సంభవింపదు. అను నీయంశమును నొప్పుకొనక తీరదు. కావున గ్రహింపదగిన దానిని గ్రహించు నపుడు, చక్షురింద్రియము మొదలగు నుపకరణములు తప్పని సరిగనుండ వలయును. ఆ నేత్రేంద్రియము లోనగు నవియును బాహ్య వస్తువులను దలచుట యను నాత్మ యొక్క విమర్శయే యాధారముగ గల వగుట జేసి యే యింద్రియముల యందును వైకల్యము లేని ప్రమాతకు గూడ వెర తలంపుతో నుండుట (పరాకుగా నుండుట) మొదలగు నవస్థల యందు నెదుట నున్న పదార్థముల యొక్క యవభాసము (తోపట్టుట) సంభవింపదు గాన నంతఃకరణమును నపేక్షించును. ఈ యని యంశమును దప్పక యొప్పుకొన వలయును. కనుక మనో విమర్శనమును విడుచుటకు వీలు లేదు. ఇదియు జెప్పంబడియె. అంతరిక్షము నందు హంసలు ఱెక్కలను జాచుచు నెగురును. మనస్సనియెడు రాజహంస యన్ననో పరాకాశము నంటు ఱెక్కలు లేకయే యెగురుచున్నది. ఆహా యేమి యాశ్చర్యము? ఉపకరణములు (ఇంద్రియాది సాధనములు) కలిగిలేనిచో గార్యకారు లెన్నడును గానేరవు. ఇవి విమర్శాత్మక మగు నాత్మ స్వరూపమునే యాశ్రయించుకొని యున్నవి. కావున ఘట పటాది పదార్థములను బరిశీలించుట (పర్యాలో

చించుట) యను పనియందు లోనున్న యొండొక కర్త యుండక తీరదు. ఆ కర్తయే యీ దనకు గోచరములగు వాని యందు స్వశక్తిచే దేశము కాలము మొదలగు భేదము ననుభవించును. వేరొక కర్త యీ భిన్న భిన్న వస్తువులలో నొకదాని నుండి యొక దానిని వ్యావర్తించుచు నుండును. ఇట్లు తెంపు లేనట్టియు దెంపుగలయట్టియు నకల్పితుడు కల్పితుడును నిరువుర ప్రమాతలను నొప్పుకొననిచో ప్రపంచ వ్యవహారము సరి పడి యుండదు. అందు నకల్పితుండగు ప్రమాత అఖండైక రస స్వభావుండై స్ఫురించుచు గ్రహింపదగిన పదార్థ జాతమునకు ప్రకాశ హేతువును గలిగించును. కల్పితుండగు ప్రమాత యన్నో ఘటము పటము అను మొదలగు భేద జ్ఞానము కంటుటచే పూర్వాభ్యాసము వలన నా యా వికల్పముల విక్షోభము స్వభావముగ గల పదార్థముల యొక్క వ్యవహార విభాగమును గలిగించును. ఇట్టి ప్రమాత లిరువురు నవశ్యముగ నుండుట యుచితము;

కాగా గ్రహింపదగిన దానిని గ్రహించు నపుడు, ఇంద్రియములు లోనగువానిం బట్టి ప్రపంచవ్యవహారమునకు నాధార భూతుడగుచు నకల్పితుడగు నొక ప్రమాతను నంతరంగము నందు విమర్శింపవలెను.

ఇట్టి ముఖ్య (ఉత్తమ) ప్రమాతకు స్వాతంత్ర్యము స్వయంప్రకాశత్వమును లక్షణముగ గలిగి నేనను విస్ఫూర్తియే స్వరూపముగ గల (పరిపూర్ణాహంభావము, లేక సంపూర్ణ కర్తృత్వము స్వరూపముగగల) విమర్శమును నొప్పుకొనవలయును. లేనిచో నద్దము మొదలగు వాని వెలుగు (తళుకు) వడువున నీ ప్రమాత (ఆత్మ) జాడ్య కోటిలో జేర వలసి వచ్చును. అది యెట్లనిన, మిగుల గొప్పది యగు నీ ప్రపంచవ్యవహారము యొక్క ప్రబలుట యందు పుడమియు గొండలు సంద్రములు లోనగు పెక్కు భావములు వ్యవహరింపబడుచున్నవి. ఈ భావములయొక్క వ్యవహారము ఇంచుకయును సంకరము లేక మిగుల నేర్పాటు గలిగి చూపట్టుచున్నది, ఇట్టి యేర్పాటునకు నెయ్యది ప్రధాన కారణమయి యున్నది? అని యాలోచించెడు బుద్ధిమంతులకు సంవిత్తికి (తెలివికి) తప్ప వేరొండు దోపట్టదు. ఆ సంవిత్తిని విడచి వేరొక కారణము నాలోచించినచో నేను యాత్మను గానను బుద్ధి బోడమును. పుడమి కొండలు మొదలగు నవియు నుండవు. ఇది భూమి ఇవి కొండలు అను మొదలగు నేర్పాటునుగలుగదు. భావములకు నేర్పాటు లేనప్పుడు వాని నెఱుంగుటకు నెవడు సమర్థుడగును? ఇట్లు వేద్యములగు (తెలసికొనదగినవి) పుడమి మొదలగు వానికి సంకరము లేకుండ బ్రకాశింపజేయుట విషయమయి సామాన్యముగను విశేషముగను సంవిత్తియే (తెలివియే) సమర్థమై యున్నది. ఈ సంవిత్తియు పుడమి మొదలగు వనితయుం బోలి వేరొకదానిచే బ్రకాశింపబడుచు నుండెనేని పుడమి మొదలగు వానిలో జేటుగ జడ మగుట వలన బ్రకాశ స్వరూపము కానిదిగా నుం

డవలెను- తెలివి యనునది వేరొక దానిచేఁ బ్రకాశిలఁ జేయఁబడుచుండిన యెడల దానికిఁగలసంవిత్త్వము(తెలుపుటయనునిజధర్మము)లోపించునా? లోపింపదా? లోపింపదనినయెడల దానికి వేరొండు ప్రకాశకము గలదని చెప్పుట యుక్తము కాదు. లోపించు ననిన యెడల సంవిత్త్వము లోపించిన యాచిత్తు (తెలివి) ఎట్టి స్వరూపముగలది? వేరొక దేనిచేఁ బ్రకాశింపఁబడుచున్నది? దీనినిఁ బ్రకాశింపఁ జేయు వేరొక దానికిఁ బ్రకాశము దేని వలనకలుగుచున్నది? మఱి యింకొక దాని వలనఁ గలుగుచున్న దనిన దానికి మఱియొకటి దానికి వేరొకటియు న నియిట్లు బ్రకాశకములకుఁ దెంపు లేక పోవుట (అనవస్థ) సంభవించును. కావున బ్రకాశ మనునది స్వయంప్రకాశము (తనకుఁదానె వెలుగుచున్నది) అయ్యుఁ బ్రకాశించుట వేరొక దానికి స్వభావమును బట్టిసిద్ధించుచున్నది భావములను (భూమి మొదలగు పదార్థములను)మాత్రము ప్రకాశింపఁజేయుచు స్వయం ప్రకాశము కానిచోఁ బ్రకాశ్యములగు ఘట పటాదుల వలె జడత్వమును విడువక యుండ వలసి వచ్చును. గావున నీ సంవిత్తు స్వయంప్రకాశ మయ్యు, స్వయము గనొండొక కర్తృత్వము గలదయి యున్నది. తనయొక్క కర్తృత్వమునకుఁ గూడ భావములకు వలెఁ బ్రకాశింపఁ జేయుట స్వభావసిద్ధము. గావున స్వయం ప్రకాశమగు నీసంవిత్తునకుఁ దనయందు విశ్రాంతిరూపస్వరూపావస్థానముఁగల కర్తృత్వమునుఁ దప్పనిసరిగ నొప్పుకొన వలెను. విద్వాంసులీకర్తృత్వమునే యహంత యని తెలిసికొనుచున్నారు. వేద్యములగు పృథివ్యాదులయొక్క ముఖ్యమగునిలకడకుఁ గారణమగు సర్వ వ్యాపక సంవిత్తు యొక్క యహంభావము స్వయముగ వేద్యవర్గమునకు నాధారమగుచున్నది- సర్వసమర్థ మగు బ్రకాశమునకుఁ బ్రధానమైన యైశ్వర్యమగు నీయహంభావమే విమర్శమనఁబడుచున్నది. కనుక షడ్గుణైశ్వర్య సంపత్తి గల ప్రకాశ స్వరూపుఁడగు నీశ్వరుఁడు స్వతంత్రుఁడై సర్వంసహుఁడు (సమస్తమునోర్చువాఁడు) అనఁబడుచున్నాడు. అనగా పక ప్రమాతకు తన సంవిత్తునందు విశ్రాంతి లేనిచో (ఉనికిలేని యెడల)దన యందు మాత్ర మున్నట్టియుఁ, దనస్వరూపము నందు మాత్రము విశ్రాంతి గల యట్టియుఁ, బ్రకాశా ప్రకాశములును,నజడజడములును, నగు రెండు వస్తువులకు ఘటపటములకుంబోలె యొండొంటికి వేరను లక్షణముగల విలక్షణత్వము గలుగక పోవును.

చిత్తుయొక్క ప్రకాశము నలుపు మొదలగు పదార్థముల సంబంధము గలిగి యుండుటచేత జడము కాదన వలదు. నలుపు లోనగు రంగులు గల వాని సంబంధమాత్రమునఁ బ్రకాశమునకు నజడత్వము నొప్పుకొనినయెడల మట్టికిని కుండకునుఁ గారణము కార్యము అను సంబంధమునుఁబట్టి మట్టియు నజడముగా వలసి వచ్చును. ఇట్లేని కేవల సంబంధము విలక్షణత్వమునకుఁ గమకము కాదు. చిత్తు యొక్క ప్రకాశము జడ స్వరూపములగు నీలము మొదలగు వస్తువుల స్వ

రూపమునకుఁ బ్రకాశ భూత మని చెప్పఁబడు చున్నదనిన యెడలఁ జిత్ప్రకాశ
ము జడరూపములగు నీలము మొదలగు నర్థముల స్వరూపముతో నుండ లేదనుట
సిద్ధము, అట్లుకాఁగా నొండొకటి వేరొక రూపమునఁ బ్రకాశిలుట సరిపడదు.
అట్లుకానిచోఁ బట్టె కడవ రూపమునఁ గన్పట్టవలసి వచ్చును. ఇట్లు వ్యవస్థకు
(ఏర్పాటునకు) భంగమగును. ఇకను ప్రకాశము యొక్క స్వరూపమునకు ఘట
ము భిన్నము కదా? అది కడవ వలనఁ గలిగి భాసిలుచున్నదను ప్రతీతినిఁబట్టి
యవభాసమునకు (ప్రకాశమునకు) గారణమగు గాక యనినచో నట్లేనిఁ బ్రకాశ
ము వలన ఘటము ప్రత్యక్షమునకు గోచరమగు చున్నది గాన ఘటమునకు నవ
భాసము (ప్రకాశము) కారణము గనుక ఘటము గూడ నాయవభాసము వలనఁ
బుట్టుటచే జడము కానిదియగును. ఇకను ప్రకాశమునకు భిన్నమైనదయ్యు జడ
మగు ఘటము చేత స్వచ్ఛతయే ధర్మముగఁగల ప్రకాశము యొక్క ప్రతిబింబ
రూపమగు (ఛాయ) గాంతి యా యవభాసము నందే నునుపఁబడినది. ఘట
ము యొక్క ఛాయయను నా యవభాసముప్రానుచు ఘటమును భాసిల్లఁజేయు
చున్న దని యంటివేని, యట్లైనచో స్ఫటికము నీరు అద్దము మొదలగు నవి గూ
డ స్వచ్ఛతయే ధర్మముగాఁగల వగుట వలన ఘటము మొదలగు వాని యొక్క
ప్రతిబింబమునుఁ బూనుచు జడములు కానివియే యగును. ఇకను వేరొండు వస్తు
వుల యొక్క ప్రతిబింబమును గ్రహించెడు రూపముగల తననుఁగూడఁ బ్రతిబిం
బమును సమర్పించు దానినిగ నొప్పుకొనఁబడిన ఘటము మొదలగు వానినిఁగూ
డ స్వచ్ఛతను మొదలగు నవి బరామర్శించుటకు సమర్థములు గానివి యగుటం
జేసి జడములగు చున్న దనిన యెడల స్వచ్ఛతయే ధర్మముగఁగల ముఖ్య ప్ర
కాశము యొక్క స్వరూపము నందు జడ వస్తువులకు విలక్షణత్వము నొసంగునది
యు, స్వతంత్ర స్వరూపమును, స్వభావ సిద్ధమును, అధ్యసింపఁబడని స్వరూప
ము గలదియు, కృత్రిమము(కల్పింపఁబడినది) కానిదియు, స్వతస్సిద్ధమగు నానంద
ముచే నొప్పుచున్నదియు' సదా శివుఁడు మొదలు పుడమిదనుక గల తత్త్వముల
ను అంతరింద్రియముల యందును బాహ్యేంద్రియముల యందును నియమించున
దియు, నేన (అహము) నియెడు ననాహతనాదము స్వరూపముగ గలదియు, అ
భ్యంతరము నందు (లోపల) విశ్రమించుటయే లక్షణముగఁగలదియునగు, స్వ
చ్ఛత్వము ధర్మముగ గల జడ చేతనములకుఁగలవి లక్షణత్వము యొక్క ప్రకా
శము చేతనే ముఖ్య ప్రకాశమును పరామర్శించుటయు వేరొక దాని ముఖము
నుఁజూడకుండుట (ముఖ్య సిద్ధాంతము) యని సిద్ధించినది. అది గనుక నేషట్త్రి వి
మర్శ శక్తియే ప్రమాత ప్రమేయము ప్రమాణము ప్రమయు స్వరూపముగఁ గ
ల సకలమును, వాని వానికిఁ దగునట్టి పదార్థములక్రియను దెలసికొనుచున్నది.
చేయుచున్నది. కోరుచున్నది- యభిసంధింపుచున్నది వేరొక దానినపేక్షింపక

యున్నది. ఎట్లు అద్దము మొదలగు నవి విమర్శణములేనివగుటచే జడములగుటవలనఁ దమయందుఁ బ్రతిఫలించిన వస్తువులను గ్రహించుటకు వేరొక ప్రమాత నపేక్షింపుచున్నవో అట్లు ఆత్మ సంవిత్తు తనయందుఁ దోపట్టుచున్న పదార్థములను గ్రహించుటకొఱకు వేరొండు వస్తువును నపేక్షింపదు. స్వస్వరూపమనియెడు భిత్తియందే (గోడయందే) తనచేఁ దెలియఁదగిన దానినెల్లఁ దెలసికొనుచున్నది. నీలపీతాది భూతజాతము జడమయ్యు ననుభవ లక్షణ పూర్వకోటియందును, మోక్ష లక్షణమగు నపరకోటియందును వాస్తవముగ జడము కానిదియే యగును. ఏల?అనిన నట్లుకానిచో "బహుస్యాం ప్రజాయేయేతి"అని సృజించెడు తలపు వేరొక తీరున సరిపడక పోవుటయును, జెప్పఁదలఁచుట యుపపన్నము కాక పోవుటయునుఁజూపఁబడి యుండుట వలనను, "సదేవ సౌమ్యేద మగ్ర ఆసీత్" సృష్టికిఁ బూర్వమునందు (పూర్వకోటియందు) నీలపీతాదికమగు నీ వేద్యజాతము సద్రూపమయే యున్నది. అను శ్రుతివచనమునుబట్టియుఁ భూతజాతము పూర్వాపరకోటులయందు (సృష్టికిఁ బూర్వమునందును మోక్షావస్థయందును) జడము కాదని స్థిరపరుపఁబడుచున్నది. అనగా జడవర్గము సృష్టికాకముందు సద్రూపమయే (అజడమయే) యున్నది. మోక్షావస్థయందుఁ గూడ నాచిదాత్మతో నభిన్నమై ప్రతియోగి గాక కేవలచిదానందమునందు లీలమయి యుండును. ఇందుకు "యత్ర త్వస్య సర్వ మాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్తత్కేన కం జిఘ్రేత్" అను మొదలగు శ్రుతులు ప్రమాణము. మఱియు "వేద్యం స్వక్రమవిద్ధాం విత్తి మనుప్రవిశదంగవిషయాద్యం। వేదితరి విత్తి ముఖతో లీనం తల్లక్షణం భవతి" అనగా శరీరము శబ్దస్పర్శాదులగు విషయములు లోనుగాఁగల వేద్యవర్గము తనయొక్క క్రమముచే నాక్రమింపఁబడిన సంవిత్తునుఁ బ్రవేశించినదగుచు నాసంవిత్తునుఁబట్టి జ్ఞాతయందు లీనమై యాజ్ఞాతయొక్క లక్షణము గలదియగును. అని పంచాశికయందుఁగూడ నీ యర్థము ప్రతిపాదింపఁబడినది. పూర్వాపరకోటులు రెండిటికిని మధ్యకోటియందు (సంసారావస్థయందు) వేద్యవర్గము జడము.

సరేకాని పూర్వాపర కోటుల యందుఁ జిదానంద ఘన స్వరూప మగునది మధ్యకోటి యందు జడ రూప మెట్లగును? అనిన నాత్మ విలాసము యొక్క శక్తి చేతను వేద్య వర్గము యొక్క పూర్వాపర కోటులను విమర్శింపక పరామర్శింపఁదగని దానినిఁ బరామర్శించుటయే యగును. భగవంతునిచే గీతాశాస్త్రము నందు [illegible]ఁ జెప్పంబడియెను. "అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత। అ[illegible] నిధనాన్యేవ తత్ర కా పరిదేవనా" అనగా సదాశివుఁడు మొదలు పుడమి వఱకు గల భూతజాతము ప్రమాతృ చైతన్యమునకు గోచరముకాని తొల్లిటి పుట్టువు మొదలగు నవస్థకలదియు, పరామర్శింపఁబడిన జరుగుచున్న యవస్థ యందలి పుట్టువు బాల్యము యౌవనము ముసలితనమునుఁగలవియు, విమ

ర్శింపఁబడని తన విమర్శము గలదియు నై యున్నది. ఇట్లు భూత వర్గము మోహాక్రాంతమయి యుండఁగా నో యర్జునుఁడా! దీనినిఁగూర్చి మొరపెట్టనేల? "తరతి శోక మాత్మవిత్" అను శ్రుతిచే పూర్వాపర కోటుల యందలి యాత్మ స్వరూపము నెఱింగిన వాఁడు సంసార దుఃఖమును దాటును. పూర్వాపర కోటులకు రెంటికి నడుమ నుండెడు నవస్థయే యాత్మ స్వరూపమునుఁ బరామర్శించుట యందు విముఖులును, నాత్మస్వరూపమును మాని యితర దేవతల నుపాసించువారు నగు మూఢులకు విమర్శింపఁబడని పూర్వాపర కోటులు గల సంసారము మాయా స్థానము నందు వ్యాపించిన విమర్శ స్వరూపము నందగును. స్వస్వరూపమునకు వేరుకాని పరదేవత యొక్క యుపాసననుఁబట్టి పూర్వాపర కోటులయొక్క పరామర్శ గలుగఁగాఁ దెగిపోయిన యాభాస గల యిదంతాలక్షణమగు (ప్రమాతకు నిది యని తెలియఁబడుటయే లక్షణముగఁగల) మధ్యదశయుఁ బ్రధాన ప్రమాత యందు విశ్రమించిన పరిపూర్ణమగు నహంతయే (సంపూర్ణ కర్తృత్వమే) స్వభావముగఁగలది యగును. కాగా సంసారము పుణ్యపాపములయందు విశ్రమించిన యాకారము గలది యయ్యుఁ గేవలము శుభ స్వరూపము గలదియే యగును. ఇట్లు మూఁడు కోటుల యందును వ్యాపించినది యగుటచే విమర్శమునకుఁ ద్రిపుర యని ప్రసిద్ధి. కనుక అహం పరామర్శయే (ప్రధాన ప్రమాత స్వరూపము నెఱుంగుటయే) భగవంతుఁడగుఁ బరమ శివుని యొక్క ముఖ్యమగు స్వరూపము. సుషుప్తి, మూర్ఛ, సమాధి, మొదలగు నవస్థల యందుఁ గూడస్వ స్వరూపము యొక్క పరామర్శ కలిగియే యున్నది. ఎట్లనిన, సుషుప్తియందు నుచ్ఛ్వాస నిశ్వాస రూపములగు రాక పోకలు పురుషుని యొక్క ప్రయత్నపూర్వకము లగుట వలనను, తెలివి తెలిసికొను వాఁడునుఁ బూర్వముఁగలదగుట వలనను, తెలిసికొనువాఁడు స్వయం ప్రకాశ స్వరూపుఁడగుట వలనను, స్పష్టముగఁ దెలిసికొనఁదగిన నీలపీతాది వస్తువులు లేక పోవుట చేత నవిస్పష్టములగు నీలపీతాది రూపముల యొక్క సంస్కారము మట్టుకు స్ఫురించుటయే స్వరూపముగల జీవుని యొక్క యహంత స్వప్నమునందును, జాగ్రదవస్థయందును, భావింపఁబడుచున్న యింద్రియములకు నాభ్యంతరమగు వృత్తి గలిగియే యున్నది. ఇదియుం బ్రత్యభిజ్ఞయందుఁ జెప్పంబడియె "శూన్యే బుద్ధ్యాద్యభావాత్మన్యహంతా కర్తృతా పదే। అస్ఫుటే రూప సంస్కార మాత్రిణి జ్ఞేయ శూన్యతా। పా౽క్షాణా మాంతరీ వృత్తిః ప్రాణాది ప్రేరికా మతా।" అనగా నిశ్చయాత్మకయగు బుద్ధియుం సంకల్ప వికల్పాత్మక మగు మనస్సును మొదల[illegible]ది లేక పోవుటయే స్వరూపముఁగలదియు నవిస్పష్టమై అహంభావాత్మక [illegible] కర్తృత్వమునకు స్థానమగు శూన్యమునందు నీలపీతాది రూపముల యొక్క సంస్కారము మాత్రముండి జ్ఞేయములగు (ఇంద్రియాదులకు గోచరములగు) వస్తువులు లేక పోవుట యొద్ది కలదో యదియే యింద్రియముల యొక్క ప్రాణము మొదలగు వా

నినిఁ జేరి శేపించెడు వాహ్యాంతరమగు వృత్తి యనబడును. సుఖముగ నేను నిద్ర పోయితిని. అప్పుడు నేనేమియు నెఱుంగను. అని గాఢ నిద్ర నుండి మేల్కాంచినవాని ప్రత్యభిజ్ఞానము (అనుభవించిన దానిని జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట) స్మరణ (జ్ఞాపకము) మూలముగఁ గలదగుటవలనను, స్మరణయు సంస్కారము మూలముగఁగలదగుట వలనను, సంస్కారము పూర్వానుభవము మూలముగఁ గలదగుట వలనను, పూర్వానుభవము అనుభవించు వాని స్వభావ మగుట వలనను, అనుభవించువాఁడు స్వయంప్రకాశ స్వరూపుఁడగుట చేత వాస్తవముగఁ బరమశివునకుఁ బెరవాఁడు కాక పోవుట వలనను, ఇందు ననుపపత్తి లేదు.

సరేకాని, ప్రకాశమును, అప్రకాశమును, స్వస్వరూపము నందు మాత్రముండును గాన వానికి భేదమునుఁ బ్రతిపాదించుటకు గాను నడుమను విమర్శము నియమించునది యగుచున్నదని చెప్పినట్లు విమర్శము అవిమర్శము ననుపట్లు విమర్శావిమర్శములు రెండును స్వాత్మయందే యున్నవి గానఁ జేతనాచేతనములు రెండింటికి విలక్షణత్వము (భేదము) దేనిచేతనైనఁ బ్రతిపాదింపఁబడలేదు. అని యనుటకు వీలు లేదు. చేతనము విమర్శరూపే స్వభావముగఁగలదగుట చేత నవిమర్శ రూపమగుఁ బ్రపంచమునకంటె నధికమైనది. జడమగు నవిమర్శమునకుఁ దన యందు నేనను సంరంభము యొక్క యుల్లాస రూపమగు సంపన్న సంభవింపదు. ఇది యిట్టిది యని యావిమర్శ చేతనే విమర్శింపఁదగి యున్నది. గాన విమర్శమనునది యవిమర్శము నడువున స్వాత్మయందు మాత్రము నిలచి యుండ లేదు. కనుక దానికి పరామర్శయే ప్రధానమగుట ముఖ్యమగు లక్షణము. నేను అను బరామర్శము స్వరూపముగఁగలదియై యన్నిటిని సహించునది యగువిమర్శము పరిచ్ఛిన్నమగు (తెంపుగలదియగు) నవిమర్శ లక్షణముగఁగల ఇదంతా రూపము (వేద్యమగు నీలపీతాది రూపము) ప్రతియోగియై యుండగా నపరిచ్ఛిన్నమగు (తెంపులేనిదియగు) విమర్శ లక్షణముగఁగల నిజరూపముయొక్క స్థితిని విడువదు. ఇది యని గోచరమగుచున్న సమస్త వస్తు జాతము స్వాత్మరూపమగు స్వతంత్రత యందు భానమగుచున్నది. ఎట్లనగా విమర్శము చేతనమునకుఁ బెరయదియై జడమగు జగత్తునుగూడఁ జేతనముగఁజేయుచున్నది. చిద్రూపమగుఁదనను జడముగఁ జేయుచున్నది. చేతనరూపమగు జగత్తును, జగద్రూపమగుఁ దనను, ఒకరూపుగఁజేయును. జడము చేతనము అను రెండింటినిఁ దనలోపుచేసుకొనును. అను నీ కారణము వలన నిట్టి స్వభావము గలది విమర్శము గాన నిది యవిమర్శములో నెన్నడును సమానకోటి కాదు. ఇది శివుని చేతనే చెప్పఁబడినది. "పరికర్తుం నిజం తత్త్వం స్వాత్మీకర్తుం తతో ద్వయం। ఏకీకర్తుం న కిం కర్తుం విమర్శో జగతి క్షమః। తస్య స్వతంత్ర భావోఽయం కిం కిం యన్న విచిత్రయేత్" అనగా విమర్శము చేతనమును అచేతనముగను, అచేతనమునుఁ జేతనముగను, చేతనాచేతనముల రెండింటిని నొకరూపుగను, ఈ రెం

టిని తనస్వాధీనముగను, జేయును. మఱియు నిది లోకమునందు దేని దేనినిఁ జేయుటకుఁ దగి యుండ లేదు? ఈ విమర్శ యొక్క స్వాతంత్ర్య శక్తి దేని దేనినిఁ జయింపక యున్నది? శబ్దము మొదలగు గుణములకును, ఉత్క్షేపణము అకుంచనము (మీదికిఁ జిమ్ముట ముడుచుట) మొదలగు పనులకును, సామాన్యము విశేషము మొదలగు వానికిని అవకాశము నిచ్చునదియు, వ్యాపకత్వము మొదలగు ధర్మములకు నాధారభూతములును నగుట వలన నాకసము మొదలగు నవి ద్రవ్యములని చెప్పఁబడుచున్నట్లు పరమేశ్వరుని సంబంధమగు చైతన్యాత్మకమైన ఈ విమర్శముఁగూడ ధర్మమే యయ్యు, స్థావర జంగమాత్మకమగు సమస్త ప్రపంచమునకును సత్తను (వస్తుత్వమును) నొసగునదియు, మఱియుఁ గ్రియ నిచ్చునదియు, నగుట వలనఁ బ్రధానమగు ద్రవ్యమని చెప్పఁబడుచున్నది. ఆకాశము లోనుగాఁగల ముఖ్యములైన ద్రవ్యములకుఁగూడ నాశ్రయ భూత మగుట చేత విమర్శము ప్రధాన ద్రవ్య మనఁబడుచున్నది. గాన కాలత్రయము నందును బాధింపఁబడమియు, సకలమును వ్యాపించి యుండుటయు, మొదలగుఁ బెక్కు ధర్మములు నిలచుటకు నాధార భూతమును ప్రధాన బ్రహ్మ స్వరూపము నగు సంవిత్తు యొక్క కర్తనుఁదెలుపు కృదంత రూపమగు చేతన శబ్దము వలనఁబుట్టిన "చేతనస్యేదం" అని చేతన సంబంధమునుఁజెప్పెడు భావ ప్రత్యయము చేత భావము ధర్మమయ్యు, ధర్మము గలదాని రూపమున నపరిమిత ధర్మముల సమూహము నడుమను, నేను అను పరామర్శయే లక్షణముగఁగల విమర్శయే ముఖ్యమైనది గాన శివునిచేత ముఖ్యముగ "చైతన్య మాత్మా" అని శివసూత్రములు మొదలగు వాని యందు నిర్దేశింపఁబడినది.

భావప్రత్యయమునకుఁ బ్రాధాన్య మెట్లనినం జెప్పెదము వినుము. ధర్మవాచక మయ్యు చైతన్య శబ్దము చేత ధర్మి రూపమై ద్రవ్య భూతమగుఁ జేతనమే తోపట్టుచున్నది. ఎట్లనిన, చేతనము యొక్క (చేతన సంబంధమైన) చైతన్యము అని చెప్పఁదగి యుండగాఁ జైతన్యము చేతన మని చెప్పుట ద్రష్ట దృశి మాత్రము (దృగ్రూపము) అనునట్లే యగును. అందుఁ జైతన్య చేతనములు రెండును ధర్మ ధర్మి భావరూపమగు సంబంధమునకు నాశ్రయ భూతములగుట చేత నాయా సంబంధము ముఖ్యముగఁ దదాశ్రయ రూపముయి తోపట్టుచుండుట వలన ద్రవ్యమును దానిని సంబంధించిన దానిఁగూడఁ బ్రాతిపదిక రూపమగుఁ బ్రకృతి భావము చేతఁ గర్తృ వాచకమై కృదంతరూపమగు జేతనశబ్దము చెప్పుచున్నది. ప్రాతిపదికముపైవచ్చి దాని ధర్మమునుఁదెలుపు ష్యఞ్ ప్రత్యయము వలనఁ జైతన్యమును రూపము సిద్ధించినది. చైతన్యము చేతనము అని పర్యాయ పదములుగఁ జెప్పుట చేత ష్యఞ్ ప్రత్యయము గూడ భావ వాచకమగు సంబంధియైన చేతనమునే తోపింపుచున్నది. గావున నా ష్యఞ్ ప్రత్యయము సమస్తమునకు నాధార భూతమగుట చేత ముఖ్యమగు ద్రవ్య భూతమును ధర్మి యొక్క యంశమును నగు జే

త్వము నే దెలుపుచున్నది. అనగాఁ జేతనము నందుఁగల పెక్కులగు నిత్యత్వము పూర్ణత్వము మొదలగు ధర్మములలోఁ జైతన్య రూపమగు ధర్మమే ప్రధానమని తోఁపఁజేయుటకుఁ బర్యాయముగఁ జైతన్య పదము ప్రయోగింపఁబడినది. చైతన్య శబ్దముచేఁ గూడఁ జైతన్యము ప్రధానముగఁగల చేతనమే చెప్పఁ బడుచున్నదని ఫలితార్థము. ఇట్లు చెప్పుట చేత స్వరూపము నందుఁ బ్రవేశించిన ధర్మము ధర్మి యొక్క స్వరూపమునందుఁ బ్రవేశించిన ధర్మి ధర్మము అని యొండొంటి యొక్క సామరస్యము వలన నొక పదార్థమే యగుట ప్రకటింపఁబడినది. గాన ధర్మమునకు మిథ్యాత్వము లేదు. ధర్మికి మట్టుకు నసత్యత్వమునుఁ జెప్పెడు వివర్తవాది నిరసింపఁబడెను.

సరే పైని జెప్పఁబడినయట్లు చైతన్యచేతనములకు భేదములేకపోయినను నిత్యత్వము పూర్ణత్వము లోనుగాగల ధర్మములకు భేదము నొప్పుకొనుట వలన నీ ధర్మములవలన భేదమెట్లు? అని శంకింపవలదు. ఒక్క చిత్రపటమునందే యేనుగుయొక్కయు నెద్దుయొక్కయుఁ బ్రతిభాసమున్నట్లు ప్రధానద్రవ్యరూపమగు చైతన్యము లక్షణముగఁగల విమర్శమే నిత్యత్వము వ్యాపకత్వము మొదలగు ధర్మములయాకారముతో స్ఫురించుచున్నది గాని వేఱొండుకాదు. కనుక పరమేశ్వర సంబంధమగు స్వతంత్రతాశక్తి చేతఁ గల్పింపఁబడినదియే గాని భేదము వాస్తవముకాదు. కనుక చైతన్యము కలుపుట ఎడబాపుట చేరఁగూర్చుట విశ్రమించుట స్వరూపముగగలదియై జడమువలెను స్వస్వరూపమునందు మాత్రము విశ్రమించియున్నదికాదు. ప్రపంచము స్వరూపముగఁగల ప్రకాశము సారముగఁగలుగుట వేఱొకదాని యపేక్ష లేకపోవుట లక్షణముగగల స్వాతంత్ర్యము. అభావము (భావముకాకపోట) స్వరూపముగగలదియు సంయోజనము (కలుపుట) మొదలగువానియెడ స్వాతంత్ర్యము లేనిదియు నగు జడముకంటె విలక్షణత్వమును (వేఱగుటను) గలిగించునదియను నీకారణమువలన నాచైతన్యమే తక్కినధర్మములకంటె ముఖ్యమైనదని యెంచి యాత్మ చైతన్యమని చెప్పఁబడినది. ఆత్మచేతనమనుటకుఁ దగియున్నను పైనిజెప్పిన కారణమువలననే యట్లు చెప్పుటలేదు.

ఇట్టి ప్రత్యవమర్శరూపమగు నాత్మ చితియే పరావాక్కు అని చెప్పఁబడుచున్నది. ఎట్లనిన ప్రత్యవమర్శమనునది, ఇదంభావముచే (ఇదియని గోచరమగుటచే) స్ఫురింపఁబడని సూక్ష్మము మొదలగు వాక్కులకు భిన్నముగ నేను అని లోపల నభిలషించుట రూపమగు శబ్దనము (చప్పుడుచేయుట) స్వభావముగగలది. అశబ్దనమనునది పురుషునియొక్క కల్పనారూపమగు సంకేతము జాతియు గుణము క్రియయు యదృచ్ఛయు స్వరూపముగగలదియై "గౌః శుక్లః చరతి డిత్థః" తెల్లని గోవు తిరుగుచున్నది డిత్థుఁడు అను మొదలగు రూపముగలది. ఆశబ్దనము కల్పితము కాదు గాన దేనియపేక్షయు లేనిది చేతనముయొక్క స్వభావముగుటచేత జ్ఞాపకములగు కారకములయొక్క వ్యాపారమును దాటి(మీరి)

యుండునదిగాన నేకమైనదియే. దేశము కాలము వ్యాపారము మొదలగువా
నిచే నియంత్రితము (లోబర్చుకొనఁబడినది) కాదుగానఁ దెంపులేని చమత్కార
మురూపముగలది. స్వానుభవరూపము. జ్ఞానము స్మృతి అపోహనము మొదల
గువానికి నాశ్రయభూతమైనది. గాన నహంతయందు (యహంభావమునందు)
విశ్రమించి యున్నది. వ్యక్తముగాని (ఉత్పత్తికిపూర్వమునందు నస్పష్టమైన)
ఇదంతకు (ఇదియని తెలియఁబడుదానికి) నాధారమైనది. ఆయిదంతను దోపట్ట
జేయునది గాన గలదు లేదు అని వేరిలుతో నిదేశించుటతో సమానమైనది.
గావునవే వినంబడునదిగాని తోపట్టునదిగాని కాక కుండలినియను నాడియొక్క
ధ్వనిరూపమయినది. "అకారః శ్రీకంఠః ఆకారోఽనంత" అను మొదలగుశ్రీ
కంఠన్యాసముయొక్క పరిపాటిచేతఁ బరమేశ్వరుని శక్తిచే నియతముగ సంకేత
ము చేయఁబడిన యాబదియక్షరములయొక్క కార్యములైన పదములు వాక్యము
లు మొదలగు శబ్దరూపములయొక్క విస్తృతిచేఁ జెప్పఁదగిన చెట్టులోనగు
వానికి జీవితమైనదియు, నేను చైత్రుఁడను అను మొదలుగ విచ్ఛిన్నమగు
(ఖండితమగు) ప్రత్యవమర్శగల పెక్కండ్రకు విశ్రమించుటకు స్థానమయినది
యు నగు స్వరూపముగలది చితియే (చైతన్యమే) పూరణాత్మకమగు ధాతువు
యొక్క యర్థము ననుసరించుటవలనఁ పరా అనియు, ప్రపంచమునుఁ దనయొక్క
తాదాత్మ్యముచేత (నేను అను ప్రత్యవమర్శచేత "వక్తీతివాక్" వచించునదిగా
న వాక్కనియుఁ జెప్పఁబడుచున్నది. ఇందుకు "వాచీమా భువనాన్యర్పితాని"
అనియు "అకారో వైసర్వావాక్" అనియు శ్రుతిప్రమాణము. కావుననే ప్ర
త్యవమర్శస్వరూపమును, పరిపూర్ణమగుటచేఁ బరమును, వాగ్రూపమును నగుట
వలన స్వరసోదితయనఁబడుచున్నది. అనగా స్వరసముచేత (తనయందు విశ్ర
మించెడు చిద్రూపమగుటచేత) ఉదితా (నేను అని స్ఫురింపుచు నెన్నడును న
స్తమింపనిది) కాలత్రయమునందును నవస్థాత్రయమునందును ననువర్తించునది య
ని భావము। ఇట్టి విమర్శస్వరూపమగు చైతన్యమే పరమేశ్వరునకు స్వభావభూ
తములును పెక్కులునగు నిత్యత్వము వ్యాపకత్వము మొదలగు మఱియుంగొన్ని
ధర్మములకు నాధారభూతమగుటవలనఁ ప్రధానమగు నీశితృత్వము (సర్వనియం
తృత్వము) లక్షణముగగల యైశ్వర్యము, మరియు నాచైతన్యమే కర్తృత్వలక్షణ
మగు స్వాతంత్ర్యాత్మకమును, ఆనందస్వరూపమును, వేరొకదాని యపేక్షలేని
స్వభావము గలదియు, నైయున్నది. ఇందుకు "ఆనందో బ్రహ్మేతి వ్యజా
నాత్ ——ఆనందం బ్రహ్మణోవిద్వాన్, ఏతస్యైవానందస్యాన్యాని భూతాని
మాత్రాముపజీవంతి, సఏకో బ్రహ్మణఆనందః" అను మొదలగు పెక్కు శ్రుతు
లు ప్రమాణము. ఈచైతన్యమునకే పరము, అపరము మొదలగు మూడు భేదము లు
గలవు। ఎట్లనిన, పైనిఁజెప్పిన యట్లు ముఖ్యము స్వతంత్రము స్వప్రకాశమున
గుటయే స్వరూపముగగలచైతన్యముఐశ్వర్యము మొదలగువానివిమర్శముయొక్క

సామానాధికరణ్యములక్షణముగగల సచ్చిదానందరూపము పరము. సర్వజ్ఞత్వము సర్వకర్తృత్వము లక్షణముగగల సదాశివుండను స్థానమునందు నహంతకు నిదంతకును సామానాధికరణ్యము స్వరూపముగల పశ్యంతియను నవస్థయందు జ్ఞానమును క్రియయును మాయయును లక్షణముగలది పరాపరము. ఇందు దీనిని నేనెఱుంగుచున్నాను. అను మాయయొక్క స్వాతంత్ర్యమువలనఁ గలిగిన యిదంపరామర్శము దయించిన సమయమునందే యాత్మయగుటచే నహంభావమునందే విశ్రమించుటవలన నహంతప్రధానమగుటచేత పరమును, ఇదంతయొక్క ఆధిక్యమువలన నవరమునగుటంజేసి పరాపరమనఁబడుచున్నది; ఇదియనువట్ల అహంభావము సత్త్వము రజస్సుఅనుగుణములుగలుగుటవలన ప్రధానము గాకపోగా నపరమగును। అనగా నేను అని అఖండమగు చైతన్యము స్వరూపముగగలుగుటచే స్వతంత్రతయు స్వప్రకాశత్వమును లక్షణముగగల జ్ఞాతయొక్క కర్తృత్వమే అభేదము లక్షణముగగల శుద్ధమగుపరము, నేను ఇది అని ఖండముగను సర్వజ్ఞత్వము సర్వకర్తృత్వము లక్షణముగగల విశ్వావభాసనమే (సర్వప్రపంచమును భాసిలఁజేయుటయే) పరాపరము భేదముఅభేదము గలసి మిశ్రము; ఇది యని ఖండముగ కించిజ్జ్ఞత్వము (కొంచము తెలియుట) కించిత్కర్తృత్వము (కొంచెపుపని జేయుట) లక్షణముగగలిగి పరిమితముగు దానిని మట్టుకు భాసిలఁజేయునదియగుట యపరము. ఇది మాయికము, భిన్నమైనదియు, చావుపుట్టువులచే భాధింపఁబడునదియునని భావము. ఇదియుం జెప్పంపడియె "అక్రమితామేక్రమికం జ్ఞాతృద్వ్యం సక్రమాక్రమాచితిః। శుద్ధ్వాజ్ఞాతాజ్ఞానం శక్తిరివత్తృతీయవజ్జ్ఞేయం। పీతాదిషు నహినీలం తేష్వత్రచభాతి చాక్షుషం జ్ఞానం। నశ్రోత్రాదిషు తదపి జ్ఞాతా తేష్వత్ర చానుగమః" అనగా నేనని యించుకయుఁ జైతన్యమునందు నున్ముఖముగాక శుద్ధచేతనస్వరూపమై తుర్యాతీతమనఁబడుచుఁ దనకుఁ దా వెలుగొందెడు శక్తి చితియు, నేను ఇదియని చైతన్యముయొక్క సామానాధికరణ్యమునకు జ్ఞాత యను లక్షణముగల చేతనమనఁబడు తుర్యమునకు నిహామికమైన జ్ఞానశక్తి విద్యయు, ఇదియను వైయధికరణ్యము లక్షణముగఁగల కర్తృరూపమగు జ్ఞాతృపురుషస్థానమును నధిరూఢమై చైతన్యసంకోచినియైన కర్తృతాశక్తి బుద్ధియు నగును; ఈకర్తృతాశక్తి జ్ఞానము స్మృతి అపోహనము స్వరూపముగగలదియై జాగ్రత్తు స్వప్నము సుషుప్తి అను నవస్థలను నియమించునదియగును; సరేకాని విమర్శము వాగ్రూపమగుటచేత శబ్దము చేఁ గ్రమ్మబడియుండుటవలన వికల్పరూపమే యగుచున్నది. గాన నేవికల్పమును లేని పరమశివుని స్వరూపమగుటకు నెట్లు తగియున్నది? ఆవిమర్శము సంసారావస్థయందేకదా యుండును. అనిన నిట్లుకాదు. విమర్శనము శ్రోత్రేంద్రియముచే గ్రహింపఁదగి విషయరూపమగు శబ్దముకంటె విలక్షణమైనదని చెప్పఁబడినది. అట్లైని నీవిమర్శముయొ

క్క స్వరూపమెట్టిది? అనినం జెప్పెదము వినుము. విమర్శమనునది లోపలను ప్రమాతయను ప్రదేశమునందుఁ దోచబడు దెలసికొనుటయను లక్షణముగల నేననునభినివేశము స్వభావముగలదియై, బహిర్ముఖముగాని యత్యంతోపాదేయమగు పరమానందము స్వరూపము గలదిగాన నిది వికల్పముకాదు. పరేకాని "అర్థం వక్తీతి (అర్థమును వచించునదియను) వ్యుత్పత్తిచేత వాక్కనయెడల నట్టి వాగ్రూపమగు విమర్శము వికల్పమెట్లుకాదు? అనినం చెప్పెదము. ముఖ్యప్రమాతయొక్క జీవనమునకుఁ గారణభూతమై తేఁబడిన నేనను పరామర్శము తనయందు రెండువిధములగు నింద్రియములకు గోచరమగుటచేతఁ దనవిగాజేసికొనఁబడిన అకారము మొదలు క్షకారము దనుక గల యక్షరములచేఁ జెప్పఁబడు పాడ్యమి మొదలు పదునేను తిథులును, ఆయక్షరములలోనున్న చంద్రుఁడు సూర్యుడు పుడమి మొదలు శివుని దనుక గల కాలము ఆకారము దేశము లక్షణముగ గల యర్థమును వచించునదిగాన వాక్కు అను వ్యుత్పత్తిచేత వికల్పమగుటలేదు వికల్పముయొక్క లక్షణమిందు సంభవింపలేదు. వికల్పమనగాఁ బలువిధమగు గల్పన యగును. ఇంతియకాక పెక్కువిధములుగ నిర్ణయమునకు గోచరముగఁ జేయఁబడిన యర్థముయొక్క వేరొకరూపమగుఁ గల్పము (ఛేదించుట) వికల్పము పెక్కువిధములగుటలో నగ్గియు నగ్గికాకపోవుటయునను రెండింటిని భావములోఁ జేర్చుచున్నది. ఎచ్చోట నినిన అగ్గిమొదలగుదానియందు, దూరమగుట స్పష్టపడకపోవుట పరోక్షమగుట లక్షణముగఁగల దేశకాలరూపమగు నుపాధినిబట్టి ఇది గురువిందగింజయని మనస్సుచే జేయఁబడినదియారోపణము. పిమ్మట నది స్ఫుటముగఁ బ్రత్యక్షముకాగా నిది గురువిందగింజకాదు నిప్పెయిదియని బుద్ధిచేఁజేయఁబడిన నిశ్చయాత్మకమగు బ్రతీతి గలుగును. ప్రమాతకు గోచరములగు నీరెండింటియందు రెండుభావములను నాత్మయందుంచును. ఈకారణముచేత నిశ్చయాత్మకమగు వికల్పమునందు నానిప్పుయొక్క రూపము నిర్ణయించుటకుఁ దగియున్నది. తరువాత గురువిందగింజరూపమగు గొరవడిన భావము (వస్తువు) ఏర్పాటుచేత నిషేధింపఁదగినది యగును. ఇట్టి రెండు భావములను పైకొనునది యగుట నిర్ణయించునది యగుట కాకపోవుటవలన విమర్శము వాగ్రూపమయ్యు వికల్పరూపముకాదు. శబ్దమయము నర్థమయమునగుఁ బ్రపంచము విమర్శస్వరూపమై దోపట్టుచున్నది. తొలుత ప్రతియోగివస్తువును నిషేధించి (కాదని) నిశ్చయించుట వికల్పమనఁబడునను లక్షణము తనయందుఁ బట్టలేదు. గాన విమర్శము వికల్పమనుటకు వలనుపడదు. ఇట్లైనచో నేనను నీపరామర్శము ఇది ఘటాదిరూపముకాదు అనునప్పుడు తలపున నారోపణను నిరసించుటకు విషయమగు నిషేధము రూపముగ గలదగుటంజేసి అహంప్రత్యవమర్శమునకు (నేనను పరామర్శకు) వికల్పరూపమగుట నివారింపఁబడలేదు. అనినం

జెప్పెద వాలకింపుము. అహం ప్రత్యవమర్శయు, శుద్ధము మాయికము అని రెండు విధములుగనున్నది. అందు శుద్ధము అనుభవరూపము. అనుసంధానరూపము. అని రెండువిధములుగలది. అందు పరిశుద్ధత్వము ధర్మముగగలదానియందు నేను బ్రహ్మమునైతినని యకర్తృకత్వముచేనగు నొండొకపరామర్శము అనుభవస్వరూపము. సదాశివ స్వరూపమగు తన యాత్మయను నిర్మలమగు నద్దమునందు నేను ఇది యానందింపుచున్నాను, తలఁచుచున్నాను, తెలియుచున్నాను, చేయుచున్నాను, అని యహంభావేదంభావముల సామానాధికరణ్యముచేతనగు నొక పరామర్శము అనుసంధానరూపమైనది. ఈరెండువిధములగు పరామర్శమునందును జడాత్మకమగు ఘటాదికము స్వాత్మతాదాత్మ్యమున దోపట్టుచుండుటవలన నిషేధింపదగిన యేప్రతియోగియు నుండదు. అపరిశుద్ధమగు (మాయామయమగు) నహంప్రత్యవమర్శముగూడ ననుభవరూపము ననుసంధానరూపము అని రెండువిధములు. అందు నేను స్థలముగనుంటినను విమర్శము అనుభవరూపము. ఇట్లు బలిసి వలముగనున్న పిన్నవైనువాఁడనగు నేను ముసలివాఁడనుగాగలను అను నీవిమర్శము అనుసంధానరూపము। ఇట్లు రెండువిధములగు నపరిశుద్ధమైన పరామర్శము వేద్యస్వరూపమగు దేహాదికమునందు గ్రహింపఁబడుచున్నదగుచు వేరొకదానివలన దేహాదికమునకు ఘటాదికమునకు తలపునందలి యారోపణనను నిరసించుట లక్షణముగల నిషేధరూపముగుటవలన వికల్పమేయగును; ఎట్లనగా వీఁడుచైత్రుఁడు మైత్రుఁడుగాఁడు ఘటాదికము అని యుదాహరణము.

సరేకాని ఆపరిశుద్ధమగు నహంప్రత్యయమునందు (నేనను ప్రతీతియందు) అనుసంధానరూపమున నభేదము స్ఫురించుటవలన వికల్పమెట్లగునని యనవలదు. మునుపటి యనుభవమువలనఁ గలిగిన సంస్కారముయొక్క ప్రబోధచేఁ బొడమిన స్మరణవలన ప్రాణులకుఁ గాలముచేనగు బలాబలములనుబట్టి, యే నేను ప్రబలుఁడనైతినో, యా నేను నడుమను బలహీనుఁడనైతినని యనుసంధి। తొల్లి బుద్ధియందుఁ గొంచెపుఁబ్రబోధముగల యానేనే యిప్పుడు పరిపూర్ణమగు ప్రబోధగలవాడనైతిని । ఏనేను మునుపు సుఖవంతుఁడనైతినో ఆనేను ఇపుడు దుఃఖముగలవాఁడ నైతినని తెలివి సుఖము మొదలగువాని హెచ్చుతగ్గుల యనుసంధి। అభావమునందు ఏనేను మిక్కుటమగు నిద్రగలవాఁడ నైతినో ఆనేనే. యిప్పుడు కొంచెపునిద్రగలవాఁడనైతినని వికలత్వావికలత్వములనుఁబట్టి యనుసంధి। ఇట్టి యనుసంధియొక్క వికల్పమే నిషేధింపఁదగియున్నది. ఇట్లు శరీరమునందు మాత్రమే కాదు బాహ్యవస్తువునందుఁగూడ నాకడపయేయుదిగాని వేరు కాదు. అనియెడు ననుసంధిగూడ వ్యపోహనము చేయఁదగినది(నిషేధింపదగినది) గాన వికల్పమేయగును। ఇట్లుకాగా "జ్ఞానం బంధః జ్ఞానం బద్ధః" అనుశివసూత్రమునందుఁ జెప్పఁబడిన పరమేశ్వరుని స్వతంత్రయనఁబడు భేదమును నభేదము

ను గూర్చుటకు సమర్థతగల మాయాశక్తివశమువలన నామరూపములయొక్క యనుల యంశముచేఁ గల్పింపఁబడిన శరీరము ఇంద్రియములు మొదలగు నుపాధులయందు సంకోచింపఁబడిన జ్ఞానముయొక్క యంశముచేఁ గల్పితుఁడగు ప్రమాతయొక్క యావికల్పనమూహములవలనఁ గలిగిన మహామోహమునుఁ దొలగింపుచుఁ బ్రధానమగు ప్రకాశమునకును, విమర్శమునకును, సమరసభావరూపమగు పరశివబ్రహ్మత్వముయొక్క ప్రత్యభిజ్ఞాన లక్షణమగు మోక్షము గలుగుటకొరకు నుపనిషత్తులెల్లఁ బ్రారంభింపఁబడినవి.

“అథాతో బ్రహ్మజిజ్ఞాసా” అని ఆత్మావాఽరే ద్రష్టవ్యః, తరతి శోకమాత్మవిత్, ఇతి ప్రాచీనయోగ్యోపాస్వ, తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మ, బ్రహ్మవిద్బ్రహ్మైవభవతి, ఆత్మలాభాన్న పరం విద్యతే, అను మొదలగునవి విషయవాక్యములు (విషయమగు బ్రహ్మమును బ్రతిపాదించు వాక్యములు) ఇందు శాస్త్రముఆరంభింపఁదగియున్నదా? లేదా?యనిసంశయము। అందునిమిత్తము బ్రహ్మముప్రసిద్ధమా? అప్రసిద్ధమా? అని వేరొక విచారణ। ప్రసిద్ధమైనచో జిజ్ఞాస(బ్రహ్మమునుఁ దెలిసికొనుతలపు) అనవసరము। అప్రసిద్ధమేయైనచో నెరికిని దెలియరానిదానిని దెలిసికొనుటయనునది సంభవింపనేసంభవింపదు। గాన శాస్త్రమారంభింపఁబనిలేదని పూర్వపక్షము. ఇక సిద్ధాంతమన్ననో బ్రహ్మము నేనను విమర్శముచేత నుపబృంహితమగుటంజేసి సమస్తలోకములకును సుప్రసిద్ధమయే యున్నది. సుప్రసిద్ధముగానిచోఁ బ్రపంచమంతయుఁ గాఢాంధకారబంధురమే యగును. అనగా నేనను ప్రకాశముయొక్క యిది పుడమి యిది యాకసము అను మొదలగు వస్తువిమర్శనము లేనిచోఁ బ్రపంచవ్యవహారమేమియు జరుగనేరదు సరేకదా తనయునికికే భంగము సంభవించును. “అసన్నేవసభవతి- అసద్బ్రహ్మేతి వేదచేత్, అస్తి బ్రహ్మేతి చేద్వేద సంతమేనం తతోవిదురితి; అహంబ్రహ్మాస్మి” అనగా బ్రహ్మము లేదనుకొనువాఁడు తాను లేనివాఁడేయగును, బ్రహ్మముకలదనువాఁడు. దానున్నవాఁడగును, నేను బ్రహ్మము నైతిని, అను మొదలగు శ్రుతులును, “అతోఽస్మిలోకే వేదేచ ప్రథితః పురుషోత్తమః” వేదమునందును లోకమునందును నేను బురుషోత్తముఁడనని ప్రసిద్ధికెక్కియుంటిని. అను భగవద్వచనమును బ్రహ్మము సుప్రసిద్ధమనుటకుఁ బ్రమాణము.

ఇట్లు సుప్రసిద్ధమయ్యు “నేను సంకుచితుఁడనైతిని, కృశించినవాఁడను, బ్రతికితిని, ఏమియు లేనివాఁడనైతినని మాయచేత ముసిఁగిన మనస్సుగలిగి వెలుపలను మాత్రము జూచువారిచే నొప్పుకొనఁబడలేదు. అట్టి యొప్పుకొనమిని నిరసింపుచు సర్వోత్కృష్టను బరామర్శించుట లక్షణముగగల బ్రహ్మమునకుఁ దనకు నేకత్వజ్ఞానము గలుగుటకొఱకు నీ వేదాంతశాస్త్రము మొదలుపెట్టఁబడినదని సిద్ధాంతము. ఇట్టివిమర్శనముచే నాత్మప్రకాశత్వముయొక్క శక్తి, యావి

ర్భవించుటవలన జీవన్ముక్తి యగును. మేనుపోయిన వెనుక స్వాతంత్ర్యశక్తి వికసించుటవలన సాక్షాన్ముక్తి యగును.

కాగా "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను బ్రహ్మమీమాంసాసూత్రమునకు నర్థమెట్లనిన అథ= మోక్షేచ్ఛగల యధికారికి నత్యుత్కటమగు నిచ్ఛాశక్తి పొడమినపిదప, అతః= "అథాతో ధర్మజిజ్ఞాసా- అథ యోగానుశాసనం" అను మొదలగు నితరశాస్త్రములచేఁ బ్రతిపాదింపఁబడిన స్వస్వరూపమునకు వేఱగు దేవతల నారాధించుట స్వరూపముగఁగల జన్మములు యోగము మొదలగు కర్మలుగలవారును, "నకర్మణాన ప్రజయాధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః" కర్మలచేతను సంతతిచేతను ధనముచేతను గాక కేవలసర్వసంగపరిత్యాగముచేతఁ గొందరు మోక్షమును బొందిరి. అను మొదలగు శ్రుతులయందుఁ జెప్పఁబడినరీతినిబరమేశ్వరుని సర్వస్వతంత్రత్వమనఁబడునట్టియు, పశుజనులమనస్సులు మాటుపడుటకు హేతుభూతమయినట్టియు, మాయాశక్తియొక్క కార్యసమూహమునందు బ్రవేశించియున్న వారునగు జనులయొక్క మోహమును దొలగించుటకు సామర్థ్యముగలుగుటవలనను, సర్వసామాన్యమగు స్వస్వరూపముయొక్క స్వకీయ ధర్మములగు స్వాతంత్ర్యమును స్వయంప్రకాశమును లక్షణముగగల విమర్శశక్తికే యట్టిసమర్థతను గలుగజేయుటయందు వేర్పుగలుగుటవలనను, బ్రహ్మజిజ్ఞాసా= అంతటను వ్యాపించుటయను లక్షణముగగల విమర్శశక్తిగలిగిన ధర్మియగు ప్రకాశమును దెలసికొను తలపు, ముముక్షువునకు మోహమును దూలజేయుచు భగవంతుఁడగు బాదరాయణ మహర్షిచే నుపదేశింపఁబడుచున్నది. ఈచెప్పుటచేత సద్గురుపారంపర్యముయొక్క క్రమము సూచింపఁబడినది,

ఇందుఁ గొందరు అథయను పదమునకు నిత్యానిత్య వస్తువివేకముగలిగిన తరువాత యని యర్థమునుఁ జెప్పిరి. అది సరిపడి యుండలేదు. ఏల? యనిన బ్రహ్మము నిత్యము, దానికిఁ వెలియగునదియెల్ల నజ్ఞానముచేఁ గల్పితమగుటవలన నిత్యముకాదు. అను వివేచన గలుగఁగా, బ్రహ్మజ్ఞానము స్పష్టముగఁ గలుగుటవలన దీనికి ముందు గాదగిన జిజ్ఞాస నిష్ప్రయోజనము. బ్రహ్మము సామాన్యముగఁ దెలియఁబడి విశేషాకారముగఁ దెలియఁబడనియప్పుడు జిజ్ఞాస గలుగవచ్చునని యనవలదు. సామాన్యమనునది విశేషముయొక్కయు, సామాన్యముయొక్కయు, నపేక్షతోఁ గూడియుండుటవలన నశేషవిశేషశూన్యమగు బ్రహ్మమునందు నీసామాన్యవిశేషములు రెండును సంభవింపవు. కల్పితమగు విశేషముగలదని యొప్పుకొనుటవలనఁ దప్పులేదనవలదు. బ్రహ్మము కల్పితమగు విశేషముగలదేని నవిద్యామయ మగుటంజేసి యుపాదేయము (గ్రహింపఁదగినది) కాకపోవుటచేత జిజ్ఞాస చేయఁదగినది కాకపోవలసివచ్చును.

సరే. కాని ఆత్మ అణుపరిమాణముగాని మధ్యమపరిమాణముగాని మహత్వ

రిమాణముగాని కాదనుటవలనను, అంతః కరణమునందుఁ బ్రతిఫలించినదానినిఁ దదవచ్ఛిన్నమైనదానిని (అంతః కరణమునందు వ్యాపించినదానిని) నిరాకరించుటవలనను, మఱియెట్టి చేతనము బ్రహ్మజిజ్ఞాసకు నధికారియగుననినం జెప్పెదము వినుము. స్వాతంత్ర్యమును స్వయంప్రకాశత్వమును స్వభావముగగల ప్రధానప్రమాతయగు మహేశ్వరుని యిచ్ఛాశక్తియొక్క క్రియాంశముచేతఁ గల్పింపఁబడికలాకాష్ఠాదులచే సంకోచింపఁబడిన చిద్రూపముగలిగి యామహేశ్వరుని జ్ఞానాంశము విజృంభించుట స్వరూపముగలవాఁడధికారియగునని చెప్పఁబడియెను.

మఱియు "అర్థం క్రియాభవతి దక్షిణమన్యదర్థం జ్ఞానం సమత్వముభయోరపి మధ్యమిచ్ఛా। ఇచ్ఛైవ మూలమఖిలాంతర బాహ్యగత్యాజ్ఞానం క్రియా చ ఖలుమూల మిహాంకురస్య" అనగాఁ బరమేశ్వరునియొక్క దక్షిణభాగము క్రియాశక్తియు వామభాగము జ్ఞానశక్తియు ఈరెంటియొక్క సామరస్యము మధ్యభాగము ఇచ్ఛాశక్తియును. అందు సమస్తముయొక్క లోను వెలుపలను నుండుటచే నిచ్ఛాశక్తియే మూలము. జ్ఞానమును గ్రియయు నీప్రపంచరూపమగు మొలకకు మూలము. అని మాతృకాచక్ర వివేకమునం దుండుటచేతఁ బరమేశ్వరుని సంబంధములయిన యిచ్ఛాశక్తి జ్ఞానక్రియలయొక్క సామరస్యము స్వరూపముగలుగుట ప్రసిద్ధము. శక్తికిని శక్తిగలవానికిని మాయాస్థానమునందు భేదము నభేదము చెప్పఁబడుటవలన వానికి విరోధములేదు. కావుననే సూత్రకారునిచేత ముందిట్లు చెప్పఁబడుచున్నది. "అణుశ్చాంశో నానావ్యపదేశాత్" "అన ప్రాణనే" అను ధాతువునుబట్టి "అనితి శ్వసితినందతీత్యణుః" అను వ్యుత్పత్తిచే నణువనగా నాత్మయగు. ఇది ప్రాణము మొదలగు పుర్యష్టకము స్వభావముగగలదియు, జాగ్రత్తు స్వప్నము సుషుప్తి తుర్యము. అను నవస్థలకు నాశ్రయమైనదియు నైయున్నది. అని యిట్లు భేదముగఁ జెప్పుటవలనఁ బరమప్రమాతయగు బరమేశ్వరుని స్వాతంత్ర్యరూపమగు నంశచేఁ గల్పింపబడినది. యని సూత్రార్థము. "యథాఽగ్నేర్విస్ఫులింగాః" అను మొదలగు శ్రుతినిబట్టియు, "మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః" అను స్మృతినిబట్టియు నాత్మ, పరమేశ్వరుని యెనిమిదవమూర్తియగును. అష్టమూర్తియొక్క యవయవములగు భూతములచే వ్యాప్తమైయున్నది.

పరేశాని ఇట్లుద్దేశింపఁబడిన బ్రహ్మము సృష్టిరూపమగు కృత్యమునందు మాత్రము అధికారిగాఁజేయఁబడిన చతుర్ముఖబ్రహ్మయు, "అసావాదిత్యోబ్రహ్మ, నారాయణః పరం బ్రహ్మ" అను మొదలగు శ్రుతులచేఁ జెక్కండ్రు బ్రహ్మలతో సాధారణమగుటవలన బ్రహ్మమెట్టిది? అని శంకించి "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" అని యుపనిషత్తులయందుఁ బ్రసిద్ధమగు బ్రహ్మముయొక్క ప్రపంచసంబంధములగు సృష్టిస్థితిసంహారబంధమోక్షములను నైదువిధములయిన కృత్యములను జేయుటయందలి నేర్పుస్వభావముగగలదియు, నసాధారణ

మైనదియైనదగు లక్ష్యము "జన్మాద్యస్యయతః" అను సూత్రముచే నిరూపింపఁబడినది. ఈసూత్రము కర్థమెట్లనిన, అస్య= ఇది ఇట్టిది అని విస్పష్టముగ నలువు సుఖము మొదలుగను చైత్రుఁడు మైత్రుఁడు మొదలుగనుగల సమస్త కార్యజాతమును దెలియఁదగినదియుఁ గోరదగినదియు నుద్దేశింపఁ దగినదియునను మొదలగు లక్షణముల యొక్క రీతిని దోఁపట్టుచున్న జగత్తుయొక్క. జన్మాది= జని ప్రాదుర్భావే అను ధాతువుచే జన్మ= ఆవిర్భావము. ఆది= మొదలగుస్థితియు సంహారము బంధము మోక్షము అను నీపంచ కృత్యములును, యతః= దేని వలనఁ గలుగుచున్నవో యదియే బ్రహ్మమగును। గాన సృష్టియు స్థితియుఁదిరోధానము ను బంధమునను గ్రహమునను బంచకృత్యములను (చేయఁదగిన యైదు పనులను) జేయుటయందు గొప్ప పాండిత్యము పర బ్రహ్మము యొక్క లక్షణము- సృష్టి కర్తృత్వమే బ్రహ్మ లక్షణమగుఁ గాక యన వలదు. చతుర్ముఖునకుఁ గూడనది యున్నది- సృష్టి స్థితి కర్తృత్వము విష్ణువునందుఁ గూడ నుండుటచే జేసియదియును బ్రహ్మలక్షణమనవలదు. మఱియు నావిష్ణువును జతుర్ముఖునకు జనకుఁడయి యున్నవాఁడు। సృష్టిస్థితిసంహారకర్తృత్వము రుద్రునకుం గలదు. సృష్టిస్థితిసంహారతిరోధానకర్తృత్వ మీశ్వరునకును గలదు. సృష్టిస్థితిసంహారతిరోధానానుగ్రహములనుఁ బంచకృత్యములకు గర్తృత్వము సదాశివునకు సాధారణంబగుటచే బంచకృత్యములను జేయుటయందలి గొప్ప నేర్పు పరబ్రహ్మయొక్క లక్షణమని తాత్పర్యము। సదాశివుండుఁగూడఁ బరమశివుని సృష్టిలోఁ జేరినవాఁడగుటంజేసి యాతనికిఁ బొడమునిట్టి మలములయొక్క యుల్లాసరూపమగు గొప్ప నేర్పు లేదు. ఇందు నిది యిట్టిది. వీడిట్టివాఁడు. అని లక్ష్యము లక్షణమును బ్రకాశవిమర్శరూపములగుటచేత నొండొంటికి సమరసభావమువలన బీజాంకురన్యాయమున లక్షణమునకు లక్ష్యముచేతను, లక్ష్యమునకు లక్షణముచేతను వ్యావృత్తియను నన్యోన్యాశ్రయదోషము కాదని యెఱుంగునది. ఇట్లు కాగా దేనివలన నీజగత్తుయొక్క జన్మాదికము గల్గుచున్నదో యనుపట్ల కొండనుండి పల్లమునుపాధిచేఁ జేయఁబడిన సెలయేటిపాటువలనువ జడరూపమగు బ్రహ్మవలన నవిద్యాకల్పితమగు సృష్టిగాని, నియతములగు పదార్థములకు (వనిముట్లు మొదలగునానికి) లోబడిన కుమ్మరివానివలనఁ బ్రతిపరిణామరూపమగు సృష్టిగాని కాలేదు. ఇక నేనున్న "అత్తాచరాచరగ్రహణాత్, ఆత్మకృతేః పరిణామాత్, కృత్స్నప్రసక్తిర్నిరవయవశబ్దకోపోవా, ఆత్మని చైవం విచిత్రాశ్చహి, తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః. లోకవత్తులీలాకైవల్యం" అను మొదలుగఁ జెప్పఁబోవు సూత్రములచేఁ జెప్పఁబడిన రీతిని, సమగ్రమగు నైశ్వర్యసంపత్తిగల యొండొక పురుషునకు విలాసార్థముగ నిరర్థకమగు బంతియాట లాజను మొదలగువాని యందలి ప్రవృత్తివలనువలనఁ బరమేశ్వరుఁడు బరమానందభరితుఁడయ్యు మయూరాండ రసన్యాయమున (నెమలిగుడ్డులో రసముండునట్లు) సమస్తమగు స్థావరజంగమా

త్మకమైన ప్రపంచముయొక్క సమరసభావరూపమగు స్వాతంత్ర్యముచేతను స్వయంప్రకాశత్వముచేతను మిగుల దుర్ఘటములగు వానిగూడ సంఘటనసేయఁదగిన తనలీలాశక్తినిబట్టి స్వస్వరూపమగుఁ బ్రకాశమునియెడు నిగ్గుటద్దమునందే భిన్నము నభిన్నము స్వభావముగగల ముందుఁజెప్పంబడియెడు షడధ్వములయొక్క విస్తారము లక్షణముగగల ప్రపంచముయొక్క సృష్టిస్థితిసంహార తిరోధానానుగ్రహములను నైదుకృత్యములను నొనరించుచున్నవాఁడని భావము.

స్వయంప్రకాశమునకుఁ బేరయినయగు నవిద్యయుఁ బ్రకృతియుఁ బరమాణువులు మొదలగు నితరకారణములు సరిపడి యుండలేవని వెనుకఁ బ్రతిపాదింపఁబడినది. మఱియు "సనైనైవరేమే, తస్మాదే కాకీనరమతే, సద్వితీయమైచ్ఛత్, సవీతావానాస, ఆత్మానం స్వయమస్వృజత, నతస్య కార్యం కరణం చ విద్యతే. నతత్సమశ్చాభ్యధికశ్చదృశ్యతే। పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞాన బల క్రియాచ" అను మొదలగు శ్రుతివచనములు మీదఁజెప్పిన యర్థమునకుఁ బ్రమాణము. ఇందు "నతస్యకార్యం" అని జీవులయదృష్టమునుబట్టి పుట్టి మొదలగువానియందలి క్రియచేవ్యాపింపఁదగిన కార్యములను నిషేధించుటవలన స్వాతంత్ర్యము ప్రతిపాదింపఁబడినది; "నకరణంచ విద్యతే" అని జ్ఞానేంద్రియములు లోనగువానిని నిషేధించుటవలన స్వప్రకాశత్వముఁ జెప్పఁబడినది; "నాభ్యధికశ్చదృశ్యతే" అని తనకంటె నధికత్వమును నిరసించుటవలన సర్వోత్తరత్వము (తనకుఁ బైదిలేకుండుట) వచింపఁబడినది। "నతత్సమశ్చ" అని సమత్వమును నిరాకరించుటవలన మాయావశమునఁ బ్రవేశించిన జీవునికంటెను, విద్యావశమునందున్న ఈశ్వరునికంటెను విలక్షణత్వము నుడువఁబడినది। "స్వాభావికీ" అనుటచేత దనకు జడశక్తి సహకారియగుట నిషేధింపఁబడినది। "క్రియాచ" అనుపట్ల చకారముచేత నిచ్ఛాశక్తి చూపఁబడినది. ఇట్లు చెప్పుటచేత ఇచ్ఛయు జ్ఞానమును గ్రియయు సవిషయకములు (తెలియఁదగిన వస్తువులతోఁ గూడినవి) అను నియమమువలన సమస్తమగుఁ బ్రపంచముయొక్క సమరసభావము స్వభావభూతమైన విమర్శశక్తికే కలుగఁజేయఁబడినదని యెఱుంగునది.

ఇట్లైని ప్రపంచము విమర్శశక్తియొక్క సామరస్యముచేత విమర్శమునకంటె భిన్నము కాకపోవుటవలనను, ఆవిమర్శము బ్రహ్మముయొక్క స్వభావముగుటంజేసి బ్రహ్మముకంటె భిన్నము కాకపోవుటవలనను, నిట్లు పరంపరగా బ్రహ్మమునకుఁ బ్రపంచమునకు భేదములేకపోవుటవలన గార్యకారణత్వము సంభవింపలేదు; ఇంతియకాక ఘటము మొదలగునవి ప్రత్యక్షముగ నశించుచుండుట యనుభవసిద్ధముగుటంజేసి బ్రహ్మమునకుఁగూడ నాశము ప్రసక్తించునని యనవలదు. "రసోఽహమప్సు కౌంతేయ! ప్రభాస్మి శశిసూర్యయోః। ప్రణవస్సర్వవేదేషు శబ్దః ఖేపౌరుషం నృషు" అను గీతావాక్యము ననుసరించుచు "త్వం చంద్రికాశక్తిని తిగ్మరుచావుచిష్ట్వం త్వంచేతనాసి పురుషే పవనే బలం త్వం

త్వం స్వాదుశాని నలితే శిఖివిత్వమూర్ష్మానిస్సారమేతదఖిలం త్వద్వృతేయతి స్యాత్॥ ఔష్ణ్యం హుతాశ ఇవ శీతలిమా సుధాంశౌ శయ్యాసు మార్దవ మివా శ్మసు కర్కశత్వం। బాహ్యేషు మోహఇవ యోగిషుచ ప్రబోధః స్వాతంత్ర్య మస్తిహినియంత్రయితుర్మహాత్తే’’ అను స్మృతివలన మట్టికిని కడవకునుబోలి సామరస్యముచే నభేదము చెప్పఁబడుటవలనఁ బరమేశ్వరుని సంబంధమగుస్వాతంత్ర్యమను వేఱొండు పేరుగల మాయాశక్తియొక్క క్రియాంశమే యాకసముగాలిలోనగు జడరూపమైన ప్రపంచమైయున్నది. మఱియు నామాయాశక్తియొక్క జ్ఞానాంశము జీవకోటియగును. ఇట్లు మట్టికిని గడవకునుబోలి సామరస్యముచే నభేదమువలనఁ గార్యకారణభావము సంభవించినది. మట్టికిని కడవకునుబోలి యత్యంతము నభేదము విషయములు నూలుపోగులకును బట్టకును, మట్టికిని కడవకును వడువునఁ గార్యకారణత్వముగలదని సమరసభావమువలన నభేదమే చెప్పఁబడినది. అనియిట్లు పరశక్తియొక్క యావేశముచేఁ బావనమగు డెందము గలవారిచేఁ దెలియఁదగినది. కాని తిరోధానకళచే నావేశింపఁబడిన మనస్సు గల పశుప్రాయులగు నవిమర్శవాదులకు గోచరముకాదు.

సరే యిట్లైనచో బ్రహ్మమునకుఁ బ్రపంచమునకు సమరసభావముచే భేదము లేకపోవుటవలన ఘటము మొదలగువానిం దెలసికొనుటవలనఁగూడ మోక్షమేలకలుగఁగూడదు? అని పలుకవలదు. విమర్శములేని యవస్థయందు మధ్యకోటియందు భేదముగ దోపట్టుచున్న ఘటము మొదలగునది సుఖము దుఃఖము అను విభాగమునకు హేతువుఅయ్యు నాఘటాదికమే విమర్శజేయు నవస్థయందుఁ దుర్యము తుర్యాతీతము లక్షణముగగల భోగరూపమగుఁ బూర్వకోటియందును నపవర్గరూపమగు నపరకోటియందును కేవలచిదానందమునందే లోలమగుచు విలసిల్లుచుండుటవలన నదుమనెట్లు చిదానందమయమునుగాదు?అను నిట్టివిమర్శమువలన జీవన్ముక్తియు మేనుపడినపిదప మరముక్తియు నగును; “పురుష ఏవేదగ్ సర్వం’’ అను మొదలుకొని “తమేవం విద్వానమృత ఇహభవతి। నాన్యః పంథా అయనాయ విద్యతే’’ అని వేరొకతోవను విషేధించుటు ముందుగ బ్రహ్మప్రపంచములకు భేదము లేకపోవుటను విమర్శించుటయే మోక్షమునకుఁ గారణమని ప్రతిపాదింపఁబడినది. శివమహిమస్తోత్రమునందు నిదియుం జెప్పంబడియె “యద్వన్న్యగ్రోధబీజం బహుతరవిటపానోకహత్వేన రూఢం సామర్థ్యం దర్శయత్వం పరమశివ! తథా సత్యాజ్ఞానబీజం । ఇచ్ఛాక్షేత్రం సుబుద్ధీంద్రియ కులకలితం సర్వతః స్వక్రియాభి స్స్వాత్మానం విశ్వరూపం ప్రకటయసి యదా త్వం తదా గోచర స్స్యాః॥’’ అని శ్రీభగవత్పాదులచే వర్ణింపఁబడినది. అనగా మఱ్ఱివిత్తనము కొమ్మలు ఆకులు గల చెట్టుగా పరిణమించినకరణి నీమహిమను జూడుము. విజ్ఞానశక్తియే విత్తుగఁగలదియు, ఇచ్ఛాశక్తి పొలముగఁగలదియుఁ క్రి

యాశక్తి చేనగుజ్ఞా నేంద్రియాదుల సమూహాము చేనో ప్రవృత్తమగు ప్రపంచస్వరూప మగునీయాత్మ యెప్పుడు వెల్లడించబడవో యప్పుడు నీవు గోచరుండవగుదువు అని యర్థము। వరాహసూక్తి యందుం బలుకఁబడియె "కృత్యేషు దేవి! తవవరచవిశేష సత్సు స్వాభావికేషు విపరత్సు యదున్ముఖత్వం। ఇచ్ఛేతి తత్కాలనిరూపితమా గమజ్ఞైర్జ్ఞానాని యేన వివిధాఽసిక్కృతం తమర్థం" అని యిట్టి సిద్ధాంతమునందే యనుపపత్తియును లేదు "జన్మాద్యస్యయతః" అనునీసూత్రమునందు బ్రహ్మము నకుఁ గర్తృత్వమునుం బ్రతిపాదించుటచేత స్వప్రకాశత్వము వెల్లడిచేయఁబడిది. స్వప్రకాశత్వము లేనిచో జడమునకు స్వాతంత్ర్యముగఁ గర్తృత్వముండదు. గాన దెంపులేని స్వాతంత్ర్యమును స్వప్రకాశత్వమును స్వభావముగఁగల బ్రహ్మము గలదనుట విషయమయి పరిచ్ఛిన్నమగు (తెంపుగలదియగు) దానియందుమాత్ర ము నిలచిన, కారకములనుఁ దెలియఁజేయు వ్యాపారము స్వరూపముగఁగల తుచ్ఛములగు బ్రమాణములకు నుపయోగము లేదు. అని యెఱుంగునది.

నరేకాని యిట్లు స్వతంత్రత్వము స్వప్రకాశత్వము అను ధర్మముగల బ్రహ్మము సిద్ధాంతముచేయఁబడగా నిందు ప్రమాణములయొక్క వ్యాపారమునకు నుపయోగము లేనియెడల బ్రహ్మజిజ్ఞాస ప్రతిపాదింపఁబడుచున్నది యనువట్ల నిగమములు నాగమములు మొదలగు బ్రమాణములు నిష్ప్రయోజనములగుటవలన మఱియేవ్యాపారము చెప్పఁబడినది? అనియాశంకించి సూత్రకారులు చెప్పుచున్నారు "శాస్త్రయోనిత్వాత్" అని ఈసూత్రమునకు నర్థమెట్లనిన, శాస్త్ర నిగమాగమాది రూపమగు శబ్దజాలమునకు, యోనిత్వాత్ = మోహాము నుదొలగించుట ద్వారా ప్రత్యభిజ్ఞానమునకుఁ గారణమగుటవలన, లేక "సదేవసౌమ్యేద మగ్ర ఆసీత్" అని మొదలువెట్టి "సఆత్మా తత్త్వమసి శ్వేతకేతో!" అనును పసంహారము లక్షణముగగలదియు, "అణోరణీయాన్" అను మొదలుకొని, "యః పరస్స మహేశ్వర" అనుముగింపు స్వరూపముగగలదియు, "కిం తద్ధ్యానం కో వాధ్యాతా, కశ్చ ధ్యేయః" అని మొదలుకొని "శివఏకో ధ్యేయః శివంకరస్సర్వ మన్య త్పరిత్యజ్య సమాప్తాఽథర్వశిఖా" అని తుదిగాగల యుపనిషదాదిప శాస్త్రమునకు మోహాము నుదొలగింపుచు బ్రహ్మమాహాత్మ్యమును వెల్లడించుటకు హేతువగుటవలన నని। అనగాఁ దమతమచేఁ దెలుపఁదగిన వానియందుమాత్ర ము నిష్ఠగలవియు, నితరవిషయములయందు నితరస్వరూపములయందును బుద్ధి తెలివిగలవివదువున నున్నవియునగుఁ బ్రత్యక్షములోనగు బ్రమాణములు దెంపులే నట్టియు స్వతంత్రమైనట్టియుఁ దనకుఁదా వెలుగొందుచున్నట్టియు బ్రహ్మమును దెలుపఁదగినవి కావు. ఇదిసరేకదా యింద్రియములతోఁ బదార్థములకును సన్నికర్షము (సామీప్యము) ప్రత్యక్షమునకుఁ బ్రమాణత్వము. అని తుదగగలది పరిచ్ఛిన్నమైన (తెంపుగల) స్వరూపముగలది। ఇతరములగు సన్నికర్షములేని ప

దార్థములను గ్రహించుటయందు సమర్థముగాదుగాన ననుమానముగూడఁ బ్రత్యక్షము కారణముగాఁగలవ్యాప్తిని గ్రహించుటవలన స్మృతియొక్క యుపలబ్ధి మూలముగాఁగల మూఢవలింగముయొక్క ప్రామాణ్యము నపేక్షించియుండుటవలన నిది పరిచ్ఛిన్నమైన స్వరూపముగలది. అర్థాపత్తి మొదలగునవి దీనియందే యంతర్భూతములై యున్నవని వైశేషికులు మొదలగువారిచే నొప్పుకొనఁబడినది. అంతర్భూతములు కాకపోయినను బైనిచెప్పఁబడిన రీతిని బట్టి పరిచ్ఛిన్నములు కాకతీరదు। ఇట్లు పరిచ్ఛిన్నమగు స్వభావముగల ప్రత్యక్షానుమానార్థాపత్తి మొదలగుప్రమాణములు పైనఁజెప్పఁబడిన యపరిచ్ఛిన్నమగు బ్రహ్మమునందు సంభవింపవు. ఇందుకు "విజ్ఞాతారమరే కేన విజానీయాత్, తస్య భాసా సర్వమిదం విభాతి. తమేవ భాంత మను భాతి సర్వం" అను శ్రుతులు ప్రమాణము. మఱియును "కిం పరాక్తైః ప్రమాణైస్తైశ్చి దనుప్రాణితాత్మభిః। నహి వైకర్తనం జ్యోతి ర్దీపాలోకమపేక్షతే" అని ప్రత్యభిజ్ఞయందుఁ జెప్పఁబడినది. దీనియర్థమెట్లనిన, స్వతంత్రము స్వయంప్రకాశము అను మొదలగు లక్షణములుగల బ్రహ్మముయొక్క సత్తవలన (ఉనికి) బొందఁబడిన తమయొక్క సత్తగలవియుఁ దముచేఁ దెలుపఁదగినవానియందు మాత్రము నియమింపఁబడిన స్వభావము గలవియు నగువానికి తమకు జీవనౌషధమగు సత్తయుఁ బ్రకాశమును లక్షణముగాఁగల బ్రహ్మమునుఁ బ్రకాశింపఁజేయుట సంభవింపదు. సకల జగములను వెలుగొందఁజేయు వేవెలుగునకుఁ జమురు వత్తి మొదలగువాని నపేక్షింపుచుఁ గొంచెపువెలుగుగలదీపముయొక్క వెలుగు నపేక్షించుటసంభవింపదుగదా.

ఈయర్థమునుఁ గూర్చి ప్రమాణ మేమి? యని ప్రమాణమును వెతుకుటకు ముందే ప్రశ్న జేయువాని రూపమునఁ బ్రసిద్ధమగుటవలన బ్రహ్మమునకు నితరప్రమాణముల యపేక్షలేదు. అట్లు ప్రశ్నఁజేయువాఁడు అవచ్ఛిన్నము గానిదాని యనుభవమునందుఁ దత్పరుఁడైనప్పుడు వేరొక ప్రమాణమునుఁగూర్చి ఈశ్వరుని విషయమయి యెట్టివ్యాపారమును సంభవింపదు. ఏల?యనిన బ్రహ్మమునిత్యమగుటవలన నందుఁజేయువానియొక్క వ్యాపారమును స్వయంప్రకాశమగుటవలనఁ దెలియఁజేయువానియొక్క వ్యాపారమును సంభవింపదు. హయగ్రీవ సంహితయందు నిదియుం జెప్పంబడియె 'నచాప్తవ్యోఽభిలబ్ధత్వాన్న జ్ఞేయో జ్ఞానవిగ్రహః। నకార్యో నిత్యసిద్ధత్వా దాత్మేత్యజ్ఞానసంక్షయః" అనగా నాత్మయనునది (నేను అనఁబడునది) పొందఁబడియే యున్నది గానఁ బొందఁదగినది కాదు। జ్ఞానస్వరూప మగుటవలనఁ దెలియఁదగినదియుఁ గాదు। నిత్యము సిద్ధమైనదగుటంజేసి చేయఁదగినదియుఁ గాదు।

ఇక, శబ్దము ప్రమాణముగారాదా? యనిన నది యాప్తవాక్యరూపమగుటచేతఁ బ్రమాణమనుటకు వలనుపడదు. అయాత్మప్రాప్తి యెట్లు? అని విచా

రింపగా నేరకదానివలన ననియు. ఆశ్లోకదానిప్రాప్తి యెట్లు? అనిన మత యుంశ్లోకదానివలన ననియుట్లు మొదటికి చెరుపుచేయు ననవస్థయగును.

అపౌరుషేయమగు (పురుషప్రణీతము గానిది) శబ్దము ప్రమాణముఁగావచ్చుననిన నదియును సంభవించదు. అక్షరమువలన ధాతువులు, ధాతువులవలన పదములు, పదములవలన వాక్యములు, వాక్యములవలన ఋక్కులు మొదలుగాఁ గార్యస్వరూపమై శబ్దము పుట్టుచున్నది. పెదవులు దవుడలు మొదలగువాని వ్యాపారమువలనఁ గలుగుచుండెడి వర్ణములుగూడ నిత్యములు గావు.

దీపము మొదలగువానిచేఁ గడము మొదలగు నవియుంబోలె దవుడలయొక్కయుఁ బెదవులయొక్కయు వ్యాపారమువలన వర్ణములు అభివ్యక్తములగుచున్నవిగాని పుట్టుటలేదు అని యనవలదు. దీపప్రకాంతి మొదలగునవి పురుషుని ధర్మములు గావుగాన నచ్చటఁ బ్రకాశ్యప్రకాశక భావమే యగును. ఇచ్చోనన్నో దవుడలయొక్కయుఁ బెదవులయొక్కయు వ్యాపారము పురుషుని ధర్మముగాన దానివలనఁ గలిగిన భావము (వరార్థము) కడవ మొదలగువదివలెను నిత్యముకాదు. అందు శాస్త్రము పురుషునిచే రచింపఁబడినచో భ్రాంతి పురుషునిధర్మమగుటవలనఁ బ్రమాణముకాదు. విష్ణువు మొదలగు మహాపురుషులచే రచింపఁబడుటవలనఁ బ్రామాణ్యము శాస్త్రమున కగుగాక యనవలదు. ఆ మహాపురుషులచే విరచింపఁబడిన బౌద్ధాగమములు మొదలగువానికింబోలె ప్రామాణ్యములేకపోవును. ఇక నేమియన్నను "అహమస్మి ప్రథమజా ఋతస్య పూర్వం దేవేభ్యో అమృతస్య నాభాయి" అను మొదలగు శ్రుతులయందుఁ జెప్పఁబడినరీతిని- "అకార స్సర్వవర్ణాగ్ర్యః ప్రకాశః పరమశ్శివః। హకారోఽంత్యః కలారూపో విమర్శాఖ్యః ప్రకీర్తితః। అనయో స్సమరసాకారా దహమిత్యేవ నిర్మలః। అహంతా భాసితం భాస్యమిదం తాఖ్యంచ తన్మయం। అనయో స్సామరస్యం యత్పూర్ణాఽహంతా పరామతా॥ ప్రత్యవమర్శాత్మాసౌ చితిస్స్వరసహినీ పరావాగ్యా। అద్యంత ప్రత్యాహృత వర్ణగణా సత్యహంతాసి" అని శివునిచేఁ జెప్పఁబడినరీతిని అకారము మొదలుకొని యనుస్వారము (మున్నతుదిగాఁగల పదునైదు తిథులలోపల నున్నట్టియు, విసర్గము (రెండుసున్నలు) స్వరూపము గగల చంద్రుఁడును సూర్యుఁడును, కకారము మొదలుకొని హకారము తుదగాఁగల పుడమి మొదలు శివునిదనుకఁగల ముప్పదియారు తత్త్వములను స్వరూపముగాఁ గలట్టియు, దేశము కాలము ఆకారము అను వీనిచేఁ గ్రోడీకరింపఁబడిన శబ్దసమూహము గలట్టియుఁ, బరమార్థముయొక్క ప్రత్యాహరణముచేఁ బుట్టునట్టి పంచములములయొక్క యుల్లాసము గలదియు, గర్మ లేనిదియుఁ, గ్రమవిహీనమును, సాధారణమగు ననుభవముచ్చే సంతతము నిండియున్నట్టియు, సత్తు చిత్తు ఆనందము ప్రతిభయను లక్షణముగాఁగలట్టియు, పరయనఁబడు వాక్కుచే విజృంభితమగు హృదయముగలట్టియు, మహాంబ్రహ్మభట్టారకుని (పూజ్యమగు నేనను బ్ర

హ్మముయొక్క) విమర్శస్వరూపమయినది శబ్దమని యొప్పుకొనినయెడల నప్పుడు మొదలుపెట్టుట, పలుకఁదలఁచుటయు, నధ్యవసాయమును, (ప్రయత్నమును) నుడువుటయుఁ గ్రమముగ స్వరూపముగగల సూక్ష్మయుపశ్యంతియు మధ్యమయు, వైఖరియు ననువీని రూపముచేఁ జెప్పఁబడిన లక్షణముగల పరబ్రహ్మభట్టారకుని యనుగ్రహశక్తిచే ననుగ్రహింపఁబడిన సదాశివునిచే వాఙ్మయము రచియింపఁబడినదియగుట సిద్ధించును. ఇందుకు "ఛందాంసి జజ్ఞిరే తస్మాత్। యజుస్తస్మాదజాయత। అను మొదలగు శ్రుతిప్రమాణము.

ఇట్లుకాగా "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" అను మొదలగు నట్టియు బ్రహ్మస్వరూపమయినట్టియు బ్రహ్మమును గూర్చి ప్రమాణముచేత నా బ్రహ్మముయొక్క మహిమను వెల్లడిసేయుట యుపపన్నమగును. జీవునకు నీశ్వరునకు నభేదముఁ బ్రతిపాదించుటచేఁగూడ దీపముయొక్క కాంతిచేత, గటికచీకటిలో నున్న కడవ వలువ మొదలగువానియొక్క ఎక్కుటయు దిగుటయు మొదలగు పని విస్పష్టముఁ దోపట్టునట్లు నేను సుఖముగలవాఁడను నేను దుఃఖముగలవాఁడను అనిస్వాతంత్ర్యమనఁబడు మాయాశక్తిచేత జడప్రాయముగఁ జేయఁబడిన చిత్తముగలట్టియు, మాటుపడిన మహిమగలట్టియు, నేనను బ్రహ్మముయొక్క, తెరపులేనట్టి సత్తు చిత్తు ఆనందము స్వభావముగఁ గలుగుటయు, తనకు వేరుగఁదోపట్టెడు షడధ్వములచే (వర్ణములు, పదములు, మంత్రములు, తత్వములు, భువనములు, కళలు,) విపులమగు రూపముగల సమస్తప్రపంచముయొక్క ప్రబలుట క్షీణించుటయు లక్షణమగు నుచ్ఛ్వాస నిశ్వాసములయొక్క స్పందమునకు (ఊపిరి దీయుట విడచుటల కదలికకు) తగియుండుటయు, ప్రపంచరూపమునకుఁ బ్రపంచాతీతమునకు సమరసభావము లక్షణముగగల గొప్ప యైశ్వర్యమనియెడు సంపదయొక్క సామ్రాజ్యమునందు దీక్షను బూనుటయు, మహామోహమును దూలఁదోలి శబ్దబ్రహ్మము ప్రకటించును అనుట సమీచీనము. ఇందుకు ధర్మి (ధర్మముకలది) అభ్రాంతము (భ్రాంతిలేనిది) గాఁ బ్రసిద్ధమగుటవలననని హేతువు. సమస్తమగు జ్ఞానము ధర్మియందుఁ భ్రాంతిలేనిది. ప్రకారమునందు (ధర్మమునందు) అన్ననో భ్రాంతి కలది యగును. అని న్యాయము। ఇందుకుఁ బ్రయోగము ఎట్లనిన "ఎదుట నగపడుచుండుటవలన నిది కడవయగును" అనునట్లు కడవ యంతకుముందే సిద్ధమగనుండుటవలనఁ జేయఁబడలేదు. ఎదుట బ్రత్యక్షముగఁ దెలియఁబడుచుండుటవలనఁ దెలుపఁబడినదియుఁ గాదు. ఇక నేమన్నను దానియందలి భ్రాంతిమాత్రము దొలగింపఁబడును. "పదియవవాఁడవు నీవయితివి" అనునట్లు మాటచేఁ బరోక్షముగాకపోయినను ధర్మి ప్రకాశింపఁబడలేదు. ఆధర్మి యంతకుముందే తానని విస్పష్టముగఁ దోపట్టుచుండెను. ఇక నేమన్నను, తనయందుఁ బదియవవాఁడగుటయను లెక్కను తెలియుటయందలి భ్రాంతిమాత్రికే పదియవవాఁడవు నీవైతివను మాటవలనఁ బదియను లె

క్క గలిగియుండుటను దెలుపుటవలనఁ దొలగింపఁబడుచున్నది. ఇందుకు "దే నివిషయమయి భ్రాంతిగలుగునో దానిని దెలియుటవలన నాభ్రాంతిపోవును" అను నియమమును హేతువు। తనయందుఁ బధిరుఁడను లెక్కఁగలుగుటను దెలుం గని యనుమానకే బధిరుఁడను లెక్కకలుగుట దెలుపఁబడును. గ్రుడ్డివాఁడు, పుట్టుగ్రుడ్డి వాఁడు, చెవిటి వాఁడు, మూగ వాఁడు, మొదలగు వికలేంద్రి యులకుఁ గూడ నేను నేనను విపర్యయము (విపరీతజ్ఞానము) గలుగదు. గాన ధర్మి (ఒండొక ధర్మముగలది) ఎప్పుడును దెలుపఁబడదు. ధర్మమునందలి వ్యత్యయమే తెలుపఁబడును. గావునఁ బ్రమాణములనునవి భ్రాంతినిఁ దొలగించెడుపనియే (వ్యాపారమే) స్వరూపముగఁగలవియగుటంజేసి యాథార్థ్యమునుఁ దూలఁదోలుచు లక్షణప్రమాణములనుఁబట్టి నలువలోనగు బ్రహ్మలకు విలక్షణంబగుట విషయమయి తైత్తిరీయోపనిషత్తునందుఁ బ్రసిద్ధములగు సత్యము జ్ఞానము ఆనందము నను ధర్మములచేతఁ బరిబృంహితమగు (అంతటను పలువెలుంగుల వెలుగొందుచున్న)బ్రహ్మముయొక్క ప్రత్యభిజ్ఞానము (తనను దా దెలసికొనుట-బ్రహ్మమేయగు తనను గురించి మరల నేను బ్రహ్మమునని జ్ఞప్తికిఁదెచ్చుకొనుట) లెన్నఁగఁ బ్రతిపాదింపఁబడినదని యెఱుంగునది.

సరేకాని శాస్త్రమునకు యోని (కారణము) బ్రహ్మము అను వ్యాఖ్యానము రెండవసూత్రము చేతనే నడచిన యర్థముగలదయ్యె ననవలదు. దానికి భిన్నమని తెలియునది. లక్షణసూత్రముచేతనుఁ బ్రమాణసూత్రముచేతను నిరసింపఁబడిన నామరూపాత్మక ప్రపంచమునకును బ్రహ్మమునకును సంబంధమెట్టిది? బ్రహ్మము ప్రపంచమును ననాదులగుటవలనఁ బుట్టువులేనివానికి సంయోగ మొప్పకొనకపోవుటవలన సంయోగము సంబంధమనవలదు. బ్రహ్మము నిరవయవము (అవయవములు లేనిది) అగుటచేత వ్యాపింపఁదగని వృత్తుల కలయికయు, నిర్దేశింపఁబడినదియు నంశములేనిదానికి (నిరంశమునకు) దేశము కాలము ఆకారము అను వీనియొక్క యేర్పాటు లేకపోవుటవలనను సంభవింపదు. గుణము గుణముగలదియు నగుటలేమింజేసి సమవాయ సంబంధమును సరిపడదు. ఇక వెలుగునకును జీకటికినిబోలి యొండొంటికి విరోధమగుటచేతను సంయోగసంబంధము నపేక్షించి యుండుటచేతను నాశ్రయాశ్రయిభావము (ఆధారము నాధేయమునగుట)గూడ సంబంధము కాదు. మఱియు విశేషణము విశేష్యమునగుటయు చైత్రునకుఁ గడియమునకుంబోలి సమానకర్తృ గలుగుటలేమింజేసి సంబంధముకాదు. ఇకను ఒకదానియందొకటి యధ్యాసము చేయఁబడుట సంబంధమంటిమా బ్రహ్మమునకు సజ్జత్వమునంభవించును. కార్యము కారణమునగుట సంబంధమంటిమేని ప్రపంచబ్రహ్మలు రెండును ననాదులగుటవలన నదియు సరిపడదు. స్వరూపసంబంధమంటిమా యిది స్వస్వరూపమునందు మాత్రము నిలచి యుండుటచేత సంబంధముగల రెండింటియందుండుట లేకపోవుటవలన నదియుఁ

గిట్టుటలేదు. ఇదిగాక స్వరూపసంబంధము నొకసంబంధముగా నొప్పుకొనుటలేదు. గానఁ జెప్పఁబడినలక్షణము సరిపడియుండలేదు అని యాశంకించి చెప్పఁబడుచున్నది. "తత్తు సమన్వయాత్" అని ఈసూత్రమునకు సర్థమెట్లనిన, తు అను పదమునకు పూర్వపక్షమును నిరసించుట యర్థము. తత్ = ఉత్పత్తిమొదలగుఁ బంచకృత్యములను జేయుటయందుఁ బాండిత్యము గలదియు, కర్తృత్వము, జ్ఞాతృత్వము, స్పృహాయితృత్వము, (ఇచ్ఛగలిగి యుండుట) ఉద్దేశయితృత్వము (తలఁపుగలిగి యుండుట) చేతయితృత్వము (తెలివిగలదానిగఁ జేయుట) స్వభావముగ గలదియై స్వాతంత్ర్యము స్వయంప్రకాశత్వము లక్షణముగ గలదియగు బ్రహ్మమని తత్ అను పదమున కర్థము. అనగాఁ జేయఁదగినదియుఁ, దెలియఁదగినదియుఁ, కోరఁదగినదియుఁ, దలంపఁదగినదియుఁ, దెలివిగలగానినిగ జేయఁదగినదియు, నను లక్షణముగల పంచబ్రహ్మ స్వరూపమగుఁ బ్రపంచమునందుఁ గర్త- పని- పనినిఁజేయుటయుఁ దెలసికొనువాఁడు తెలివియుఁ, దెలియఁదగినదియు, కోరువాఁడు కోరిక కోరఁదగినదియు, తలచువాఁడు- తలఁపు- తలఁపఁదగినదియు, చేతనయుక్తముగఁ జేయువాఁడు- చేతనము- చేతనవిషయముగఁ జేయఁదగినది. (నిశ్చయించువాడు నిశ్చయము నిశ్చయింపఁదగినది) అను లక్షణముగల సంబంధముయొక్క సంపత్తిగలది బ్రహ్మము; ఏల? యనిన "సమన్వయాత్" లెస్సగ నిదియెల్ల నాచేఁ జూడఁబడుచున్నది నాకుఁ దోఁపట్టుచున్నది అనుఁ బ్రకాశము ప్రతియోగి (తనకు నెదిరించునది) లేకపోవుటవలన నే విరోధమునులేక విద్యమొదలగు వేరొండు కొలదికారణముల నపేక్షింపక జడమగు నణువుకంటెఁ జేతనము పూర్వభావి (ముందుఁగాదగినది) యగుటచేత, వరుసఁదప్పి చేతనముకంటె జడము వెనుకఁగాదగినదియగుటచేత, వరుసగ నేను దీనినిఁజేయుచున్నాను, తెలియుచున్నాను. కోరుచున్నాను తలచుచున్నాను.కదలాడుచున్నాను,అని యుత్తమపురుషలోనున్న స్ఫూర్తికి గోచరమగుటచే భేదముగను,కడవసత్తు(కలది)వలువసత్తు విష్ణువుసత్తు వేదములు ఆగమములు పురాణములు మొదలగుశబ్దజాలము సత్తుఅనియభేదముగను ననువర్తింపు చుండుటంజేసి "సదేవ సౌమ్యేదం" అనుమొదలగు శ్రుతిచేత నిదియని చూపుదు వ్రేలితోఁ జూపఁదగి వేరుగఁదోఁపట్టుచున్న ప్రపంచము చిదానందలక్షణమయి సద్రూపమగు బ్రహ్మమునందు నేకలోలము (అదియే తానై యుండునది) అగుటను ప్రతిపాదించుటవలన నని సూత్రమునందలి సమన్వయాత్ అనుపదమున కర్థము.

పరేశాని పుట్టుట గిట్టుట మార్పును స్వభావముగగల ప్రపంచమునకు నిత్యమైనదియు నవికృతియు లేనిదియునగు బ్రహ్మములో నేకలోలీభావము(తాల్లాపొత్తు) ఎట్లు సరిపడుననినం జెప్పెదము వినుము.

తలఁపఁబడుచున్న కడవమొదలగునది అనుభవముగలిగిన తరువాతను తలఁచుటకు యుండుగను. వాసనారూపమగు సంస్కారమునుబట్టి స్థూలముగ నే

ద్యముయొక్క నానారూపముతోఁ దనయాత్మయందుఁ గూడియుండును. అని స్ఫురితి (తలచుట) వేఱొండురీతిని గలుగకపోవుటచేత నొప్పుకొనఁబడినట్లు "బహుస్యాం ప్రజాయేయేతి" అను సృష్టితలంపు వేఱొకతీరున నుపపన్నముకాక పోవుటచేత స్థూలక్రియారూపమగు ఘటపటాదికమైన వేద్యజాతము వశించినను సూక్ష్మజ్ఞానరూపమగు ఘటాదికము పరమేశ్వర సంబంధములగు జ్ఞానక్రియలు లక్షణముగగల విమర్శశక్తినిబట్టి చిదానందమునందు నేకలోలంబగుచునుండు నని యొప్పుకొనకతీరదు. ఇందుకు నిచ్చయము జ్ఞానము గ్రియయు విషయములతోఁ గూడియుండునను నియమమే హేతువు। కనుక నే కడవ మొదలుగఁ జూపట్టుచున్న ప్రపంచమునకు సత్తయు (నిలుకడయు) స్ఫురత్తయు (విస్ఫురణమును) నను వీనిసంబంధము సరిపడియున్నది కాని వేఱొకతీరున సరిపడదు। అది సరియేగదా ప్రపంచమునందున్న సత్తయు స్ఫురత్తయును, స్వభావసిద్ధములైనవియా? ఒక యుపాధినిబట్టి వచ్చినవియా? స్వతస్సిద్ధములంటిమా? కర్తృత్వము జ్ఞాతృత్వము లేనిదియు, నిర్బాధకమగు పక్షమునందుఁ జేరినట్టియు, ఉత్పత్తి వినాశములుఁగలదియు నగుదానికి స్వభావముగ సత్తగాని స్ఫురత్తగాని సంభవింపవు। ఏల? అట్లేని జడము కాకపోవలసివచ్చునని హేతువు। మఱియు నైయాయికులును జాతికి సత్త నిత్యమైనదని యొప్పుకొనిరి। నిత్యమునకు ననిత్యమునకును బరస్పరవిరోధమువలన సంబంధము సరిపడుటయే లేదు। ఇక సోపాధికములంటిమేని సత్తాస్ఫురత్తలు ప్రపంచమునందెచ్చోటనున్నవై భాసిల్లుచున్నవి? అను నాకాంక్షయందు బ్రహ్మమునందున్నవని కడపటికి నొప్పుకొనకతీరదు। అట్లుకాగా బ్రహ్మమునందలి సత్తాస్ఫురత్తల సంబంధము ప్రపంచమునకుఁ జెప్పఁదగి యున్నది.

సరే యిట్లేని ప్రపంచము సద్రూపముగలదైయున్నదా? అసత్స్వరూపముగగలదైయున్నదా? సద్రూపమంటిమా? సద్రూపమునకు వేఱొండుసత్తయొక్క సంబంధము నపేక్షించుట యసంభవము. ఇక నసద్రూపమంటిమా? అసత్తునకు సత్తయొక్కసంబంధము సంభవింపదు। ఇంతియకాక, ఈప్రపంచము బ్రహ్మమునకంటె భిన్నముగాకావున నున్నదై యాసత్తాస్ఫురత్తలతో సంబంధము నపేక్షించియున్నదా? బ్రహ్మమునందే యుండి వానితో సంబంధము నపేక్షించియున్నదా? బ్రహ్మమునకంటె వ్యతిరిక్తమగు ప్రదేశమే లేదుగాన బ్రహ్మభిన్నదేశమునందుండి యపేక్షించుననుట సరిపడదు। బ్రహ్మమునందే యుండి సత్తాస్ఫురత్తలను గోరుచున్నదంటిమా అసత్తాస్ఫురత్తలసంబంధములేక యాబ్రహ్మమునందు నునికిసంభవింపదుగాన మఱల నాసత్తాస్ఫురత్తల యపేక్షయేగలుగదు కావున సర్వస్వతంత్రులును స్వయంప్రకాశ స్వరూపులునగు శ్రీపరబ్రహ్మభట్టారకులవారి సంబంధమును, పైనిఁ జెప్పఁబడిన భేదము నభేదమును నమహాత్మ్యటయందు సమర్థతగల తమ విలాసశక్తియొక్క జ్ఞానక్రియా

కముల విజృంభణమయమగుచున్న దీస్థావరజంగమరూపమగు ప్రపంచమని రహస్యము। ఇందుకు "బ్రహ్మైవేదం సర్వం- సర్వం ఖల్విదం బ్రహ్మ" అను మొదలగు శ్రుతులు ప్రమాణము॥ ఇట్లు చెప్పుటచేత "ప్రపంచము సత్తే అయినచో బాధింపఁబడునది కాకపోవును; అసత్తేయైనచోఁ దోపట్టకపోవును ఇట్లుగావున జగత్తు సత్తుగాని యసత్తుగాని కాదు. కేవలము భ్రమమయము" అని పలికెడు వివర్తవాదులు నిరసింపఁబడిరి.

అది యెట్లనిన ఘటమునకు బాధయనగా స్వరూపనాశము కాదు; ఇక నేమనిన, స్థూలరూపమున నింద్రియగోచరమగు బదార్థము కాలశక్తివశమునఁ దనకు నుపాదానభూతమగు విమర్శయొక్క రూపమున నుండుటయే యగును. ఇందుకు ఉత్పత్తియు వినాశమునుఁ బ్రతియోగితోఁ గూడియుండునద్ది యని చెప్పఁబడుటంజేసియు స్మరణలేనిచో వేరొండురీతిని సృష్టితలఁపు సరిపడకపోవుటచేతను. చెప్పనిచ్ఛగించుటకు ననువర్తి చూపఁబడి యుండుటవలనను, ఇచ్ఛయు జ్ఞానమును గ్రియయు విషయములతోఁగూడినవి యను నియమము వలనను అని హేతువు। "జగత్తు అసత్తే యైనచో నగుపడకయే పోవలెను" అని నుడివినదియు సత్తేయని మేము చెప్పిచూపుటవలనను. అసత్తను వారిచే ననత్తని యొప్పకొనఁబడిన కుందేటికొమ్ము మొదలగునవిగూడఁ దోపట్టుచుండుటవలన బాగులేదు। అది యెట్లనిన, విడుచుట గైకొనుట లోనుగాఁగల లోకవ్యవహారము, నాచే విడువఁబడుచున్నది, నాచేఁ గోరఁబడుచున్నది. నాచేఁ బ్రకాశిలఁజేయఁబడుచున్నది. చూడఁబడుచున్నది అని తనయాత్మప్రకాశముయొక్క కలిమియే జీవనముగఁగలదగుచు స్ఫురింపుచున్నదనునది సుప్రసిద్ధము గావున నా స్ఫురించుట యొప్పకొనఁబడిన సంపెంగపూవునందును నొప్పకొనఁబడని గగనారవిందము మొదలగుదానియందును జాతివిశేషరూపమున వ్యాపింపుచున్నది. అట్లు వ్యాపింపనియెడల నాకసపుపువ్వని స్ఫురింపకపోవును. గావునఁ దనయాత్మయొక్క స్ఫురత్తయే (స్ఫూర్తియే) కడవ వలువ లోనగు నాయావ్యక్తుల వ్యవహారమునకు జీవనమై యున్నది. సామాన్యమైనదియే పదార్థము; సామాన్యమనునది వేరొండుపదార్థము కాదు। అందు ఘటము పటము మొదలగు వ్యక్తులయొక్క వికల్పములే (భేదములే) విశేషములు; నిర్వికల్పస్వరూపమగు మహాప్రకాశమే సామాన్యము। ఇట్లు కాగా "ననుసరించి వచ్చిన వ్యవహారము నిబంధనముగ(హేతువుగఁ) గలది సామాన్యము" అని పలికెడు వైశేషికులు మొదలగువారు తిరస్కరింపబడిరి.

"వీడిట్టివాఁడు" అనుపట్ల వీడు అని ప్రకాశము అభేదమునకు హేతువగుట వలనను, ఇట్టివాఁడు అని విమర్శము భేదమునకుఁ గారణమగుటవలనను, ఇది యట్లుండ సామాన్యము మొదలగునవి ప్రపంచమునందు నంతర్భూతములై యుండుటవలనను, ప్రకాశము ప్రపంచముయొక్క సామాన్యమునకుఁ గారణమ

గుటవలనను కడవ వలువ మొదలగుc బరిచ్ఛిన్నములగు వస్తువులు హేతువులు కా నేరవు। ఇట్లైనచో సంపెంగపువ్వు మొదలగువానికంటె నాకసపుపువ్వు కుం దేటికొమ్ములోనగు వానికి నేమివిశేషమున్నది? కల్లయగుటయే విశేషమనిన నాకసమును బువ్వును వేర్వేరనుండుటవలనc గల్లయగుటయనునది కూన్యముగు టకాదు. ఆకసమునకునుc బువ్వునకును నొండొంటికిc గార్యకారణభావరూప మగు సంబంధము లేమింజేసి దానిం బురస్కరించుకొని కూడియున్న దానికిని మింటిపువ్వునకును నసత్త్వము (కల్లయగుట) యని పలుకవలదు. అన్యోన్యాశ్ర మము (ఒకటికొకటియగుట) నకు వేర్వేరc బర్యాలోచించుటలో నవకాశము సంభవింపదు. సంభవించినయెడల భేదవాదమును ఖండించునపుడు జెప్పcబడిన యాత్మాశ్రయము మొదలగు దోషములు పట్టును। మింటికిని బువ్వునకునుc గలి పెడు సంశమే లేనియెడల దానిని నిషేధించుటకే వ్యాఘాతముకలుగును. నిషే ధము ప్రతియోగియొక్క సత్త్వను బ్రసిద్ధిని నపేక్షించియుండును. కలిపెడుసంశ మ దోపట్టుచున్నదా? లేదా? తోపట్టుచునుండెనేని నదియపుడొప్పుకొన బడిన దియే యగును. తోపట్టనియెడల నపుడు మేళకాంశము లేదు అనుటకు వలనుబ డనేబడదు। సరేకాని పువ్వునందు నాకసపుసంబంధమైనదియగుట నిషేధింపcబ డుచున్నదిగానc బ్రతియోగియొక్క (సత్తునకుc బ్రతిపక్షముయొక్క) ప్రసిద్ధి కలదనిన లేదు; వేరొకపట్టునc బ్రసిద్ధమైయున్న కడవయిచ్చోటలేదు అనుపగిదిని చెప్పcబడని పువ్వునందు మింటిసంబంధమైనదగుట ప్రసిద్ధమా? యప్రసిద్ధమా? ప్రసిద్ధమైనచో నొప్పుకొనcబడినదియే యగుటవలన మింటిపువ్వు అసత్తు (కల్ల) యనుట యుక్తముకాదు. ప్రసిద్ధముకానియెడల నప్రసిద్ధమైనదానిని లేదని ని షేధించుటయే సంభవింపదు. అదిగావున నిరుతెఱంగులను మేళనమునకుc బ్రతీ తి సంభవింపుచున్నది. ఇది, కల్లయగుటనే కల్లగcజేయుచున్నది. సంపెంగ మల్లె మొదలగు పువ్వులతోపాటుగ మింటిపువ్వునకును వ్యవహారసమయమునం దుc బక్షపాతము లేకపోవుటవలన నాగగనకుసుమము సత్తాస్వరూపమేయగును.

సరే మింటిపువ్వు సత్తాత్మకమయ్యెనేని సంపెంగ మొదలగు బువ్వులవ లె ననుభవమునకు నేలరాలేదు? అనిన నిజమే మహాయోగులు వేరొండునుపా దానము నపేక్షింపక తమయొక్క సంకల్పమాత్రమున గగనకుసుమాదికమును బడయుచున్నవారు అని పురాణములు ఆగమములు మొదలగువానియందు సు ప్రసిద్ధము. తత్త్వకథయందున్ననో సత్తు, విద్యాపదమునకు లోబడియుండునపు డు సంపెంగ మల్లె మొదలగు దక్కినపువ్వులకంటె గగనప్రసూనమునకు విశే షమెద్దియును లేదు. సత్తు మాయాపదమునకు లోబడియుండునపుడన్ననో సం పెంగపువ్వు మొదలగునవి విధియు నిషేధమునను నిఱుతెఱంగులంబరగు వ్యవ హారమునకుc దగియుండును; మింటిపువ్వును నిషేధించినమాత్రాన నెల్లరకు సు

వరోగింపఁదగినది కాకపోవును. అది నిత్యము। ఇందుకు "అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహ మర్జున!" అను భగవద్వాక్యమును, "సత్యం చానృతంచ సత్యమభవత్" అను శ్రుతియును ప్రమాణములు. వీని యర్థమెట్లన్నన, చావులేకపోవుటయుఁ గాపును, సత్తును అసత్తును నేనేయైతిని। సత్తును అసత్తును సత్తేయగును అని ఇట్లు ప్రపంచము సదసత్తులకు విలక్షణమైనదని చెప్పు వివర్తవాది నిరసింపఁబడెను।

అదిగావున మాయాపదమునందుఁ బ్రపంచమునకు బ్రహ్మమునకు భేదము నభేదమును, విద్యాపదమునందు నభేదమేయని సిద్ధాంతము. ఏర్పాటునుబట్టి వచ్చిన భేదమునకు నభేదముతో విరోధములేదు. ఏలొ? దానికంటె నేర్పఱుపఁబడుటవలనను, అట్లు ప్రతిపాదించుటవలనను, అది విమర్శశక్తియొక్క సామరస్యము స్వరూపముగఁగలదని ప్రతిపాదించుటవలననని తాత్పర్యము॥

సరేకాని ఇట్లు చెప్పఁబడిన తీరునఁ బ్రపంచము నిత్యమని తోఁచుటవలన మోక్షము లేకపోవుటయు ముక్తుఁడైనవానికిఁగూడ బంధమును బ్రసక్తించు ననిన నట్లుకాదు। బ్రహ్మమునకును బ్రపంచమునకును గేవలము భేదమేయను వాదమునం దీయనిర్మోక్షప్రసంగము సంభవించును; సామరస్యరూపమగు (సమరస భావాత్మకమగు) నద్వైతవాదమునందన్ననో యిదిపట్టుటలేదు।అదియుక్తమే,ఇది యిట్టిదిఅనినిర్దేశింపఁదగినదగుటచే నేకాంతముగఁ దగినరూపముగల,విడువఁదగినదానియొడలను గైకొనఁదగినదానియెడలను నుపేక్షాబుద్ధిచేతఁగూర్పఁబడిన కేవలభేదము లక్షణముగగల స్థూలక్రియారూపమగు మాయాపదమునందు కడవ మొదలగునవి నీళ్లనుదెచ్చుట మొదలగుఁబనులను జేయుచునుండునట్లు నేను ఇదియని జ్ఞేయమునకును జ్ఞాతకును (తెలియఁదగినదానికిని తెలిసికొనువానికిని)సామానాధికరణ్యము (సరియగు నొకటియేయగు మనికిపట్టుగలిగియుండుట) వలన వికల్పములోఁగూడిన భేదాభేదముల ప్రసిద్ధిరూపమగు నంతఃకరణమనబడు సూక్ష్మమగు మధ్యమాపదమునందు వ్రేలితోఁజూపరానిదగుటచే జ్ఞానరూపమున భాసిల్లుచున్న యవస్థయందును, ఇదినేను అను విద్యాపదమునందు వికల్పములేని యించుక భేదప్రసిద్ధిలక్షణముగ గల కారణముయొక్క యిచ్ఛారూపమగు పశ్యంతియందు నిచ్ఛారూపమునఁ దోపట్టుచుండు నవస్థయందును, నేనేయని భేదమునకు సహింపక కేవలవాసనతోఁగూడిన తుర్యపూత్మయందు జ్ఞానస్వరూపమున నుండుటయందును నీళ్లను దెచ్చుట మొదలగుపని లేనివియగును. ఇంతకంటెను స్వాతంత్ర్యమును స్వయంప్రకాశత్వమును లక్షణముగఁగల తుర్యాతీతమగుఁ బరావస్థనుఁబొందిన ప్రధానప్రమాతయగుఁ బరమశివుని భూమికయందు నేనయితివని యకర్మకమునుఁ బూర్వోక్తక్రమవిరహితమును నసాధారణానుభవరూపమును సర్వపరిపూర్ణమునగు సచ్చిదానందస్వరూపమునందు నేకల్లోలము యుండునప్పుడు భేదవర్గమునంబంధమగు వాసనయొక్క లేశముగూడ లేద

న స్వానుభవసిద్ధము। ఇట్లుకాఁగా స్థూలరూపముగఁ బ్రపంచములోఁ గూడుకొని న (సంబంధించియున్న) సుఖము దుఃఖము మోహము నను వీనిచేఁ దుష్టమగు వేద్యము లక్షణముగాఁగల బంధముగూడఁ దేశికేంద్రుని యనుగ్రహమువలనఁ బొందఁబడిన సంపూర్ణమగు పరశివానంద భావరూప ప్రకాశముచేతఁ బోయిన మాయాసంకోచముగల సాక్షాన్ముక్తుఁడగు మహాయోగి స్వాత్మతో నభిన్నమగు స్వరూపముగలదియగుటవలన దానివలనఁగలుగు ప్రతిబంధరూపమగుఁ బనినీఁజే యునదికాదు; ఇకను ముక్తినొందినవానికిఁగూడ మరల బంధమనునది యీశ్వరుని నియతమగు శక్తియొక్క బలిమివలన మోహపురస్సరముగ స్వస్వరూపమునందుఁ బ్రవేశించిన యోగి మరల సంసారములోనికి వచ్చుట; గురువు శాస్త్రము స్వానుభవమునను మూడిటియొక్క ప్రమాణపూర్వకముగఁ బ్రవేశించి బ్రహ్మతాదాత్మ్యమును బొందినవాఁడు మరల నిందులోనికి వచ్చుటలేదు. ఇందుకు "ననపునరావర్తతే" అను శ్రుతియు, "యద్గత్వాననివర్తంతే తద్ధామ పరమంమమ" అను స్మృతియునుఁ బ్రమాణములు।ఇదియును శ్రీకాళిదాసభగవత్పూజ్యపాదులచేఁ జిద్గగనచంద్రికయందుఁ జెప్పంబడియెను "మాతృమేయమితి సాధనాత్మికా త్వత్క్రతౌ న్నిమతి యావికల్పధీః। తత్స్వరూపమకళంకితం తయా కస్య దేవి! విదుషో నముక్తిదం" అనగా ఓదేవి! నీచేఁజేయఁబడిన ప్రమాతయుఁ బ్రమేయము నను సాధనములు స్వరూపముగగల యేవికల్పబుద్ధి బొడముచున్నదో, దానిచేత దూషింపఁబడని యుపనిషత్ప్రసిద్ధమగు నాత్మస్వరూపము జ్ఞానియగు నెవనికి మోక్షము నొసగదు? ఒసగునని యర్థము। శ్రీదూర్వాసో మహర్షి పాదులచేఁగూడ జెప్పఁబడియె "ఐక్యాచ్చిత్సత్త్వయోశ్చ దిదమహమితిచ ద్వంద్వభావస్యకర్మ బ్రహ్మేతి ద్వైతబుద్ధ్యోర్దినకర శశినోరండవిధ్యండయోశ్చ। ప్రాణాపానాఖ్యవాయ్వోస్సుకృతదురితయోస్స్వద్వయదా సామరస్య ప్రాదుర్భావస్తదాత్వం భలసి సదసదానంద నాథః పరాగ్నిః" చిత్తునకును సత్తునకును, ఇది నేను అను రెండింటికిని, కర్మ వేరు బ్రహ్మము వేరు అను భేదబుద్ధులకును, సూర్యునికిఁ జంద్రునకును, పిండాండమునకును బ్రహ్మాండమునకును, ప్రాణవాయువునకును అపానవాయువునకును, పుణ్యమునకును పాపమునకును, ఏకత్వమువలన నెప్పుడు సమరసభావ మావిర్భవించునో యప్పుడు సత్తు అసత్తు అను వీనియానందమునకు నధిపతివగునీవు పరాగ్నివి (చిదగ్నిస్వరూపుఁడవు) అగుదువు.

ఇట్లుకాఁగా, వర్ణములు, పదములు, మంత్రములు, తత్త్వములు, భువనములు, కళలు అనఁబడు శబ్దార్థములు స్వరూపముగగల షడధ్వములయొక్క విస్తారము లక్షణముగాఁగల ప్రపంచముయొక్క సమన్వయము లెస్సగఁ బ్రతిపాదింపఁ బడినది.

కేవలశబ్దములనుబట్టి సమన్వయించెడు పక్షమునందుఁగూడ సగుణము ని

ర్గుణము విధి నిషేధము మోక్షము అను వీనిం దెలుపు శాస్త్రములు ముఖ్యప్రకాశము నముఖ్యప్రకాశమును లక్షణముగఁగల కల్పింపఁబడని బ్రహ్మతను బ్రతిపాదింపుచున్నవని భేతవాదమును ఖండించెడు ప్రసంగములోఁ జూపఁబడెనుగాన నొక శాస్త్రము ప్రమాణము, వేరొక శాస్త్రము ప్రమాణము కాదు. అను కల్పనయు లేదని యెఱుంగునది.

సరేకాని ప్రపంచముయొక్క యావిర్భావము తిరోభావము (తోఁపట్టుటయు తోఁపట్టకుండుటయు) పరమేశ్వరుని శక్తియొక్క స్వరూపములేయని యొప్పుకొనుటచేత నిత్యములగుటం జేసి యావిర్భావతిరోభావములనగా నుత్పత్తివినాశములని వక్కాణించుటవలన నెల్లప్పుడు సృష్టియు సంహారమును నగుచుండవలయుననిన నట్లుకాదు. ఎందుచేతననగాఁ బ్రదేశవిశేషములనుఁబట్టి యొకచో సృష్టియు వేరొకచోట సంహారమునుఁ గన్పట్టుచున్నవి. ఇకను "సదేవసౌమ్యేదమగ్ర ఆసీత్" అను మొదలగు శ్రుతులవలన సమస్తప్రపంచము నుపశమించుట వినఁబడుచున్నదిగాన దేశభేదమునుబట్టి సృష్టిసంహారము లగుననుటకు వీలు లేదని యనవలదు. ఏలయనిన శ్రుతులవలన సర్వజగదుపరమణము దెలియఁబడుచున్నను, ప్రపంచసంబంధమగు భేదమునకు సంహారము తిరోభావము, అభేదమునకు నావిర్భావము, మరలఁ బ్రపంచసృష్టియందు నభేదమునకుఁ దిరోభావము అభేదమునకు నావిర్భావమునగునుగాన విరోధములేదు. గావునఁ బైనిఁ జూపిన షడధ్వములయొక్క విస్తృతిరూపమగు ప్రపంచముయొక్క యావిర్భావములోనగు నైదుపనులను జేయుటయందలి గొప్పపాండిత్యము, బ్రహ్మమునకు నసాధారణమగు లక్షణమనుట సిద్ధము.

సరేకాని "అజామేకాం లోహితశుక్లకృష్ణాం" అను మొదలగు శ్రుతిచేతఁ బ్రపంచముయొక్క కర్తృత్వము మూలప్రకృతికిఁగూడ నున్నట్లు వినఁబడుచున్నది. గాన నాలక్షణ మెట్లు సిద్ధించినది? అనియాశంకించి చెప్పఁబడుచున్నది॥ సూ॥ "ఈక్షతేర్నాశబ్దం" అను సూత్రమునకు నర్థమెట్లనిన "కథమసతస్సజ్జాయేత" అనుశ్రుతిచేత బ్రహ్మప్రకాశముయొక్క యనుగ్రహములేనిచోఁ దనకు నునికియేలేనిదియు, గావుననే వాక్తృత్వముయొక్క పరామర్శలేనిదియుఁ, గాయికతత్వమునందుమాత్రముండునదియు నగుఁ బ్రధానము ప్రపంచపంచకృత్యకరణపాండిత్యమను బ్రహ్మలక్షణముగలది, న= కాదు; ఏల? ఈక్షతేః= "సదేవసౌమ్యేదమగ్ర ఆసీత్" అని మొదలుపెట్టి "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి" అనుశ్రుతియందు సాదమును పేరంబరగు బ్రహ్మమునకు "ఈక్ష దర్శనాంకనయోః" అను ధాతువునుఁబట్టి జ్ఞానక్రియలతోఁ గలయికలేని యిచ్ఛాశక్తి రూపమగుఁ బశ్యంతియనఁబడు వాక్కు స్వభావముగఁగలుగుట యాలకింపఁబడుటవలన నని ఈక్షతేః అనుపదమునకర్థము.

సరేకాని పైని "తత్తేజ ఐక్షత- తేఆపఐక్షత- ఆపః [illegible]మైక్షంత"

అను మొదలుగ గౌణముఖ్య విక్షణము జడమునకుఁగూడ సంభవింపవచ్చునని యా శంకించి దానికి నుత్తరమును నిరూపించుచున్నారు.

సూ॥ "గౌణశ్చేన్నాత్మశబ్దాత్" అని యీసూత్రమునకు నర్థమెట్లనిన ఈక్షణరూపమగుఁ గ్రియకు గౌణత్వము సంభవింపదు. ఎందుచేతననగా "ఆత్మశబ్దాత్ = "హంతాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి - స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో!" అని పరామర్శయందు సృష్టిసంహారములందును కర్తకును జ్ఞాతకును స్వభావమగు, నుత్తమపురుషము నథమపురుషము మధ్యమపురుషమునను వీనియొక్క స్ఫురణయే లక్షణముగగల యాత్మ పదముయొక్క ప్రయోగమువలననని ఆత్మ శబ్దాత్ అను పదమునకు నర్థము॥

పరోక్షాని కర్తకును జ్ఞాతకును స్వభావమగు మూడుపురుషములయందున్న స్ఫూర్తి లక్షణముగఁగల యాత్మ శబ్దముచేత జీవుఁడుగూడఁ జెప్పఁబడుచున్నందున జీవుడే మీదఁజెప్పఁబడిన బ్రహ్మలక్షణములయొక్క సంపత్తిగలవాఁడగుగాక యని యాశంకించి యుత్తరమును జెప్పుచున్నారు.

సూ॥ తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్" అని తన్నిష్ఠస్య = ప్రకృతిచే జడప్రాయముగఁజేయఁబడిన దేహముగల, త్వంపదవాచ్యుఁడగు (మహావాక్యమునందలి త్వం అనుపదముచేఁ జెప్పఁదగిన) పురుషునకు "స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో" అని మోక్షోపదేశాత్ = మోహమునుఁ దొలగించుట ద్వారా ప్రత్యభిజ్ఞానమును (అది నీవైతివని) ఉపదేశించుటవలన. అని

ఇందునుగూర్చి వేరొకయుక్తిని సూత్రకారులు చెప్పుచున్నారు.

సూ॥ "హేయత్వావచనాచ్చ" అని హేయత్వ - అవచనాత్ = విడువఁదగినదియని శ్రుతియందుఁ జెప్పకపోవుటవలన అనగా "కిం కారణం బ్రహ్మ" అని మొదలుపెట్టి "కాలస్వభావో నియతిర్యదృచ్ఛా భూతాని యోనిః పురుష ఇతి చింత్యం। నశ్వాత్మ భావాదాత్మాప్యనీశః సుఖదుఃఖహేతోః। క్షరం ప్రధానమమృతాక్షరం హరః। క్షరాత్మానావీశతే దేవ ఏకః। తస్మాత్సర్వగతశ్శివః। ధ్యాయీతేశానం ప్రధ్యాయితవ్యం। సర్వమిదం బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాస్సంప్రసూయంతే। సర్వాణి చేంద్రియాణి సహభూతైః। శివఏకో ధ్యేయ శ్శివంకరః సర్వమన్యత్పరిత్యజ్య" అను మొదలగు శ్రుతులయందు జడవర్గము జీవవర్గము విడువఁదగినదిగాఁ జెప్పి పరబ్రహ్మము విడువఁదగినదియని చెప్పకపోవుటవలనని యర్థము। బ్రహ్మ విష్ణ్వాది మొదలగు జీవులును ప్రధానమును ప్రధానకార్యములగు భూతములును చావుపుట్టువులు లక్షణముగగలవియై విడువఁదగినవిగాఁ జెప్పుటవలనఁ బ్రధానమునకును జీవునకును మీదఁజెప్పఁబడిన బ్రహ్మలక్షణములు మొదలగువాని సంపత్తి సంభవింపదని ఫలితార్థము॥

సూత్రమునందలి చకారముచేత శ్రుతియందలి యేకవిజ్ఞానమూలక సర్వవి

జ్ఞాన ప్రతిజ్ఞకు విరోధము గనుపరచఁబడినది. ఆప్రతిజ్ఞయెట్టిదనిన "తంతమా దేశ మప్రాక్ష్యో యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతమి తి। కథంనుభగవ స్సఆదేశో భవతీతి। యథా సౌమ్యైకేన మృత్పిండేన సర్వం మృ న్మయం విజ్ఞాతంస్యా ద్వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవస త్యం। ఏవం సౌమ్యస ఆదేశో భవతి" అనగా శ్వేతకేతువను కుమారుఁడు చిరకాలము గురుకు లవాసము జేసి సకలవిద్యలనభ్యసించి నేను సమస్తమును దెలసికొనినవాఁడనై తినను నభిమానముతో నింటికివచ్చినతరువాతఁ తండ్రి యతనితో నిట్లనియెను. దే నినిఁదెలసినతోడనే ఆలకింపఁబడనిది యాలకింపఁబడునో, ఒప్పుకొనబడనిదియొ ప్పుకొనఁబడునో, తెలియఁబడనిది తెలియఁబడునో యట్టి యాదేశమును (అజ్ఞా ను) గూర్చి మీగురువుగారి నడిగితివా? అనియడుగగాఁ గొడుకు రిచ్చవడి "తం డ్రీ! అట్టి యాదేశమెద్ది? యగును" అని తెలియవేడెను. అప్పుడు జనకుఁడు "ఓపుత్రా! ఒకమట్టిముద్దను దెలసికొనినతోడనే దానివలనఁగలుగు ఘటశరావా దులన్నియు మృత్తికయొక్క వికారములే వీనియొక్క పేళ్లు నాకారములకే భేదముగాని వేరొండులేదు. యివియన్నియు మట్టియేగాని వేరుకాదు. ఇట్లేయా యాదేశముఁగూడ నగుచున్నది. అని శ్రుతివాక్యమునకు నర్థము.

ఇట్లు శ్రుతివాక్యముయొక్క యుపక్రమమునందలి వినికిరివలన "సదేవ సౌమ్య" అనుమొదలగువట్లు సచ్ఛబ్దము చేత (సత్ అను పదముచేత) ప్రకృతి చెప్పఁదగినది యైనచో నాప్రకృతినొకదానిని దెలయుటచేత దానియొక్క కా ర్యములగు వికృతులయొక్క వికారములే దెలియఁబడును గాని పురుషవర్గము ప్రకృతికార్యముకాదు గానఁ దెలియఁబడదు.

ఇకను ప్రకృతి ప్రపంచమునకుఁ గారణముగాదనుటకు వేరొకయుక్తిని జెప్పుచున్నారు. సూ॥ "స్వాప్యయాత్" అని, స్వ- అప్యయాత్ = తనయం దు లయమగుటవలన శ్రుతియందలి సత్ అను శబ్దముచేఁ దెలియఁబడు వస్తువు ఆత్మయే యని యూహింపఁబడుచున్నది. "యత్రైత త్పురుషస్స్వపితి నామ సతా సౌమ్యతదాసంపన్నో భవతి। స్వమపీతో భవతి। తస్మాదేనం స్వపితీత్యాచక్ష తే। అను శ్రుతియందుఁ జెప్పఁబడినతీరునఁ బురుషునియందు జాగ్రదవస్థలో నే త్రేంద్రియము మొదలగు నింద్రియములనుబట్టియు, స్వప్నావస్థయందు మనస్సు నుబట్టియు, సుషుప్త్యవస్థయందుఁ బ్రాణవాయువునుబట్టియు, మూలప్రకృతికిఁ దుర్లక్ష్యరూపమగుఁ బరమాత్మయందు లయమువలనఁ బ్రధానము సచ్ఛబ్దముచేఁ జె ప్పఁదగినది గాదని భావము.

మఱియు నింకొకయుక్తిం జెప్పుచున్నారు॥

సూ॥ "గతి సామాన్యాత్" అని అనగా సమస్తవేదాంతములయందెల్లయెడల ను చైతన్యమే జగత్కారణమని సాధారణముగఁ దెలియఁబడుచున్నది ఎట్లన గా "యథాగ్నేర్జ్వలత స్సర్వాదిశో విస్ఫులింగాః విప్రతిష్ఠేరన్నేవమేతస్మా

దాత్మనః స్సర్వేప్రాణా యథాయతనం ప్రతిష్ఠంతే, ప్రాణేభ్యో దేవా దేవే భ్యో లోకాః" అనియు "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః। ఆ కాశా ద్వాయుః" అను మొదలగు శ్రుతులం ఆత్మ జగత్కారణమని ప్రతిపా దింపుచున్నవని సూత్రార్థము।

మఱియు నాత్మ ప్రపంచకారణముగుటకు నింకొకయుక్తిం జెప్పుచున్నారు॥ సూ॥ శ్రుతత్వాచ్చ॥ అనఁగాఁ దక్కిన శ్రుతులయందును శ్వేతాశ్వతరోపని షత్తునందును మంత్రోపనిషత్తునందును ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడుం గానియాడి యిట్లు వినఁబడుచున్నది "న కారణం కరణాధిపాధిపో నచాస్య కశ్చి జ్జనితా న చాధిపః।" ఆయాత్మ సర్వకారణము, ఇంద్రియాధిష్ఠానదేవతలకు నధిపతి, దీని కి జనకుఁడును నధిపతియు నెవ్వఁడును లేఁడు. అని వినఁబడుచుండుటవలన నని సూత్రార్థము

ఇట్లు అధికరణము లైదిటిచేతను, జడవర్గముయొక్కయు చేతనజాతము యొక్కయు వివేచనమును, జీవేశ్వరులయొక్క విభాగమును, బంధమోక్షముల యొక్క యేర్పాటును, భోగముయొక్క కలియికయు, నధికారియొక్క నిరూ పణమును, నితరదర్శనకర్తలచేతఁ జెప్పఁబడిన ప్రమాణములకు విలక్షణ మగు స్వభావమగు విమర్శశక్తి లక్షణమైన యాగమప్రమాణముచేతఁ బ్రతిపా దింపఁబడిన పంచకృత్యములను జేయుటయందలి గొప్పపాండిత్యమును నసాధార ణలక్షణమును, సమస్తవస్తువులయందు నతకడకయుండిన సత్తయు స్ఫురత్తయు (స్ఫురింపుచుండుటయు) బ్రహ్మాత్మకములగుటయను సంబంధమును లెస్సగ ను పపాదింపఁబడినవని తెలియునది.

ముందుఁ జెప్పఁబోయెడు సమన్వయాధ్యాయముయొక్క యర్థము సమన్వ యాధికరణముచేత వివరింపఁబడినది.

అవిరోధాధ్యాయముయొక్కయు ఫలాధ్యాయముయొక్కయు నర్థము ఈ క్షణాధికరణమునందు నంతర్భూతమై యున్నది.

సాధనాధ్యాయముయొక్క యర్థముగూడ మొదటి సూత్రముచేత నుత్త మాధికారినిగూర్చి వెల్లడిచేయఁబడినది. మధ్యమాధికారినిగూర్చి నైదుపాదముల యందుఁ జెప్పఁబడినది. అధమాధికారినిగూర్చి కోరఁబడిన శాస్త్రమెల్లనుపదేశిం పఁబడినదని యెఱుంగునది.

ఇంతకుముందే పూర్వమీమాంసా సిద్ధాంత ఖండనమయూఖమునందు వే దాంతములు కర్మప్రతిపాదకములగుట సంభవింపదని నిరూపించుటవలన నిందు నుపనిషత్తు లు కర్మబ్రహ్మపరములను శంకను మేము చేయలేము.

"అనాది సిద్ధనాచ్ఛాంతా చ్ఛివాత్పరమ కారణాత్। ఇచ్ఛాశక్తి ర్వని ష్క్రాంతా తతో జ్ఞానం తతః క్రియా॥ తతో పన్నాని భూతాని భువనాని చ తుర్దశ। యత్కించి ద్వాఙ్మయం సర్వం మాతృకోద్భవమ్" అనగా నా.

దియగు నంతమును లేనివాడును, శాంతమూర్తియు, సమస్తమునకు ముఖ్యకారణుండును, నగు బరమశివునివలన నిచ్ఛాశక్తి వెలువడినది; దానివలన జ్ఞానమును నాజ్ఞానము వలనం గ్రియయుం బొడమెను. ఆక్రియాశక్తివలన సకలభూతములును నీ జడజగములును బుట్టినవి; వాఙ్మయరూపమగు శబ్దజాలమెల్లను వర్ణమాతృకలవలన జనించినది. అది యామ్నాయములయందుం జెప్పంబడినతీరున మొదటిజిజ్ఞాసాసూత్రముచేత నిచ్ఛాశక్తియు, ''జన్మాద్యస్యయత'' అనుపట్లం గ్రియాశక్తియు, ''ఈక్షతేః'' అను సూత్రముచేత జ్ఞానశక్తియుం జూపంబడినది।

ఇంతియగాక జిజ్ఞాసాసూత్రముచేతం దన సత్తామాత్రమే లక్షణముగాఁగల బ్రహ్మమును నిర్దేశించి, రెండవసూత్రముచేత నాబ్రహ్మముయొక్క అసాధారణమగు లక్షణమునుం జెప్పి, మూడవసూత్రముచేత స్వయంప్రకాశమగు నాబ్రహ్మముయొక్క స్వాత్మవిమర్శరూపములగు నాగమప్రమాణములచేం దెలియందగిన మహదైశ్వర్యమునుం బ్రతిపాదించి, నాల్గవసూత్రముచేత నాబ్రహ్మసత్త సమస్తములయిన శబ్దములయు వానియర్థములయు విస్తరమును వ్యాపించియుండుటను స్పష్టపరచి, ఐదవ యధికరణముచేత నాబ్రహ్మసత్త జడముతోపాటుది యగునేమోయని యాశంకించి దానికింగల సర్వోత్తమమగు వీక్షణమును (స్పష్టితలపును) బ్రకటించి, ఆయీక్షణము జీవునకు నుండరాదా? యని యాశంకించి బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, శివుండు, సదాశివుడు నను నైదుగురు బ్రమాతలకు విలక్షణమగువారిని సృజించుట వారిని నియమించుట యను మహదైశ్వర్యముయొక్క సంపదగలుగుట ''హేయత్వావచనాచ్చ'' యను సూత్రముచేం జూపంబడినది. ఇట్లు చెప్పుటచేత బ్రహ్మప్రణవముయొక్క భాగములగు అకారము ఉకారము మకారము అను వీనిచేం జెప్పందగుటయు, నన్నిటికంటె యుత్తమమగుటయు మహదైశ్వర్యసంపద గలిగియుండుటయు ననంబడు సచ్చిదానందలక్షణములతో నిండియుండుట సూచింపంబడినది.

ఇట్టి లక్షణములసంపత్తి నిర్గుణబ్రహ్మవాదము (బ్రహ్మము నిర్గుణమను మతము) నందు సరిపడదు. ఎందుచేతననగా సత్తు చిత్తు ఆనందము నను వీనిలో సత్తుయొక్క కాలత్రయాబాధ్యత్వ రూపమగు నస్తిత్వము (నిలుగడగలయునికి) చిత్తుయొక్క వెలుగుటయు, బరమప్రియరూపమగు నానందమును స్వస్వరూపమునందు మాత్రము నిలచియుండుటంజేసి యిట్టులొకదానికొకటి పొందని ధర్మములు బ్రహ్మమేకరూపంబగుటవలన బ్రహ్మస్వరూపములగుట సంభవింపదు. ఒకవస్తువు రెండురూపములు గలదగుట సంభవింపదు। సంభవించినయెడల యాది మూడు రూపములు గలదగుటవలన ''ఏకమేవా ద్వితీయం బ్రహ్మ'' అను శ్రుతికి విరోధమగును; అపసిద్ధాంతము నగును. సత్తు చిత్తు ఆనందము అనునివి పర్యాయపదములయినచో వేర్వేరం జెప్పుట నిరర్థకమగును.

పరేశాని సచ్చిదానందములు మూడును ధర్మములగుటంజేసి అవచ్ఛేదము (ఏ

క్యాటు) చేయఁదగిన ధర్మికి (ధర్మముగలదానికి) భేదము లేకపోయినను ధర్మములకు భేదముండవచ్చుననిన నట్లు కాదు. ఏల? నిర్విశేషబ్రహ్మవాదమునందది సంభవింపదు గాన సచ్చిదానందములు బ్రహ్మస్వరూపములని కల్పనచేసినను భేదముగూడ సంభవింపదు. మామతమునందన్ననో "యాచిత్సత్తైవసాప్రోక్తా సానన్దైవ చిదుచ్యతే। యత్ర సచ్చిత్తయోర్వ్యాప్తి స్తత్రానన్దో విరాజతే। యత్రానన్దో భవేద్యత్ర సచ్చిత్తయోస్థితిః। ఏవం శంభు మయే భావే స్థితి భూతే వరాననే। సచ్చిత్సుఖయమశ్శంభు త్రిరూపస్సర్వవస్తుషు" అనగా చిత్తే సత్తే యనియు సత్తయే చిత్తనియుఁ జెప్పఁబడుచున్నది. ఈసత్తయుఁ చిత్తయు దేనియందు వ్యాపించునో దానియందు నానందము భాసిల్లుచుండును. దేనియందానందముగలిగి యుండునో దానియందు సత్తయుఁ జిత్తయు నుండును. ఇట్లు పదార్థము శివమయమయి యుండగా సచ్చిదానంద మయుఁడగు శివుఁడు సమస్తపదార్థములయందు మూఁడు రూపములుగలవాఁడై యున్నవాఁడు; అని యామ్నాయమునందుఁ జెప్పఁబడినతీరున సచ్చిదానందములు మూడును సమానమగు స్వరూపము గలవయినను మింటిపువ్వు కుందేటికొమ్ము మొదలగు లేనివస్తువులకంటె విలక్షణము లైనవని తెలుపుటకొఱకు సత్తు అని చెప్పఁబడినది. ఘటము సత్తు (కలది) ఘటము సత్తు అని జడవస్తువుగూడ సద్రూపమగుటచే సత్తైజడవస్తువునకు విలక్షణమైనదనుటకుఁ జిత్తు అనియు, జీవుఁడుగూడ సత్తు చిత్తును స్వరూపముగఁ గలవాఁడగుటవలన నాజీవునికంటె నుత్కృష్టత్వమునుఁ బ్రతిపాదించుటకొఱకు నానందమనియు వేర్వేర మూఁడుపదము లుపదేశింపఁబడినవి. ఇట్లు సచ్చిదానందములు ధర్మములుగను బ్రహ్మమా ధర్మములు మూఁడును గలదిగను అన్వయించు టయుఁ సరిపడియున్నది.

సరేకాని పైనిజెప్పినతీరున ధర్మిపరముగ నన్వయించుటయే సరిపడియుండగా ధర్మపరముగ నన్వయింపనేల? అని యనవలదు. సచ్చిదానందములు స్వరూపముగఁగల బ్రహ్మమునకు విమర్శాత్మకమగు నాధర్మముగలదని యొప్పకొననియెడలఁ దన సత్తకు భంగముగలుగును. ఎందుచేతననగా బ్రహ్మము తనకు లక్షణభూతమగు సత్తయను ధర్మములేనిదైనయెడల నాకసపుపువ్వు మొదలగువానింబోలి యసత్కల్పము (లేనిదానివంటిది) కావలసివచ్చును; ఇకను అట్లు చిత్తులేనిదైనచోఁ గడవమొదలగునదియుంబోలి జడము గావలసివచ్చును; ఆనందములేనిది యయ్యెనేని జీవునివలెనే దుఃఖము గలది గావలసివచ్చును.

సరేకాని సత్స్వరూపమగు బ్రహ్మమునందు సత్త్వమనునది యసత్తగునా? సత్తగునా? సత్తేయగుననిన మీదనీచేఁ జెప్పఁబడిన దూషణము పుట్టును. ఇకను అసత్తుఅనిన నసత్తైనచో నందును సత్త్వమున్నదా? లేదా? లేనియెడల ... శుష్కకుటీప్రభాతన్యాయము (తప్పించుకొని పోవలెనని తెల్లవారుదనుక తి

తిరిగితిరిగి తుదకు సంకల్పవికల్పాకను జేసుకొనునట్లు) పట్టును; ఇకనున్న రెండుదశల నన వస్థ సంభవించును. అని యంటిరేని అట్లు కాదు. సత్త్వమునందు సత్త్వము లే నేలేదు. లేకున్నను (అట్లయ్యును) సత్త్వము సత్తుతోఁ గూడియుండుటంజేసి దానికి నసత్త్వము లేదు గావున ధర్మమునకును ధర్మికిని నొండొంటికి సమర సభావమువలన నీద్దోషము లేదని సిద్ధాంతము. ''సదేవ సౌమ్యేద మగ్రఆసీత్'' అను మొదలగు శ్రుతులయందు నగుట యను క్రియ తోపట్టుచున్నది. అట్లు కానిచో ధర్మము ధర్మియు నను వ్యవహారము గలుగకపోవును. స్వరూపమునందు ప్రవేశించిన ధర్మము లేనియెడల ధర్మియుగుట్టయే సరిపడదు. అదిగావున నీవిమర్శయే స్వాత్మతోఁ దాదాత్మ్యమును బొందినదై సచ్చిదానందముల విజృంభణ యే స్వరూపముగగలిగి ధర్మమనఁబడుచున్నది. ఈవిమర్శశక్తియుద్రేకించినయెడల శివుఁడు మొదలు భూమిదనుక గల ముప్పదియారుతత్త్వముల స్వరూపముగు ప్రపంచముయొక్క విస్తారమునకుఁ గారణముగుచున్నది. ఇందుకుఁ బ్రమాణములు.

(౧) ''పరాస్యశక్తిర్వివిధైవశ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ। ఏతావానస్య మహిమా'' అను మొదలగు శ్రుతులును, (౨) ''చితి స్స్వతంత్రా విశ్వసృష్టిహేతుః। స్వేచ్ఛయా స్వభిత్తౌ విశ్వమున్మీలయతి'' అని శక్తిసూత్రములును, (౩) ''సద్ హృదయప్రకాశో భవనక్రియాయా భవతి। కర్తా సైవక్రియా విమర్శః। స్వస్మాత్ క్షుభితా చ విశ్వవిస్తారః'' అని సారస్వతమునందలి సూత్రములును, (౪) ''సత్త్వం చిత్త్వం మహత్త్వం తవ పరమగురో రాది శక్తేః పరాయాః పిండీకృత్య ప్రకృత్యా ప్రథమరతివతి ర్వ్యాజకాలాంతవహ్నిః। భూత్వా సంసారసృష్టి స్థితిలయ నిలయాద్యాదిగోయానవాంతం తవ్వానో నిర్మమే న స్స్వ మిహవిజయ సేవిశ్వమాయావిభూత్యై'' అనిశివమహిమస్తవచనమును,


పైప్రమాణములు నాల్గిటికినిఁ గ్రమముగ నర్థమేట్లనిన.

(౧) అన్య= పరమేశ్వరునికి స్వభావసిద్ధమగు పరాశక్తి, ఇచ్ఛాశక్తి-క్రియాశక్తి- ప్రభుశక్తి- జ్ఞానశక్తి అను మొదలుగఁ బలుతెఱంగులవినఁబడుచున్నది. ఆజగదీశ్వరునియొక్క మహత్త్వము ప్రపంచరూపమయి యిట్లున్నది॥ (౨) చిత్తు సర్వస్వాతంత్ర్యముగలదియై ప్రపంచముయొక్క సృజనకు మూలకారణమయియున్నది; అది స్వస్వరూపమనియెడు గోడయందు (పటమునందు) నీప్రపంచవిస్తారమునెల్ల వికసిల్లఁజేయుచున్నది; (3) కాలత్రయాబాధ్యమానముగు నాత్మప్రకాశము సృజనరూపముగు నినియగుచున్నది; అదియే ప్రపంచమునకుఁ గర్తయుఁగ్రియయు విమర్శమును నగుచున్నవి. ప్రపంచముయొక్క విస్తారమెల్లఁ దనవలననే నల్లకల్లోలముగుచున్నది; (౪) '' సత్త్వం చిత్త్వం మహత్త్వం''

అనుపద్యమునకు ప్రతిపదార్థము మొదలగునవి సవిశేషముగ నాచే రచియింపఁ బడిన శివమహిమ్నస్తవ వ్యాఖ్యానమున బరికించునది.

ఉ॥ అంకిత జగ్గరాయవసు-ధాధిపునాజ్ఞను బూనినేను కూ।
లంకష సాహితీమహిమ- లాలితకీర్తిని శ్రీభవానికా।
శంకరమోదనాథకృత-సంస్కృత సత్కృతిప్రాపునొంది శ్రీ।
శంకరునంకితంబుగను- సభ్యులు మెచ్చరచించితీ గతిన్॥

ఇట్లు శ్రీమదంకిత వెంకట జగ్గరాయ ధరావర ప్రేరిత శ్రీవత్ససగోత్ర పవిత్ర
షడ్దర్శనీ పతి నారాయణ యజ్వ చింతామణి కవి కృతులలో
శ్రీమదాంధ్ర వేదాంత సిద్ధాంత చింతామణియందు
సిద్ధాంతనిరూపణమను నారవ
మయూఖము సమాప్తము.



శ్రీమదాన్ధ్ర వేదాన్త సిద్ధాన్త చిన్తామణి శుద్ధపత్రము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧	౪	కింఖ్యాత	కితఖ్యాత
,,	౨౭	ప్రపంచవను [ని	ప్రపంచమును
౩	౧౭	ఈశ్వరప్రత్యభిజ్ఞు	ఈశ్వరప్రత్యభిజ్ఞా
,,	౨౯	యగుసను	యగునను
౪	౧౩	చెప్పునిది	చెప్పునది
,,	౨౪	యుండదలెనను	యుండవలెనను
,,	౩	బోంధిన	బొందిన
౫	౧౪	సాథ్యము	సాధ్యము
,,	౧౭	సాథింపుచున్న	సాగింపుచున్న
౬	౭	ముండుంజేసి	ముండుటంజేసి
౭	౨౮	యేధర్మికిని	యేధర్మికిని
,,	౩౩	గలదియు	గలపియు
౮	౯	సంసారమును	సంసారమును
,,	౧౮	బాహ్యేన్ద్రియ	బాహ్యేన్ద్రియ
౯	౧౦	గావుపట్టి	గావునపట్టి
౧౦	౩	యేయాదియని	యేయిదియని
౧౩	౨౪	అట్లుగాకా	అట్లుకాగా
౧౪	౧౯	సంగము	సంయోగము
౧౬	౬	దోషము	శోషము
,,	౯	గన్పట్టుటజేత	గన్పట్టుటచేత
౧౭	౫	గన్పట్టుటలేదు	గన్పట్టుటలేదు
౧౯	౧౦	లగుటలఁన	లగుటవలన
౨౨	౩౪	బెరయెది	బెరయవి
౨౪	౧౯	బపంచము	ప్రపంచము
౨౬	౧౨	మావము	మానము
,,	౧౪	గుటగుటచేత	గుటచేత
		ద్వితీయప్రకాశము.	
౨౯	౭	పురుషునిఁ	పురుషుని
,,	౧౩	ముక్తిలేశ	ముక్తిలేక
౩౧	౧౧	ప్రభాకరుల	ప్రాభాకరుల
	౧౩	ఆచేతసము	అచేతనము
౫౭	౩౪	ప్రతిసాదింప	ప్రతిపాదింప
౫౮	౩౨	ట్టురాగిట	గిట్టుట
,,	౨౩	యహీణుఁడగు	రాయణుఁడగు
౩౨	౧౭	ప్రాణాయామమ	ప్రాణాయామము
౩౩	౧	వైశేషికమత	యోగమత
౩౩	౫	భేదమెధి	భేదమెద్ది
౩౫	౧	వైశేషికమత	యోగమత
౩౬	౮	అవ్యక్తముగు	అవ్యక్తమగు
		తృతీయమయూఖము.	
౩౭	౩	జైమినియ	జైమినీయ
౩౮	౧౫	స్వర్ధమును	స్వర్గమును
,,	౧౬	చేసిన	చేసిని
౩౯	౧౦	నియోగము	నియోగము
,,	,,	ఆకాంక్ష—	(ఆకాంక్ష—
,,	౩౫	వైకనల్పికి	వైకల్పికి
౪౦	౧౨	నఖనిదళ	నఖనిదళ
,,	౩౧	చ్ఛేదసువం	చ్ఛేదముపరి
౪౧	౨	వాదములకును	వాదములును
,,	౩	మంత్రములకును	మన్త్రములును
,,	౧౩	యాజ్యాదుల	యాజ్యాదుల
౪౨	౩	వశీకారి	వశీకార
౪౪	౧౪	చేయవయు	చేయవలయు
,,	౧౯	సాయమునబధ్యా	సాయమునబధ్యా
,,	౨౦	ప్రాతస్సంధ్యావ	ప్రాతస్సంధ్యావ
౪౬	౩౧	చెట్టునకు	చెట్టునకు
౪౭	౨౨	నను. వదించు	ననువదించు
౫౧	౧౦	యనినట్లు	యనినట్లు
౫౨	౨౩	బలుపురిలో	బలువురిలో
౫౩	౬	యత్నాగోపి	యత్నాగోషి
,,	౧౦	నాకునప్ప	నాకునప్ప
,,	,,	చతుర్థమయూఖము.	
౫౪	౨	విశిష్టాద్వైత	ద్వైతవిశిష్టాద్వైత
౫౭	౨౧	శుద్ధజీవులు	శుద్ధజీవులు
,,	౩౧	షోడశాయత	షోడశాయత
౧౧౭	౬	నేయఁబ	సేయఁబ
౧౧౯	౧౦	ఆనుపట్ల	అనుపట్ల
,,	౧౯	నంబంధము	సమ్బన్ధము

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.	పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
౫౮	౩౪	తుంటడనియు	తుండనియు	౧౧౯	౩౨	జివునకు	జీవునకు
౬౦	౧౯	మాము పేత్యంతు	మాము పేత్యాతు	౧౨౦	౮	గకిగల	గఁగల
౬౨	౩౧	యొచ్చోనున్నదో	యొచ్చోనున్నదో			ఆరవమయూఖము.	
౬౫	౧౭	సంబభవింవదు	సమ్భవింపదు	౧౨౩	౧౯	నగుచువిత్య [సన	నగుచునిత్య
౬౭	౧	విశిష్ణాద్వైత	విశిష్టాద్వైత	౧౨౩	౧	వివర్తవాదిమతనిర	సిద్ధాన్తనిరూపణ
౭౦	౨౮	స్ఫునకు	స్ఫునకు	౧౨౪	౬	బ్రిమాతలకు	బ్రిమాతలను
౭౧	౧౮	దానైకభూతో	దాసైకభూతో	,,	౨౩	వ్యవహారింప	వ్యవహరింప
౭౪	౮	రూపముగు	రూపమగు	౧౨౫	౧	వివర్త వాది మత	సిద్ధాన్తనిరూపణ
౭౮	౫	జెప్పసున్న	జెప్పచున్న	,,	,,	నిరసన	
,,	౧౮	పంసారము	సంసారము	,,	౧౫	నీకర్త్వాత్వ	నీకర్తృత్వ
౮౬	౪	చప్పుడు	దప్పుడు	౧౨౭	౧	పినతోకా వాదిమత	సిద్ధాన్తనిరూపణ
,,	౨౮	దీపవుజ్వాల	ద్వీపవుజ్వాల	,,	,,	నిరసన	
౯౦	౨౧	బొత్తురుగాక	జొత్తురుగాక	,,	౨౧	ముఖతోలీవం	ముఖతోలీనం
౯౧	౨౬	లేదమార్గ	వేదమార్గ	,,	౨౫	పాడింవం	పాడింపం
౯౩	౩౧	ఒకజియ	ఒకటియ	,,	౨౩	ప్రిమాత్ర	ప్రిమాత్ర
౯౪	౭	నొడవెల్ల	నోడలెల్ల	౧౨౮	౫	నంసార	సంసార
,,	౯	వేరుసాటు	వేరుసాటు	,,	౧౭	వ్రిసిద్ధి	వ్రిసిద్ధి
		పంచమమయూఖము..		,,	౨౬	స్వప్న ము	స్వప్నము
౯౯	౨౯	ఏర్పడిన	ఏర్పడిస	,,	౨౮	జెప్పంబడిరొ	జెప్పంబడిరొ
౧౦౬	౨౭	దేహాము	దేహము	౧౨౯	౧	పికర్త వాదనిరసన	సిద్ధాన్తనిరూపణ
౧౦౯	౧౮	మండెడు	నుండెడు	,,	౧౯	వడువున	వడువున
,,	౨౧	ముల కు	మొలకు	౧౩౧	౩౫	స్వభావ	స్వభావ
౧౧౦	౧౫	యసంభవ	యనవ్భవ	౧౩౩	౧	వసిద్ధాన్త	సిద్ధాన్త
౧౧౭	౧౧	గొడ్డలిచే	రాతియులిచే	౧౩౪	౩౪	సేవను	సేనను
౧౧౪	౬	శూస్యవాద	శూన్యవాద	౧౩౫	౩౫	స్వతంత్ర	స్వతన్త్రిత
౧౧౪	౨౭	స్యమువకు	స్యమునకు	౧౩౭	౨౬	బ్రిహ్మజ్ఞాన	బ్రిహ్మజ్ఞాన
,,	,,	కాపున	కావున	౧౪౦	౨	స్వాతంత్ర్యము	స్వాతన్త్ర్యము
౧౧౫	౨౬	వడువుస	వడువున	,,	౧౮	వనుత్త	ననుత్త
౧౪౧	౨౧	మడవం	నడువం	౧౫౪	౨౩	ధ్యాఈతేశానం	ధ్యాయీతేశానం
,,	౨౫	నియమమునలవ	నియమమువలన	,,	౩౩	జెప్పంబడిన	జెప్పంబడిన
౧౪౧	౫	మసర్యము	మరస్యము	౧౫౬	౧౦	ధిష్ఠాన	ధిష్ఠాన
౧౪౨	౨౪	కిందద్ధ్యానం	కింతద్ధ్యానం	౧౫౭	౩	నిచ్ఛాశక్తి	నిచ్ఛాశక్తి
౧౫౨	౨౫	భలసి	భవసి	౧౫౮	౮	ఖయముశ్శంభు	ఖమయశమ్భు
,,	౨౯	కత్వాముపలన	త్వాముపలన	౧౫౯	౩౧	నగుచున్నపి	నగుచున్నది
౧౫౩	౪	భేతవాద	భేదవాద	,,	౭౨	సత్వం చిత్త్వం	సత్త్వం చిత్త్వం

10529